TELUGU

# ఎత్తబాటు శక్తి కొరకు పరిశుద్ధాత్మ యొక్క చివరి కుమ్మరింపు



## నాశనకరమైన భిన్న బోధనల యొక్క వివరణ

(EODH BOOK-14, 8.వ అధ్యా॥)

సహోదరులారా, ప్రభువు రాకడ వరకు ఓపిక
కలిగియుండుడి... వ్యవసాయకుడు తొలకరి వర్షమును,
కడవరి వర్షమును సమకూడు వరకు ...
ఓపికతో ... దానికొరకు కనిపెట్టును గదా, ప్రభువు రాకడ
సమీపించుచున్నది గనుక... ఓపిక కలిగియుండుడి.
(యాకోబు 5:7-8)

# ఎత్తబడే శక్తి కొరకు పరిశుద్ధాత్మ యొక్క చివరి కుమ్మరింపు

## (గ్రేస్ కవనెంట్ చర్చ్, కనెక్టికట్, USA సేవకుల యొక్క సందేశములు)

**రా**బోవుచున్న కడవరి కుమ్మరింపు మీద బోధన అనే ఈ సిద్ధాంతము వెస్టిండీస్‌లోనున్న, ట్రినిడాడ్‌లో గల బేతేల్ (దేవుని గృహము) నుండి గానీ లేక E.O.D.H పుస్తక రచయిత అయిన పాస్టర్ డాల్టన్ బ్రూస్ గారి నుండి గానీ లేక అతని యొక్క సహ సేవకుల నుండి గానీ ప్రారంభించబడియున్నదని ఎవరూ అపార్థము చేసుకొనరాదు. ఈ బోధ అనేది అంత్యకాల వధువులో నెరవేరబడబోవుచున్న పరిశుద్ధ గ్రంథము యొక్క సిద్ధాంతమని మరియు పరిశుద్ధ గ్రంథము యొక్క ప్రవచనమని ఎవరూ తిరస్కరించలేని విధముగా బైబిలు ద్వారా నిరూపించబడినది.

ఈ యొక్క దేవుని వాగ్దానము మొట్టమొదటిగా మలాకీ 4:5-6 అయినటువంటి సహో॥ బ్రాన్‌హాం గారి ద్వారానే అత్యున్నతముగా చేయబడినది.

అతని తరువాత బ్రాన్‌హాం గారి యొక్క ఈ దర్శనమును అమెరికాలో గల పాస్టర్ **రాబర్ట్ లీ లాంబర్ట్** గారు పట్టుకొనియున్నారు, ఈ యొక్క వాగ్దానమును అతడు (అనగా పాస్టర్ రాబర్ట్ లీ లాంబర్ట్ గారు) తన యొక్క కొంచెము కాలములోనే వేగవంతమైన పరిచర్య ద్వారా అల్లాడించాడు పిమ్మట తన యొక్క రక్తముతో అతని యొక్క సాక్ష్యమును ముద్రించాడు.

ఈ యొక్క మహిమకరమైన వాగ్దానపు ప్రత్యక్షతను ప్రభువు ద్వారా పొందుకొనుటకు ట్రినిడాడ్‌లో గల బేతేలు సంఘము మరియు పాస్టర్ బ్రూస్ గారు ప్రభువు నుండి ఎంతో భాగ్యమును పొందుకొనియున్నారు దానికి మనము నిత్యము ఎంతో కృతజ్ఞులమైయున్నాము.

ఏది ఏమైనపప్పటికీ చాలా మంది యవ్వనస్తులు అనగా వారి యొక్క బాల్యము నుండే ఈ యొక్క వాగ్దానము 8వ. అధ్యాయము గూర్చి వింటూ, దేవుని వాక్యములో ఎదుగుచూ మరియు కడవరి కుమ్మరింపు కొరకు ఎంతో ఆశతో జీవించారు, అట్టి వారు వర్తమానము కొరకు మొట్టమొదటి హతసాక్షి అయిన పాస్టర్ రాబర్ట్ లీ లాంబర్ట్ గారి యొక్క పరిచర్యలో 1967వ సంవత్సరము నుండి కూర్చొనియున్నారు. ఆ యొక్క వాగ్దానమనేది వారి హృదయములలో ఇప్పటికీ సజీవముగానే ఉన్నది అయితే అది ఒక గొప్ప, గౌరవనీయుడైన దేవుని సేవకుడైన జార్జ్ పరిల్లా, సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క నమ్మకమైన మరియు విధేయత పాత్రుడైన శిష్యుడు మరియు తరువాత అతని యొక్క సహసేవకుడైన పాస్టర్ రాబర్ట్ లీ లాంబర్ట్ గారితోను మరియు చివరిగా ఒక గొప్ప బలము కలిగిన యవ్వనస్తుడు మరియు హతసాక్షి అయిన లాంబర్ట్ గారు విడిచిన సంఘమునకు సహకాపరిగా ఉంటున్నటువంటి పాస్టర్ కార్ల్‌టన్ మఫీ గారి ద్వారా ఈ సంఘము ఆ వాగ్దానమును గూర్చి వింటూవున్నది.

ఆ తరువాత సంవత్సరాలలో దేవుడు అట్టి యువకులను పిలిచి పరిశుద్ధాత్మ యొక్క కడవరి కుమ్మరింపు యొక్క వాగ్దానమును గూర్చి అల్లాడించేటట్లుగా చేసాడు, అది పాస్టర్ బ్రూస్ గారి పరిచర్య ద్వారా సంపూర్ణముగా మద్ధతునియ్యబడి మరియు ప్రేరేపించబడినది. ఆ వాగ్దానము కొరకు మొదటి హతసాక్షి ఎంతో ఆశతో ఎదురుచూచాడు గానీ అతడు దానిలో ప్రవేశించలేదు.

మలాకీ 4:5-6 యొక్క విల్లియం బ్రాన్‌హాం గారి పరిచర్య ద్వారా నేటి వర్తమాన ప్రపంచము ఆత్మ యొక్క కడవరి కుమ్మరింపు యొక్క వాగ్దానమును గూర్చి అతడు బోధించినది కూడా ఇదేనని కొంతమంది సేవకుల ద్వారా మరలా వినుటకు భాగ్యముపొందియున్నారు. **విల్లియం బ్రాన్‌హాం గారు తన పరిచర్య ప్రారంభము నుండి మరియు అతడు మహిమలోనికి వెళ్లిపోయేంత వరకు కూడా మరలా కుమ్మరింపు అనేది రాబోవుచున్నదని బోధించాడు.** (అయితే నేటి కొంతమంది వర్తమాన సేవకులు మరియు విశ్వాసులు ఈ వాగ్దాన విషయములో ప్రత్యక్షతను తప్పిపోయారు)

***మలాకీ 4:5-6 "యెహోవా నియమించిన భయంకరమైన ఆ మహాదినము రాకమునుపు నేను ప్రవక్తయగు ఏలీయాను మీ యొద్దకు పంపుదును. నేను వచ్చి, దేశమును శపించకుండునట్లు అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టును పిల్లల హృదయములను తండ్రుల తట్టును త్రిప్పును."***

# వధువు యొక్క రెండింతల శక్తి లేక భాగము

**(గ్రేస్ కవనెంట్ చర్చ్ యొక్క పాస్టర్ కెన్నిత్ మఫీ గారి నుండి)**

*2వ రాజులు 2: 6-22 "అంతట ఏలీయా యెహోవా నన్ను యొర్దానునకు పొమ్మని సెలవిచ్చియున్నాడు గనుక నీవు దయచేసి యిక్కడ ఉండుమని ఎలీషాతో అనగా అతడు యెహోవా జీవము తోడు నీ జీవము తోడు, నేను నిన్ను విడువనని చెప్పెను గనుక వారిద్దరును ప్రయాణమై సాగివెళ్లిరి. ప్రవక్తల శిష్యులలో ఏబదిమంది దూరమున నిలిచి చూచుచుండగా వారిద్దరు యొర్దాను నది దగ్గర నిలిచిరి. అంతట ఏలీయా తన దుప్పటి తీసికొని మడతపెట్టి నీటి మీద కొట్టగా అది ఇవతలకును అవతలకును విడిపోయెను గనుక వారిద్దరు పొడి నేలమీద దాటిపోయిరి. వారు దాటిపోయిన తరువాత ఏలీయా ఎలీషాను చూచి నేను నీ యొద్ద నుండి తీయబడక మునుపు నీ కొరకు నేనేమి చేయకోరుదువో దాని నడుగుమని చెప్పగా ఎలీషా నీకు కలిగిన ఆత్మలో రెండుపాళ్లు నా మీదికి వచ్చునట్లు దయచేయుమనెను. అందుకతడు నీవు అడిగినది కష్టతరముగానున్నది; అయితే నీ యొద్ద నుండి తీయబడినప్పుడు నేను నీకు కనబడిన యెడల ఆ ప్రకారము నీకు లభించును, కనబడని యెడల అది కాకపోవునని చెప్పెను. వారు ఇంక వెళ్లుచు మాటలాడుచుండగా ఇదిగో అగ్ని రథమును అగ్ని గుఱ్ఱములును కనబడి వీరిద్దరిని వేరు చేసెను; అప్పుడు ఏలీయా సుడిగాలి చేత ఆకాశమునకు ఆరోహణమాయెను. ఎలీషా అది చూచి నా తండ్రీ నా తండ్రీ, ఇశ్రాయేలు వారికి రథమును రౌతులును నీవే అని కేకలువేసెను; అంతలో ఏలీయా అతనికి మరల కనబడకపోయెను. అప్పుడు ఎలీషా తన వస్త్రమును పట్టుకొని రెండు తునకలుగా చేసెను. మరియు ఏలీయా దుప్పటి క్రింద పడగా అతడు దాని తీసికొని యొర్దాను ఒడ్డునకు వచ్చి నిలిచి ఒంటి మీద నుండి క్రిందపడిన ఆ దుప్పటిని పట్టుకొని నీటి మీద కొట్టి ఏలీయా దేవుడైన యెహోవా ఎక్కడ ఉన్నాడనెను. అతడు ఆ దుప్పటితో నీటిని కొట్టగా అది ఇటు అటు విడిపోయినందున ఎలీషా అవతలియొడ్డునకు నడచిపోయెను. యెరికో దగ్గర నుండి కనిపెట్టుచుండిన ప్రవక్తల శిష్యులు అతని చూచి ఏలీయా ఆత్మ ఎలీషా మీద నిలిచియున్నదని చెప్పుకొని, అతనిని ఎదుర్కొనబోయి అతనికి సాష్టాంగ నమస్కారము చేసి అతనితో ఇట్లనిరి ఇదిగో నీ దాసులమైన మా యొద్ద ఏబది మంది బలముగలవారున్నారు; మా మీద దయయుంచి నీ గురువును వెదకుటకు వారిని పోనిమ్ము; యెహోవా ఆత్మ అతనిని ఎత్తి యొక పర్వతము మీదనైనను లోయయందైనను వేసియుండునేమో అని మనవి చేయగా అతడు ఎవరిని పంపవద్దనెను. అతడు ఒప్పవలసినంత బలవంతము చేసి వారతని బతిమాలగా అతడు పంపుడని సెలవిచ్చెను గనుక వారు ఏబదిమందిని పంపిరి. వీరు వెళ్లి మూడు దినములు అతనిని వెదకినను అతడు వారికి కనబడకపోయెను. వారు యెరికో పట్టణమందు ఆగియున్న ఎలీషా యొద్దకు తిరిగి రాగా అతడు వెళ్లవద్దని నేను మీతో చెప్పలేదా అని వారితో అనెను. అంతట ఆ పట్టణపు వారు పట్టణమున్న చోటు రమ్యమైనదని మా యేలినవాడవైన నీకు కనబడుచున్నది గాని నీళ్లు మంచివి కావు. అందుచేత భూమియు నిస్సారమైనయున్నదని ఎలీషాతో అనగా అతడు క్రొత్త పాత్రలో వేసి నా యొద్దకు తీసికొని రండని వారితో చెప్పెను. వారు దాని తీసికొని రాగా అతడు ఆ నీటి ఊట యొద్దకు పోయి అందులో ఉప్పువేసి, యెహోవా సెలవిచ్చునదేమనగా ఈ నీటిని నేను బాగుచేసియున్నాను గనుక ఇక దీని వలన మరణము కలుగకపోవును. భూమియు నిస్సారముగా ఉండదు అనెను. కాబట్టి నేటి వరకు ఎలీషా చెప్పిన మాట చొప్పున ఆ నీరు మంచిదైయున్నది.*

చదువబడిన ఆయన యొక్క వాక్యమునకు ప్రభువు తన యొక్క ఆశీర్వాదమును జోడించును గాక. ఎంత సుందరమైన, రమ్యమైన కథ. మన మధ్యలోనున్న ఆయన అద్భుతమైన మరియు అందమైన సన్నిధి కొరకు నేను ప్రభువుకు వందనములు చెల్లించుచున్నాను. ప్రభువు యొక్క సన్నిధి నుండి మనకు తాజాదనము వస్తూ ఉంటుంది. "పెండ్లికుమార్తె కొరకు రెండింతల శక్తి" అనే ఈ చిన్న అంశము మీద నేను మీతో దేవుని యొక్క గృహములో ఇచ్చట నా యొక్క భాగమును బోధించవలెనని ఆశిస్తున్నాను. మనము ఇప్పుడు సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పిన చాలా ప్రాముఖ్యమైన మాటలను (కొటేషన్స్‌ను) కలిగియున్నాము, కావున నేను ఈ ప్రసంగాన్ని బోధిస్తూ ఉండగా, ఇది నా యొక్క భావము కాదని, నా యొక్క ఆలోచన కాదని గ్రహించగలరు మరియు దీనినే పరిశుద్ధ గ్రంథము బోధించుచున్నది;

దీనినే దేవుని యొక్క ప్రవక్త కూడా చెప్పియున్నాడు, అదేమనగా ఈ యొక్క అంత్యకాలములో వధువు కొరకు మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు రాబోవుచున్నదని. కావున ఈ నా యొక్క చిన్న సందేశమునకు, "**వధువు యొక్క రెండింతల శక్తి లేక భాగము**" అని పేరు పెట్టుచున్నాను.

ప్రభువు యొక్క సహాయము చేత, ఈ యొక్క వేసవి కాలములో సహో॥ బ్రూస్ గారు ఇచ్చుటనున్నప్పుడు, విదేశాల నుండి కూడా అనేకమైన సేవకులు ఇచ్చుటవున్నప్పుడు, పరిశుద్ధాత్మ కుమ్మరింపు మీద శీర్షిక సందేశములను వారు వారి యొక్క భాగములను బోధించియున్నారు. బోధించినవారందరూ కూడా ఒకే మనసుతో, ఏక హృదయముతో మరియు ఒకే అంగీకారముతో బోధించియున్నారు. మనమంతా కూడా పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపును గూర్చి బోధిస్తూవున్నాము, ప్రత్యేకముగానైతే వెస్టిండీస్, ట్రినిడాడ్ నుండి మన యొక్క సహోదరులు కాపరి **డాల్టన్ బ్రూస్**గారు కూడా బోధించారు. ఒక దాని తరువాత మరియొకటి శీర్షికగా బోధించుటకు ప్రభువు ఆయన యొక్క హృదయములో వీటిని ఉంచారు. మనము ఈ యొక్క వర్తమానములను మిగతా బోధకులు బోధించిన వర్తమానములతో కలిపి తీసుకొనుచున్నాము, మరియు ఈ ఒక్కటి, మరియు దీనిని కూడా మనము E.O.D.H 14వ పుస్తకములోనికి పెట్టబోవుచున్నాము.

ఈ యొక్క 14వ పుస్తకము అనేది సర్వ ప్రపంచ వ్యాప్తముగానున్నటువంటి వర్తమాన విశ్వాసులకు ఒక అద్భుతమైన పుస్తకముగా ఉండగలదు, ఎందుచేతననగా మా యొక్క స్వంత ఆలోచన ద్వారా దీనిని స్థాపించవలెనని కోరుకొనుట లేదు గానీ దేవుని వాక్యము ద్వారాను, మరియు ప్రవక్త యొక్క ఆలోచన ద్వారానూ అనగా సంఘమును చలింపచేయు శక్తి కొరకు కచ్చితముగా కుమ్మరింపు అవసరమని ఎరిగియున్నాము. సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పినదేమనగా, ఒక నిజ సంఘము వధువుగా ఉండుటకు ఆమె తిరిగివెళ్లవలసియున్నది అనగా ఆమె పెంతుకొస్తుకు తిరిగి వెళ్లవలసియున్నది, మరియు సంఘము చలించుటకు లేక కదిలి వెళ్లిపోవుటకు చలింపచేయు శక్తి (Dynamic Power) కచ్చితముగా అవసరమైయున్నది.

**నిజ సంఘము, వధువుగా ఉండుట కొరకు పెంతెకొస్తు వద్దనున్న సంఘము ఎలా ఉన్నదో అలా ఉండుటకు వెళ్లవలసియున్నది**

**ప్రవక్త మాట:** 377-2, ఈ యొక్క కాలము 20వ శతాబ్ధపు మలుపులో ఆరంభమైనది. ఇది ఆ యొక్క కాలముగా ఉండుటకు అనగా ఆ యొక్క నిజసంఘము పెంతెకొస్తు వద్ద ఉన్నదాని వలే వధువుగా ఉండుటకు వెళ్లవలసియున్నది, చలింపచేయు శక్తి మరలా రావలసిన అవసరత ఉన్నదని మనకు తెలియును. ప్రవక్త-వర్తమానికుడు పిల్లల యొక్క హృదయములను (అది ఇంకా జరగలేదు) పెంతెకొస్తు తండ్రుల వైపునకు త్రిప్పుటకు పంపబడెను, ఆ రీతిగా పునరుద్ధరింపబడుటకు మరియు ఎత్తబాటు కొరకు ఆ యొక్క చిట్టచివరి చలింపచేయు శక్తి ఇంకనూ రాలేదు. (సంఘకాలముల గ్రంథము నుండి)

**ఆమె యొక్క చిత్తములో పెంతెకొస్తు యొక్క సంపూర్ణతగా ఉండుటకు అది యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడుగా ఉండుట కొరకు**

**పవక్త మాట:** 379-1 అయితే నిజ విత్తనమును గూర్చి ఏమిటి? మనము చెప్పిన రీతిగానే అది జరుగును. దేవుని యొక్క ప్రజలు ఈ కాలమునకు పంపబడిన ఒక వర్తమానికుని ద్వారా మరియు సత్య వాక్యము ద్వారా సిద్ధమగుచున్నారు. ఆమె యొక్క చిత్తములో పెంతెకొస్తు యొక్క సంపూర్ణతగా ఉండుటకు, ఆత్మ ప్రజలను మరలా వెనుకకు తీసుకువచ్చును అనగా వారు ప్రారంభములో ఎచ్చటనున్నారో అచ్చటకు. అదియే "యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు" అను దాని వద్దకు.

379-2, ఇది "యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు" అదియే యోవేలు గ్రంథము 2:23-26 లో చెప్పుచున్నది. (ఏడు సంఘకాలముల వివరణ నుండి)

**దేవుడు సంఘమును ఆదిలోనున్న పెంతెకొస్తు సంఘము వలే నుండుటకు తీసుకువెళ్తాడు**

**ప్రవక్త మాట:** 379-2, ఇప్పుడు ఇలా చెప్పబడుచున్నది, దేవుడు పునరుద్ధరించెదనని. లూథరన్ కాలములో పునరుద్ధరణ జరగలేదు; అప్పుడు సంస్కరణ మాత్రమే జరిగినది. వెస్లీ కాలములో పునరుద్ధరణ జరగలేదు. పెంతెకొస్తు కాలములో పునరుద్ధరణ జరగలేదు. అయితే దేవుడు పునరుద్ధరించవలసియున్నాడు ఎందుచేతననగా ఆయన తన యొక్క వాక్యమును తృణీకరించలేడు. ఇది సంఘము యొక్క పునరుత్థానము కాదండి! ఇది "పునరుద్ధరణ". దేవుడు సంఘమును నేరుగా ఆదిలోనున్న పెంతెకొస్తు సంఘము వద్దకు (వలే) తీసుకువెళ్తాడు. (ఏడు సంఘకాలముల బయలుపాటు నుండి)

"కెన్నీ సోదరుడా ఈ యొక్క శక్తి మనకు ఎందుకు అవసరమైయున్నది" అని మీరు నన్నడగవచ్చు అయితే సువార్త బలప్రదర్శనతో ప్రదర్శింపబడుట మాత్రమే కాదు గానీ మన యొక్క క్షయమైన శరీరములు అక్షయమైన వాటిగా మార్పు చెంది పిమ్మట ఎత్తబాటులోనికి వెళ్లుటకు కూడా ఆ శక్తి మనకు అవసరమైయున్నది. లేఖనము అలా చెప్పుచున్నది...

***రోమా 8:11 "మృతులలో నుండి యేసును లేపినవాని ఆత్మ మీలో నివసించినయెడల, మృతులలో నుండి క్రీస్తుయేసును లేపినవాడు చావునకులోనైన మీ శరీరములను కూడ మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపచేయును."***

సుమారు 30 సంవత్సరాల క్రితము అనగా 1960వ దశకములో కూడా మేము పరిశుద్ధాత్మ యొక్క కడవరి కుమ్మరింపు నమ్ముతుండేవాళ్లము. అయితే కొంతమంది నన్ను ఇలా అనుకునేవారు, "మంచిది, కెన్నీ సోదరుడు సహో॥ డాల్టన్ గారు చెప్పినది వింటున్నాడు మరియు డాల్టన్ సోదరుడు కుమ్మరింపును బోధించుచున్నాడు; కనుకనే కెన్నీ సోదరుడు కుమ్మరింపును గూర్చి బోధిస్తున్నాడు." లేదండి, అలా భావించినచో మీరు తప్పులోనున్నారు. నేను డాల్టన్ బ్రూస్ సోదరుని కలవకముందే మీరు మరియు నేను దానిని నమ్ముచున్నాము కదా. ఎంతమంది దీనికి ఆమేన్ చెప్తారు? (సంఘము "ఆమేన్" అని చెప్పుచున్నది)

ఈ యొక్క అంత్యకాలములో వధువు కొరకు పరిశుద్ధాత్మ యొక్క కడవరి కుమ్మరింపు అనేది ఉన్నదని మేము నమ్ముచున్నాము. అది మన యొక్క సంఘకాపరి అయినటువంటి సహోదరుడు లాంబర్ట్ గారి యొక్క గట్టి బోధ కూడా; ఈ యొక్క మిగతా ఏ బోధకుడు కూడా దానిని గూర్చి బోధన ప్రారంభించక ముందే లాంబర్ట్ గారు పరిశుద్ధాత్మ యొక్క కడవరి కుమ్మరింపు ఉన్నదని బోధించుట ప్రారంభించారు. మరియు ఆ బోధనలను మనము నమ్ముతూ ఉన్నాము. మనలో కొంతమంది 60వ దశాబ్దము నుండి ఇచ్చట ఉన్నారు. మరియు ఆ విషయములను మనము నమ్మేవారము. ఆ యొక్క 60వ దశకములో ఉన్నవారు కొంతమంది ఇప్పుడు కూడా ఇచ్చటనున్నారు. నేనైతే 1970వ సంవత్సర ప్రారంభములో వచ్చాను మరియు 1979 వరకు నేను సహో॥ డాల్టన్ బ్రూస్ గారిని కలవనే లేదు. అయితే ఇదిగో దైవజనుడైన సహోదరుడు బ్రూస్ గారు కూడా పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపును గూర్చి అక్కడ బోధిస్తూ ఉండేవారంట. ఇప్పుడు మనము సహోదరులము. మనమందరము ఒకేలా నమ్ముచున్నాము, మనమందరమూ ఐక్యతలోనున్నాము. మనమంతా ఒకే మనసు, ఒకే హృదయము మరియు ఒకే అంగీకారముతోనున్నాము. మేము ముందుకు కదులుచున్నాము, ఎత్తబడుటకు ముందుగా ఈ యొక్క అంత్యకాలములో సంఘము కొరకు పరిశుద్ధాత్మ యొక్క శక్తి అవసరమనే అంశము కొరకు బ్రూస్ గారు పోరాటము చేస్తున్నట్లుగా మనము కూడా పోరాటం చేస్తున్నాము.

కుమ్మరింపులేనిచో ఎత్తబాటు కూడా లేదు, కుమ్మరింపు మొట్టమొదటిగా రావలసియున్నది, పిమ్మట వధువు యొక్క ఉజ్జీవము, పిమ్మట సువార్త యూదులకు వెళ్లుట, పిమ్మట మనము ఈ భూమిని విడిచిపెట్టి మరియు పైకి ఎగిరి వెళ్లిపోవుదము. సహో॥ లాంబర్ట్ గారు సరియైన దర్శనముతోనే దీనిని గూర్చి బోధించారు మరియు వర్తమానము యొక్క సరియైన అవగాహన అనేది మనకు విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారి ద్వారా వచ్చినది. సహో॥ బ్రాన్‌హాం గారు నేడు దేవుని యొక్క ఏలీయా అయివున్నారు మలాకీ 4:5-6. ఈ భూమి కాలిపోవుటకు ముందుగా దేవుడు అతనిని పంపించెదనని వాగ్దానము చేసియున్నాడు. దేవుడు అతనిని పంపించాడు, మరియు దేవుడు అతనిని

పంపించినప్పుడు, ఈ యొక్క అంత్యకాలములో ఇచ్చట క్రీస్తు యొక్క వధువును ఆయన ఎలా వాడుకొనబోవుచున్నాడో అనే దానిని అర్థము చేసుకొనుటకు అతనిని(బ్రాన్‌హాం గారిని) ఒక మాదిరిగా పంపించాడు.

నాకైతే ఇది ఎంతో అందముగానున్నది. దేవుడు సహో॥ బ్రాన్‌హాం గారిని మనకు ముందుగా ఒక ఉదాహరణగా పంపించటమును గూర్చి ఎరిగినప్పుడు అది వినుటకు నేనెంతగానో ఇష్టపడుచున్నాను, మరియు అనగా క్రీస్తు యొక్క వధువు అదే శక్తిని కలిగివుండబోవునప్పటికి అతడు ఆ యొక్క శక్తిలో అధిక శక్తిని కొంత కొలతలో పొందుకొని తన పరిచర్యలో ప్రయోగించాడు. "ఆ యొక్క కొలత ఏమిటి కెన్నీ సోదరుడా?" అని మీరు నన్నడగవచ్చు ఇచ్చట ఈ యొక్క అంత్యకాలములో నేడు మనకైతే **రెండింతల శక్తి**. ఆ ప్రవక్త చేసిన గొప్ప కార్యములను గూర్చి నేను ఆలోచిస్తున్నాను: అతడు తుఫానును ఆజ్ఞాపించాడు, చనిపోయిన చేపకు మరలా జీవమునిచ్చాడు, తేనెటీగలను మరలా వాటి గృహమునకు పంపించాడు, సహోదరి మిడాలోనున్న కణితిని కరిగిపోయేటట్లుగా ఆజ్ఞాపించాడు, సహోదరి హత్తీ రైట్ యొక్క హృదయ కోరికను తీర్చాడు మరియు ఉడుతలను సృష్టించాడు, మరియు ఈ యొక్క గొప్ప, బలమైన సూచనలు మరియు అద్భుతములనేవి ఈ దైవజనుడు మరియు దేవుని ద్వారా ప్రదర్శింపబడ్డాయి. ఓహో, దీనిని గూర్చి నేడు ఆలోచించినప్పుడు! నేను ఇప్పుడు మీకు ఏమి చెప్పుటకు ప్రయత్నించుచున్నాననగా, నేటి వధువు వాటి కన్నా మరెక్కువయూ చేయునని-- ఈ అంత్యకాలములో ఇచ్చట రెండింతల శక్తి (భాగము)ను.

ప్రభువు ద్వారా సహో॥ బ్రాన్‌హాం గారు ప్రపంచమును తుడిచిపెట్టే ఒక ఉజ్జీవమునకు ఒక బలమైన ఆయుధముగా వాడబడ్డారు. అయితే సంఘమునకు ఏదో ఒకటి రాబోవుచున్నదని ఆయన ఎరిగియున్నాడు మరియు దానిని అతడు రెండింతల భాగముగా చెప్పియున్నాడు.

**సంఘమునకు రెండింతల శక్తి రావటం**

**ప్రవక్త మాట:** ఇ-14, మరియు నేను ఒంటరిగా ఉండవలెనని కోరుకొనుచున్నాను. నాకు నేనుగా ఏమి చేయవలెనని కోరుకొనుచున్నాననగా ప్రార్థన చేసుకొనవలెనని. ఎందుచేతననగా ఇప్పుడు దీనిని నమ్ముచున్నాను, దేవుడు ఆయన యొక్క కృప ద్వారా ఒక బలమైన ఈటెలాంటి ఆయుధములాంటి ఒక ఉజ్జీవము అనగా ఆదిలో ప్రపంచమును తుడిచిపెట్టినలాంటిది రావలెనని. చూచారా? ఇప్పుడు, నేను నమ్ముచున్నదేమనగా సంఘమునకు రెండింతల శక్తి కలిగినది ఏదో ఒకటి రాబోవుచున్నదని. మరియు నేను దానిని నా యొక్క హృదయములో భావిస్తున్నాను. (రెండవ అద్భుతము 51-0729సా॥)

## నేటి క్రీస్తు యొక్క వధువు

నేడు సహో॥ బ్రాన్‌హాం గారిని వెంబడించుచున్న ప్రజలున్నారు అనగా ప్రభువు బ్రాన్‌హాం గారిని ఒక్కనినే దేవుడు పంపియున్నాడని వారు నమ్ముచున్నారు మరియు బ్రాన్‌హాం గారిని ఒక్కడినే ప్రభువు ఉపయోగించుకున్నాడని మరియు సహో॥ బ్రాన్‌హాం గారి తరువాత ఇంకా ఏమియూ లేదని నేడు కొంతమంది వర్తమాన విశ్వాసులు అలా నమ్ముచున్నారు. అది ఎంతో హానికరమైన తప్పిదమైయున్నది. దేవుడు ఎందుకు సహో॥ బ్రాన్‌హాం గారిని పంపియున్నాడో ఆ ప్రాథమిక విషయమును ఈ ప్రజలు తప్పిపోయారు. నేను ముందుగా చెప్పిన రీతిగా, ఈ యొక్క అంత్యకాలములో క్రీస్తు యొక్క వధువును దేవుడు త్వరలో ఎలా ఉపయోగించుకొనబోవుచున్నాడో అనే దానికి బ్రాన్‌హాం గారిని దేవుడు ముందుగా ఉదాహరణగా (అనగా అతని పరిచర్యలో అతడు చేసిన విధముగా) అతనిని పంపించియున్నాడు. అయితే చాలామంది ఉపదేశకులకు మరియు బోధకులకు ఈ యొక్క ప్రత్యక్షత లేదు, అందు నిమిత్తమే మనలో చాలామంది మన మధ్య విభిన్నమైన గుంపులు ఏర్పడుచున్నవి మరియు ఒకరినొకరు ఎగతాళి చేసుకొనుచున్నారు.

దేవుడు ఆయన యొక్క సంఘమును ఆయన యొక్క సంపూర్ణ దైవత్వ శరీరముతో నింపవలెనని కోరుచున్నాడు-- ఒక్క మనిషిలో కాదు ఆయన యేసుక్రీస్తులో చేసినట్లుగా, అయితే ఇప్పుడు ఆయన దానిని శరీరముగా దైవత్వము యొక్క సంపూర్ణతను ఆయన యొక్క సంఘమంతటిలోనికి పంపించబోవుచున్నాడు, నేడు క్రీస్తు యొక్క వధువు అనేకమంది సభ్యులు గల శరీరమైయున్నది.

**మనలో అనేక విభిన్నమైన భేదాభిప్రాయములున్నవి-బోధకులు ఆ యొక్క ప్రత్యక్షతను కలిగిలేరు**

**ప్రవక్త మాట:** 303-305, మరియు క్రీస్తు యొక్క జీవము నీ ద్వారా ప్రదర్శింపబడుతున్నది, ప్రజలకు గొప్ప ఆధిక్యతతో; అనగా వారు ఆ యొక్క జీవమును మరియు క్రియలను మరియు సూచనలను మరియు అద్భుతములను వారు చూసేలాగును అనగా గతములో ఆయన చేసిన దానిని మరలా నీ ద్వారా చేయుటకు. దానికి అవతలనున్న ఏదైనా సరే అది కనీసం ఎంతమాత్రమును పిలువబడలేదు. దేవుని యొక్క మహాగొప్ప ప్రత్యక్షత విప్పబడుచున్నది గమనించండి!

"ఈ యొక్క ప్రత్యక్షత లేని కారణముగానే మన మధ్య చాలా రకాలైన భేదాభిప్రాయములున్నవి, మరియు ఎగతాళి చేసుకొనుట ఉన్నది. మన మధ్య చాలా గుంపులున్నవి, ఎందుచేతననగా ప్రజలు ఆ యొక్క ప్రత్యక్షతను కోల్పోయారు. చూడండి, వారు ఆ బోధకులు ఆ ప్రత్యక్షతను కలిగిలేరు.

"పౌలు గారు క్రీస్తు యొక్క గొప్ప ప్రత్యక్షతను పొందుకున్నాక కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రికలో రెండవ అధ్యాయములో... ఇలా చెప్పుచున్నాడు, పౌలు అను నేను మీ మధ్యకు వచ్చునప్పుడు తియ్యనైన మాటలతోను, మనుష్య జ్ఞానముతోను రావటం లేదు. దేవుని యొక్క సాక్ష్యమును మీకు ప్రచురపరుచుటకు జ్ఞానముతో రాలేదు. నేను డాక్టర్‌ను అని లేక పలానా పలానా అని చెప్పలేదు చూచారా?

"మరియు మీ మధ్య సిలువవేయబడిన యేసుక్రీస్తును తప్ప మరి దేనినీ ఎరుగకుందును గాక. "

"మరియు నేను మీతో బలహీనముగాను మరియు భయముతోను మరియు వణుకవతోను గడిపితిని."

"...నా యొక్క మాటలు మరియు నేను మానవ జ్ఞాన సంబంధమైన, ఆకర్షనీయమైన మాటలతో రాలేదు గానీ శక్తి... పరిశుద్ధాత్మ యొక్క శక్తి మరియు బల ప్రదర్శనతో మీ మధ్యకు వచ్చియున్నాను." (దేవుని మర్మమైయున్న క్రీస్తు బయలుపరచబడెను 63-0728)

**ఆయన తన యొక్క సంఘములో సంపూర్ణతతో ఆధిక్యతలను కలిగివుండేలాగున**

**ప్రవక్త మాట:** 371 దైవత్వము యొక్క సంపూర్ణత తెలియపరచబడినది. ఈ మర్మము యొక్క రహస్యము ఇప్పుడు బయలుపరచబడినది, అనగా దేవుడు బయలుపరచబడియున్నాడు. దేవుడు మరియు మానవుడు ఒక్కటైయున్నారు, ఆ అభిషక్తుడైన క్రీస్తు! క్రీస్తు అనగా ఏమిటి? "అభిషేకింపబడినవాడు" దేవత్వము యొక్క సంపూర్ణత శరీరముగా అభిషేకించబడినవాడు. ఓహెూ, మై! దానిని గూర్చి ప్రజలు ఎలా సందేహిస్తారు?

"ఒకసారి మోషే ఆయనను పాక్షికముగా కలిగియున్నాడు; పాక్షికముగా దావీదు ఆయనను కలిగియున్నాడు; ఓహెూ, మై, అయితే ఇప్పుడు ఆయన ఇచ్చట సంపూర్ణముగా బయలుపరచబడియున్నాడు, దైవము తనకు తానుగానే భూమి మీద నిలువబడియున్నాడు. దేవుడు ఆయన యొక్క సంపూర్ణతలో, ప్రజల యొక్క పాపము కొరకు మరణించాడు, అనగా ఆయన యొక్క సంఘమును శుద్ధీకరింపబడిన జీవములోనుంచుటకు! అనగా ఆయన ఆధిక్యతలను తన యొక్క సంఘములో కలిగియుండేందుకుగాను, ఈ యొక్క చివరి దినాలలో ప్రతీ వాగ్దానమును బయలుపరుచుటకు, అనగా దానిని ఆయన ఈ చివరి దినములలో వాగ్దానము చేసియున్నాడు. చూచారా? (దేవుని మర్మమైయున్న క్రీస్తు బయలుపరచబడెను 63-0728)

**వెళ్లి ప్రకటించండి అనగా శక్తిని ప్రదర్శించండి అని అర్థము**

**ప్రవక్త మాట:** 308, అచ్చట చూడండి అచ్చట సువార్త ఉన్నది. చూచారా? యేసు చెప్పెను, "మీరు సర్వలోకములోనికి వెళ్లి మరియు నా సువార్తను ప్రకటించండి." వెళ్లి బోధించండి అని ఆయన చెప్పలేదు వెళ్లి ప్రకటించండి అని చెప్పియున్నాడు మరో మాటలో చెప్పాలంటే దాని అర్థమేమనగా, శక్తిని ప్రదర్శించండి అని అర్థము మరియు నమ్మువారి వలన ఈ సూచనలు కనబడును. కేవలము బోధించుట మూలముగా అది జరగదు. వాస్తవమైన ఆత్మ మాత్రమే ఈ సూచనలను ప్రదర్శించును. చూచారా? దీనిని వినండి.

"మీ యొక్క విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారము చేసుకొనక, దేవుని యొక్క శక్తినందు ఆధారము

చేసుకొనండి. (దేవుని మర్మమైయున్న క్రీస్తు బయలుపరచబడెను 63-0728)

**నేను చేయు క్రియలు నా వెనుక వచ్చువారు కూడా చేయుదురు**

**ప్రవక్త మాట:** 375 నేను నా తండ్రి యొద్దకు వెళ్లుచున్నాను గనుక "నా యందు విశ్వాసముంచువాడు నేను చేయు క్రియలు చేయును మరియు వాటికన్నా మరిఎక్కువయూ చేయును. చూచారా (దేవుని మర్మమైయున్న క్రీస్తు బయలుపరచబడెను 63-0728)

**మీరు వెనుకకు వెళ్లి ఆయన ఏమి చేసాడో చూడండి, పిమ్మట మీరేమి చేయుచున్నారో చూడండి**

**ప్రవక్త మాట:** 455-456 గమనించండి, గమనించండి, "మరియు నన్ను పంపిన నా తండ్రి" ఆయనతో వెళ్లియున్నాడు, తండ్రియే పంపుచున్నాడు.

"మనలను పంపుచున్న యేసు వెళ్లిపోయాడు." మరి కొంతకాలమైన పిదప లోకము నన్నెన్నడును చూడదు గానీ మీరు నన్ను చూచెదరు, ఎందుకనగా అచ్చట "నేను" అనేది వ్యక్తిగత సర్వనామము. "నేను" అనగా యేసు అనే వ్యక్తి. "నేను మీతోనుందును, మీలోవుందును ఈ యుగసమాప్తి వరకు తోడైయుందును. నేను చేయు క్రియలు మీరును చేయుదురు." ఇప్పుడు ఆయన వెనుక ఏమి చేసియున్నాడో చూడండి పిమ్మట నీవేమి చేయుచున్నావో చూడు. (దేవుని మర్మమైయున్న క్రీస్తు బయలుపరచబడెను 63-0728)

నేడు క్రీస్తు యొక్క పెండ్లికుమార్తెకు అనేకమైన గొప్ప విషయములు దాయబడియున్నావని నేను నా హృదయమంతటితో నమ్ముచున్నాను-- ఆయన యొక్క విశ్వాసుల శరీరము.

**వారు దీని వెనుక మరియొక అపొస్తులుల కార్యమును వ్రాయుదురు**

**ప్రవక్త మాట:** 299, ప్రతీ సంఘశాఖ దాని యొక్క స్వంత జీవమునే అది ఉత్పత్తి చేయును. అయితే ఆ యొక్క ప్రారంభ ద్రాక్షావల్లి దాని యొక్క చిగురును బయటకు తెచ్చినచో అది మొదటిసారి ఎలా అయితే ద్రాక్షాపండ్లను ఫలించినదో అలాగే చేయును. మరియు క్రీస్తు యేసు యొక్క జీవము అనేది మరియొక విశ్వాసుల శరీరములోనికి పెట్టబడినచో, ఆ మొదటి సంఘము ఫలించిన రీతిగానే ఇది కూడా ఫలములు ఫలించును. వారు దాని వెనకాల మరియొక అపొస్తులుల కార్యమును వ్రాయుదురు, ఎందుచేతననగా అది ఆ యొక్క జీవమే. నా భావము గ్రహించారా? మీరు దాని నుండి దూరముగా వెళ్లిపోలేరు. ఇది నీలోనున్న క్రీస్తు యొక్క జీవమే, పరిశుద్ధాత్మ యొక్క స్వంత జీవము ద్వారా దాని యొక్క జీవము నీ ద్వారా నీలోనికి చొప్పించబడుచున్నది (దేవుని మర్మమైయున్న క్రీస్తు బయలుపరచబడెను 63-0728)

పెండ్లి కుమార్తె కొరకు రెండింతల భాగము అనే విషయమును గూర్చి నేను మాట్లాడుటకు ఇష్టపడుచున్నాను. అది మనలను 2వ రాజుల గ్రంథము 2వ అధ్యాయమునకు తీసుకొని వెళ్తుంది. అది ఏలీయా మరియు ఎలీషాలను గూర్చిన చిన్న నేపథ్యము.

ఇశ్రాయేలీయులు ఒక దేశమైయున్నారు, మరియు వారికి ఈ మహా ప్రవక్తయైన ఏలీయా పంపించబడ్డాడు. ఏలీయా తన యొక్క జీవిత యాత్రలో ఆ ఘడియ కొరకు ఈ భూమి మీద దేవుని యొక్క ప్రవక్తగా పనిచేసాడు. పిమ్మట దేవుడు ఆయన సేవకుని గృహమునకు తీసుకొనిపోవుటకు సిద్ధముగానున్నాడు. అయితే దేవుడు ఎన్నడూ తన కొరకు ఒక సాక్షి లేకుండా ఈ భూమిని విడిచిపెట్టడు.

**దేవుడు ఆయన యొక్క ఆత్మను ఎన్నడూ తీసుకొనిపోడు గానీ ఆయన యొక్క మనిషినే తీసుకొనిపోతాడు**

**ప్రవక్త మాట:** ఇ-15, దేవుడు ఎన్నడూ ఆయన యొక్క ఆత్మను భూమి మీద నుండి తీసుకొనిపోడు. దేవుడు ఆయన యొక్క మనిషినే భూమి మీద నుండి తీసుకొనిపోతాడు, అంతే తప్ప ఆయన యొక్క ఆత్మను కాదు. మీరు దానిని ఎరిగియున్నారా? ఏలీయా మీదనున్న అదే ఆత్మ ఎలీషా పైకి వచ్చినది (అది నిజమేనా.) రెండింతల శక్తితో వచ్చినది. అలాగే బాప్తిస్మమిచ్చు యోహాను మీదకు కూడా వచ్చినది. ఇది నిజమేనా? కావున దేవుడెన్నడూ ఆయన యొక్క ఆత్మను తీసివేయడు గానీ ఆయన యొక్క మనిషినే తీసివేస్తాడు.

ఆయన తన యొక్క కుమారుని పైకి తీసుకొనెను, ఆయన యొక్క ఆత్మను మరలా వెనుకకు పంపించెను. మరియు ఆయన వాగ్దానము చేసినదేమనగా, ఈ యుగ సమాప్తి వరకు మనతో కూడా ఉండి మనలను ఆదరించునని. (ఆ ఘడియ వచ్చియున్నది 51-0415సా॥).

**ప్రవక్త మాట:** ఇ-17 ఇప్పుడు సరియైన మానసిక వైఖరి... మీరందరూ కూడా ఇచ్చటనున్నారు, "సరియైన మానసిక వైఖరి అని నేను చెప్పుటలో నా భావమేమిటో మీరు గ్రహించారా?" అది ఏమనగా... దేవుని యొక్క దైవిక వాగ్దానము విషయములో మీరు సరియైన వైఖరి కలిగియున్నచో అప్పుడు అది (మీ వైఖరి) మిగతా ఏ వాగ్దానమునైనా నెరవేర్చును. (ఆ ఘడియ వచ్చియున్నది 51-0415సా॥).

**ఏలీయాకు అతని తరువాత వచ్చే వ్యక్తి అవసరం – ఎలీషా వధువుకు మాదిరిగానున్నాడు**

ఈ యొక్క భూమి మీద అతని యొక్క ప్రయాణములో, గొప్ప బలమైన ఈ దైవజనుడు చాలా గొప్ప కార్యములను చేసియున్నాడు. అయితే పిమ్మట అతడు తన మహిమ గృహానికి వెళ్లి, అచ్చట ఊగుచున్న కుర్చీలో విశ్రాంతి పొందవలసియున్నాడు. ఈ యొక్క ఏలీయా ప్రవక్త తరువాత ఒక అనుచరుడు రావలసియుండునని దేవునికి తెలుసు, ఎందుకనగా ఏలీయా ప్రవక్తను ఉపయోగించుకొని దేవుడు చేసిన పనులను మరలా కొనసాగించుటకు. ఇతని తరువాత వచ్చిన అనుచరుడు, ప్రభువు ఉపయోగించుకొనిన వ్యక్తి ఎలీషా. రంగము మీద నుండి వెళ్లిపోయిన ఒక వృద్ధ ప్రవక్తని మీరు కలిగియున్నారు, మరియు మరలా రంగము మీదకి మరియొక యవ్వన ప్రవక్త ఎలీషా అను వ్యక్తిని మీరు చూచుచున్నారు.

నేను ఈ విషయమును సంఘముతో చెప్పుట లేదు ఎందుచేతననగా నేను ఎలీషాగా చెప్పుకొనుచున్నట్లు మీలో కొందరు అనుకొనుచున్నారు లేదండి, అలాగైనచో మీరు తప్పులోవున్నారు. నేను ఒక మాదిరిని గూర్చి మీకు చెప్పుచున్నాను. సహో॥ బ్రాన్‌హాం గారు ఏ రీతిగా మాదిరిని చెప్పారో నేను కూడా అలానే చెప్పుచున్నాను, మరియు మనము ఇలా కొనసాగుచూ ముందుకు వెళ్లుచుండగా ఏలీయా క్రీస్తుకు ఒక మాదిరిగానున్నాడు, మరియు ఎలీషా పెండ్లికుమార్తెకు మాదిరిగానున్నాడు. కావున ఏలీయా రంగము మీద నుండి నిష్క్రమించిన వెంటనే అతడు కలిగియున్న శక్తి వెంటనే ఎలీషా పైకి వెళ్లిపోయినది. ఏలీయా క్రీస్తుకు మాదిరిగానున్నాడు, మరియు క్రీస్తు మీదనున్నటువంటి శక్తి 120 మంది పైకి, క్రీస్తు యొక్క వధువు పైకి వచ్చెను, కావున ఇప్పుడు నేను చెప్పుచున్న మాదిరి అదియే.

ఇది అనుకరణల ఘడియ. మీరు పిలుచుచున్నట్టి ప్రవక్తల వేద పాఠశాల ఇప్పుడు కొనసాగుచున్నది. ప్రవక్తల పాఠశాల ఆనాడు గొప్ప ప్రవక్తయైన ఏలీయాను అనుకరించి వంకర చేశారు. సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పినదేమనగా ఆ నిజ ప్రవక్త ధరించిన కోటును వీరు కూడా అలానే ధరిస్తారు, అతడు మాట్లాడిన రీతిగానే వీరునూ మాట్లాడుతారు, తన యొక్క తలను ఏ రీతిగా ఆడిస్తాడో వీరునూ అలానే ఆడిస్తారు, మరియు అతడు వ్యక్తీకరించుకొనినట్లుగానే వీరునూ చేస్తారు. అయితే వారికినూ మరియు నిజ ప్రవక్తయైన ఏలీయాకునూ వ్యత్యాసమున్నది ఎందుచేతననగా దేవుడు అతనికి శక్తిని అనుగ్రహించెను. అతడు రంగము మీద నుండి నిష్క్రమించుటకు సిద్ధముగానున్నప్పుడు, సుమారు తన 80వ ఏట వెళ్లిపోయెను. అతని వెనుక తన యొక్క కొనసాగింపు వర్తమానికుడు తనకు అవసరమని అతనికి తెలుసు దానినే నేను క్రీస్తు యొక్క వధువుకు మాదిరిగా చెప్పుచున్నాను. ఏలీయా ఎన్నడునూ ప్రవక్తల యొక్క పాఠశాలకు వెళ్లలేదు మరియు అచ్చట నుండి సహోదరుని తీసుకొనలేదు. ఏలీయా దేనికొరకైతే ఎదురు చూస్తున్నాడో దానిని వేదాంత కళాశాలలు ఉత్పత్తి చేయలేవు. అయితే దేవుడు దానిని చూచాడు, మరియు ఆ యొక్క ప్రవక్తను నడిపించాడు, ఏలీయా, ఒక వ్యవసాయకునితో ముడిపెట్టుకున్నాడు, పొలమును సేద్యపరుస్తున్నటువంటి ఒక యవ్వనస్తునితో; ఇది మీకు చూపిస్తున్నదేమనగా అనేకమంది బలశూరులు, గొప్పవారు పిలువబడలేదు గానీ దేవుడు ఆయన యొక్క మహిమను చూపించుటకు మరియు తనను తాను బయలుపరుచుకొనుటకు ఈ లోకము యొక్క పనికిరాని పాత్రలను ఎన్నుకొనియున్నాడు.

కావున ప్రభువు ఈ మహా ప్రవక్తయైన ఏలీయాను... ఎలీషాను కలుసుకొనుటకు నడిపించెను. మరియు

ఎలీషాను మనము ఎచ్చట కనుగొనగలమనగా నేలను సేద్యపరుస్తున్న స్థలములో. అతడు ఒక నిదానమైన త్రోవలో వెళ్లుచున్నాడు. దేవుని వాక్యము నిదానమైనదని మీరెరుగుదురు. తాను ఏమి చేయుచున్నాడో దేవునికి తెలియును. ఏలీయా ఒక తిన్ననిదైన త్రోవను దున్నుచున్నాడు మీరు తిన్నని త్రోవలు దున్నునప్పుడు ఆ యొక్క ఎద్దులు అవసరమని మీకు తెలియును, మరియు మీరు అటు ఇటూ చూస్తూ మరియు పగటి కలలు కంటూ తిన్నగా దున్నలేరు; మీరు మీ యొక్క ముఖమును ముందుకు తిన్నగా పెట్టవలసియున్నారు, నేడు సంఘము కూడా అలానే చూస్తున్నది, మీ యొక్క ముఖమును ముందకు తిన్నగా పెట్టవలెను. ఓ అబ్బాయీ, అతడు అలా దున్నుకుంటూ వెళ్లుచుండగా, అటు ఇటూ చుట్టూ చూచినచో, అప్పుడు అతడు ఒక మొద్దును గానీ లేక రాతిని గానీ గుద్దుకొనును అప్పుడు ఆ యొక్క పిడి అతని ముక్కు మీదకి వచ్చి గుద్దును. కావున అతడు సహనమును మరియు విధేయతను నేర్చుకొనెను; కావున అతడు తిన్నని సాలును దున్నుట నేర్చుకొనెను.

దేవుని ప్రవక్త రంగము మీదకి వచ్చినప్పుడు, అతడు ఎలీషాతో సంబంధము పెట్టుకొనెను ఆ ఎలీషానే నేనిప్పుడు క్రీస్తు యొక్క పెండ్లికుమార్తెకు మాదిరిగా చూపించుచున్నాను, అలా వెళ్తూవుండగా అతని పైనున్న దుప్పటి ఇతని పైకి వచ్చెను. దేవుని యొక్క శక్తితో సంబంధము కలిగియుండుటకు ఎలీషాకు అది కావలసియున్నది-- దాని యొక్క రుచిని కలిగియుండుట. ఏలీయా కలిగియున్న అదే శక్తిని ఎలీషా కోరుకొనియున్నాడు. కావున ఈ యొక్క అంత్యకాలములోనున్న వధువు కూడా దానినే కలిగియుండవలసియున్నది. ఒక నిజ క్రీస్తు యొక్క వధువు ఇలా చెప్పును, "ఇది ఇంకా సంపూర్తి కాలేదు." ఒక నిజ క్రీస్తు యొక్క వధువు ఏమి చెప్పుచున్నదనగా, "విలియం బ్రాన్‌హాం గారితోనే అంతా అయిపోలేదు." ఆమె తన యొక్క ముఖమును తిన్నగా ముందుకు పెట్టుకొని, ఒక తిన్ననిదైన రేఖను దున్నును మరియు ఇలా చెప్పును, "విలియం బ్రాన్‌హాం గారి దినముల తరువాత ఇంకా ఎక్కువ రావలసియున్నది, మరియు అదియే క్రీస్తు యొక్క వధువు కొరకు రాబోవుచున్నటువంటి రెండింతల ఆత్మ శక్తి."

**దేవుని యొక్క శక్తి కొరకు దేవునిని అడగండి**

**ప్రవక్త మాట:** E-55, దేవుని యొక్క సేవకుడు దేవునిని అడగవలసియున్నాడు. అతడు దేవుని మీద ఆధారపడాల్సియున్నాడు, తన యొక్క సంఘము మీద కాదు, తన యొక్క వస్త్రము మీద కాదు. అతడు దేవుని మీద ఆధారపడాల్సియున్నాడు. అసాధ్యమైన వాటిని గూర్చి అతడు దేవునిని అడగవలసియున్నాడు. అసాధ్యమైన వాటిని సాధ్యము చేయుటకు దేవుని యొక్క శక్తి కొరకు మీరు దేవునిని అడగవలసియున్నారు. మనము మెస్సీయా యొక్క సేవకులమైనచో, మనము మెస్సీయా యొక్క శక్తిని కూడా కలిగియుండవలసియున్నాము.

మరియు ఆయన దీనిని మనకు వాగ్దానము చేసెను, "నేను ద్రాక్షా వల్లిని; మీరు తీగలు. (ఉపయోగించబడిన వస్త్రము 56-1206).

**నేను నా యొక్క శక్తిని కుమ్మరించెదను**

**ప్రవక్త మాట:** E-23, దేవుడు ఈ యొక్క చివరి దినములలో ప్రత్యక్ష్యము కావలసియున్నాడు, ఎందుకనగా ఆయన చేసిన విషయములనే మరలా చేయుటకు. లేఖనమును నెరవేర్చుటకు. ఆయన చెప్పెను, "అంత్యదినములలో నేను దానిని చేయుదును, నేను నా యొక్క శక్తిని కుమ్మరించెదను." (యేసు యొక్క పునరుత్థానము 56-0405).

**రెండింతల శక్తి**

**ప్రవక్త మాట:** E-23, మరియు గుర్తించుకొనండి, ఆయన చెప్పెను, "తొలకరి వర్షమును మరియు కడవరి వర్షమును ఇచ్చెదను. మరియు కడవరి వర్షములో మరలా తొలకరి వర్షమును మరియు కడవరి వర్షమును కలసి వచ్చును." ఒక రెండింతల శక్తి. హల్లెలూయ. (యేసు యొక్క పునరుత్థానము 56-0405).

**దేవుడు ఆయన యొక్క ఆత్మను కుమ్మరించునప్పుడు**

**ప్రవక్త మాట:** E-23, పిమ్మట మనము తొలకరి వర్షము దేనిని ఉత్పత్తి చేసియున్నదో దానిని మనము చూసినచో, మరి కడవరి వర్షము ఇంకా ఎంతగా ఉత్పత్తి చేయును? దేవుడు ఆయన యొక్క ఆత్మను

కుమ్మరించునప్పుడు, సూచనలు మరియు అద్భుతములు జరుగును. కొద్ది దినముల క్రితము నేను చెప్పిన రీతిగా, మరియు దానిని మీ యొక్క ప్రియ కాపరి గారు, "సర్వ శక్తుడు మాట్లాడునప్పుడు అద్భుతములు జరుగును" అని చెప్పిన రీతిగా అది జరుగును. అది జరుగును. (యేసు యొక్క పునరుత్థానము 56-0405).

ఈ సంవత్సరములన్నింటి గుండా గమనించండి, మనమెరిగినంత మట్టుకు అతడు (ఎలీషా) అతని మీదకి ఒక్క బాప్తిస్మమనే వస్త్రము పైకి వచ్చెను. అయితే సంవత్సరముల గుండా దేవుడు అతని యొక్క ప్రవర్తనను ఒక స్థానములోనికి అనగా దేనికైతే అతడు పిలువబడియున్నాడో, ఆ యొక్క దుప్పటిలోనికి అతడు ఒక ప్రభువు యొక్క సేవకునిగా సరిపోవుటకు మలచియున్నాడు. ఏలీయా ఎలీషాను సందర్శించినప్పుడు, ఎలీషా పరిశుద్ధాత్మ యొక్క రుచిని చూచాడు, అతడు అనుభవించినదంతయూ ఏమనగా ఆ యొక్క దుప్పటి వస్త్రమును ముట్టుకొనుటయే. అతడు ఆ యొక్క దేవుని గొప్ప వరమును చూచినప్పుడు, ఆ యొక్క గొప్ప దైవజనుడు మరియు తన యొక్క హృదయములో మండుచున్నది, అతడు అప్పుడు ఎరిగినదేమనగా, పొలమును దున్నుట కన్నా ఇంకా ఒక గొప్ప విషయమున్నదని. అప్పుడు అతడు తన యొక్క ఎద్దులన్నింటిని తీసుకొని మరియు దున్నుటకు ఉపయోగించిన పరికరములన్నింటిని తీసుకొని అచ్చట నుండి నేరుగా తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లి, వారికి ముద్దు పెట్టి ఇక వారికి వీడ్కోలు చెప్పాడు. అతడు సమస్త విషయములకు మంటను వెలిగించాడు మరియు వాటినన్నింటిని ప్రభువుకు సమర్పించేశాడు.

"సహో॥ కెన్నీ గారూ అది ఏమిటి?" ఈ యొక్క ఎలీషా గారు అమ్మబడ్డారు. అతడు ఇంతకు ముందు దేనినైతే కలిగియున్నాడో దానికన్నా గొప్ప విషయము అతని యొద్దకు వచ్చియున్నదని ఎరిగియున్నాడు కావున ఆ గొప్ప దానిని కోరుకున్నాడు. దానికి ఏమి కారణమైనది? అచ్చట ఒక అగాధము అగాధమును పిలుచుచున్నది. ఆ యొక్క దైవజనునిలోనున్న దేవుని యొక్క ఎన్నిక అది. ఎలీషా ఇప్పుడు ఏలీయాను సందర్శించుచున్నాడు మరియు అతడు సమస్తమును విడిచిపెట్టుటకు సిద్ధముగానున్నాడు, పిమ్మట ప్రభువును వెంబడించుటకు తీర్మానము తీసుకున్నాడు చూడండి దేవుడు ఆయన యొక్క వస్త్రమును నీకు సరిపోయినట్లుగా చేయడు. **ఆయన వస్త్రానికి నీవే సరిపోయినట్లుగా చేసుకోవాలి**. అప్పుడు అతడు సమస్తమును కాల్చివేసిన పిమ్మట అతడు అమ్మబడ్డాడు, పరిచర్య కొరకు తీర్మానించుకొన్నాడు, అచ్చట ఏలీయా చెప్పెను, "నేను ఇచ్చుటకు వచ్చియున్నాను, అయితే నేను ఇచ్చట నుండి కొంత ప్రయాణము చేయవలసియున్నది." ఎలీషా చెప్పెను, "నేను కూడా నీతో వచ్చెదను." ప్రభువు వారిద్దరినీ ఒక్కటిగా కలిపాడు. అప్పుడు ఏలీయా అనేక ప్రదేశాలకు వెళ్లాడు. దేవుని ప్రవక్తయైన ఏలీయా దేవుని వాక్య విషయములో ముక్కు సూటి మనిషి ఆ మార్గమంతయూ ఎలీషాను వెనుకకు వెళ్లిపొమనటానికే చెప్పేవాడు, ఎందుచేతననగా దేవుని యొక్క వాక్యము ఎంత కచ్చితమైనదో అతనికి తెలుసు. ఎందుకనగా ఆ యొక్క అబ్బాయి మనసు దేవుని యొక్క వాక్యము పైన నిదానముగా లేనిచో అప్పుడు ఆ మార్గమంతటిలో ఎలీషాకు ఏ ప్రయోజనమునూ లేదు.

నేటి బోధకులు, స్త్రీలు ఎత్తు మడాల చెప్పులు వేసుకొనుటకు అనుమతించుట, వారి జుత్తు కత్తిరించుకొనుట మొదలగు వాటిని అనుమతించు బోధకులు లాంటి వ్యక్తి ఏలీయా కాదు (రాజీపడువాడు కాదు) సహో॥ బ్రాన్‌హాం గారు కూడా వాటికి వ్యతిరేకముగా ప్రసంగించిరి. సహో॥ బ్రాన్‌హాం గారు ఎత్తు మడాల చెప్పులకు వ్యతిరేకముగా ప్రసంగించిరి. సహో॥ బ్రాన్‌హాం గారు నీతినియమాలను గూర్చి, స్వచ్ఛమైన జీవితమును గూర్చి, దేవుని వాక్యములో ఎంత పరిశుద్ధముగా ఉండాలో వాటిని గూర్చి బోధించెను, ఇతడు తిన్ననిదైన వర్తమానమును బోధించెను, మరియు క్రీస్తు యొక్క వధువును, సంఘమును నేడు నిర్మించుటకు ప్రయత్నించెను.

అయితే ఎలీషాను గమనించండి. అతడు ఈ యొక్క దేవుని సేవకుని వెనుకకు తిరిగేటట్లుగా ప్రయత్నించెను ఇది నేడు కొంతమంది బోధకులు చేయుచున్నట్లుగా లేదు వారు దేవుని సంఘములో చేయుచున్నదంతా ఏమనగా ఎల్లప్పుడూ దశమభాగములు మరియు ప్రతిష్ఠార్పణల కొరకే. నేటి అనేకమైన బోధకులు ప్రజల యొక్క రక్షణ కన్ననూ డబ్బుకే అధిక ప్రాధాన్యతనిచ్చుచున్నారు, అట్టి స్థితిలో ఉండి కూడా ప్రజలకు కుమ్మరింపు వాగ్దానమునిచ్చుటకు

ప్రయత్నించుచున్నారు. అయితే కృపా నిబంధన సంఘంలో ఉన్న మనమందరమూ కూడా ఆ వాగ్దానము పొందుట కొరకు ప్రయత్నించుచున్నాము. సంఘము కొరకు సహో॥ లాంబర్ట్ గారు చేసిన ప్రయత్నము అదియే... "నేడు మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు రావాలని"... "పెంతెకొస్తుకు మరలి వెళ్లుట" ఏలీయా రంగము మీద నుండి నిష్క్రమించుటకు సిద్ధమాయెను, అతడు వెళ్లిపోతూ వెళ్లిపోతూ ఆలోచించినదేమనగా, తాను కలిగియున్న అదే శక్తిని వేరొక వ్యక్తి మీదకి పంపబడినచో బాగుండునని.

***

## రెండింతల శక్తిని పొందుకొనుటకు ఎలీషా నిశ్చయించుకొనెను.

సహో॥ బ్రాన్‌హాం గారు వచ్చి నేడు మనకు ప్రసంగించుటలో గల ఆయన ఆలోచన ఏమిటి? "మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు." అయితే దైవజనుడైన ఎలీషా అతడు ఒకసారి వచ్చి ఆ యొక్క వస్త్రములు సందర్శించినప్పుడు మరియు ఆ యొక్క దేవుని శక్తిని సందర్శించినప్పుడు ఇక అతడు వెనుదిరగలేకపోయాడు. అతడు తన మార్గమంతటిలో దీనితోనే ప్రయాణించాలనుకున్నాడు. ముందైతే ఏలీయా మాత్రము ఎలీషాని మార్గమంతటిలో వెనుకకు త్రోసిపుచ్చుటకే ప్రయత్నించాడు. పరీక్షలు మరియు సమస్యలు మార్గమంతటి గుండా వచ్చాయి. ఎలీషా తన యొక్క దినాన రెండింతల శక్తిని పొందుకొనుటకు ఏలాగైతే నిశ్చయించుకొన్నాడో నీవు మరియు నేనునూ ఇచ్చట పరిశుద్ధాత్మ కుమ్మరింపును పొందుకొనుటకు నిశ్చయించుకొనవలెను.

### రెండింతల శక్తి ఎన్నడైననూ అవసరమవుతుంది అంటే అది ఈ దినాన మాత్రమే

**ప్రవక్త మాట:** E-20, వారు యోర్దానుకు వెళ్లిరి. వారు దానిని దాటిరి మరియు ఏలీయా అడిగెను, "నేను నీ కొరకు ఏమి చేయవలెనని కోరుచున్నావు?"

అతడు అడిగెను, "నీపైనున్నటువంటి ఆత్మలో నాకు రెండింతల ఆత్మ కావాలి." చేయుటకు పని ఉన్నదని అతడు ఎరుగును. అతడు అడిగెను, "రెండింతల శక్తి" ఒక మంచి వెచ్చనైన అనుభవాన్ని అడుగలేదు, ఒక మంచి కరచాలనము అడుగలేదు, లేక వేరే సంఘముతో ఒక మంచి సహవాసమును అడుగలేదు; అయితే నేడు ఏదైతే యోగ్యమైనదో ఆ యొక్క రెండింతల శక్తి నాకు కావాలి.

నేను మీకు చెప్పుచున్నదేమనగా దేవుడు ఒక మనిషిని ప్రపంచ పని కొరకు నియమించినప్పుడు, ప్రపంచము పొందుకున్న దాని కన్నా అతడు యోగ్యమైనదే పొందుకొనవలసియున్నాడు. సంఘము పొందుకొనే దాని కన్నా అతడు మంచిది పొందుకొనియుండాలి. అతడు రెండింతల శక్తి పొందుకొనవలసియున్నాడు. రెండింతల శక్తి అవసరమనుకునే కాలము ఉన్నచో ప్రజల యొక్క రాజ్యములలోనికి అది ఈనాడే అవసరమైయున్నది. (ఉపయోగించబడిన అంగీ 56-1125 ఉ॥).

ఏలీయా చెప్పెను, "మంచిది, నేను నీ కొరకు ఏమీ చేయవలెనని కోరుచున్నావు? నేను వెళ్లిపోవుటకు సిద్ధముగానున్నాను." మరియు ఎలీషా చెప్పెను, (ఓ అబ్బాయీ, అది ఒక ఆత్మావేషమని నీకు తెలియదా... అది అతనిని తాకింది) "నీ యొక్క ఆత్మలో రెండింతల పాలు నా మీదకి వచ్చును గాక." అతడు చెప్పెను, "నీవు కష్టమైనది అడిగియున్నావు." (అయితే దేవునికి సమస్తమునూ సాధ్యమే) అతడు చెప్పెను, "నీవు చాలా కష్టమైనది అడిగియున్నావు. ఏది ఏమైనప్పటికీ నేను వెళ్లిపోవుట నీవు చూచినచో నీవు దానిని పొందుకొనెదవు." అది ఏమిటి అనగా, అది ఎలీషాకు చేయబడిన వాగ్దానము.

గమనించండి నేడు క్రీస్తు యొక్క వధువు కూడా ఒక వాగ్దానమును కలిగియున్నది, మరియు అది వారు పెంతుకొస్తు దినమున కలిగియున్న అదే రకమైన శక్తి మరియు దాని కన్నా గొప్పదియు కూడా. విలియం బ్రాన్‌హాం గారిలో పెట్టబడిన సమానమైన అదే శక్తిని ఒక వాగ్దానమును నేడు కూడా మనము కలిగియున్నాము మరియు దాని కన్నా ఎక్కువ కూడా... అనేకులమైన సభ్యులముగా. సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పినదేమనగా, ఆ యొక్క ఘడియ వచ్చుచున్నది, ఆ యొక్క అభిషేకము సమస్త సంఘమును తాకబోవుచున్నది, ఏ అభిషేకముతోనైతే అతడు తాకబడియున్నాడో ఆ అభిషేకముతోనే. అతడు చెప్పినదేమనగా, వారు మాట పలుకుదురు (పలుకబడిన మాట) అప్పుడు అది కచ్చితముగా అచ్చట సృష్టి జరుగును.

వారు అలా వెళ్తూ ఉండగా, వారు యొర్దాను వైపుగా వెళ్లుచున్నారు. వారు ప్రవక్తల వేద పాఠశాల గుండా దాటి వెళ్లుచున్నారు. అప్పుడు ఏలీయా ప్రవక్త గారు ఎలీషాతో చెప్పినదేమనగా, "బహుశా మీరిచ్చట ఉండిపోండి. ఇచ్చటనున్న అబ్బాయిలు మంచి సందేశములు బోధించుచున్నారు." అలాగే మంచిగా మాట్లాడుతుంటారు కదా. మరియు మీరెరిగినట్లుగా చాలా భిన్నమైన బోధనలు వారి యొక్క తర్జుమాలతో కలసియున్నవి, నేడు కొన్ని ఈ

యొక్క అబద్ధ ప్రవక్తల మధ్య ఉన్న రీతిగా. అయితే ఎలీషాకు మాత్రము దానిలో ఏ భాగస్వామ్యమునూ లేదు. అతని యొక్క నేత్రములు మాత్రము దేవుని వాగ్దానము మీదనే కేంద్రీకృతమైనవి, ఈనాడు నీవును మరియు నేను కూడా అట్టి రీతిగా ఉండవలసియున్నాము. అది ఏమిటి? అది ఒక వాగ్దానము. ఎలీషా వెళ్లిన ప్రతీ చోట్లకు అతడు తన యొక్క నేత్రములను ఆ వాగ్దానము మీదనే పెట్టుచున్నాడు. ఆ యొక్క మాదిరిని మీరు గ్రహించారా? నేడు ఆ యొక్క మాదిరి ఏమనగా, సంఘము వారి యొక్క నేత్రములను నేడు మన యొక్క వాగ్దానము మీదనే పెట్టవలసియున్నారు. దేవుడు సహో॥ బ్రాన్హాం గారిని కేవలం పంపించుట మాత్రమే నేడు మన యొక్క వాగ్దానము కాదు, అయితే నేటి మన వాగ్దానమేమనగా పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపును పొందుకొనటమే.

ఇప్పుడు ఏలీయా మరియు ఎలీషా కలసి వెళ్తున్నటువంటి స్థలాలలో ఆగియున్నారు... బేతేలు, యెరికో మరియు యొర్దాను వారు ప్రవక్తల వేద పాఠశాలలను ఎదుర్కొంటూ వెళ్లారు మరియు వారు తప్పుడు వైఖరులను ఎదుర్కొంటూ వెళ్లారు. ప్రవక్తల పాఠశాల నుండి కొంతమంది సేవకులు ఎలీషా గారితో ఇలా చెప్పారు, "నీ యొక్క గురువు గారిని నేడు ప్రభువు నీ యొక్క తలపై నుండి తీసుకొని వెళ్లిపోతారని నీవెరుగవా?" అతడు చెప్పెను, "అవును, నేను దానిని ఎరుగుదును; అయితే మీరు ఓపికతో ఉండండి." వారి యొక్క వైఖరి తప్పైనది. ఆ యొక్క వైఖరి అనేది ఎలీషాగారిని మార్చివేసి యోర్దాను నుండి పరిశుద్ధాత్మ యొక్క రెట్టింపు ఆత్మాభిషేకముతో వెళ్లుటకు ఉపయోగపడినది.

సహో॥ బ్రాన్హాం గారు చెప్పినదేమనగా, అననీయ మరియు సప్పీరాలు సంఘములో మరియొకసారి బయలుపరచబడబోవుచున్నారు. మనము తప్పుడు వైఖరితో ఉండరాదు అయితే అది రాబోవుచున్నదని మనకు తెలియును.

**ప్రవక్త మాట:** 205, సంఘము పుత్రస్వీకారము కొరకు ముందుగానే నిర్ణయింపబడవలసియున్నది, ఒక మనిషిని అచ్చుటకు... దేవుడు ఒక మనిషిని తీసుకొని అతనిని ఆ కుటుంబములోనికి దత్తత చేస్తాడు మరియు అతనికి ఏదో ఒకటి అనుగ్రహిస్తాడు... మొట్టమొదటిగా, దానిని ప్రయత్నించండి మరియు అది సత్యమో కాదో చూడండి. పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నదేమనగా ప్రతీ ఆత్మను పరీక్షించమని. ఈ మనుష్యుడు ఒక విషయమును ప్రకటించుకొనుచున్నాడు; దీనిని ప్రయత్నించి మరియు అది సరియో కాదో పరీక్షించండి. అది సరియైనచో, దానితో ముందుకు కదలండి. పిమ్మట, "ప్రభువా మాకు ఇంకా ఏదో పంపించండి" అని చెప్పండి. ముందుకు కదులుతూనే ఉండండి (చూచారా?); నేరుగా అలా కదులుతూ, ఇలా చెప్పండి, "ప్రతీ ఒక్క వ్యక్తి కూడా తన యొక్క స్థానమును తీసుకొనును." పిమ్మట దేవుని యొక్క సంఘము దాని యొక్క స్థానములో ఉండుటను మీరు చూడగలరు. అప్పుడు ఫిలిష్తీయులు దానిని పట్టుకొని వెళ్లుదురు. పొట్టి నిక్కరలు పోవును, జుత్తు క్రింది వరకు పెరుగును, ముఖములు కడుగుకొనబడును, సిగరెట్లు మాయమైపోవును. అది నిజము. సంఘము దాని యొక్క బలీయమైన శక్తిని పొందుకొనుట ప్రారంభమైనప్పుడు, వారు మరలా అననీయ సప్పీరాలను మరియు అలాంటి వారిలో కొంతమందిని కలిగి ఉండబోవునప్పుడు. అవునండి. ఆ యొక్క పరిశుద్ధ సంఘము దాని యొక్క స్థానములో నిలువబడినప్పుడు మీరు దానిని చూచెదరు, దేవుని కుమారులు ఉంచబడాల్సిన స్థానములో ఉంచబడెదరు, దేవుని యొక్క కుటుంబములోనికి స్వీకరించబడుదురు, **శక్తి కలిగిన సంఘము అచ్చట దాని యొక్క మహిమలో నిలువబడును. ఓహో, దాని కొరకే ఆయన వచ్చుచున్నాడు.**

దేవుడు ఆయన యొక్క ఉజ్జీవము కొరకు ఎలీషాకు తర్ఫీదునిచ్చిన రీతిగానే ఈనాడు సంఘమునకు కూడా ఆయన తర్ఫీదునిచ్చుచున్నాడు.

**స్వీకరించుటకు మలచబడిన ఒక వ్యక్తిని కనుగొనేంత వరకు దేవుడు ఒక ఉజ్జీవమును పంపజాలడు**

**ప్రవక్త మాట:** 6-2, నిజాయితీ గల హృదయముల నుండి, రేడియోలు మరియు అనేక స్థలముల నుండి మేము వినుచున్న కేక ఏమనగా: "ప్రభువా మా దినములలోనే ఉజ్జీవమును పంపించండి." మరియు సర్వ ప్రపంచ వ్యాప్తముగానున్న క్రైస్తవుల నుండి వస్తున్నటువంటి లేఖలు నుండి కూడా మేము అదే కేక వింటున్నాము మరియు

అది మీ యొక్క హృదయమునకు ఏదో ఒకటి చేయును. ఇది ఆత్మావేషము గలది, ఇది పైకెత్తవలసినది, దేవుని యొక్క ప్రజలు ఉజ్జీవము కొరకు రోధించుట విరినప్పుడు అది ప్రాణములను తెప్పరిల్లజేయుచున్నది.

మరియు దేవుడు ఒక వాగ్దానమును చేసెను: "నా నామమున ప్రజలు ఎచ్చటైతే కూడికొని నన్ను ప్రార్థించుదురో అప్పుడు వారి మొఱ్ఱలను నేను ఆకాశము నుండి వినెదను."

"మరియు అలా, ఈ రాత్రి మనము, దానిని గూర్చి ఆలోచించుట కోరుచున్నాము, మరియు గుర్తించుకొనండి ఈ యొక్క కేక మధ్యలో, దేవుడు దానిని పంపించజాలడు అనగా స్వీకరించుటకు మలచబడిన ఒక వ్యక్తిని కనుగొనేంత వరకు దేవుడు ఒక ఉజ్జీవమును పంపజాలడు. **మనుష్యులను కనుగోలేనంత వరకు మనము ఉజ్జీవమును కలిగియుండలేము...** దేవుడు పిలిచిన మనుష్యులను, దేవుడు తర్ఫీదునిచ్చిన మనుష్యులను. అయితే వారు విద్య ద్వారా గానీ లేక వేదాంత పాఠశాల ద్వారా గానీ తర్ఫీదు పొందిన వారు కాకూడదు, గానీ విశ్వాసములో కరడుగట్టిన మనుష్యులు అనగా దేవుడు ఆయన యొక్క కఠినమైన శిక్షణా పాఠశాల ద్వారా వచ్చిన మనుష్యులు అనగా కొలిమిని త్రొక్కుటకు కూడా భయపడని వారు మరియు దేవుని సన్నిధిలోనికి వచ్చి ఆయన యొక్క సన్నిధిని అనుభవించినవారు మరియు ఆయన యొక్క సర్వ శక్తిని మరియు ఆయన యొక్క స్వస్థతా శక్తిని ఎరిగియున్నవారు, జీవము గల దేవుని ఎరుగుటకు తర్ఫీదు పొందినవారు కావలయును. అదంతయూ సరియే, వారిని వాక్యము ద్వారా తర్ఫీదునివ్వవలసియున్నది, అయితే అక్షరము చంపును గానీ ఆత్మ జీవింపచేయును. (దేవుడు పిలిచిన మనిషి 58-1005 సా॥).

**మనము ఈ యొక్క ఉజ్జీవమును కలిగియుండుటకు ముందు, దేవుడు మనుష్యులను పిలిచి మరియు శిక్షణ ఇవ్వవలసియున్నాడు**

**ప్రవక్త మాట:** 6-5, మరియు మనము ఈ యొక్క ఉజ్జీవమును కలిగియుండుటకు ముందు, దేవుడు మనుష్యులను పిలిచి మరియు శిక్షణ ఇవ్వవలసియున్నాడు. (దేవుడు తర్ఫీదునిచ్చిన మనుష్యులు) ఈ యొక్క వర్తమానమును మోసుకొనిపోవుటకు అవసరం. మరియు వారికి ఎదురుగా ఎటువంటి వ్యతిరేకత ఉన్ననూ వారు లెక్క చెయ్యరు. వారు మండుచున్న కొలిమిలోనికి కూడా వెళ్లుటకు ఇష్టపడి ఓడించుదురు లేక సింహముల బోనులోనికి కూడా వెళ్లుదురు లేక ఎచ్చటకైననూ వెళ్లుదురు; వారు వెళ్లుటకు సిద్ధముగా ఉందురు, ఎందుచేతననగా వారు దేవుని యొక్క సన్నిధిలో ఉన్నామని ఎరిగి మరియు దేవుడు వారితో ఉన్నాడని ఎరుగియుందురు గనుక. అది విజయమైనా లేక ఓటమైనా సరే వారు ఏ తేడా లేకుండా నిల్చుందురు.

అట్టి రకమైన శిక్షణను దేవుడు తన మనిషికి ఇచ్చుచున్నాడు. మరియు దేవుడు అలా చేస్తాడా అని ఆలోచించుటకు కూడా ఇది చాలా విడ్డూరముగానున్నది... దేవుడు తన జనులను అలా చేస్తాడా, అయితే ఆయన చేస్తాడు.

మనము ఒక ప్రాచీన పాటను కలిగియున్నామని మీరెరుగుదురు, అదేమనగా "కొంతమంది నీటి ద్వారానూ, కొంతమంది జలముల ద్వారానూ, కొంతమంది బలమైన పరీక్షల ద్వారానూ, అయితే అందరునూ రక్తము ద్వారా వచ్చిరి." **దేవుడు ఆయన యొక్క ప్రజలను శుద్ధీకరించుటకు గొప్ప పరీక్షల గుండా నడిపిస్తాడు**, మరియు కొన్ని సార్లు దానిని కొన్ని సంవత్సరములుగా చేస్తాడు. మరియు ఈ రాత్రి నామట్టుకైతే, నేను నమ్ముచున్నదేమనగా ఆ మొదటి వరుసను తాకుటకు దేవుడు ఆట్టి మనుష్యులకు ఇప్పుడే శిక్షణనిచ్చుచున్నాడు, అనగా అట్టి మనుష్యులు వాటి గుండా వెళ్లుచున్నారు మరియు కాలము సహితము వారి పాదముల నుండి వణికిపోయెను. కొన్ని సార్లు సమస్త విషయములూ పతనమైనట్లుగా కనిపిస్తుంటాయి అయితే ఇంకనూ దాని మధ్యన, వారు ఎరిగినదేమనగా ఆ యొక్క జీవము గల దేవుడు వారి యొక్క ముఖమును ముందు ఉంచి ముందుకు కొనసాగింపచేస్తాడు. (దేవుడు పిలిచిన మనుష్యుడు 58-1005సా॥).

**దేవుడు సహజాతీతమైన రాజ్యములలో ఏదో ఒకటి చేయుటకు సిద్ధమైనప్పుడు**

**ప్రవక్త మాట:** 7-5, దేవుడు సహజాతీతమైన రాజ్యములలో ఏదో ఒకటి చేయుటకు సిద్ధమైనప్పుడు ఆయన సాధారణముగా ఒక మనిషిని కలిగివుంటాడు అతనిలో ఆయన తన నమ్మకముంచుతాడు మరియు అతనిని అభిషేకిస్తాడు, మరియు అతనిని బయటకు పంపిస్తాడు, మరియు అట్టి వ్యక్తి ఆ పని చేయుటకు భయపడడు.

"అట్టి రకమైన మనుష్యులు నేడు మనకు అవసరము... అంతే గానీ పేరుగాంచిన పండితులు కాదు, అయితే దేవుని యొక్క పునరుత్థాన శక్తిని ఎరిగిన మనుష్యులు కావాలి. (దేవుడు పిలిచిన మనుష్యుడు 58-1005సా॥).

**దేవునికి పిరికివారు అవసరం లేదు**

**ప్రవక్త మాట:** 10-1, ధైర్యము: దేవునికి పిరికివారు అవసరం లేదు. నీవు ఆయన యొక్క వాక్యమును తీసుకొనుటకు భయపడినచో మరియు ఆయనను నమ్ముటకు భయపడినచో దేవుడు నిన్ను ఉపయోగించుకొనడు. ఆయనకు పరాక్రమము కలిగిన మనుష్యులు కావాలి, ప్రభువు చెప్పినది తప్ప మరి దేనికినీ తలవంచని మనుష్యులు కావాలి. అట్టి రకమైన వారితో ఆయన కదులుతాడు. సంఘము ఏమి చెప్పినా అనవసరం, కాపరి ఏమి చెప్పినా అనవసరం, సంఘము దేని కొరకు నిలబడినా సరే అట్టి వ్యక్తి మాత్రము దేవుని కొరకును మరియు నీతి కొరకునూ మరియు ఆయన వాక్యము కొరకునూ నిలువబడతాడు. అట్టి రకమైన మనుష్యులు మనకు కావాలి... దేవుడు ఈ దినాలలో ఆయన యొక్క ఉజ్జీవమును పంపిస్తాడు అనగా దేని కొరకైతే ఆయన ప్రజలు ప్రార్థన చేయుచున్నారో దానిని. (దేవుడు పిలిచిన మనుష్యుడు 58-1005సా॥).

ఆ ప్రవక్త రంగము మీద నుండి నిష్క్రమించుచున్నాడు. అతడు చెప్పెను, "నేను వెళ్లిపోవుచుండగా నీవు నన్ను చూచినచో నీవు దానిని పొందుకొనెదవు." ప్రియులారా, ఏలీయా వెళ్లిన ప్రతీ స్థలమునకు ఎలీషా కూడా వెళుచూ, అతనిని గమనిస్తూ మరియు అతనికి దగ్గరగా వెళ్లెను. బహుశా ఇతడు కూడా అతనికి చాలా దగ్గరగా వెళ్లెను. "నాకు కొంత ఖాళీ ఉంచు!" అతడు అలా వెళ్లిపోవుచూ ఉండగా, ఇతడెలా నిద్రించగలడు? నేను ఊహిస్తున్నదేమనగా ఒక కంటిని తెరిచివుంచాడు. ఏలీయా కదులుచుండుట మీకు తెలుసా? మరియు ఆ యొక్క దైవజనుడు ఎచ్చటకు వెళ్లుచున్నప్పటికీ ఎలీషా యొక్క కన్నులు ఆ యొక్క వాగ్దానము మీదనేవున్నవి.

కావున నేడు సంఘము కూడా అదియే చేయవలెను. బహుశా మీ యొక్క సహచరులు ఆ యొక్క వాగ్దానము నుండి మీ కన్నులను తప్పించుటకు ప్రయత్నించినచో, అప్పుడు వారిని మీ నుండి వెళ్లిపోనివ్వండి. మీ ప్రియమైన వారు ఈ యొక్క వాగ్దానమును నమ్మనిచో మరియు ఈ యొక్క కుమ్మరింపు విషయములో వారు మీతో గొడవ పడుచున్నచో అప్పుడు వారిని మీ నుండి వెళ్లిపోనివ్వండి. ఈ అంత్యకాలము కొరకు దేవుడు వాగ్దానము చేసినటువంటి వాగ్దానము మీదనే మీ కన్నులను నిలపండి. అదియే ఎలీషా చెప్పినది. మరియు యేసు కూడా చెప్పెను:

***మత్తయి 10 37-40 "తండ్రినైనను తల్లినైనను నా కంటె ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడుకాడు; కుమారునైనను కుమార్తెనైనను నాకంటె ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడు కాడు; తన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపనివాడు నాకు పాత్రుడు కాడు. తన ప్రాణము దక్కించుకొనువాడు దాని పోగొట్టుకొనును గాని నా నిమిత్తము తన ప్రాణము పోగొట్టుకొనువాడు దాని దక్కించుకొనును. మిమ్మును చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనును; నన్ను చేర్చుకొనువాడు నన్ను పంపినవాని చేర్చుకొనును.***

వారు యోర్దాను వద్దకు వెళ్లిరి. అచ్చట ఆ మహా ప్రవక్త ఉన్నాడు, దేవుడు అతనిని గృహమునకు తీసుకొనుటకు సిద్ధముగానున్నాడు, మరియు ఎలీషా సంఘమునకు మాదిరిగానున్నాడు, దేవుని యొక్క వాగ్దానము మీద తన కన్నులు నిలుపుకొనియున్నాడు. ఓ, అతడు ఆ మార్గమున వెళ్లుచుండగా అతనిని నేను చూడగలను మరియు ఆ యొక్క ఏలీయా ప్రవక్త (విలియం బ్రాన్‌హాం గారు రంగము మీద నుండి నిష్క్రమించుటకు సిద్ధముగానున్నారు). ఈయన కూడా కోరుకొనినదేమనగా ఎవరో కొంతమంది ఈ యొక్క వాగ్దానము మీద వారి కన్నులుంచి ఈ యొక్క వర్తమానమును సరియైన క్రమములో ఉంచవలెనని కోరుకొనియున్నాడు. ఎలీషా యొక్క కన్నులు దేవుని యొక్క

ప్రవక్త పైననే యున్నవి మరియు అతని కన్నులు రెండింతల శక్తిని పొందుకొనుట పైనే నిలిపియున్నాడు. ఒక వ్యక్తి వృద్ధుడు మరియు మరియొక వ్యక్తి యవ్వనస్థుడు; ఒక వ్యక్తి వెళ్లిపోవుచున్నాడు, మరియు మరియొక వ్యక్తి వచ్చుచున్నాడు... అది వధువుకు మాదిరిగానున్నది. ఎలీషా ఒక సరియైన దర్శనమును కలిగియున్నాడు.

అతడు ఎంత వరకు వెళ్లియున్నాడో అంత వరకు లేచియున్నాడు, మరియు ఇప్పుడు ఆ ప్రవక్త రంగము మీదనుండి వెళ్ళుపోవు సమయము ఆసన్నమైనది. ఓహో, దేవునికి మహిమ! ఆ సమయములో, పరలోకము నుండి ఒక స్వరమును ఎలీషా విన్నాడు, బలమైన గాలి వంటి ధ్వనిని అతడు విన్నాడు. అది ఒక సుడిగాలి వంటిదని పరిశుద్ధ గ్రంథము చెప్పియున్నది. మరియు ఆ సమయములో దేవుని యొక్క దూతలు మరియు అగ్ని రథములు వచ్చుచున్నవి. ఏలీయా ఆ యొక్క అగ్ని రథములోనికి అడుగుపెట్టి ప్రభువుతో గృహమునకు వెళ్లుటకు సిద్ధమైనాడు. అయితే అతడు వెళ్లిపోవుటకు ముందుగా, సంఘము ఆ యొక్క వాగ్దానముపైన కన్నులు ఉంచుకొనవలసియున్నది, ఏలీయా తన యొక్క వస్త్రమును క్రిందికి జారవేశాడు. ఎలీషా దానిని పట్టుకొనియున్నాడు. ఎందుచేతననగా అతడు తన యొక్క నేత్రములను ఆ యొక్క వాగ్దానము పైననే ఉంచుకొనియున్నాడు గనుక, అతడు ఆ యొక్క నీతి వస్త్రమును పొందుకొనబోవుచున్నాడు.

ఇప్పుడు ముగింపులో ఏమి జరిగినదనగా అనేకమైన విమర్శకుల గది గుండా ఇతడు వెళ్లవలసియున్నాడని ఎరిగియున్నాడు. తన యొక్క మార్గము వెనుక దేవుని యొక్క వాగ్దాన విషయములో ఈ యొక్క అవిశ్వాసమును ఇతడు ఎదుర్కొనవలసియున్నదని ఎరిగియున్నాడు. అయితే గుర్తుంచుకొనండి, జలముల కొరకు వారు స్వస్థత అవసరత కలిగియున్నారు మరియు అదియే ఎలీషా తన యొక్క మార్గములో మొట్టమొదట చేయవలసియున్నాడు. అతడు ఇప్పుడు నూతనమైన కుప్పను**(Cruse)** పొందుకొని మరియు దానిలో ఉప్పును వేయవలసియున్నాడు... ఒక స్పష్టమైన ప్రత్యక్షత... మరియు జలములను స్వస్థపరచుట. మరియు బయట అచ్చటనున్న ప్రజలు ఎలీషా తిరిగి వెనుకకు వచ్చుట చూచినప్పుడు ఏలీయా ఏమైయున్నాడు అని చూచుచున్నారు. అతనిని వారు కనుగొనలేకపోయారని మీలో ఎంతమందికి తెలుసు? ఆ విషయము ఎలీషాను కూడా కలతపెట్టియున్నది. నేను చెప్పుటకు ప్రయత్నించుచున్నదేమనగా ఏలీయా కలిగియున్న అదే రకమైన శక్తి ఎలీషా మీదకి వచ్చెను, అచ్చట మాదిరి ఏమనగా ఎలీషా సంఘముకు మాదిరిగానున్నాడు. అయితే అప్పటితో అది ఇంకా అయిపోలేదు. అది కేవలం ప్రారంభం మాత్రమే.

కావున అతడు సుడిగాలిలోనికి వెళ్లిపోయెను మరియు ఎలీషా చెప్పెను, నా తండ్రీ నా తండ్రీ ఇశ్రాయేలీయులకు రథములును మరియు రౌతులును నీవే." అకస్మాత్తుగా ఏదో ఒకటి ఆయన పైకి పడివచ్చెను, మరియు అది అతనికి కచ్చితముగా సరిపోయినది... ఏలీయా యొక్క వస్త్రము ఇప్పుడు నేను చెప్పిన రీతిగా, అది ఒక మాదిరియైయున్నది. గుర్తుంచుకొనండి ప్రభువైన యేసు రంగము మీదకి వచ్చినప్పుడు, ఆయన బాప్తిస్మమిచ్చు యోహాను దగ్గరకు, నది వద్దకు వచ్చెను, ఆత్మ అప్పుడు పావురము వలే క్రిందికి దిగెను, పిమ్మట ఆయన తన యొక్క పరిచర్యకు వెళ్లెను. ఆయన నిష్క్రమించుటకు సిద్ధముగానున్నప్పుడు అనగా పెంతెకొస్తుకు ముందు, ఆయన ఆరోహణములో ఏలీయా వలే పైకి వెళ్లిపోయెను. ఆయన తన యొక్క ఆరోహణములో పైకి వెళ్లుచుండగా వారు ఆయనను చూచిరి. పిమ్మట ఆయన తన యొక్క "వస్త్రము" (ఒక మాదిరి)ను మరియు అది 120 మంది పైకి వచ్చెను. (అది అనగా పరిశుద్ధాత్మ బాప్తిస్మము అని అర్థము -తెలుగు సంపా॥). ఆయన కలిగియున్న అదే ఆత్మను వారు ఆ యొక్క శక్తిని పొందుకొనియున్నారు. ఆయన మాటలు వినండి: "నేను చేయు క్రియలు మీరునూ చేయుదురు" (ఇచ్చట ఇది వచ్చుచున్నది) "మరియు వాటికన్నా మరి గొప్పవియూ చేయుదురు" (దేవునికి మహిమ!) "మరియు వీటికన్నా మరి గొప్పవియూ మీరు చేయుదురు ఎందుకనగా నేను వెళ్లిపోవుచున్నాను గనుక. నేను తండ్రి వద్దకు వెళ్లుచున్నాను." ఆ యొక్క పెంతెకొస్తు దినమున, క్రీస్తు యొక్క వధువు రెండింతల ఆత్మ శక్తిని పొందుకొనియున్నారు. అదియే నేడు మీకునూ మరియు నాకునూ దాచబడిన నిధిగానున్నది.

**పెంతెకొస్తు యొక్క దేవునిని పిలుచుట-నేడు అవసరము**

**ప్రవక్త మాట:** E-54, అయితే నేను మీకు చెప్పుచున్నాను, ఒకానొక సమయము వచ్చుచున్నది, అప్పుడు మీకు ఏదో ఒక సంఘము యొక్క ప్రాచీన వస్త్రము మీకు కావాలి. సంఘమును ఆది దినాలలో కట్టిన ఆ దేవుడే మీకు అవసరం. సంఘము ప్రారంభ దినాలలో వారు దీనిని ధరించిన ఆ యొక్క దర్శనమునే మీరునూ కలిగియుండబోవుచున్నారు. అయితే నూతన పాఠశాలలు వచ్చియున్నవి మరియు ఆ రంధ్రములు దానిని తినివేసెను, మరియు సందేహములు మరియు మూఢనమ్మకములు మరియు వేదాంతములు మరియు విషయములు అవన్నియూ ఏమీ మంచిగా లేవు. పెంతెకొస్తు యొక్క దేవునిని పిలవండి. నేడు మనకు అదియే అవసరం. నిజముగా. (ఉపయోగించబడిన వస్త్రము 56-1206).

**సంఘముపైకి రెండింతల శక్తితో ఆత్మ మరలా వచ్చెను**

**ప్రవక్త మాట:** E-42, యేసుక్రీస్తు పైనున్న అదే పరిశుద్ధాత్మ ఆయన యొక్క శరీరము నుండి చినిగి, దానిలోనుండి జీవమును బయటకు తెచ్చుటకు, పాపములను పరిహారము కొరకు రక్తము చిందించుటకు మరియు దేవుడు ఆయన యొక్క శరీరమును లేపి పిమ్మట ఆయన యొక్క స్వంత సింహాసనము పైన కూర్చొండబెట్టి, ఆయన యొక్క కుడి పార్శ్వమున కూర్చుండబెట్టి పిమ్మట ఆయన యొక్క అదే పరిశుద్ధాత్మను అనగా క్రీస్తు పైనున్న దానినే సంఘము పైకి రెండింతల శక్తితో పంపించెను. (అబ్రహాము యొక్క పిలుపు 55-1116).

**సంఘములోనుండుటకు రెండింతల శక్తితో**

**ప్రవక్త మాట:** E-35 మరియు... వారు... వారు ఆయన పైకి వెళ్లిపోయినప్పుడు చూచారు మరియు అదే నగరములో ఆ యొక్క వాగ్దానము వచ్చేంత వరకు ఎదురుచూచారు మరియు యేసు అభిషేకించబడిన అదే పరిశుద్ధాత్మతో సంఘులోనికి రెండింతల శక్తితో మరలా వచ్చెను. కావున మీ యొక్క ఆత్మ కదిలినచో మరియు మీ యొక్క కారణములు అతనిపైన వేసినచో ఏదియూ నిజమైన మరియు జీవముగల దేవునికి అసాధ్యము కాదు. "నమ్మువారికి సమస్తమునూ సాధ్యము" (ఆత్మావేశము 56-0128).

**నేను చేయు క్రియలు మీరునూ చేయుదురు, మరియు వీటికన్నా మరియెక్కువయూ చేయుదురు - రెండింతల శక్తి**

**ప్రవక్త మాట:** E-31 ఒక ఛాయగా, ఎలీషా యొక్క వస్త్రము అది ఒక వృద్ధ ప్రవక్తది అది క్రీస్తుకు ఒక ఛాయ, అతనిని వెంబడించిన ఎలీషా అతని తరువాత వచ్చిన అనుచరుడు, అతడు సంఘమునకు ఛాయగానున్నాడు ఎందుకనగా అతడు నాలుగు సార్లు చేసియున్నాడని నేను నమ్ముచున్నాను... (అది నాలుగుసార్లా లేక ఎనిమిది సార్లా ఇప్పుడు కచ్చితముగా నాకు గుర్తులేదు) అసాధారణమైన అద్భుతాలు. మరియు ఎలీషా ఒక సంఘముగా అతని యొక్క ఆత్మలో రెండింతల శక్తినడిగెను:  ఒక రెండింతల శక్తి. మరియు అతడు చెప్పెను, "నీ యొక్క కన్నులు ఆకాశము వైపు ఎత్తి ఉంచుకొనుము, మరియు నేను పైకి వెళ్లిపోవుట నీవు చూచినచో నీవు దానిని పొందుకుంటావు." మరియు ఏలీయా సుడిగాలిలో పైకి పట్టబడినప్పుడు అగ్ని మేఘములు వచ్చి ఎలీషా యొక్క కను దృష్టి నుండి అతనిని తీసుకొనిపోయెను. అప్పుడు ఏలీయా తనపైనున్న దుప్పటిని విసిరివేసెను; మరియు ఎలీషా దానిని పైన వేసుకొనెను, యొర్దాను నది వరకు నడిచి వెళ్లి అచ్చట ఆ నీటిని ఆ దుప్పటితో కొట్టి ఇలా చెప్పెను, "ఏలీయా యొక్క దేవుడు ఎక్కడ?" మరియు ఏలీయా చేసినదాని కన్నా రెండింతల అద్భుతాలు ఇతడు చేసెను. యేసు సంఘమునకు చెప్పెను, నేను చేసిన ఇవే క్రియలను చేయుదురు మరియు వీటి కన్నా మరి ఎక్కువయూ చేయుదురు, వీటికన్నా రెండింతల శక్తి. మరియు వారు పెంతెకొస్తు దినమునకు వెళ్లిరి, పవిత్రముగా, శక్తి లేని వారుగా, నిస్సహాయులుగా మరియు ప్రభువైన యేసుక్రీస్తు యొక్క ఆరోహణము తరువాత ఎదురుచూస్తూవున్నారు, మరియు ఆయన వెనుకకు పంపించెను, అదే శక్తిని పరలోకము నుండి క్రిందికి పంపించెను, ఆయన ధరించిన అదే వస్త్రమును సంఘముపైకి మరలా పంపించెను. ఆ వస్త్రమే పరిశుద్ధాత్మ (వివాహ విందు 56-1006).

**అనేకులైన ఆత్మ సంబంధమైన వంకర కన్నులు కలిగిన పిల్లలు**

**ప్రవక్త మాట:** E-72 ఏలీయా క్రీస్తుకు మాదిరిగానున్నాడు మరియు ఎలీషా సంఘమునకు మాదిరిగానున్నాడు, ఒక యవ్వనుడు మరియు ఒక వృద్ధుడు... అతడు ఒక స్థలము నుండి మరియొక స్థలమునకు వెళ్లుచుండగా చిట్టచివరిగా యోర్దానుకు వచ్చెను, దానిని దాటినప్పుడు అతడు చెప్పెను, "నేను నీకు ఏమి చేయవలెనని కోరుచున్నావు?"

అతడు చెప్పెను, "నీకున్న ఆత్మలో నాకు రెండింతల ఆత్మను అనుగ్రహించుము." హల్లెలూయ.

ఓహెూ, నేటి సమస్య ఏదనగా, నేడు అనేకమంది ఆత్మ సంబంధమైన వంకర కన్నులు కలిగిన పిల్లలు ఉన్నారు, సంఘ సభ్యులు, లోకము మీద ఒక కన్ను మరియు కల్వరి మీద ఒక కన్ను. (అబ్రహాము మరియు అతని యొక్క సంతానముతో దేవుని యొక్క నిబంధన 56-0223).

**లేదా అది ఎత్తబాటులోనికి వెళ్లలేదు**

**ప్రవక్త మాట:** E-73 లోకము వలే మీరు అభ్యంతర పడుదురు. మీ యొక్క కన్నులను నిదానముగా కల్వరి పైన ఉంచండి మరియు దగ్గరగా చూడండి. ఎలీషా తన యొక్క కన్నులను ఏలీయాకు చాలా దూరముగా ఉంచియున్నట్లుగా మీరు ఊహించగలరా? కచ్చితముగా కాదు. అతని యొక్క కన్నులను అతనిపైనే నిదానముగా ఉంచెను. నేను వెళ్లిపోవుట నీవు చూచినచో, నీవు అడిగియున్న దానిని పొందుకొనెదవు. ఇతడు అతనిని గమనించెను.

మరియు ఆ యొక్క అగ్ని రథములు క్రిందికి దిగి వచ్చి అతనిని పట్టుకొని పోవునప్పుడు, ఏలీయా తన యొక్క దుప్పటిని ప్రక్కకు తీసి వెనుకకు పారవేసెను, మరియు ఎలీషా అదే దుప్పటిని తీసుకొని దానితో రెండింతల శక్తిని ప్రదర్శించెను. ఏలీయా ఎనిమిది సార్లు చేసెను మరియు ఇతడు పదహార్లు చేసెను. (హల్లెలూయ) క్రీస్తుకు సంపూర్ణమైన మాదిరి.

అతడు చెప్పెను, నేను చేయు క్రియలు మీరునూ చేయుదురు, మరియు వాటికంటే మరి గొప్పవియూ చేయుదురు ఎందుకనగా నేను నా తండ్రి యొద్దకు వెళ్లుచున్నాను.

మరియు దేవుడు క్రీస్తుతో నిబంధన చేసినప్పుడు, క్రీస్తు కూడా సంఘముతో నిబంధన చేసెను మరియు అదే పరిశుద్ధాత్మ అనగా క్రీస్తులోవున్నదే సంఘములో ఉండవలసియున్నది, లేక అది ఎత్తబాటులోనికి వెళ్లజాలదు. (అబ్రహాము మరియు అతని యొక్క సంతానముతో దేవుని యొక్క నిబంధన 56-0223).

**ఎలీషా దానిని తీసుకొని రెండింతల శక్తిని పొందుకొనెను**

**ప్రవక్త మాట:** ఇ-29 కావున ఆ ఘడియ వచ్చియున్నది అనగా పరిశుద్ధ గ్రంథము మరలా పునరావృతము అగుచున్నది, మరియు దేవుని యొక్క వాక్యము నెరవేరుచున్నది. ఇప్పుడు, దేవుడు వాగ్దానము చేసినదేమనగా ఆయన తొలకరి వర్షమును మరియు కడవరి వర్షమును పంపిస్తానని. మరియు కడవరి వర్షములో మరలా తొలకరి వర్షమును మరియు కడవరి వర్షమును కలిపి పంపిస్తానని, వేరొక మాటలో చెప్పాలంటే రెండింతల శక్తిని అని అర్థము. ఎలీషా యొక్క వస్త్రము వలే. ఏలీయా దానిని జారవిడిచినప్పుడు, ఎలీషా దానిని పట్టుకొని రెండింతల శక్తిని పొందుకొనెను, ఇతడు సంఘమునకు మరియు క్రీస్తుకు మాదిరిగానున్నాడు. క్రీస్తు పైకి తీసుకొనిపోబడెను. మరియు క్రీస్తుపైనున్న అదే ఆత్మ నేడు సంఘములో మరలా వచ్చెను, పరిశుద్ధాత్మ అదియే. చూచారా? ఏది ఏమైనప్పటికీ సరే, నేను పైకి వెళ్లిపోవుట నీవు చూచినచో... ఏలీయా చెప్పెను. మరియు అతడు వస్త్రమును తీసుకొనెను. ఇప్పుడు... అతడు యోర్దానును కొట్టెను మరియు చెప్పెను, "ఏలీయా దేవుడు మాట్లాడును గాక" (దేవుని యొక్క దూత 48-0304).

**మన నేత్రములను క్రీస్తు పైన ఉంచవలసియున్నాము-120 మంది ఆలాగే చేసిరి**

**ప్రవక్త మాట:** E-30, ఇప్పుడు గమనించండి. సంఘము ఈ రాత్రికి, చేయవలసియున్నారు, మీరు మీ యొక్క నేత్రములను క్రీస్తు మీద ఉంచవలసియున్నారు. ఆయన వెళ్లిపోయిన పిమ్మట 120 మంది ఆలాగే చేసిరి. మరియు వారంతా మేడ గదిలోనికి వెళ్లిరి. (దేవుని యొక్క దూత 48-0304).

**ఆయన తన యొక్క పనినంతటినీ పూర్తి చేయలేదు**

**ప్రవక్త మాట:** 172-3, వధులోనున్న వారందరూ ఆయన యొక్క చిత్తమును మాత్రమే చేయుదురు. వారిలో ఏ ఒక్కరూ కూడా వేరే విషయములు చేయరు. వారు "యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు" అనే దానినే చేయుదురు లేక వారు మౌనముగా ఉందురు. దేవుడే వారిలోనుండి ఆ యొక్క పనులు చేయించుచున్నాడని వారెరుగుదురు, ఆయన యొక్క స్వంత వాక్యమును నెరవేర్చుట. ఆయన తన యొక్క భూ సంబంధమైన పరిచర్యలో ఉంటుండగా తన యొక్క పనినంతటినీ ఆయన పూర్తి చేయలేదు, కావున ఆయన ఇప్పుడు లోపల పనిచేయును మరియు వధువు ద్వారా చేయును. (ఏడు సంఘకాలముల వివరణ)

**ఆయన విడిచిపెట్టిన పనిని ఈ ప్రత్యేక కాలము కొరకు చేయును**

**ప్రవక్త మాట:** 172-3, ఆయన ప్రత్యేకమైన విషయములు చేయుటకు అది సరియైన సమయము కాదని మరియు ఆయన ఇప్పుడు చేయవలసియున్నాడని ఆమె దానిని ఎరుగును. అయితే ఆయన వధువు ద్వారా ఇప్పుడు ఆ విషయములు చేయును అనగా ఆయన ఈ ప్రత్యేక కాలము కొరకు దేనినైతే విడిచిపెట్టాడో దానిని చేయును. (ఏడు సంఘకాలముల యొక్క వివరణ)

**ఆయన తన యొక్క ఆత్మ ద్వారా రెండింతల శక్తితో వచ్చును:**

**ఆయన పిమ్మట ఉజ్జీవము కొరకు సిద్ధముగా ఉండును**

**ప్రవక్త మాట:** 15-2, కావున అతడు అతనితో యొర్దాను వద్ద నిలిచియున్నాడు, ఏలీయా పైకి చూచుచున్నాడు, దేవుడు అచ్చట ఎచ్చటో అతనిని కలవబోవుచున్నాడని చూస్తున్నాడు. మరియు అతడు తన యొక్క వస్త్రమును పైకి తీసివేసెను, అతడు ఆ యువకుని వైపు చుట్టూ చూచెను, మరియు అతడు యొర్దాను నదిని కొట్టెను. మరియు అతడు దానిని కొట్టినప్పుడు, యొర్దాను తెరువబడినది, మరియు వారు ఎండిన నేల మీద నడిచి వెళ్లిరి.

"చూచారా, మార్గములో తెరువబడుటకు నీతో ఏదీ ఉన్నప్పటికీ, యొర్దాను కూడా ఎంతో కష్టముగా లేదు. ఓహో, వారు అవతలి వైపు భాగమును కొట్టినప్పుడు, ప్రతీ గుఱ్ఱము మరియు ప్రతీ రథము ప్రతీ పొదకు అంటుకొనియున్నది. రాజులకు రాజు అయినవాడు ఏలీయాను పైనున్న గృహానికి తీసుకుపోవుటకు రథములను పంపెను. అదంతయూ ఏలీయా కొరకే. అతడు దానిని చాలినంతగా కలిగియున్నాడు, సుమారు 80 లేక ఆ సంవత్సరాలన్నింటి గుండా అచ్చట అతడు వారందరితో గొడవ పడియున్నాడు, మరియు గొడవలు మరియు ఆకలి మరియు అటువంటి వాటన్నింటిని ఎదుర్కొన్నాడు. అయితే ఇప్పుడతడు గృహమునకు వెళ్లిపోవుటకు సిద్ధముగానున్నాడు. (దేవుడు పిలిచిన మనిషి 58-1005సా॥).

**ప్రవక్త మాట:** "మరియు అతడు ఎలీషా చుట్టూ చూచాడు, మరియు ఎలీషా ఒక దర్శనమును చూడవలెనని ఆశిస్తున్నాడు, ఎందుకనగా ఆ వెనుక అతడు కలిగియున్న పాతశాల విషయముల ద్వారా అతడు ఆగిపోయివుండేవాడు. వారు ఎచ్చట నుండి ఏమియూ పొందుకొనుట లేదు. దేవుడు ఇతనిని ఆయన యొక్క స్వంత మార్గములో తర్ఫీదునివ్వబోవుచున్నాడు. కావున అతడు అచ్చట చుట్టూ చూచినప్పుడు, ఆ పొదలన్నింటిని చూచాడు, ఆ చుట్టూ ఈ యొక్క అగ్ని రథములు మరియు అగ్ని గుఱ్ఱములు అంటుకొనియున్నవి, అది ఎలీషాకు ఏదో ఒకటి చేసినది. అతడొక దర్శనమును చూచెను. అవును సహోదరుడా, మరియు దేవుడు ఏలీయాను పైకి తీసుకు వెళ్లిపోయిన పిదప, ఇతడు అతని యొక్క ఆత్మలో రెండింతల శక్తితో వెనుకకు వచ్చెను. అప్పుడతడు ఉజ్జీవమునకు సిద్ధముగానున్నాడు. (దేవుడు పిలిచిన మనిషి 58-1005సా॥)

గమనించండి, సంఘము రెండింతల శక్తిని పొందుకొనినప్పుడు, ఆమె కూడా ఉజ్జీవమునకు సిద్ధమై ఉంటుంది. మనము ఆ యొక్క రెండింతల శక్తి అవసరతను కలిగియున్నాము.

**ఈ ప్రపంచమును దేవుడు వంగేటట్లుగా చేయు ఘడియ రాబోవుచున్నది**

**ప్రవక్త మాట:** 15-5, గమనించండి అచ్చట ఆ మనిషి దేవుడు అతని యొక్క పేరును నిత్యమైనదిగా చేయుటకు

ముందుగా దేవుని ఎదుట ఆ అబ్బాయి కేవలము ఒక సేద్యపరిచేవానిగావున్నాడు. ఆ ప్రవక్తలందరునూ అచ్చట అతని చుట్టూ ఉండి అతనిని గమనిస్తూవున్నారు మరియు వారు అతని యొక్క పాదముల వద్ద వారు పడాల్సివున్నారు, ఎందుచేతననగా అతడు తన మీద దేవుని శక్తిని కలిగియున్నాడు. ఒక ఘడియ రాబోవుచున్నది, ఆ ఘడియలో ఈ ప్రపంచాన్ని ఎవరైతే స్త్రీలు మరియు పురుషులు యొర్దాను గుండా మునిగి దాటివెళ్లారో మరియు లోకము యొక్క విషయాల నుండి ఎవరైతే వారిని వారు వేరు చేసుకుంటారో వారి యొక్క పాదముల యొద్ద దేవుడు ఈ ప్రపంచాన్ని వంగేటట్లుగా చేస్తాడు (దేవుడు పిలిచిన మనిషి 58-1005సా॥).

**ఈ ఉజ్జీవమునకు ముందు ఒక దినములో జీవించుట**

**ప్రవక్త మాట:** 15-5, సహోదరీ సహోదరుడా, ఈ రాత్రికాల సమయములో నీవు ఏమి చేయుచున్నప్పటికీ నీవు ఏమి ఆలోచిస్తున్నప్పటికీ, నీవు దేవునితో యొర్దానును దాటవలసియున్నావు. ముందుకు కొనసాగు; వేరు పరుచుకో, లోకమును వెనుక విడిచిపెట్టు. దేవుడు ఆయన యొక్క స్వంత సేవ కొరకు నీకు తర్ఫీదునిచ్చును గాక. మనము ఈ యొక్క ఉజ్జీవమునకు ముందు రోజు జీవిస్తున్నాము, అయితే దేవుడు పరిశోధిస్తున్నాడు, హృదయముల కొరకు ఆయన ప్రయత్నిస్తున్నాడు. (దేవుడు పిలిచిన మనిషి 58-1005సా॥)

**జీవముగల దేవుని సంఘము భూగోళములోనికి కదులుచున్నది, అది సమస్త ప్రపంచమును కదిలించివేయును-ఉజ్జీవము ప్రారంభమగును**

**ప్రవక్త మాట:** E-62, నేను నమ్ముచున్నదేమనగా, జీవముగల దేవుని సంఘము భూగోళములోనికి కదులుతూ, ఇప్పుడు అది సర్వ ప్రపంచమును కదిలించబోవుచున్నది. ఒక మానవ మాత్రునికి అలా జరుగుట నజరేయుడైన యేసు దినములు మొదలుకొని అదియే మొట్టమొదటి సారి అలా జరుగుట. "మీకేది ఇష్టమో అడుగుడి, అప్పుడది మీకు అనుగ్రహించబడును, మీకేది ఇష్టమో అడుగుడి." యేసుక్రీస్తు యొక్క మాటలు నెరవేరుట మీరు చూచుట లేదా? ఓహెూ, ఇది అతి త్వరలో జరగబోవుచున్నది. ఈ సభలోనే ఇది జరుగవలెనని దీని కొరకు నేను ఎదురుచూస్తున్నాను. అది ఇప్పుడే జరగవలెనని నేను ఆశిస్తున్నాను, ఆ యొక్క అభిషేకమనేది సమస్త జీవముగల దేవుని సంఘమును తాకబోవుచున్నది, మరియు ఆమె తన పాదముల మీద నిలువబడి ఒక మహా బలమైన సైన్యము వలే లేవబోవుచున్నది. కేవలము మాట ద్వారానే రోగులు స్వస్థతనొందుదురు; గ్రుడ్డివారు చూచెదరు; చెవిటి వారు వినెదరు; చనిపోయిన వారు లేపబడుదురు; మరియు దేవుని యొక్క శక్తి జీవముగల దేవుని సంఘముతో ప్రపంచమును కదిలించివేయును. మనము ఇప్పుడు దాని యొక్క క్రమములోనే ఉన్నాము. అది త్వరలోనే జరుగుబోవుచున్నదని నేను నమ్ముచున్నాను. అది ఆ యొక్క మార్గములోనే ఉంటుందని నేను నమ్ముచున్నాను. నేను నమ్ముచున్నదేమనగా, అది దేవుని యొక్క సంఘమును త్వరలోనే కొట్టబోవుచున్నది, మరియు అది ఒక ఉజ్జీవమును ప్రారంభించును, అప్పుడది ప్రపంచమును కదిలించివేయును. అది జరుగునని నేను నమ్ముచున్నాను. (ఈ పర్వతముతో మాట్లాడుము 59-1123)

**మన యొక్క దేవుడు రంగము మీదకు కదలబోవుచున్నాడు**

**ప్రవక్త మాట:** E-63, ఆకాశమందలి ప్రభువైన దేవుడు, భూమ్యాకాశములను సృజించినవాడు, మరియు మీ ముందు ఇచ్చట నేను ఆయన యొక్క సేవకునిగా నిలువబడియున్నాను మరియు యేసుక్రీస్తు యొక్క నామములో ఆ యొక్క మాటలు సత్యమైనవి. ఓహెూ, మనము దేనినో ఒక దానిని సమీపిస్తున్నాము. నా యొక్క హృదయము ఆశతో ఎదురుచూస్తున్నది. నేను నా యొక్క హెూటల్ గదిలో విశ్రాంతి తీసుకోలేకపోవుచున్నాను. గత రాత్రంతయూ నిద్రపోలేకపోయాను, అది నన్ను ఎన్నడూ విడిచిపెట్టలేదు; అది... ఇచ్చట ఆ రహదారి మీద నేను నిద్రపోజాలలేకపోయాను; నేను రెండు లేక మూడుగంటలు ఒక రాత్రికి నిద్రపోలేకపోయాను, నేను విశ్రాంతి తీసుకొనలేకపోయాను ఎందుచేతననగా జరుగుటకు ఏదో ఒకటి సమీపముగానున్నది. మన యొక్క దేవుడు రంగము మీదకి కదలబోవుచున్నాడు, మనము ఇచ్చట ఏలాగైతే నిల్చొనియుండుట వాస్తవమో అది కూడా వాస్తవము. (ఈ పర్వతముతో మాట్లాడుము 59-1123)

**ఆ సంఘము శక్తితో లేచినప్పుడు అట్టి దానిని చూచుటకు నేను జీవించవలెనని నిరీక్షిస్తున్నాను**

**ప్రవక్త మాట:** E-34, దేవా, ఆ సంఘము శక్తితో నిలువబడి మరియు పునరుత్థాన సౌందర్యముతో దేవుని యొక్క శక్తులతో ఆమె ద్వారా సూచనలు మరియు అద్భుతములు విశ్వాసులను వెంబడించుట అనగా క్రొత్త నిబంధనలో జరుగునట్లుగా జరుగుట నేను అట్టి దానిని చూచుటకు బ్రతికి ఉండాలని నిరీక్షిస్తున్నాను. దేవుడు ఆయన యొక్క శక్తిలో మరియు బలములో... ఓహో, అది ఎంత ఆశ్చర్యకరమైనది. (ఆయన మాట వినుడి 60-0313)

**ఆయన సంఘములోనికి స్థానములో ఉంచుతాడు...క్రీస్తు కలిగియున్న శక్తులన్నింటినీ**

**ప్రవక్త మాట:** E-37, ఇప్పుడు మీరు చూడండి, యేసు ఆయన ఒక నిజమైన కుమారుడని దేవునికి నిరూపించాడు. మరియు దేవుడు ఆయనను ఆ పర్వత శిఖరము మీదకు ఉంచాడు, అచ్చట సాక్ష్యులను ఉంచాడు-- పరలోక సాక్ష్యులు మరియు భూలోక సాక్ష్యులు-- మరియు ఆయనను నిత్యత్వ వస్త్రముతో ధరింపచేసాడు. వారు పైకి చూచినప్పుడు, వారు చెప్పారు, "ఆయన యొక్క వస్త్రములు సూర్యుని వలే మెరసియున్నవి." ఏదో ఒక సహజాతీతమైనది జరిగినది ఆయన యొక్క వస్త్రములు మధ్యాహ్న కాలములో సూర్యుని వలే మెరసియున్నవి అవి ఎంత ధవళముగావుండాలో అంత ధవళముగా ప్రకాశించినవి. దేవుడు ఆయన మీద నిత్యత్వ వస్త్రమును ధరింపచేసాడు, దాని అర్థమేమనగా దేవుడు ఆయన యొక్క కుమారున్ని ఒక కుమారునిగా అంగీకరించాడు అని.

ఏదో ఒక దినమున అదే రీతిగా దేవుడు ఈ భూమి మీద ఆయన యొక్క కుమారులను అలాగే చేయబోవుచున్నాడు. ఆయన నిన్ను ఒక ప్రక్కకు పిలువబోవుచున్నాడు, ఓ సంఘమా, నీవు ఆయనకు విధేయత చూపించినచో మరియు ఆయన వాక్యమందు నిలిచియున్నచో మరియు దానిని నమ్మినచో ఆయన చేస్తాడు. మరియు ఆయన సంఘములో పెడతాడు, అది యేసుక్రీస్తు రాకడకు ముందుగా జరగబోవుచున్నది... ఆయన సంఘములోనికి ఉంచుతాడు... క్రీస్తు తనలో కలిగియున్న శక్తులన్నింటిని కూడా సంఘములోనికి ఇవ్వబోవుచున్నాడు. దేవుడు కలిగియున్నదంతయూ, ఆయన యేసులోనికి కుమ్మరించాడు; యేసు కలిగియున్నదంతయూ, సంఘములోనికి కుమ్మరించుచున్నాడు. దేవుడు ఆయన యొక్క పనిని చేయవలెనని కోరుచున్నాడు, ఆయన దానిని తన కుమారునిలోనికి పంపించాడు; ఆ కుమారుడు ఆ పనిని చేయవలెనని కోరుచున్నాడు, దానిని సంఘములోనికి పంపించవలెనని. "నేను తండ్రియందును, తండ్రి నాయందును, మరియు నేను మీయందును, మీరు నాయందును ఉన్నామని మీరు ఆ దినమున తెలుసుకొందురు." ఆ దినమున ఎందుచేతననగా అదే దేవుని యొక్క శక్తి, యెహోవా దేవునిలోనున్న అదే శక్తి యేసుక్రీస్తులోనికి వచ్చియున్నది. యేసుక్రీస్తులోనున్న అదే శక్తి క్రీస్తు యొక్క శరీరములోనికి రాబోవుచున్న కుమారులలో పెట్టబడబోవుచున్నది. (ఆయనను మీరు వినండి 60-0313)

**సంఘములోనికి శక్తి రాబోవుచున్నది, వారు మాట మాత్రము సెలవిచ్చుదురు మరియు అప్పుడది సరిగ్గా సృష్టిని చేస్తుంది**

**ప్రవక్త మాట:** E-3, ఒక కుమారుని తన స్థానములో ఉంచుట... అతనిని ఒక స్థానములో ఉంచుట, దేవదూతల ముందు అతనికి ఒక సన్మానము చేయుట మరియు క్రీస్తు యొక్క శరీరములో అతనిని ఏ స్థానములో ఉంచవలయునో ఆ స్థానములో ఉంచుట. అప్పుడు ఆ యొక్క వ్యక్తి ఒక అధికారమును కలిగియుంటాడు. మీరు ఈ రాత్రి నుండి నన్ను ఒక మూఢునిగా చూచునప్పటికీ నన్ను దీనిని మీకు చెప్పనివ్వండి. నేను మాట్లాడుచున్నటువంటి ఈ యొక్క విషయము జరుగబోవుచున్నది. సంఘములోనికి ఒక శక్తి పెట్టబడబోవుచున్నది, మరియు అది రాబోవుచున్నది, వారు మాటను పలికిన వెంటనే అచ్చట అది ఒక సృష్టిచేయబోవుచున్నది, అలా పరిశుద్ధాత్మ ఎంతగానో అభిషేకించబోవుచున్నది. ఇప్పుడు సంఘములోనికి శక్తులు ఇటీవల కాలములో రావటము మనము చూడలేదు. అయితే అది వాస్తవముగా రాబోచున్నదని నేను ఎరుగుదును.

"ఈ పర్వతముతో మాట్లాడుము, అది కదిలి వెళ్లిపోవును నీ హృదయములో సందేహించక, నీవు చెప్పునది జరుగునని నీవు నమ్మినయెడల నీవు చెప్పునది అలా జరుగును; సంఘమును అది ఉండవలసిన దానిని స్థానములో

ఉంచుట, సంఘములోనికి పరిశుద్ధాత్మ యొక్క శక్తి రావటం. అప్పుడు విమర్శకుల నోళ్లు మూయబడును. అయితే ఇది చాలా తక్కువ కాలముగా ఉండును. యేసు నేరుగా ఆ పర్వతము వద్దకు వచ్చి, అచ్చట నుండి నేరుగా కల్వరికి వెళ్లెను. గమనించండి, అది ఎంతో కాలముండదు గానీ అది ఇచ్చటనేయున్నది. (మీరు ఆయనను వినండి 60-0313)

మీలో ఎంతమంది దానిని ఆనందించారు? సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క స్వంత బోధనల ద్వారా అది రెండింతల శక్తి రాబోవుచున్నదని ఎంతమంది చూడగలిగారు? అది ఏలీయా నుండి ఎలీషాకు వెళ్లినది. అది యేసుక్రీస్తు మీదనున్నదని సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పియున్నారు, మరియు ఆయన నుండి అది వెళ్లినది; మరియు ఆయన ఆరోహణమై వెళ్లిపోవునప్పుడు, ఆయన యొక్క నీతి వస్త్రమును శక్తితో మరలా జారవిడిచెను. మనము మన యొక్క స్వనీతిని కలిగిలేము అయితే ఆయన తన యొక్క నీతిని మనకు అనుగ్రహించాడు. ఆ యొక్క 120 మంది రెండింతల శక్తిని పొందుకొన్నారు, ఎందుచేతననగా ఆయన వారికి ఇలా చెప్పాడు, "నేను వెళ్లిపోవుచున్నాను గనుక నేను చేయు క్రియలు మీరును చేయుదురు, వీటికన్నా మరి ఎక్కువయూ చేయుదురు, ఎందుచేతననగా నేను నా తండ్రి యొద్దకు వెళ్లుచున్నాను." అదియే వారు కలిగియున్న రెండింతల శక్తి-- పరిశుద్ధాత్మ కుమ్మరింపు.

రోమ్ యొద్ద నైసియా సభలో వాక్యము పతనమైనది మరియు దేవుడు వాక్యమును మరలా వెనుకకు తెచ్చుటకు అంత్యకాలములో ఒక ప్రవక్తను పంపించాడు మరియు అతడు పిల్లల యొక్క హృదయములను తండ్రుల వైపుకు త్రిప్పియున్నాడు. ఆయన దేవుని యొక్క శక్తిని కలిగియున్నాడు, మరియు అతడు విడిచిపెట్టుటకు ముందుగా, అతడు ఈ యొక్క వర్తమానములన్నియూ చెప్పియున్నాడు, అనగా సంఘము కొరకు రెండింతల శక్తి రాబోవుచున్నదని అతడు నమ్మియున్నాడు. మనము పిమ్మట అచ్చట సరియైన త్రోవపైనున్నాము. మనము సరియైన ప్రయాణములోనేయున్నాము. అతడు చెప్పినదేమనగా, ఆ ఘడియ రాబోవుచున్నది, అనగా అప్పుడు ప్రజలు కేవలము మాట మాత్రము పలుకుదురు మరియు అది అచ్చట నేరుగా సృష్టి చేస్తుంది. అతడు ఉడుతలను సృష్టించిన రీతిగానే జరుగబోవుచున్నది. ఇది ఎంతో మూఢత్వముగా అనిపించవచ్చు గానీ నేను (బ్రదర్ బ్రూస్ గారు) దీనిని నమ్ముచున్నాను.

ఎలీషా యొర్దాను దగ్గరకు వచ్చినప్పుడు, ఏలీయా పైకి వెళ్లిపోయిన పిమ్మట, మరియు ఏలీయా తన యొక్క తిరుగు ప్రయాణములో, అతడు ఆ యొక్క వస్త్రమును పొందుకున్నప్పటికీ, అతని యొక్క హృదయము రోదించుచున్నది, "ఏలీయా యొక్క దేవుడు ఎక్కడ ఉన్నాడు?" మరియు అదే నేడు సంఘము యొక్క రోదనయైయున్నది మరియు అదే మన యొక్క రోదనయైయున్నది. "ఏలీయా యొక్క దేవుడు ఎక్కడనున్నాడు? అబ్రహాము యొక్క దేవుడు ఎక్కడనున్నాడు, ఇస్సాకు యొక్క దేవుడు మరియు యాకోబు యొక్క దేవుడు ఎక్కడనున్నాడు? బాప్తిస్మము ఇచ్చు యోహాను యొక్క దేవుడు ఎక్కడనున్నాడు? ఆయన ఎక్కడున్నాడు?" ఆయన యొక్క సంఘములో నేడు మరియొక బలీయమైన పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపును మరలా పంపించెదనని ఆయన వాగ్దానము చేసియున్నాడు; మరియు దాని కొరకే ఈ రోజు మనము పోరాడుచున్నాము.

## <u>బెన్యామీను - 1,44,000 - వారు కూడా రెండింతల శక్తిని పొందుకొనబోవుచున్నారు</u>

ఆ చిన్న బెన్యామీనును 1,44,000 మందికి మాదిరిగా సహో॥ బ్రాన్‌హాం గారు చూపించిరి.

యోసేపును ప్రభువు శక్తిని కలిగియుండే ఒక స్థానములోనికి తీసుకువచ్చాడు? అతడు తన సహోదరుల ద్వారా హింసించబడ్డాడు, చెరసాలలోనికి నెట్టివేయబడ్డాడు, అయితే అతడు ఫరో తరువాత ఫరో స్థానానికి లేపబడ్డాడు, ప్రతీ మోకాళ్లును యోసేపునకు వంగవలసియున్నవి. వారంతా అతని యొద్దకు వచ్చే లాగున ఆయన చేసాడు. ఆ యొక్క సహోదరులందరునూ భోజనము చేయుటకు అచ్చట కూర్చున్నప్పుడు, బెన్యామీను "రెండింతల భాగాన్ని" పొందుకొనియున్నాడు దేవునికి మహిమ!

**ప్రవక్త మాట:** 367-5 (268) మరియు అతనిని గమనించండి, ఆ యొక్క చిన్న బెన్యామీనుకు అతడు ఏమి చేసియున్నాడు, అతడు ఆ యొక్క 1,44,000 మందికి ఒక ఛాయగానున్నాడు, దానిని గూర్చి మనము తరువాత చూడబోవుచున్నాము. అతడు ఏమి చేసియున్నాడో చూడండి? అతడు నేరుగా బెన్యామీను దగ్గరకు పరుగెత్తియున్నాడు,

అతని మెడమీద పడియున్నాడు, అతనిని కౌగలించుకొనుట ప్రారంభించాడు. అతని యొక్క చిన్న సహోదరుడు ఆ యొక్క కుటుంబములో జన్మించాడు, అనగా యోసేపు వెళ్లిపోయిన తరువాత తన తల్లి ద్వారా, ఆ మొదటి సంఘము ఆ ప్రాచీన సంఘము వెళ్లిపోయాక అతడు లేనప్పుడు ఆ యొక్క 1,44,000 మంది అచ్చట జన్మించారు, ఆయన తన యొక్క అన్య వధువును తీసుకొనిపోయిన తరువాత. ఓ, మై.అది మీకు ఏదో ఒక విషయమును చెప్పుటలేదా? అచ్చట... కావున, వారెవరైయున్నారో మీరు చూచారా? మీరచ్చటనున్నారు. (ఐదవ ముద్ర 63-0322)

ఇప్పుడు ఈ యొక్క అంత్యకాలములో ఇచ్చట వధువు పొందుకొనబోయే అదే పరిశుద్ధాత్మ కుమ్మరింపు ఒక దినమున యూదులకు వెళ్లబోవుచున్నది, అనగా 1,44,000 మందికి వెళ్లబోవుచున్నది, వారిని సహో॥ బ్రాన్‌హాం గారు చిన్న బెన్యామీనుకు మాదిరిగా చూపించారు, అన్యులు ఏ రీతిగానైతే ఆ పరిశుద్ధాత్మ కుమ్మరింపును పొందుకుంటారో వారు కూడా పొందుకొనబోవుదురు. వారు ఆ యొక్క రెండింతల శక్తిని అనగా "పరిశుద్ధాత్మ కుమ్మరింపును" అన్యులు పొందుకొనిన మాదిరిగా పొందుకొనబోవుచున్నారు

యూదులు గ్రుడ్డివారయ్యారు గనుకనే ఆ సువార్త అన్యజనాంగాలకు వచ్చినది అయితే అది ఒక దినాన్న యూదులకు మరలా వెళ్లబోవునని వాగ్దానము చేయబడినది-- మరియు అన్యులు దానిని వారికి మరలా తీసుకుంటారు.

**ప్రవక్త మాట:** 36-5, ఇప్పుడు, యూదులకు ఆ సువార్త మరలా ఎప్పుడు తిరుగుతుంది? అన్యుల కాలము ముగించబడిన పిమ్మట. సువార్త యూదులకు వెళ్లుటకు సిద్ధముగానున్నది. ఓహో, మన యొక్క దినములో ఏదో ఒకటి నేరుగా జరుగుటను గూర్చి నేను మీకు చెప్పగలిగినచో. జరగబోవుచున్న ఈ యొక్క మహాగొప్ప విషయము, ఇది ప్రకటన గ్రంథము 11వ అధ్యాయములోనున్నది మరియు ఆ యొక్క ఇద్దరు సాక్ష్యులను పట్టుకొనుట, ఆ యొక్క ఇద్దరు సాక్ష్యులు మోషే మరియు ఏలీయాలు. యూదులకు వెనుకకు వెళ్లబోవుచున్నది. మనము దీని కొరకు సిద్ధముగానున్నాము. సమస్తమును క్రమములోనున్నది. యూదులు అన్యజనాంగాలకు వర్తమానమును తీసుకువచ్చినట్లుగా అన్యజనాంగాలు కూడా యూదులకు వర్తమానమును తీసుకు వెళ్లబోవుచున్నారు, మరియు అప్పుడు ఎత్తబాటు వచ్చును. (యేసుక్రీస్తు యొక్క ప్రత్యక్షత, సంఘకాలముల గ్రంథము - 1 అధ్యాయము)

## <u>సువార్త యూదులకు కచ్చితముగా తిరగాల్సియున్నది</u>

*రోమా 11:11 "కాబట్టి నేనడుగునది ఏమనగా, వారు పడిపోవునట్లుగా తొట్రిల్లిరా? అట్లనరాదు."*

*రోమా 11:25-26 "సహోదరులారా, మీ దృష్టికి మీరే బుద్ధిమంతులమని అనుకొనకుండునట్లు ఈ మర్మమును మీరు తెలిసికొనగోరుచున్నాను. అదేమనగా అన్యజనుల ప్రవేశము సంపూర్ణమగువరకు ఇశ్రాయేలునకు కఠిన మనస్సు కొంతమట్టుకు కలిగెను. వారు ప్రవేశించునప్పుడు విమోచకుడు సీయోనులోనుండి వచ్చి యాకోబులో నుండి భక్తిహీనతను తొలగించును;"*

**ప్రవక్త మాట:** ఇ-17 మరియు నిజాయితీగా నేను నమ్ముచున్నదేమనగా, ఆయన ఇప్పుడు అన్యజనాంగాలతో ముగించుచున్నాడు, మరియు యూదుల వైపునకు నేరుగా తిరిగి వెళ్లబోవుచున్నాడు. మరియు అన్యజనాంగాలు వారి యొక్క సిద్ధాంతాలలో విడిచిపెట్టబడబోవుచున్నారు, వారు కలిగియున్న ఆ సిద్ధాంతములు, మరియు అవి చల్లనైన, నామకార్థపు సంఘశాఖలు. మరియు సంఘము ఎత్తబడబోవుచున్నది మరియు తీసుకొనబడబోవుచున్నది. మరియు సువార్త యూదులకు వెళ్లబోవుచున్నది. ఆమేన్. ఆమేన్ అనగా అది అలా జరుగును గాక. అది సరియే (20వ శతాబ్ధపు ప్రవక్త 53-0800).

**ప్రవక్త మాట:** 97-234 మరియు నేరుగా అచ్చట ఆ యొక్క 1,44,000 మందిని ముద్రించే దేవదూత ముద్రించుట ప్రారంభించగానే, అన్యజనుల సంఘ ద్వారము అనేది మూయబడుతుంది మరియు యూదులు పరిశుద్ధాత్మను యూదులకు తీసుకుంటారు. మరియు వారు ఒక ఉజ్జీవమును కలిగియుంటారు అది సర్వ ప్రపంచమును తుడిచివేయును. హల్లెలూయ. మరియు దేవుని యొక్క శక్తి యూదుల మధ్య ప్రదర్శింపబడుతుంది. ఓహో, అది ఎంత ఆశ్చర్యకరమైనది. ఉహూ, ఓహో, మై. (ప్రశ్నలు మరియు జవాబులు #1, 54-0103ఉ॥).

*ప్రకటన 7:1-4 "అటు తరువాత భూమియొక్క నాలుగు దిక్కులలో నలుగురు దేవదూతలు నిలిచియుండి, భూమిమీదనైనను సముద్రముమీదనైనను ఏ చెట్టుమీదనైనను గాలి వీచకుండునట్లు భూమి యొక్క నాలుగు దిక్కుల వాయువులను పట్టుకొనియుండగా చూచితిని. మరియు సజీవుడగు దేవుని ముద్రగల వేరొక దూత సూర్యోదయ దిశనుండి పైకి వచ్చుట చూచితిని. భూమికిని సముద్రమునకును హాని కలుగజేయుటకై అధికారముపొందిన ఆ నలుగురు దూతలతో ఈ దూత మేము మా దేవుని దాసులను వారి నొసళ్లయందు ముద్రించు వరకు భూమికైనను సముద్రముకైనను చెట్లకైనను హాని చేయవద్దని బిగ్గరగా చెప్పెను. మరియు ముద్రింపబడిన వారి లెక్క చెప్పగా వింటిని. ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలో ముద్రింపబడినవారు లక్ష నలువది నాలుగు వేలమంది."*

**ప్రవక్త మాట:** 93-210 పిమ్మట ఏమి వచ్చునో? ఇప్పుడు, చూడండి. ఓహో, నేను దీనిని గూర్చి ఆలోచించినప్పుడు, నా యొక్క హృదయము గంతులు వేస్తుంది. ఇప్పుడు, అతడు చెప్పెను, "ఆ యొక్క నాలుగు దిక్కుల నుండి గాలిని ఆపుము (మిగతా మాటలలో చెప్పాలంటే) మేము మా దేవుని దాసులను వారి నొసటియందు ముద్రించు వరకు (దాసులు అనగా యూదులు)" యోహాను తిరిగి ఇలా చెప్పెను, "1,44,000 మందిని ముద్రించుట నేను చూచాను అని." (ప్రశ్నలు మరియు జవాబులు #1 54-0103ఉ॥)

**ప్రవక్త మాట:** 96-225 కావున ఆ 1,44,000 మంది కూడా యూదులైయున్నారు, దేవుని యొక్క దాసులైయున్నారు. మరియు పరిశుద్ధాత్మ సువార్త వారికి ప్రకటించబడినప్పుడు, మరియు వారు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును ప్రారంభములో ఏ రీతిగానైతే పొందుకొనియున్నారో ఆలాగే పొందుకొనియున్నారు అన్యజనుల యుగము సంపూర్తియైనది, సంఘము ముద్రించబడియున్నది, ఎత్తబాటు వచ్చియున్నది. (ప్రశ్నలు మరియు జవాబులు #1 54-0103ఉ॥)

**ప్రవక్త మాట:** ఇ-56 యూదులు ఉజ్జీవమును పొందుకొనబోవుచున్నారు. వారు దేవుని యొక్క ప్రదర్శనా శక్తిని చూడగలిగిన వెంటనే మరియు పరిశుద్ధాత్మను పొందుకొంటారు, వారు సువార్తను స్వీకరిస్తారు. మన యొక్క అన్యజనుల దినాలు ముగించబడును. దేవుని రాజ్యములోనికి ప్రవేశించండి, దేవుని రాజ్యములోనికి ప్రవేశించుటకు ఇంకా సమయముంటుండగానే ప్రవేశించండి. (రాబోవుచున్న మహా గొప్ప ఉజ్జీవము మరియు పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు 54-0718మ॥)

**సువార్త యూదులకు తప్పక వెళ్లవలసియున్నది**

**ప్రవక్త మాట:** 252 ఇది ఒక బూరగా ఉండును; ఒక విందు, తృణీకరింపబడినవానిగా ఉండుట, పిమ్మట వారి యొక్క మెస్సీయా తెలియపరచబడును.

గమనించండి, వారు ఆయనను చూచునప్పుడు వారి యొక్క మెస్సీయాని ఎరుగుదురు. ఎవరికోసమైతే వారు ఎదురుచూచుచున్నారో ఆయన ఈ సారి శక్తితో రాబోవుచున్నాడు. అన్యజనుల వధువు కొరకు ఆయన శక్తితో రాబోవుచున్నాడు, మరియు యూదులు ఆయనను గుర్తించబోవుచున్నారు. (బూరల పండుగ, సంపుటి-3, 64-0719ఉ ॥)

**ప్రవక్త మాట:** 67-1, మనుషులు పిలువబడి మరియు జీవ వాక్యము ద్వారా బయటకు పంపబడుచున్నంత కాలము అపొస్తలుల యుగము కొనసాగుతున్నట్లే. తరువాతగా వారు పరిశుద్ధాత్మ శక్తితో ప్రదర్శింపబడుట అనే దానిని సూచిస్తూ అంతటితో పరిశుద్ధ గ్రంథము ముగిసిపోయినది అని చెప్పిరి. అయితే అది అసత్యము. అలాగని ఒక్క లేఖనము కూడా చెప్పుట లేదు గానీ అనేకమంది వేరే రీతిగా దానిని అలా ముగించారు. ఆ రెండు విషయములు కూడా తప్పు అని చెప్పుటకు ఇచ్చుట మనకు నిరూపణ ఉన్నది.

*అపొ॥ కా॥ 2:38, 39 "పేతురు- మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచిన వారికందరికిని చెందునని వారితో చెప్పెను."*

శక్తిని గూర్చిన వాగ్దానము అనగా అపొస్తలులు పెంతెకొస్తు దినమున కలిగియున్న దానిని మీకును (యూదులకును) మరియు మీ పిల్లలకును (యూదులకు) మరియు దూరస్థులందరికినీ (అన్యజనులకు) మరియు మన ప్రభువైన దేవుడు పిలిచిన వారందరికినీ (అనగా యూదులకు మరియు అన్యులకును) వాగ్దానము చేయబడినది, ఆయన పిలుచుట ఆపేంత వరకు, పెంతెకొస్తు యొక్క వర్తమానము మరియు పెంతెకొస్తు శక్తి ఆగిపోదు. (ఎఫెసీ సంఘకాలము, సంఘకాలముల గ్రంథము, మూడవ అధ్యాయము)

ఆమేన్ మరియు ఆమేన్. ప్రభువు మీ యొక్క అందరి హృదయములను దీవించును గాక.

# <u>సహవాసము</u>

**( యు.ఎస్.ఎ లో గల జి.సి.సి సహాయ కాపరి గెరెల్డ్ రెన్నర్ గారి నుండి )**

***1 యోహాను 1:1-7** "జీవ వాక్యమును గూర్చినది, ఆది నుండి ఏదియుండెనో, మేమేది వింటిమో, కన్నులార ఏది చూచితిమో, ఏది నిదానించి కనుగొంటిమో, మా చేతులు దేనిని తాకి చూచెనో, అది మీకు తెలియజేయుచున్నాము. ఆ జీవము ప్రత్యక్షమాయెను; తండ్రి యొద్ద ఉండి మాకు ప్రత్యక్షమైన ఆ నిత్యజీవమును మేము చూచి, ఆ జీవమును గూర్చి సాక్షమిచ్చుచు, దానిని మీకు తెలియపరచుచున్నాము. మాతో కూడ మీకును సహవాసము కలుగునట్లు మేము చూచిన దానిని వినిన దానిని మీకును తెలియజేయుచున్నాము. మన సహవాసమైతే తండ్రితో కూడాను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడను ఉన్నది. మన సంతోషము పరిపూర్ణమవుటకై మేమీ సంగతులను వ్రాయుచున్నాము. మేమాయన వలన విని మీకు ప్రకటించు వర్తమానమేమనగా దేవుడు వెలుగైయున్నాడు; ఆయనయందు చీకటి ఎంతమాత్రమును లేదు. ఆయనతో కూడా సహవాసము గలవారమని చెప్పుకొని చీకటిలో నడిచినయెడల మనమబద్ధమాడుచు సత్యమును జరిగింపకుందుము. అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల, మనము అన్యోన్య సహవాసము గలవారమైయుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును.*

దేవుని యొక్క వాక్యము యొక్క సత్యమును వ్యక్తీరించగలిగిన సహోదరుడు యొక్క సాక్ష్యములతో నేను కూడా పాలుపంచుకొనుటను బట్టి నేను ఎంతగానో ఆనందించుచున్నాను. ఇప్పుడు నా యొక్క అంశమేమనగా, "సహవాసము." అనేది. సహవాసము అనగా మనము మాట్లాడుచున్న సహవాసమేమనగా దేవుని వాక్యము చుట్టూ చేసే సహవాసము, మన దినము కొరకు వాగ్దానము చేయబడిన వాక్యము, వాగ్దాన వాక్యము అనేది మనలను ఉజ్జీవములోనికి తీసుకువస్తుంది, దాని కొరకే మనము ఎంతో కాలముగా వేచిచూస్తున్నాము.

అపొస్తలుడైన పౌలు గారు ఇలా చెప్పుచున్నారు:

***2 కొరింథీ 6: 14-18** "మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు? క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది? దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక? మనము జీవముగల దేవుని ఆలయమైయున్నాము; అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు. నేను వారిలో నివసించి సంచరింతును, నేను వారి దేవుడనైయుందును వారు నా ప్రజలైయుందురు. కావున మీరు వారి మధ్యనుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి; అపవిత్రమైన దానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు. మరియు నేను మిమ్మును చేర్చుకొందును, మీకు తండ్రినైయుందును, మీరు నాకు కుమారులును కుమార్తెలునైయుందురని సర్వశక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు."*

## <u>సహవాసమనగా ఏమిటి</u>

రెన్నర్ సోదరుడా, సహవాసమనగా ఏమిటి అని మీరు నన్ను అడగవచ్చు?

నిఘంటువు చెప్పుచున్నదేమనగా, సహవాసమనగా, "ఒకే తరగతికి లేక గుంపుకు చెందిన వారి యొక్క సంబంధము లేక స్థితి అని అర్థము." సహో॥ విలియం బ్రాన్‌హాం గారు తరచుగా ఎఫ్. ఎఫ్ బోస్‌వర్త్‌ను గూర్చి చెప్పేవారు అతడు చెప్పినదేమనగా, సహవాసమనగా ఇద్దరు వ్యక్తులు ఒక షిప్ (ఓడ)లో ఉండుట అని; వారు సాధారణముగా ఏదో కలిగియుండుట. "బ్రద్దలైన సహవాసము అనగా ఒక చేప నీటిలోనుండి బయటకు వెళ్లిపోవుట" అని కూడా మనము విన్నాము.

లేఖనములలో ఇప్పుడే మనము చదివిన రీతిగా, మనము ఆ యొక్క నిజమైన, వాస్తవమైన సహవాసము అనే దానికి సాధారణ బంధము అవసరమని కనుగొన్నాము, ప్రజలను కలిసియున్నట్లుగా చేసే ఏదో ఒకటి, వారిలో ప్రతీ ఒక్కరు దేనికో ఒక దానికి సంబంధము కలిగియుండుట, ప్రతీ ఒక్కడు ఏదో ఒక విషయమును నమ్ముట లేక ఒక దాని కొరకు పనిచేయుట.

కొంతమందికి ఆ యొక్క సాధారణ బంధము అది ఒక పని చేసే స్థలము కావచ్చు; అది ఒక సామాజిక కూడిక కావచ్చు అనగా ఇలాంటి భవనము కావచ్చు-- ఒక విశాలమైన కుటుంబము కావచ్చు లేదా వీధిలో ఉన్న ఒక వ్యక్తి కావచ్చు లేదా లేడి పిల్లలు కావచ్చు; ఇది ఒక సామాజిక క్లబ్ కావచ్చు ప్రజలు గుంపులుగా కూడా లోపల మరియు బయట ఏడవ దినమున-- ఆదివారమున-- సంఘశాఖలుగా, సామాజిక సంస్థలుగా గుమిగూడుట. ఇది బహుశా చేపలుపట్టేటటువంటి లేక వేటాడేటటువంటి క్లబ్ కావచ్చు; ఇది స్టాంప్‌లు సేకరించే ఒక అలవాటు కావచ్చు లేక ప్రయాణము కావచ్చు. ఇది ఏదైననూ కావచ్చు. కొంత సాధారణ అలవాటు కావచ్చు అదియే సహవాసము.

అపొస్తలుడైన యోహాను, మనము ఇప్పుడు యోహాను మొదటి పత్రికలో, మొదటి అధ్యాయములో చదివిన రీతిగా, మరియు వాస్తవముగా సహవాసమును కలిగివుండుట, అది ఎలా ఉన్నదనగా, "తండ్రి తన యొక్క కుమారుడైన యేసుక్రీస్తుతో ఉన్నట్లుగా." యోహానుతో సహవాసము కలిగియుండవలెనని మనము కోరుకొన్నచో, అప్పుడు మనము అదే రీతిగా దేవునితో కూడా సహవాసము కలిగియుండవలసియున్నది. యోహాను లాంటి వ్యక్తి కేవలము కూర్చొని ఏదో ఒకటి మాట్లాడుకుంటూ చేసే సహవాసములాంటిది చేయడు. లేదండి. అతని యొక్క సహవాసమనేది దేవునితోనే, మరియు మనము యోహానుతో సహవాసము చేయదలచినచో, పిమ్మట మనము దేవునితో కూడా సహవాసము చేయవలసియున్నాము. ఆ యొక్క సాధారణ బంధము లేకుండా, యోహానుతో అచ్చట వాస్తవమైన సహవాసము ఉ ండజాలదు.

నేను దేవునితో ఎలా సహవాసము కలిగివుండగలను?

మనము ఆయన యొక్క వాక్యమును నమ్మవలసియున్నాము. దేవుడే వచ్చి మనకు ఏదైనా ఒక విషయము తెలియజేసినచో, మరియు మనము చెప్పెదము, "మంచిది, నేను ఎరుగను; మేము చాలా విషయములు వినియున్నాము మరియు అది వాస్తవమా కాదా నేనెరుగను." అని నీవు చెప్పినచో అప్పుడు నీవు దేవునితో సహవాసమును కలిగిలేవు. నీవు ప్రతి సారీ ఆరాధనకు హాజరగుచు ఉండవచ్చు, ప్రతీ సారీ ద్వారములు తెరవబడియుండవచ్చు; నీవు నీ యొక్క దశమభాగములను చెల్లించవచ్చు మరియు కానుకలను చెల్లించవచ్చు మరియు భవనము నిర్మించుటకు సహాయము చేయవచ్చు; నీవు పైకి క్రిందికి ఎగరవచ్చు మరియు పెద్దగా శబ్దము చేస్తూ భాషలతో మాట్లాడవచ్చు మరియు సంఘమంతా నాట్యము చేయవచ్చు, అయితే మీరు ఆయన యొక్క వాక్యమును విశ్వసించనిచో, అప్పుడు అచ్చట నిజమైన సహవాసము లేనట్లే. మనము ఆయన యొక్క వాక్యమును విశ్వసించాల్సియున్నాము మరియు ఆయనను ఆత్మతోను మరియు సత్యముతోను ఆరాధించవలసియున్నాము. సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పినదేమనగా:

**ప్రవక్త మాట:** E-21, దేవుడు మనము సహవాసము చేయవలెనని కోరుచున్నాడు. మనము సహవాసము చేసేందుకు గాను మనలో ఏదో ఒకటియున్నది. మనిషి ఎల్లప్పుడూ దానిని చేయుటకు కోరుకొనుచున్నాడు. అయితే అతడు ఎల్లప్పుడూ దానిని అతని యొక్క స్వంత జ్ఞానము ద్వారా దానిని ఎలా పొందుకొనవలెనో అని ప్రయత్నించుచున్నాడు మరియు అతడెన్నడునూ దానిని చేయజాలడు.

"అచ్చట ఒకే ఒక యధార్థమైన సహవాసమున్నది మరియు అది నిరపరాధి యొక్క చిందించబడిన రక్తము క్రిందనే." (సహవాసము 62-0519)

నేడు మన యొక్క సహవాసమనేది నేటి దినమున కొరకు మనకివ్వబడిన ప్రత్యక్షపరచబడిన వాక్యము చుట్టూనే ఉండాలి, ఈ ఘడియ కొరకు దేవుని యొక్క వాగ్దానము, ఆయన యొక్క పరిశుద్ధాత్మ శక్తి ద్వారా మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు చుట్టూ మన సహవాసముండాలి.

అందుచేతనే మనలో చాలామందిమి మన యొక్క గృహములను విడిచిపెట్టాము. శక్తి యొక్క మరియొక కుమ్మరింపును చూచుటకు చాలా సంవత్సరాల క్రితమే మేము ఇచ్చటకు వచ్చాము, మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు, రోగులను బాగుచేసే మరియొక ఉజ్జీవము మరియు చనిపోయిన వారిని లేపే ఉజ్జీవము మరియు గ్రుడ్డివారి నేత్రములను తెరిచేటటువంటిది. అందుచేతనే మనము ఇచ్చటకు వచ్చాము మరియు అందుచేత

మనమిచ్చటనున్నాము, అందుకే దేవుని యొక్క వాగ్దానము కొరకు మనము ఎదురుచూచుట కొనసాగించుచున్నాము-- కుడికైననూ లేక ఎడమకైననూ తిరుగకుండా లేకా విలియం బ్రాన్‌హాం గారి వర్తమానములో కూడా పరిచయమైన నాశనకరమైన భిన్న బోధనలను చూడకన్నా వెళ్లుచున్నాము. దేవుని యొక్క వాగ్దానమును బలముగా నమ్ముటకు మనము ఇచ్చట కూడుకొనుచున్నాము! అదియే నేటి మన యొక్క వాగ్దానము. ఇచ్చట మనము దేవునితో సహవాసము చేయుచున్నాము మరియు ఆ యొక్క వాగ్దానము చుట్టూ గుమిగూడిన ఒకే రకమైన ప్రశస్త విశ్వాసము కలిగిన పరిశుద్ధుల చుట్టూ సహవాసము చేయుట.

సహో॥ బ్రాన్‌హాం గారు చాలా సార్లు ఇశ్రాయేలీయులు వారి యొక్క వాగ్దాన దేశమునకు ప్రయాణించుటను గూర్చి మాట్లాడేవారు మరియు వారి యొక్క ప్రయాణపు ఘట్టములలో, వారు నేడు మనకు సంపూర్ణ మాదిరిగా ఉండే విషయాలను చెప్పేవారు-- వాగ్దాన దేశములోనికి ప్రవేశించుట ఇంకా లేదు గానీ ఆ వాగ్దాన దేశమునకు " ప్రయాణ మార్గములోనున్నాము" " ఆ యొక్క రహదారి పైన" అతడు చెప్పెను. మరియు అతడు చెప్పెను, "మన యొక్క నేటి వాగ్దాన భూమి ఏది? ఆ యొక్క వాగ్దానమనేది పరిశుద్ధాత్మయే" అదియే ఆయన చెప్పియున్నాడు.

**వాగ్దాన దేశమనేది ఆత్మ సంబంధమైన దేశమునకు మాదిరిగానున్నది**

**ప్రవక్త మాట:** 38 ఇప్పుడు, నూతన నిబంధన విశ్వాసికి ఏమిటి వాగ్దానము చేయబడినది? ఆ వాగ్దానమనగా పరిశుద్ధాత్మయే. (పుత్రస్వీకారము #1, 60-0515సా॥)

మనమందరము కలసికట్టుగా ప్రయాణము చేయుటకు కొనసాగించుచున్నాము ఎందుకనగా ఆ యొక్క సమయములో అచ్చట ఒక బలమైన గాలివంటి ధ్వని రాబోవుచున్నది మరియు అగ్నివంటి నాలుకలు ఒక్కొక్కరి మీద వ్రాలబోవుచున్నవి అందుచేతనే **ఈ యొక్క సంఘ భవనమును ఎక్కువ మంది సభ్యులతో నింపుకొనుటలో మనకు ఆశక్తి లేదు.** మీరు సామాజీకరణ కోరుకున్నచో, విందులకు హాజరగుచున్నచో, సముద్రపు యాత్రలకు వెళ్లుచుండుట మరియు రాత్రి విందులకు హాజరగుట అట్టి రకమైనవి అనేక సామాజిక సంస్థలు వారి యొక్క సహవాసములోనికి మీరు వెళ్లవలెనని మీకు ఆహ్వానమిస్తుంటారు.

లేదండి! మన యొక్క కోరిక ఏమనగా, "పరిశుద్ధ పౌలు, ఆకాశ నీలము, పాపమును చంపే ఉజ్జీవము" వారు ఇట్టి వాటిని పెంతెకొస్తు దినమున కలిగియున్నదే మనము కోరుకొనుచున్నాము-- ప్రపంచమునకు గ్రహించే శక్తిని ఇచ్చే ఉజ్జీవము కావాలి, పెంతెకొస్తు తరువాత అపొస్తలుల యొక్క జీవితములో జరిగినటువంటిది, అనగా మనము యేసుతో కూడా ఉన్నామని వారెరిగిరి. యేసుక్రీస్తు యొక్క పునరుత్థానమును నిరూపించే శక్తి మనకు కావాలి, గ్రుడ్డివారి నేత్రములను తెరువగలిగేది, మృతులను లేపేది మరియు నిద్రిస్తున్నటువంటి పరిశుద్ధులను పునరుత్థానములో తీసుకొనివచ్చేది, మరియు పరిశుద్ధులు యొక్క ఎత్తబాటును ప్రపంచములోనుండి మనలను తీసుకొని వెళ్లేది మనకు కావాలి. ఆ యొక్క శక్తి యొక్క కుమ్మరింపు లేకుండా మన యొక్క కాళ్లు ఈ ప్రాచీన భూమి మీదనే స్థిరముగా ఉండిపోతాయి మరియు రాబోవుచున్న మహాగొప్ప శ్రమకాలమును మనము ఎదుర్కొనవలసివచ్చును.

కావున మన యొక్క సహవాసము దేవుని యొక్క వాగ్దానమును అర్థము చేసుకొనే చుట్టూ ఉండాలి, అదియే ఉజ్జీవమునకు మనలను నడిపిస్తుంది, ఆ ఉజ్జీవము క్రీస్తు యొక్క వధువు కొరకు వాగ్దానము చేయబడినది.

సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పినదేమనగా, "ఓహో, ఉజ్జీవము అయిపోయినది." అతడు చెప్పినదేమనగా, దానిని గూర్చి అనేకమైన విషయములున్నవి మరియు బోధకులు దానిని అనేకసార్లు చెప్పుటకు ఇష్టము కలిగియున్నారు. అదేమనగా, "సహోదరుడు బ్రాన్‌హాం గారు చెప్పారు ఉజ్జీవము అయిపోయినదని. ఈ యొక్క గొప్ప స్వస్థతా ఉజ్జీవము గతించిన 15 సంవత్సరాలలో అయిపోయినది." అయితే బోధకులు వెళ్లి ఇలా చెప్పుచున్నారు, "అవునండి ఉజ్జీవము అయిపోయినది, మరియొక ఉజ్జీవమునకు ఇంకా ఎదురుచూడనవసరం లేదు." అయితే సహోదరుడు బ్రాన్‌హాం గారు ఇంకా చెప్పినదేమనగా, " వధువు ఇంకా ఉజ్జీవమును కలిగిలేదు. అయితే ఆమెకు ఒకటి వాగ్దానము చేయబడినది; అది రాబోవుచున్నది."

**ఉజ్జీవము రాబోవుచున్నది**

**ప్రవక్త మాట:** 253-2, (182) వధువు ఇంకా ఉజ్జీవమును కలిగిలేదు. చూచారా? అచ్చట ఉజ్జీవము ఇంకా లేదు, వధువును కదిలించుటకు ఇంకా దేవుని యొక్క శక్తి లేదు. చూచారా? మనము దాని కొరకు ఎదురుచూచుచున్నాము. ఆమెను మరలా మేల్కొలుపుటకు ఆ యొక్క తెలియబడని ఏడు ఉరుములు అలా చేస్తాయి. ఆయన దానిని పంపించును. ఆయన దానిని వాగ్దానము చేసెను. (మూడవ ముద్ర 63-0320)."

**ప్రవక్త మాట:** E-53 వారు (ఇశ్రాయేలు పిల్లలు) వాగ్దాన దేశమునకు వారి యొక్క రహదారి పైననున్నారు.

సంఘము సంపూర్ణ వాగ్దానమునకు వెళ్లుచూ ఉన్నది. సంఘము ఈ రాత్రి తన యొక్క మహిమ ప్రకాశమానములోనున్నది. ఆమె ప్రభువు యొక్క రాకడ కొరకు ఎదురు చూడవలసియున్నది. దానికి బదులుగా, ఆమె ప్రతీ స్థలములోను చెదిరిపోయియున్నది, ఏది సత్యమోనని ఆశ్చర్యపోవుచున్నది. "అది నిజమేనా? ఇది నిజమేనా? నేను దీనిలో చేరెదను, మరియు అచ్చటకు వెళ్లెదను మరియు ఆ క్రిందికి వెళ్లెదను." ఓహో, తిరిగి వెళ్లుట. ఆ విషయముల నుండి దూరముగా పొండి. (తిరిగి వచ్చుట మరియు సునాధ సంవత్సరం 62-1122)

ఓ, అవునండి, అది వచ్చుచున్నది మరియు దాని కొరకు మనము ఎదురుచూచుచున్నాము, దాని కొరకు మనము వేచియుంటున్నాము. నీ యొక్క త్రోవలయందు దైవిక వెలుగు ప్రకాశించునప్పుడు, నీవు చూచెదవు (అనగా అర్థము చేసుకొనెదవు) ఆ యొక్క దేవుని వాగ్దానమును గూర్చి.

## <u>సంఘమును మనుష్యకుమారుని ప్రత్యక్షత మీద నిర్మించుట</u>

ప్రత్యక్షత అనేది వ్యక్తిగతముగా మనలో ప్రతీ ఒక్కరికి అవసరమైయున్నది. ఎవరో ఒకరు పొందుకొన్న ప్రత్యక్షత మీద మనము వ్రేలాడ బడలేము. అది వ్యక్తిగతంగా మనలో ప్రతీ ఒక్కరికి అవసరమైయున్నది, పేతురుకు వ్యక్తిగతముగా ఎలాగైతే ప్రత్యక్షత వచ్చినదో అలా. అది మత్తయి 16:15 లో నమోదు చేయబడినట్లుగా, "నేను ఎవడనని మీరనుకొనుచున్నారు?" అని ప్రభువు చెప్పినప్పుడు, పేతురు బదులిచ్చెను, "నీవు జీవముగల దేవుని కుమారుడవైన క్రీస్తువి." అప్పుడు ప్రభువు అతనితో చెప్పెను, "పేతురు నీవు ధన్యుడవు, రక్తమాంసములు ఈ విషయమును నీకు బయలుపరచలేదు" మరియు అతడు ఇంకా ఇలా చెప్పెను, "నీవు పేతురువు, ఈ బండమీద నా సంఘమును కట్టుదును మరియు పాతాళలోక ద్వారములు దాని ఎదుట నిలువనేరవు."

ఆయన తన సంఘమును ఎలా నిర్మించబోవుచున్నాడు? పేతురు మీద నిర్మించబోవుచున్నాడా? లేదు. పేతురు నిలకడగల వ్యక్తి కాదు. ఎందుకనగా కొంత సమయము తరువాతనే ప్రభువును తాను ఎన్నడూ ఎరుగలేదని నిరాకరించాడు. ఒక నిలకడలేని వ్యక్తి మీద దేవుడు తన సంఘమును ఎలా నిర్మించగలడు? నిర్మించలేడు. ఒక ప్రత్యక్షత అనేది ఉన్నది. ఆ ప్రత్యక్షత ఏమిటి? మనుష్యకుమారుని ప్రత్యక్షత. అదియే పేతురు కలిగి ఉండాలనుకొనే ప్రత్యక్షత.

నేడు మనము ఒక ప్రత్యక్షతను కలిగియుండవలసియున్నాము-- ఆ ప్రత్యక్షత ఏమిటనగా దేవుడు ఈనాడు ఏమి చేయుచున్నాడో అనే దానిని అర్థము చేసుకొనుటయే. ఆయన యొక్క ఆత్మ ద్వారా కుమ్మరింపు యొక్క శక్తిని ఆయన మనకు వాగ్దానము చేసెను. (అపొ॥కా॥ 2:38,39; యోవేలు 2:23-29; 2 థెస్స 1:10; యెషయా 59:20-21; యోహాను 14: 15-21; యోహాను 14:26; 1 యోహాను 20: 25-27)

కొంతమంది ఇలా చెప్పుచున్నారు, "మంచిది, ప్రత్యక్షత అనేది వాస్తవముగా అంత ప్రాముఖ్యమైనదేమీ కాదు అని మీకు తెలియునా. అంతగా మీరు ప్రత్యక్షత కొరకు వాస్తవముగా ఎదురు చూడనవసరం లేదు. అది నిజముగా అంత ప్రాముఖ్యమైనదేమీ కాదు." అయితే సహోదరులు బ్రాన్‌హాం గారు చెప్పినదేమనగా:

**ప్రత్యక్షత - అత్యంత ప్రాముఖ్యమైనది**

**ప్రవక్త మాట:** ఒక నిజ విశ్వాసికి, ఆత్మ ద్వారా ప్రత్యక్షత యొక్క ప్రాముఖ్యత అనేది అశ్రద్ధ చేయటానికి వీలులేదు. ప్రత్యక్షత అనగా అర్థమేమనగా నీవు గ్రహింపు చేసుకొనే దాని కన్నా ఎక్కువగా రావటం. ఇప్పుడు నేను ప్రకటన గ్రంథమును గూర్చి మీతో మాట్లాడటము లేదు. నేను అన్ని ప్రత్యక్షతలను గూర్చి మాట్లాడుచున్నాను. ఇది సంఘమునకు చాలా భయంకరముగా అవసరమైయున్నది...

మరియు అతడు ముందుకు వెళ్లి పేతురు పొందుకొన్న ప్రత్యక్షతను గూర్చి ఇంకా ఇలా మాట్లాడుచున్నారు: ...సంఘము అనేది ప్రత్యక్షత మీద నిర్మించబడినది, "యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు" అనే యేసుక్రీస్తు ప్రత్యక్షత మీద. (సంఘకాలముల గ్రంథము, 1వ అధ్యాయము పేరా-13-4)

సంపూర్ణముగా! కావున ప్రత్యక్షత అనేది, "భయంకరముగా ప్రాముఖ్యమైనప్పుడు" అప్పుడు దానిని అశ్రద్ధ చేయరాదు. పిమ్మట ఇప్పుడు 40 సంవత్సరాలు తరువాత కూడా దానిని మనలో ప్రతీ ఒక్కటికి ఇంకా నొక్కిఒక్కానించి చెప్పనవసరం లేదు, నీకు ప్రత్యక్షత లేనిచో నీవు ప్రత్యక్షతను గూర్చి వెదకవలసియున్నావు. ప్రభువు మీద ఆనుకొనవలసియున్నావు. వెలుగు కొరకు అడుగుము. మరియు మంచి ఈవులను ఎలా ఇవ్వవలెనో తండ్రికి తెలిసినచో, పిమ్మట పరిశుద్ధాత్మ కొరకు అడుగువారికి ఆయన ఇస్తామని వాగ్దానము చేసెను. ఎవరు దానిని గూర్చి అడుగుచున్నారు మనమే గదా. ఓహో, దేవునికి స్తోత్రములు! సహో॥ బ్రాన్‌హాం గారు ఇంకా ఇలా చెప్పిరి:

**చేర్చుట, తీసుకొనిపోవుట - ప్రత్యక్షత మరణిస్తుంది**

**ప్రవక్త మాట:** ప్రతీ కాలములోను మనము అదే పద్ధతిని కలిగియున్నాము. అందుచేతనే వెలుగు అనేది కొంతమంది దేవుడు పంపిన వర్తమానికుల ద్వారా ఒక ప్రత్యేకమైన స్థలమునుండి వస్తూ ఉంటుంది, మరియు ఆ యొక్క వర్తమానికుడు, ఆ యొక్క వెలుగును తన యొక్క పరిచర్య ద్వారా ఇతరులకు ప్రసరింపజేసినప్పుడు వారు విశ్వాసనీయముగా బోధించబడియున్నారు. అయితే వెళ్లు అందరు కూడా, ఆ వర్తమానికుడు దేనినైతే మాట్లాడియున్నాడో దానిని మాత్రమే మాట్లాడే అవసరత ఉన్నదని ఎల్లప్పుడూ నేర్చుకోరు (గుర్తుంచుకొనండి, పౌలు గారు దేనినైతే బోధించారో దానిని మాత్రమే ప్రజలు చెప్పవలెనని అతడు వారిని హెచ్చరించాడు, 1 కొరింథీ 14:37, "మీలో ఎవడైననూ ప్రవక్తనని గానీ లేక ఆత్మ సంబంధినని తలంచుకొనిన యెడల నేను మీతో మాట్లాడుచున్నటువంటి విషయములు **ప్రభువు నుండి వచ్చిన ఆజ్ఞలని** అతడు తెలుసుకొనవలెను. ఏమిటి? దేవుని వాక్యము మీలోనుండే వచ్చినదా? లేక నీకు మాత్రమే వచ్చినదా?") వారు ఇచ్చుట చేర్చిరి, లేక అచ్చుట తీసివేసిరి, మరియు అప్పుడు వర్తమానము ఇంకా ఎంతకాలము స్వచ్ఛతగా ఉండలేదు, మరియు ప్రత్యక్షత మరణించుచున్నది. (స్మర్ణ సంఘకాలము - సంఘకాలము గ్రంథము నుండి, 4వ అధ్యాయము, 156-2వ పేరా నుండి)

"వారు ఇచ్చుట కలుపుచున్నారు, లేక అచ్చుట తీసివేయుచున్నారు." అది ఏమిటి? భిన్నమైన బోధ. నాశనకరమైన భిన్న బోధనలు. మనము చాలా కాలముగా ఇచ్చుట నాశనకరమైన భిన్నాభిప్రాయములకు వ్యతిరేకముగా ,నిలువబడియున్నాము గతించిన కొన్ని సంవత్సరాలలో "నాశనకరమైన భిన్నబోధనల యొక్క వివరణ" అనే పుస్తకాలలో మనము వాటిని బయలుపరుస్తున్నాము. మనము మాట్లాడినట్లుగా, వీటి మీద పన్నెండు పుస్తకాలను మనము ప్రచురించి మరియు పంపిణీ చేసాము; మరియు పదమూడవ పుస్తకము కూడా త్వరలో సిద్ధమగుచున్నది మరియు పద్నాలుగవ పుస్తకము కూడా సిద్ధమగుచున్నది. మరియు ఈ పుస్తకములు సర్వ ప్రపంచ వ్యాప్తముగా పంచిపెట్టబడుచున్నవి. జి.సి.సి అనే ఈ సంఘములోనున్న మేమందరము కూడా నూటికి నూరు శాతము ఈ పుస్తకముల వెనుక నిలువబడి మద్దతునిస్తున్నాము, ఎందుచేతననగా ఆ భిన్నమైన బోధనలు దేవుని యొక్క పనిని నాశనము చేయును గనుక. దేవుని యొక్క వాగ్దానము వైపుగా వెళ్లుటకు ప్రయత్నించుచున్న ప్రజలను అవి నాశనము చేయును. సహో॥ బ్రాన్‌హాం గారు నిజముగా చెప్పిరి, "వారు ఇచ్చుట ఒక దానిని కలిపిరి, లేక అచ్చుట ఒక దానిని తీసివేసిరి, అటువంటప్పుడు వర్తమానము ఇంకా పవిత్రముగా ఉండనేరదు, ప్రత్యక్షత అనేది మరణమైపోతుంది." సహో॥ బ్రాన్‌హాం ఇంకా ఇలా చెప్పిరి:

**దేవుని యొక్క స్వరమును వినుడి**

**ప్రవక్త మాట:** మనము ఒకే ఒక్క స్వరమును వినుటకు ఎంత జాగ్రత్తగా ఉండవలసియున్నది, ఎందుచేతననగా ఆత్మ ఒకే స్వరమును కలిగియున్నది, అదియే దేవుని యొక్క స్వరమైయున్నది. పౌలు గారు తానేమి చెప్పియున్నాడో దానిని గూర్చి ప్రజలకు హెచ్చిరించియున్నాడు, మరియు పేతురు కూడా అలాగే హెచ్చరించాడు. అతడు వారిని హెచ్చరించినదేమనగా, అతడు (పౌలు) కూడా తాను పొందుకున్నటువంటి ప్రత్యక్షత నుండి ఒక్క మాటను కూడా మార్చలేడని. ఓహో, ఆయన యొక్క వర్తమానికుల మార్గము ద్వారా దేవుని యొక్క స్వరమును వినుట ఎంత ప్రాముఖ్యమైనది, మరియు సంఘమునకు ఏదైతే ఇచ్చుటకు అనుగ్రహించబడినదో దానిని చెప్పుట ఎంత ప్రాముఖ్యమైనది. (స్ముర్న సంఘకాలము - సంఘకాలము గ్రంథము, 4వ అధ్యాయము)

దేవుని యొక్క వాగ్దానమును మనము అర్థముచేసుకొనియున్నాము (పేతురు వలే) ప్రత్యక్షత ద్వారా వ్యక్తిగతముగా ప్రభువు నుండి పొందుకొనియున్నాము. కొన్ని సార్లు ఈ ప్రత్యక్షతను మనము, "వెలుగు" అని కూడా పిలుస్తాము. చీకటిలో ఏదైతే దాగియున్నదో వెలుగు దానిని బయలుపరుస్తుంది. విషయములను ఇది తెలియజేస్తుంది అలా కానిచో దానిని చూడలేము, అర్థము చేసుకొనలేము. "వెలుగు".

***యోహాను 15:15 "దాసుడు తన యజమానుడు చేయుదానిని ఎరగడు గనుక ఇక మిమ్మును దాసులని పిలువక స్నేహితులని పిలుచుచున్నాను, ఎందుకనగా నేను నా తండ్రి వలన వినిన సంగతులన్నిటిని మీకు తెలియజేసితిని."***

యేసే ఆ యొక్క "వెలుగైయున్నాడు." సత్యమును ఆయన యొక్క అనుచరులకు, ఆయన యొక్క శిష్యులకు బయలుపరుచుట ఆయన యొక్క ఉద్దేశమైయున్నది. నేడు కూడా మనలను మనము ప్రభువైన యేసుక్రీస్తు యొక్క శిష్యులుగా చెప్పుకొనుచున్నాము. మరియు ఆయన మనలను, "స్నేహితుడు" అని పిలిచియున్నాడు. ప్రభువుకు వందనాలు!

మన కొరకైతే సాధారణ సహవాస బంధము అనేది ఒక గ్రహింపు శక్తి-- ప్రత్యక్షత-- వెలుగు-- మనము జీవిస్తున్నటువంటి దినము కొరకు దేవుని యొక్క వాగ్దానముల మీద ఇవ్వబడిన ప్రత్యక్షత.

## ఆత్మ యొక్క కుమ్మరింపు

***యోవేలు 2:28 "తరువాత నేను సర్వజనులమీద నా ఆత్మను కుమ్మరింతును; మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు; మీ ముసలివారు కలలుకందురు, మీ యౌవనులు దర్శనములు చూతురు."***

"తరువాత" అనే పదమునకు నేను వెళ్లవలెనని ఆశిస్తున్నాను. "మరియు తరువాత నేను చేయుదును..." ఆ యొక్క పదము, "తరువాత" అనగా, "ఈ అంత్యదినములలో అని అర్థము", ఇవి, "చివరి దినములేనా" 2 వేల సంవత్సరాల క్రితము అంత్యదినములా? మంచిది, వారు అంత్యదినములేనని భావించారు; పేతురు అవి అంత్యదినములనుకున్నాడు. 2 వేల సంవత్సరముల క్రితపు కాలము అనేవి చివరి దినములు కానే కాదు అయితే 2 వేల సంవత్సరాల తరువాత ఇప్పుడు మనము చివరి దినములలో ఉన్నాము.

***యోవేలు 2:28 "తరువాత నేను సర్వజనులమీద నా ఆత్మను కుమ్మరింతును; మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు; మీ ముసలివారు కలలుకందురు, మీ యౌవనులు దర్శనములు చూతురు."***

దానిని గూర్చి పేతురు ఏమి చెప్పియున్నాడు? అతడు చెప్పెను, "ఇదియే అది" అని. ప్రజలందరూ కలసికట్టుగా వచ్చి ఏమి జరుగుచున్నదోనని తెలుసుకొనుటకు అడిగినప్పుడు అతడు ఇలా చెప్పెను, "ప్రవక్తయైన యోవేలు ద్వారా పలుకబడినది ఇదియే." మరియు అతడు ఇంకా ఇలా చెప్పుచున్నాడు, "ఈ వాగ్దానము మీకును మరియు మీ పిల్లలకును దూరస్థులందరికిని అనగా మన ప్రభువైన దేవుడు పిలిచిన వారందరికినీ చెందియున్నది." (అపొ॥ కా॥ 2:16, 39) ఆ వాగ్దానములో నేనున్నాను మరియు నీవున్నావు. దేవునికి స్తోత్రములు! ఆమేన్.

దేవుని యొక్క ఆత్మ ద్వారా శక్తితో వచ్చుచున్న కుమ్మరింపు కొరకు మనము ఇచ్చటనున్నాము, ఎదురుచూస్తున్నాము. "రెన్నర్ సోదరుడా, అది ఎప్పుడు రాబోవుచున్నది." అని మీరు నన్నడగవచ్చు, అది నేనెరుగను.

మేడ గదిలో అది ఎప్పుడు వచ్చుచున్నదో అది వారు ఎరుగలేదు. ప్రభువు వారికి ఏమి చెప్పియున్నాడు? ఆయన చెప్పెను, "మీరు పై నుండి శక్తి పొందుకొనేంత వరకు యెరూషలేములో నిలిచియుండండి. పిమ్మట మీరు నాకు సాక్ష్యులుగా ఉందురు. "ప్రభువా అది ఎప్పుడు వచ్చును?" "వేచియుండటమే మీ పని" "మేము ఆ పైకి అచ్చటకి వెళ్లి ఎదురుచూడవలెనని మీ భావమా." "వేచియుండండి, కేవలము వేచియుండండి. వాగ్దానాన్ని నమ్మండి." మరియు ఆ వాగ్దానమును నేడు కూడా మనము నమ్ముచున్నాము. దానిని గూర్చి నేను ఒప్పింపచేయబడ్డాను మరియు ఇచ్చటవున్న మనమందరము కూడా ఆ వాగ్దానమును నమ్ముచున్నాము మరియు మనము క్రియాత్మకముగా దాని కొరకు ఎదురుచూచుచున్నాము మరియు ఆ యొక్క తిన్నని ద్వారములోనికి ప్రవేశించుటకు ప్రయాసపడుచున్నాము.

ఇచ్చట నేను మరియొక రెండు విషయములను చదువవలెనని ఆశిస్తున్నాను. సహో॥ బ్రాన్‌హాం గారు ఇలా చెప్పారు:

**మీరు శక్తిని పొందుకొనేంత వరకు నిలిచియుండండి**

**ప్రవక్త మాట:** E-53, దేవుని యొక్క ప్రమాణముల చుట్టూ ఈ యొక్క సహవాసములో మనమంతా కలసికట్టుగా నడుచుదుము గాక. ఆయన యొక్క మరణ, సమాధి, పునరుత్థానములకు విధేయతగా బాప్తిస్మములో మనము ఆయనను సేవించెదము. ఆయన యొక్క ఆజ్ఞలో మనము ఆయనను సేవించెదము, "మీరు యెరూషలేములో నిలిచియుండండి, మీరు పై నుండి శక్తిని పొందుకొనేంత వరకు అచ్చటనే వేచియుండండి." (విశ్వాసము ద్వారా మోషే 58-0720ఉ॥)

**ఆ భూమి (దేశము) దృశ్యములోనికి వచ్చేంత వరకు దేవునిని సేవించండి**

**ప్రవక్త మాట:** E-53 ...ఆయనను మనము దైవిక స్వస్థతలో సేవించుదుము గాక, రోగుల కొరకు ప్రార్థించుదాము, సంస్కారములో పాల్గొనటము ద్వారా ఆయనను మనము సేవించెదము, ఒకే హృదయముతో రొట్టెను విరుచుట ద్వారాను, దేవుని వాక్యము చుట్టూ సహవాసము చేయుట ద్వారాను... ఆ భూమి (దేశము) దృశ్యములోనికి వచ్చేంత వరకు ఆయన యొక్క దైవిక ప్రమాణముల చుట్టూ ఆయనను మనము సేవించెదము గాక...

(ఏ భూమి? వాగ్దాన భూమి)

...ప్రభువా దీనిని ప్రసాదించండి. ప్రభువైన యేసు నామములో ఇప్పుడు వీటన్నింటిని మేము మీకు సమర్పించుచుండగా మా యొక్క ప్రార్థన వినండి. (విశ్వాసము ద్వారా మోషే 58-0702ఉ॥)

సహో॥ బ్రాన్‌హాం గారు మరియొక కుమ్మరింపు విషయములో విశ్వాసముంచియున్నారా? నిశ్చయముగా!

**నూతన జన్మ అనేది నిన్ను దైవిక సహవాసములోనికి తీసుకొని వెళ్తుంది**

**ప్రవక్త మాట:** E-50, సహవాసము, అదియే మనకు అవసరమైయున్నది, దేవుని యొక్క సహవాస మార్గము. కేవలము ఒకే ఒక్క మార్గమున్నది. దేవుడు అనుగ్రహించిన మార్గములోనున్న సహవాసము. దానిలోనికి మనలను మనము విద్యావంతులుగా చేసుకొనలేము దానిలోనికి మనలను మనము వస్త్రము ధరించుకొనలేము. దానిలోనికి నిన్ను నీవు సంస్థాగతముగా చేసుకొనలేవు. యేసుక్రీస్తు రక్తము ద్వారా దానిలోనికి నీవు **జన్మించవలసియున్నావు**, అదియే నిన్ను **దైవ సంబంధమైన సహవాస**ములోనికి తీసుకొని వెళ్తుంది. పిమ్మట, "ఆయన వెలుగైయున్న ప్రకారముగా, మనము ఆ వెలుగులో నడిచిన యెడల, మనము ఒకరితో ఇంకొకరు సహవాసము కలిగియున్న యెడల, మరియు దేవుని కుమారుడైన యేసుక్రీస్తు యొక్క రక్తము మనలను సమస్త పాపముల నుండి పవిత్రులనుగా చేయును." ఆమేన్.

మనము వెలుగులోనే నడుచుచున్నామని చెప్పుకొనుచూ, మనము దురాభిప్రాయములను అనగా జాతి సంబంధమైన దురాభిప్రాయములను ఎలా కలిగియుండగలము? సంస్థాగత దురాభిప్రాయములను ఎలా కలిగియుండగలము? అద్భుతములు జరుగు దినములు గతించిపోయినవి అని చెప్పుకొంటూ దేవుని వాక్యముకు

వ్యతిరేకముగా ఎలా దురాభిప్రాయములను కలిగియుండగలము?

("ఇది అంతా ఇది వరకే గతించిపోయినది" అని చాలా మంది చెప్పియున్నారు, "సహో॥ బ్రాన్‌హాం గారిలోనే ఇది అంతా ఉన్నది." ఇప్పుడు మరి ఏ గొప్ప విషయమును గూర్చి కూడా మీరు ఎదురుచూడవద్దు.)

...దేవుని వాక్యమునకు వ్యతిరేకముగా దురాభిప్రాయములను మనము కలిగియుండి మరియు, "అద్భుతాలు జరుగు దినములు గతించిపోయినవి" అని ఎలా చెప్పగలము? దేవుని యొక్క స్వంత వాక్యము. ఏలయనగా మనము మన ఎదుట దానిని కలుసుకొని మరియు ఇలా చెప్పవలసియున్నాము, "మంచిది, అది జరుగుటకు నేను చేయలేను; దానిని నేను నమ్ముటలేదు." నీవెందుకు సాక్ష్యమిచ్చుటలేదు, నీవు ఒక అవిశ్వాసివా?

(అదియే ప్రవక్త చెప్పియున్నాడు!)

యేసు చెప్పెను, "నమ్మువారిని ఈ సూచనలు వెంబడించును" మరియు అది దీనిని ముగుస్తుంది ఇది విశ్వాసుల కొరకే. (సహవాసము యొక్క ఆధారము 61-0214)

**పెంతెకొస్తు వెలుగు వచ్చినప్పటి నుండి అది చాలా కాలము వరకు**

**ప్రవక్త మాట:** మనము గతించిన 2వేల సంవత్సరాలుగా ఒక దినమును కలిగియున్నాము, మనము సభలను కలిగియున్నాము మరియు యేసును దేవుని కుమారునిగాను మరియు మన రక్షకునిగాను అంగీకరించియున్నాము. మరియు దేవుడు మన మధ్యలో గొప్ప విషయములు చేయుట చూచాము. అయినప్పటికీ పెంతెకొస్తు వెలుగు వచ్చిన నుండి ఇది ఎంతో కాలముగానున్నది.

(వేరే మాటలో చెప్పాలంటే, 2వేల సంవత్సరాల క్రితము వారు పొందుకొనిన దానితో చూస్తే, 1906వ సంవత్సరములో  వచ్చినది నిజమైన పెంతెకొస్తు వెలుగు కానే కాదు)

... గత 2 వేల సంవత్సరాలుగా మనము అనేకమైన సంఘశాఖలను స్థాపించాము, పెద్ద పాఠశాలలను నిర్మించాము, మరియు పద్ధతులను కలిగియున్నాము. మరియు ఈ యొక్క ఏడవ సంఘకాలములో కనుగొన్నాము, మనము **ఏదో ఒక దానిని కోల్పోయామ**ని కనుగొన్నాము. అచ్చట ఏదో ఒకటి తప్పిదమున్నది.

మనము ఎడారిలోనికి వెళ్లియున్నామని కనుగొన్నాము. మరియు ఆ ఫలములన్నియూ ఎండిపోయినవి. అదియే నేటి పెంతెకొస్తు సంఘము చేసినది. దానికదే బలమైన సంఘశాఖగా చేసుకొనినది, ఒకరికొకరు వ్యతిరేకముగా అయిపోయినంతగా చేసుకొనిరి. ఫలములన్నియూ ఎండిపోయినవని మనము కనుగొనేంత వరకు. మనకిక ఎంత మాత్రమును ప్రేమ, శాంతి, ఆనందము, దీర్ఘశాంతము, సహవాసము కలిగియుండాల్సినవి కలిగిలేము, ప్రారంభములో వారు కలిగియున్న వీటిని మనము కలిగిలేము. ఎడారులలో ఆ ఫలములన్నియూ ఎండిపోయినవి. (ఆత్మలోనికి జారుకొనుట 61-0428, పేరా 26)

నేను మీకు మరియొక ప్రవక్త మాటను చూపించవలెనని ఆశించుచున్నాను.

**పెంతెకొస్తుకు తిరిగి వెళ్లుట**

**ప్రవక్త మాట:** దేవుడు ఆయన యొక్క వాక్యమును నిలబెట్టుకొనవలెనని మనము ఆశించినచో, మనము అడుగుచున్న విషయములను దేవుడు మనకు చేయవలెనని మనము ఆశించినచో, దేవుడు ఏమి చెప్పియున్నాడో దానికి విధేయత చూపిస్తూ మరియు దానికి మరలి వెళ్లేంత వరకు మనము దానిని చేయుటకు సమర్థులుగా ఉండము. మనము ఎచ్చటైతే విడిచిపెట్టామో మరలా అక్కడికే వెళ్లవలసియున్నాము. మనము పెంతెకొస్తుకు వెళ్లవలసియున్నాము. మనము ఆదరణకర్త వద్దకు వెళ్లవలసియున్నాము. మనము పరిశుద్ధాత్మ యొద్దకు వెళ్లవలసియున్నాము, అతడే మన యొక్క ఆదరణకర్త. మరియు పరిశుద్ధాత్మ వచ్చునప్పుడు, అది చెప్పిన ఏ మాటను కూడా తృణీకరించనేరదు అది ఆ యొక్క వాక్యముతో నిలిచియుంటుంది, ఎందుచేతననగా అదియే వాక్యము గనుక. ఆమేన్.

అది ఏమిటి? దేవుని యొక్క వాక్యము నీ శరీరములో లంగరు వేయబడినది, అదియే నీకు నిత్యజీవమునిచ్చును, లోక విషయములలోనుండి నిన్ను బయటకు వచ్చే పునరుత్థాన శక్తిని అదియే నీకిచ్చును,

మనుషుల యొక్క గుడ్డి ఆచారాల నుండి, దేవుని యొక్క ఆరోగ్యపు సూర్యుని వెలుగులో నడుచుటకు. అదియే ఆదరణకర్త చేయును. అది నిన్ను లోపల గదిలో నుండి పైకి లేవనెత్తును. అది నిన్ను దేవుని సన్నిధిలోనికి లేవనెత్తును, మరియు దేవునితో నీకొక అనుభవమునిచ్చును, అప్పుడు నీవు ప్రాచీన యోబు వలే గట్టిగా ఇలా అరిచెదవు, "నా విమోచకుడు సజీవుడని నేనెరుగుదును." పిమ్మట మనము ఆయన యొక్క వాక్యమును చూచినచో, ఆయన వెలుగైయున్న ప్రకారముగా మనము వెలుగులో నడుచుటకు నిరాకరించినచో అప్పుడు దేవునితో గల మన యొక్క సహవాసము కత్తిరించబడుతుంది. (ఆదరణకర్త 61-1001సా॥, పేరా 178-180)

పాట రచయిత ఆ ప్రాచీన ఫేనీ క్రాస్ బీ చెప్పిన రీతిగా, "ఆయన నా జీవము కన్నా గొప్పవాడు."

నీవే నా సమస్త ఆదరణకు సెలయేరు,
నా జీవము కన్నా గొప్పవాడవు,
నీ కన్నా ఈ భువియందు నేనెవరిని కలిగియుండగలను?
పరమందు నీవు తప్ప ఇంకెవరున్నారు.

నీవు దేవునితో సహవాసము కలిగియుండాలని కోరుకొనుచున్నావా? అయినచో నీవు జీవిస్తున్న మరియు నమ్ముచున్న ఈ దినము కొరకు ఆయన యొక్క వాక్య వాగ్దానమేమిటో కనుగొనుము, నీవు దీనిని నమ్ముచున్నావా, అయితే దీనిని కౌగిలించుకో, దీనిని నమ్మి మరియు దీని మీద ఆధారపడు. ఆ వాక్యము యొక్క నెరవేర్పు అనేది దేవుని యొక్క వాగ్దానమును భూమి మీదకు అతి త్వరలో రాబోవుచున్నటువంటి మహాగొప్ప శ్రమకాలము నుండి నిన్ను తప్పించుకొనేటట్లుగా చేస్తుంది.

నేడు దేవుని యొక్క వాగ్దాన వాక్యమనేది ఆ నాడు పెంతెకొస్తు దినమున ఆది సంఘము పొందుకొనే అదే శక్తి మరలా రావటం.

# ఈ రాజ్య సువార్త

**(తిమోతి .ఎల్ లాంబర్ట్ గారి నుండి.)**

మనము ఒక చిన్న దావీదును మరియు మరియొక విశ్వాస వీరుని గూర్చి మాట్లాడబోవుచున్నాము. నేను దీనిని చేర్చి పిమ్మట ముగింపు చేస్తాను.

***మత్తయి 24:14 "మరియు ఈ రాజ్యసువార్త సకల జనములకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును; అటుతరువాత అంతము వచ్చును."***

ఈ యొక్క దయ్యపు గొలియాతు దావీదును సవాలు చేసాక దావీదు ఏమి చెప్పుచున్నాడో మనము చూడవలెనని ఆశిస్తున్నాము.

**1 సమూయేలు 17: 45-47** ***"దావీదు-నీవు కత్తియు ఈటెయు బల్లెమును ధరించుకొని నా మీదికి వచ్చుచున్నావు అయితే నీవు తిరస్కరించిన ఇశ్రాయేలీయుల సైన్యములకధిపతియగు యెహోవా పేరట నేను నీమీదికి వచ్చుచున్నాను.***

***ఈ దినమున యెహోవా నిన్ను నా చేతికి అప్పగించును; నేను నిన్ను చంపి నీ తల తెగవేతును; ఇశ్రాయేలీయులలో దేవుడున్నాడని లోక నివాసులందరును తెలిసికొనునట్లు నేను ఈ దినమున ఫిలిష్తీయుల యొక్క కళేబరములను ఆకాశ పక్షులకును భూమృగములకును ఇత్తును.***

***అప్పుడు యెహోవా కత్తి చేతను ఈటెచేతను రక్షించువాడుకాడని యీ దండువారందరు తెలిసికొందురు; "యుద్ధము యెహోవాదే"; ఆయన మిమ్మును మా చేతికి అప్పగించునని చెప్పెను."***

ఓహో, ప్రభువు దీవింపబడును గాక, ఆమేన్! ఓహో, ప్రభువు యొక్క వాక్యమును గూర్చి నేనెంతగానో సంతోషించుచున్నాను! మనము దేవునియందు విశ్వాసమును కలిగియున్నాము అనగా ఆయన మనలను ప్రతీ శోధననుండియు, ప్రతి విధమైన పరీక్ష నుండియు, ప్రతి విధమైన యుద్ధమునుండియు విడిపిస్తాడనే విశ్వాసము.

మైక్ సోదరుడు ఆ యొక్క విశ్వాసమును గూర్చి చెప్పుచున్నాడు. వేరొక దినాన్న అతడు ఇలా చెప్పుట నేను వినియున్నాను, "నీవు పడవ నుండి బయటకు రావలసియున్నావు మరియు నీటి మీద నడవవలసియున్నావు. సహోదరులారా, దోనెలో కూర్చొనియున్న మీరే, విశ్వాసము ద్వారా మీరు దోనెలోనుండి బయటకు రావలసియున్నారు. ఆమేన్!

అయితే మనము ఈ యొక్క దేవుని వాగ్దానము పట్ల ఎంతో గొప్ప ఆశను కలిగియున్నాము లేఖనముల నుండి మనము ఎరిగియున్నదేమనగా, ఇచ్చట మనము ఈ యొక్క వాక్యమును చదివియున్నాము, ఈ రాజ్య సువార్త సర్వ లోకములోనికి వెళ్లవలసియున్నదని. ప్రత్యక్షత అనేది ఒక బలమైన ఉజ్జీవముగా భూప్రపంచమంతటిని తుడిచి వేయబోవుచున్నది.

### ఉజ్జీవము వచ్చుచున్నది

**ప్రవక్త మాట:** 253-2, (182) వధువు ఇంకా ఉజ్జీవమును కలిగిలేదు. చూచారా? అచ్చట ఉజ్జీవము ఇంకా లేదు, వధువును కదిలించుటకు ఇంకా దేవుని యొక్క శక్తి లేదు. చూచారా? మనము దాని కొరకు ఎదురుచూచుచున్నాము. ఆమెను మరలా మేల్కొలుపుటకు ఆ యొక్క తెలియబడని ఏడు ఉరుములు అలా చేస్తాయి. ఆయన దానిని పంపించును. ఆయన దానిని వాగ్దానము చేసెను. (మూడవ ముద్ర 63-0320)."

ఇచ్చట దానిని మనము నమ్ముచున్నాము. మనము దీని కొరకు ఎదురుచూచుచున్నాము. మనము ప్రార్థించుచున్నాము. సమస్త సృష్టి కూడా మూలుగుచున్నది, దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు ఆశతో ఎదురుచూస్తున్నది అని చెప్పవలెనని నేను ఇష్టపడుచున్నాను.

***రోమా 8:19 "దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మిగుల ఆశతో తేరి చూచుచు కనిపెట్టుచున్నది."***

***రోమా 8: 22 "సృష్టి యావత్తు ఇది వరకు ఏకగ్రీవముగా మూలుగుచు ప్రసవ వేదనపడుచున్నదని యెరుగుదుము."***

మనము దానిని నమ్ముచున్నాము.

యేసు చెప్పెను, ఇచ్చట మన యొక్క లేఖనములలో, ఈ యొక్క వాక్యము సర్వ ప్రపంచమునకు వెళ్లవలసియున్నదని చూచాము. అది ఎలా సర్వ ప్రపంచమునకు వెళ్తుంది, ఈ విషయము మిమ్ములను అడగవలెనని నేను కోరుకొనుచున్నాను? ఎవరో ఒకరు దానిని తీసుకొని రావలసియున్నారు; ఎవరో ఒకరు ఈ వాక్యమును నేర్చుకొనవలసియున్నారు; ఎవరో ఒకరు, ఎచ్చటో ఒక చోట ఈ యొక్క ముత్యములన్నింటిలోను మరియు శత్రువు యొక్క తంత్రములన్నింటి విషయములోను తెలుసుకొని వారు వాక్యము చేత బయటకు వెళ్లినప్పుడు అతడు ఏమి చేయబోవునో అని వారు తర్ఫీదు పొందవలసియున్నారు.

**వాక్యములో తర్ఫీదు పొందిన మనుష్యులు**

**ప్రవక్త మాట:** ఇ-39 మనకు అవసరమైనదేమనగా మాదిరి (ఉదాహరణ). మనకు స్త్రీలు మరియు పురుషులు అవసరమైయున్నారు, ఎవరైతే లోక సంబంధమైన విషయముల నుండి తమ్మును తాము వేరు చేసుకుంటారో, దేవుని వాక్యాన్ని అంగీకరిస్తారో మరియు పరిశుద్ధ గ్రంథము యొక్క సత్య సువార్త మీద నిర్మించబడతారో అట్టి వారు కావాలి. అదియే నేటి ఈ ప్రపంచమునకు అవసరమైయున్నది. అప్పుడు గొప్ప వరములు కుమ్మరింపబడుట మీరు చూస్తారు. మహా గొప్ప కార్యములు జరుగుట మీరు చూచెదరు, ఆ సంఘము కలసికట్టుగా ఐక్యమైనప్పుడు, మరియు వారిలోనుండి సమస్త "వాదములు" పోయినప్పుడు మరియు ముందుకు కదిలెదరు. (యెహోవా యీరే 57-0326)

**ప్రవక్త మాట:** E-69 సహోదరుడా, ఒక విషయము నన్ను మీకు చెప్పనివ్వండి, వేదిక వెనుక మనకు మనుషులు అవసరమైయున్నారు, ప్రజలకు ఏదో ఒక విషయము చెప్పుటకు భయపడిపోయే వేదాంత నపుంసకుల గుంపు మనకు అవసరం లేదు. ధైర్య సాహసాలు కలిగిన మనుషులు మనకు కావాలి, పరిశుద్ధాత్మతో నింపబడిన మంచి మనుషులు, వారు అచ్చట నిలువబడి నపుంసకుడిగా సిద్ధాంతములు బోధించుట కాదు మరియు సంఘుశాఖలుగా కాదు అయితే తొక్కను వారితో తీసివేసి సువార్తను బోధించేవారు కావాలి. అది నిజము. సరియే (తృణీకరింపబడిన రాజు 60-0610)

దావీదు వెనుక ఎడారిలో శత్రువు యొక్క తంత్రములను గూర్చి తర్ఫీదు పొందుచున్నాడు. అతడు నేర్చుకొనుచున్నాడు; అతడు ప్రభువు మీద ఆనుకొనుచున్నాడు. అతడు అభిషేకము కొరకు ఎదురుచూచుచున్నాడు; అతడు తన యొక్క దేవునికి పాడుచున్నాడు, కీర్తనలు పాడుచున్నాడు. మరియు నిస్సందేహముగా అతడొక ఆయుధాన్ని కలిగియున్నాడు అనగా తన యొక్క యవ్వన ప్రాయము నుండి దానిని ఎలా ఉపయోగించాలో బాగా నేర్చుకొనియున్నాడు. బహుశా అతని యొక్క నాన్న గారు ఆ యొక్క ఒడిసెను ఎలా ఉపయోగించాలో నేర్పించివుంటాడు. మంచిది, అదియే దావీదు యొక్క ఆయుధము, అతని యొక్క యుద్ధాయుధము.

నేను లేఖనములో గమనించితిని, కొంతకాలము క్రితమే దానిని నేను చదువుచున్నాను అదేమనగా, దావీదు, సింహము యొక్క గడ్డము పట్టుకొని, దానిని వధించెను, మరియు ఎలుగుబంటిని కూడా వధించెను. దావీదు కచ్చితముగా విశ్వాస వీరుడైయుండాలి. సహోదరులారా నా భావమేమనగా, ఈ రోజులలో ఒక సింహమును ఇప్పుడు పట్టుకొని మరియు దానిని త్రోసి మరియు దానిని క్రిందికి కొట్టి అలా చేయటమనేది చాలా కష్టమైన విషయము కదా. నీ యొక్క దేవునిలో నీకు కొంత విశ్వాసము కలిగియుండాల్సియున్నావు.

కావున అతడు ఆ యొక్క ఒడిసెను తోడేళ్లకు వ్యతిరేకముగా ఉపయోగించి అవి అరచి పారిపోయేటట్లుగా చేశాడు. అవి గొఱ్ఱెపిల్లలను తినివేయుటకు ప్రయత్నించేవి-- ఆ యొక్క సింహము మరియు ఎలుగుబంటి కూడా. ప్రభువు దావీదును సిద్ధపరుస్తూ ఉన్నాడు. దావీదు కొరకు ఆయన ఒక ఉద్దేశమును కలిగియున్నాడు. మరియు దావీదు కూడా ప్రభువును ప్రేమించాడు.

నేడు ఒక సిద్ధపాటు జరుగుచున్నది. నేడు శత్రువును ఎదుర్కొనుటకు దేవుడు ఒక సైన్యమును ముందుకు కొనసాగుటకు తయారుచేయుచున్నాడు, వారు యోవేలు సైన్యము వలే ఉంటారు (అనగా యోవేలు గ్రంథములో చెప్పబడిన సైన్యము ఎలా ఉంటుందో అలా).

# <u>యోవేలు యొక్క సైన్యము</u>

*యోవేలు 2: 2-11 "ఆ దినము అంధకారమయముగా ఉండును మహాంధకారము కమ్మును మేఘములను గాఢాంధకారమును ఆ దినమున కమ్మును పర్వతములమీద ఉదయకాంతి కనబడునట్లు అవి కనబడుచున్నవి. అవి బలమైన యొక గొప్ప సమూహము ఇంతకముందు అట్టివి పుట్టలేదు ఇకమీదట తరతరములకు అట్టివి పుట్టవు. వాటి ముందర అగ్ని మండుచున్నది వాటి వెనుక మంట కాల్చుచున్నది అవి రాకమునుపు భూమి ఏదెనువనము వలె ఉండెను అవి వచ్చిపోయిన తరువాత తప్పించుకొనినదేదియు విడువబడక భూమి యెడారివలె పాడాయెను. వాటి రూపములు గుఱ్ఱముల రూపములవంటివి, రౌతులవలె అవి పరుగెత్తి వచ్చును. రథములు ధ్వని చేయునట్లు కొయ్యకాలు అగ్నిలో కాలుచు ధ్వని చేయునట్లు యుద్ధమునకు సిద్ధమైన శూరులు ధ్వని చేయునట్లు అవి పర్వత శిఖరముల మీద గంతులు వేయుచున్నవి. వాటిని చూచి జనములు వేదననొందును అందరి ముఖములు తెల్లబారును. బలాఢ్యులు పరుగెత్తునట్లు అవి పరుగెత్తుచున్నవి శూరులు ప్రాకారములను ఎక్కునట్లు అవి గోడలు దాటుచున్నవి ఇటు అటు తిరుగకుండ అవన్నియు చక్కగాపోవుచున్నవి ఒక దాని మీద ఒకటి త్రొక్కులాడక అవన్నియు చక్కగా పోవుచున్నవి ఆయుధముల మీద పడినను త్రోవ విడువవు. పట్టణములో నఖముఖాల పరుగెత్తుచున్నవి గోడలమీద ఎక్కి యిండ్లలోనికి చొరబడుచున్నవి. దొంగలు వచ్చినట్లు కిటికీలలోగుండ జొరబడుచున్నవి. యెహోవా తన సైన్యమును నడిపించుచు ఉరుమువలె గర్జించుచున్నాడు, ఆయన దండు బహు గొప్పదైయున్నది ఆయన ఆజ్ఞను నెరవేర్చునది బలముగలది యెహోవా దినము బహు భయంకరము, దానికి తాళగలవాడెవడు?*

*యోహాను 8:32 "అప్పుడు సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేయునని చెప్పగా"*

సహో॥ బ్రాన్‌హాం గారి వర్తమానము ఏమిటోనని సర్వ ప్రపంచ వ్యాప్తముగా ప్రజలు వారి యొక్క స్వంత భావములతో పైకి లేచారు. సహో॥ బ్రాన్‌హాం గారి వాస్తవమైన వర్తమానము ఏమిటి చెప్పండి? ఇప్పుడు ఎచ్చట వారు దానిని పొందుకొనియున్నారు, అది అడుగుటకు నేనిష్టపడుచున్నాను? ఈ వర్తమానమును గూర్చి వారు వారి యొక్క స్వంత ఆలోచనలను కలిగియున్నారు, మరియు ఇప్పుడు, వారు వారి యొక్క స్వంత భిన్నమైన బోధనలను ప్రపంచము చుట్టూ వ్యాప్తి చేయుచున్నారు.

మంచిది పిమ్మట సత్యమును మనము ఎందుకని ప్రచారము చేయకూడదు? దానిని గూర్చి మనము సత్యము ఎందుకు చెప్పరాదు? ఈ భిన్నాభిప్రాయములు పైకి రావటం మనము వింటునప్పుడు, ఇవి చాలా వింతగా వినిపిస్తున్నవి, ఎంతో వెనుకబడిన వాటిగా; మేము చెప్పచున్నాము, "ప్రపంచములో ఎవరో ఒకరు ఎలా అట్టి దానిని నమ్మబోవుచున్నారు." ఎందుచేతననగా మేము సత్యమును ఎరిగియున్నాము. మనము సత్యమును వినియున్నాము, మరియు మనము స్వతంత్రులుగా చేయబడ్డాము; మరియు కుమారుడు ఎవనినైతే స్వతంత్రునిగా చేయునో వాడే నిజమైన స్వతంత్రుడు.

*యోహాను 8:36 "కుమారుడు మిమ్ములను స్వతంత్రులనుగా చేసినయెడల మీరు నిజముగా స్వతంత్రులైయుందురు."*

భిన్నమైన బోధకుల యొక్క నోళ్లు మూయబడి ఉన్నందుకు గాను నేను చాలా ఆనందించుచున్నాను. వారిలో కొంతమంది వారి యొక్క సంఘములను కూడా కోల్పోవుచున్నట్లుగా నేను వినియున్నాను. వారు వారి యొక్క భిన్నమైన బోధ కలిగిన సిద్ధాంత పుస్తకాలను పట్టుకొని ఇలా చెప్పచున్నారు, "ఏయ్, ఇచ్చట ఏమున్నది? బహుశా వారు తమను తాము తగ్గించుకొని వారి యొక్క భిన్నాభిప్రాయమును విడిచిపెట్టినచో ప్రభువు వారిని మార్పు చేస్తాడు." నీ యొక్క భిన్నమైన బోధను క్రిందన పెట్టు, సహోదరుడా, మరియు ప్రభువు నిన్ను స్వతంత్రునిగా చేస్తాడు. అది నిజము. వారు సత్యముతో నిలిచినయెడల, అప్పుడు వారు మంచిగా ఉందురు. సహో॥ బ్రాన్‌హాం గారు సత్యమును బోధించారు మరియు అది సత్యము తప్ప ఇంకేమియూ కాదు.

*మత్తయి 24:14 "మరియు ఈ రాజ్యసువార్త సకల జనములకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును; అటు తరువాత అంతము వచ్చును."*

“ఈ రాజ్య సువార్త” “భిన్నమైన బోధనల సువార్త కాదండి” పరిశుద్ధాత్మ యొక్క శక్తితోను మరియు బలప్రదర్శనతోను రాబోవుచున్న రాజ్య సువార్త మాత్రమే.

నేను మిమ్ములను అడగాలని ఆశిస్తున్నాను, అదేమనగా, ఈ రాజ్య సువార్త సకల జనములకు ఇది వరకే ప్రకటించబడిపోయినదా? అలా కానిచో అది ఎలా సమాప్తమైపోయినది? సహో॥ బ్రాన్‌హాం గారు అన్ని దేశములకు వెళ్లియున్నారా? జపాన్‌కు వెళ్లారా? రష్యాకు వెళ్లారా? చైనాకు వెళ్లారా? లేదు కదా, కావున ఎవరో ఒకరు ఈ యొక్క వర్తమానమును తీసుకొని వెళ్లి మరియు క్రీస్తు కొరకు ఒక నిజ సాక్ష్యులుగా ఉండవలసియున్నారు! ఆ యొక్క సాక్షిగా నీవచ్చుటనుండుటకు గాను నీవు కచ్చితముగా శక్తిని పొందుకొనవలసియున్నావు.

**సర్వలోకమునకు సాక్ష్యులు**

**ప్రవక్త మాట:** ఇ-6,7, “సాక్ష్యులు” యెరూషలేములోను, యూదయలోను మరియు సమరయలోను మరియు భూదిగంతముల వరకు మీరు నాకు సాక్ష్యులైయుందురు. అనగా ప్రతి స్థలమునందును **పరిశుద్ధాత్మ మీ మీదకి వచ్చిన తరువాత** మీరు నాకు సాక్ష్యులుగా ఉంటారు.

మరియు ఇప్పుడు, సమస్త భూమికి కూడా సువార్త సాక్ష్యార్థముగా ప్రకటింపబడవలసియున్నది, యెరూషలేములో ప్రారంభమై, మరియు యూదయ ద్వారా, సమరయ ద్వారా మరియు సమస్త భూమికి వెళ్లవలసియున్నది. మరియు సంఘము యొక్క లెక్కల ప్రకారముగా... ఇప్పటికి గాను ప్రపంచములో మూడు వంతులలో ఒక వంతు మాత్రమే సువార్త జరిగినది. **మూడు వంతులలో రెండు వంతులు ఇంకా భూమికి సువార్త తెలియపరచబడలేదు**, యేసుక్రీస్తు యొక్క సువార్తను వారు వినలేదు. సృష్టికర్త నుండి 2 వేల సంవత్సరాల క్రితమే గొప్ప ఆజ్ఞ ఇవ్వబడినప్పటికి మనమెంత అజాగ్రత్తగానున్నాము, అదెంత అవమానకరమైన పరిస్థితి, **యేసుక్రీస్తు యొక్క నామమును ఈ భూప్రపంచ జనాభాలో మూడు భాగాలలో ఇంకా రెండు భాగాలు ప్రజలు విననేలేదు.**

ఇప్పుడు ఒక సాక్షిగా ఉండటానికి, ఒక సాక్షి ముందుగా అర్హత సాధించవలసియున్నాడు. మన యొక్క భూమి యొక్క న్యాయస్థానాలలో, సర్వోన్నత న్యాయస్థానములో, న్యాయస్థానపు స్థలాలలో, ఒక సాక్షి, అతడు ఒక సాక్షిగా ఉండటానికి ముందుగా అతడు పరీక్షింపబడాల్సివున్నది. మరియు మన దేశము యొక్క న్యాయస్థానములు సాక్షిగా ఉండటానికి ముందుగా పరీక్ష పెట్టుట అవసరమైనప్పుడు, మరప్పుడు పరలోకపు దేవుడు ఇంకెంతగా పరీక్ష పెట్టి మరియు సాక్ష్యులను అర్హులుగా చేస్తాడు, ఆయన యొక్క దృష్టి ముందు ఒక సరియైన సాక్షిగా ఉండటానికి. (సాక్ష్యులు 56-1004)

**ప్రవక్త మాట:** 149, “నాయందు విశ్వాసముంచినవాడు...” యోహాను సువార్త 14:7, “నాయందు విశ్వాసముంచువాడు నేను చేయు క్రియలను కూడా చేయును.” నేను చేయు క్రియలు మాత్రమే గాక వాటికన్నా మరి గొప్పవియూ కూడా చేయును. అతడు దానిని వారికి తీసుకొని రాలేడు, ఎందుచేతననగా పరిశుద్ధాత్మ ఇంకనూ ఇవ్వబడలేదు గనుక. అయితే యేసు వచ్చినప్పుడు మరియు ఆయన యొక్క ప్రాణమును అర్పించిన తరువాత పరిశుద్ధాత్మ మరలా వచ్చినది పిమ్మట వారు ప్రజలకు నిత్యజీవమును ఇవ్వగలరు. అదియే గొప్ప విషయము.

అయితే సూచనలు మరియు అద్భుతములను గూర్చి యేసు మార్కు సువార్త 16వ అధ్యాయములో చాలా స్పష్టముగా చెప్పియున్నారు, “మీరు సర్వలోకములోనికి వెళ్లి సర్వ సృష్టికి నా సువార్తను ప్రకటించుడి.” ఎంత వరకు? సర్వ సృష్టికి. ఎంతమందికి? ప్రతీ సృష్టికి. సువార్త ప్రకటింపబడుచున్నప్పటి నుండి, ఈ సూచనలు నమ్మువారిని వెంబడించును. మరియు అది ఒక ప్రత్యక్షతగా మారునప్పుడు, సహోదరుడా, అప్పుడు దేవుని రాజ్యమునకు నీవు దగ్గరగానున్నావు. “ఈ బండమీద నా సంఘమును కట్టుదును, మరియు పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవు.” (యేసు క్రీస్తు యొక్క ప్రత్యక్షత 60-1204ఉ॥)

కావున ఇచ్చుటమనమున్నాము, దావీదు ఏ రీతిగానైతే ఎడారి వెనుక భాగములోనున్నాడో ఆ రీతిగా. పొలములోనున్న శత్రువును ఎదుర్కొనుటకు మనము సిద్ధపడుచున్నాము. మీరు దీనిని గమనించారో లేదో గానీ

దానికి సంబంధించినటువంటి ప్రారంభపు పని ఇప్పుడే ప్రారంభమైనది: ఏలయనగా సువార్త సర్వ ప్రపంచములోనికి వెళ్లవలసియున్నది. అందుచేతనే ఈ భిన్నమైన బోధనలు గల పుస్తకములను కూడా మనము చదువవలసియున్నాము-- వాటిలో ఏమున్నవో తెలుసుకొనుటకు చదవాలి. అవి యుద్ధాయుధములు. మనము ప్రస్తుతము ఇప్పుడు శత్రువును ఓడిస్తున్నాము. ఈ పుస్తకములు బయటకు వెళ్లుచున్నవి, శత్రువును ఓడిస్తున్నవి మరియు అనువాదపు సంకెళ్లను బద్ధలుచేయుచున్నవి. ప్రభువుకే స్తోత్రములు!

కావున నా యొక్క గత కథలో చెప్పినట్లుగా, గొల్యాతు అనేవాడు తన యొక్క పెద్ద భిన్నమైన బోధతో వచ్చియున్నాడు, "ఇలా చెప్పాడు, "ఇశ్రాయేలు యొక్క సైన్యములను నేను ఓడించెదను" సమస్త సంఘము నిశ్శబ్దముగా చల్లగానున్నది. ఒక పెద్ద 10 అడుగుల పొడువు గలిగిన శూరుడు అచ్చట నిలువబడి, "నేను నిన్ను ఓడించెదను అని చెప్పటం మీరు ఊహించగలరా?"

మంచిది, గొల్యాతును గూర్చి మీకు నన్ను ఒక విషయము చెప్పనివ్వండి. మీ యొక్క భిన్నమైన బోధనలతో ఎవరు మిమ్ములను ఓడించుచున్నారో గమనించండి, ఎందుచేతననగా దేవుని యొక్క ప్రజలను నీవు తిరస్కరించవచ్చు. దేవుని యొక్క ప్రజలను నీవు తృణీకరించటం ప్రారంభించినప్పుడే, దేవుడు నీకు విరోధముగా ఒక ప్రమాణమును పైకి లేపుతాడు. నీవు వర్తమానమును తృణీకరించినచో (నీవు ఒక భిన్నమైన బోధను తయారుచేసినచో) దేవుడు దానికి వ్యతిరేకముగా ఒక ప్రమాణమును లేపుతాడు, ఎందుచేతననగా అది ఆయన యొక్క సత్యము, అది ఆయన యొక్క వాక్యము ముందుకు కొనసాగుట.

కావున గొల్యాతు యొక్క భిన్నమైన బోధనలను దావీదు వినియున్నాడు, చెప్పెను, "నేను ఇప్పుడే వెళ్లి అతనితో పోరాడెదను." అబ్బాయీ, అతనిలో యుద్ధ రక్తము ప్రవహించుట ప్రారంభమైనది! అతడు ఇలా చెప్పుట ప్రారంభించెను, "ఇదే అది, నేను అతనిని చేరుకుంటాను; నేను అతనిని ఈరోజే తీసుకుంటాను!" సౌలు చెప్పెను, "ఒక్క క్షణము ఆగు, ఒక్క నిమిషము ఆగు, నేను నీకు సహాయపడనిమ్ము. నీకు ఒక ఖడ్గము కావలసియున్నది; మరియు దావీదూ, నీకు ఈ యొక్క కవచము అవసరము; మరియు నీకు ఇది లేక అది అవసరం..."

**దేవుని యొక్క మార్గము, మనిషి యొక్క మార్గము కాదు**

**ప్రవక్త మాట:** E-53,54, అతడు చెప్పెను, "సున్నతిలేని ఆ ఫిలిష్తీయుడెవడు?" ఇప్పుడు, సౌలు చేసినట్లుగా ఒక మనిషి దేవుని యొద్దనుండి ఎలా దూరముగా పోతాడో మీరు గమనించవలెనని నేను కోరుచున్నాను.

అతడు చెప్పెను, "పిమ్మట ఇచ్చటకు రమ్ము, నేను నీకు ఐదు సంవత్సరములు తర్ఫీదునిచ్చెదను మరియు ఒక స్మశాన స్థలమును లేక సెమినరీ బోధను ఇచ్చెదను. రెండు కూడా ఒకే స్థలాలు, మృతులైన ప్రజల గుంపు. సెమినరీ పాఠశాల విషయములో నేను ఎల్లప్పుడూ చింతించుదును... మంచిది, బహుశా దానిని నేను చెప్పరాదేమో. సెమినరీ బోధకుని గూర్చి నేనెల్లప్పుడూ తలంచునదేమనగా, అతడొక కరెంటులో పెట్టి పొదిగించిన కృత్రిమ కోడివలేనున్నాడు. అతడు కేవలము కిచ కిచలాడుతూ, కిచకిచలాడుతూ, కిచకిచలాడుతూ తన తల్లి ఎవరో అని వెళ్లినా సరే కనుగొనలేడు. అది సరియే. నిశ్చయముగా.

నీవెంత వేదాంతమును నేర్చుకొన్నావో నాకనసరం, నీవు తిరిగి జన్మించనిచో, నీవు నశించిపోయావు. హల్లెలూయ. అది నిజము. అది సత్యము. నీవు తిరిగి జన్మించే అనుభవము ద్వారా దేవునిని ఎరగవలసియున్నావు.

సున్నతిలేని ఆ ఫిలిష్తీయుడు, అతడు భక్తిపరుడు కావచ్చు. అయితే సహోదరుడా, భక్తిగా ఉండటం వేరు మరియు ప్రాథమికముగా ఉండటం వేరు మరియు తిరిగి జన్మించువానిగా ఉండటం వేరు.

ఇప్పుడు సౌలు ఇలా చెప్పెను, "ఇచ్చట చూడండి నేను నా యొక్క కవచమును అతని మీద ఉంచెదను" కావున ఆ చిన్న దావీదును మీరు ఊహించగలరా, అలా అతని యొక్క భుజములతో, ఆ యొక్క పెద్ద కవచములు అతని మీద అంటుకొనియుండుట, తోలు కవచము? అతడు దానిని దావీదు మీద ఉంచెను.

అతడు చెప్పెను, "దీనిని నా యొద్ద నుండి తీసివేయండి. నేను అలా యుద్ధము చేయలేను." మరియు

వారు ఇట్టి రకమైన మతమునకు నిన్ను అలా ముడిపెట్టినచో, నీవు ఈ మార్గములో, "ఆమేన్" అని చెప్పవలసియున్నావు. నీవు ఈ మార్గమున చేయవలసియున్నావు మరియు నీ యొక్క ప్రమాణములను అలా చేయవలసియున్నావు... సౌలు, తరువాత కనుగొనినదేమనగా ఈ మతసంబంధమైన పెద్ద ప్రాచీన చొక్కాయి అనేది దైవజనునికి సరిపోదని. అది ఎన్నడూ సరిపోదు. లేదండి. **ఒక దైవజనుడు ఆత్మ యొక్క శక్తితో వెళ్తాడు.** దీనికి సంఘము ఏమి చెప్పునో నాకనవసరం. అతడు ఎల్లప్పుడూ చేస్తాడు. అవునండి. ఆ యొక్క మతసంబంధమైన పాదిరి వేసుకొనే అంగీ అతనికి సరిపోదని అతడు కనుగొన్నాడు అది నిజము.

అతడు చెప్పెను, "దీనిని నా యొద్ద నుండి తీసివేయండి. నేను దీనిని ఎన్నడూ నిరూపించలేదు. దీనిని గూర్చి నాకేమియూ తెలీదు. అదియే మార్గము నీ యొక్క పెద్ద మాటలను గూర్చి నీకేమియూ తెలీదు, మరియు నీ యొక్క దీనిని లేక దానిని ఎలా రూపించాలో, మరియు ఆ యొక్క స్తుతులను ఎలా వల్లించాలో మరియు ఒక దూడ వ్యాధితో గట్టిగా అరుచుకుంటూ ఎలా చనిపోతుందో అలా ఆమేన్ చెప్పలేవు. అయితే నేను నీకు చెప్పుచున్నాను, సహోదరుడా, ఈ రాత్రి మనకు కావలసినదేమనగా, ఒక అనుభవము కలిగిన వ్యక్తి మరియు అతడేమి మాట్లాడుచున్నాడో ఎరిగిన వ్యక్తి, దేవుని యొక్క శక్తిని పొందుకున్న వ్యక్తి దానిని సమర్థించగలిగే వ్యక్తి మనకు అవసరం. ఆమేన్. (తండ్రిని మాకు కనపరచుము మరియు అది మమ్ములను సంతృప్తి పరుస్తుంది 53-0610)

**పౌలు యొక్కఉజ్జీవము కావాలి, సంఘు శక్తి**

**పవక్త మాట:** E-31 నేడు మనకు కావలసినదేమనగా, ఒక మంచి ప్రాచీన పద్ధతి గల పరిశుద్ధ పౌలు గారి యొక్క ఉజ్జీవము, మరియు పరిశుద్ధ గ్రంథము యొక్క పరిశుద్ధాత్మ సంఘములోనికి మరలా రావటం, అది నరకము యొక్క ద్వారములను దయ్యము యొక్క కంటిలోనికి కదిలించి వేస్తుంది, మరియు నలుపును నలుపుగాను మరియు తెలుపును తెలుపుగాను పిలుస్తుంది.

రాజీపడని కొంతమంది మనుష్యులనివ్వండి, అయితే వారు నిలువబడి సువార్తను సంపూర్ణముగా బోధించుదురు, పరిశుద్ధాత్మ యొక్క శక్తితోను మరియు బల ప్రదర్శనతోను. అదియే నేడు మనకవసరం.... ఇది మనుషుల ద్వారా పొదగబడుచున్న సమస్త వేదాంతము కన్నా గొప్పది

నన్ను క్షమించండి, నేను కొంత నురుగను కార్చియున్నాను. నేను చాలా క్రొత్త ద్రాక్షపళ్లు తినియున్నాను; నేను అచ్చట కనానులోనున్నాను. మరియు ఆ యొక్క ద్రాక్షపళ్లు నిన్ను ఎంతో మత్తుగా ఉంచుతాయి.

అయితే గుర్తుంచుకొనండి, సహోదరుడా, నీకు ఒక విషయం చెప్పనివ్వు. ఈ రాత్రి మనకు అవసరమైనదేమనగా, సువార్త పరిశుద్ధాత్మతోను మరియు శక్తితోను బోధించబడవలసియున్నది ఆమేన్. సహోదరుడా, లోకము వలే అది నిన్ను శుభ్రపరుచును. నీవు విభిన్నముగా ప్రవర్తించేలాగున అది నిన్ను చేయును. (దేవుడు ఆయన యొక్క సంఘమును పరిపూర్ణము చేయుట 54-1204)

**శక్తితోను మరియు బల ప్రదర్శనతోను సువార్త**

**ప్రవక్త మాట:** 223 ఈ యొక్క సువార్త బోధించబడుతుంది... "ఏ సువార్త? సువార్త అనగా ఏమిటి? మాట మాత్రము కాదు. పౌలు గారు చెప్పారు, "సువార్త మన దగ్గరకు మాటలతో రాలేదు గానీ పరిశుద్ధాత్మ యొక్క బల ప్రదర్శన మరియు శక్తితో వచ్చినది." పౌలు చెప్పెను, "నేనెన్నడూ మీ యొద్దకు సెమినరీ విద్యతో రాలేదు, గొప్ప గొప్ప మాటలతో రాలేదు, అయితే మీ యొక్క రక్షణ అనేది పెద్ద పెద్ద మాటలపైనున్నది, మంత్రపు పెదాలతోనున్నది, మరియు స్తుతుల ఉచ్ఛరణతో ఉన్నది, అపొస్తలుల యొక్క సిద్ధాంతము లేక అటువంటిది ఇంకేదైనా. నేను క్రీస్తు వద్దకు అలా ఎన్నడూ రాలేదు గానీ పరిశుద్ధాత్మ శక్తితో వచ్చాను. హల్లెలూయా! దేవా మాకు మరి కొద్దిమంది పౌలులాంటి వారినివ్వండి, గొప్ప బలమైన మాటలు చెప్పి, వాటితో ముందుకు కొనసాగేవారినివ్వండి-- సెమినరీ యొక్క చేతి గ్లౌజులు తొడుగుకోలేనివారినివ్వండి. ఆమేన్. దేవుని యొక్క ముద్ర కలిగిన వారిని! ఆమేన్. (దేవుని యొక్క ముద్ర 54-0514)

**సువార్త శక్తి - దేశములకు సాక్షిగా - మత్తయి 24:14**

**ప్రవక్త మాట:** E-92 ఇప్పుడు, "ఈ రాతి మీద రాయి ఒకటైననూ నిలువబడకుండా వచ్చు కాలము ఎప్పుడు జరుగును? మరియు నీ రాకడకును ఈ యుగసమాప్తికి సూచనలేమిటి? ఇవి ఎప్పుడు జరుగును?" అని యేసును వారడిగారు.

మరియు ఆయన వారికి ఇలా చెప్పుట ప్రారంభించాడు, "ఈ యొక్క రాజ్య సువార్త సర్వజనములకు నాకు సాక్ష్యార్థమై ప్రకటించబడుతుంది." అది ఏమిటో మీకు తెలుసా? ఇప్పుడు, "మీరు వెళ్లి వాక్యాన్ని బోధించండి" అని అతడెన్నడూ చెప్పలేదు గానీ, "ఈ సువార్త" అని చెప్పెను; అయితే, "సువార్తను ప్రకటించండి మరియు బోధించండి" అనే వాటి మధ్య చాలా వ్యత్యాసమున్నది. ఈ సువార్త అనేది వాక్యము యొక్క ప్రదర్శన మరియు శక్తితోయున్నది (చూచారా?) వాక్యము యొక్క శక్తి మరియు బల ప్రదర్శన.

ఆ యొక్క దూత ఆ నది వద్దకు రావటం మీకు గుర్తున్నదా (దాని యొక్క చిత్రమును మీరు చూచారు, మరియు దాని గూర్చి మీకు తెలియును) అది 1933లో చెప్పబడినది, నేను నా యొక్క మొదటి గుంపునకు బాప్తిస్మమిచ్చుచుండగా, నా యొక్క వర్తమానము ఈ ప్రపంచమును తుడిచివేయునని అది చెప్పినది? మరియు ప్రతి దేశములో కూడా వారు ఒక ఉజ్జీవమును కలిగియుంటారు. వారు ప్రతీ స్థలములోను దానిని కలిగియుంటారు. చూచారా? నిశ్చయముగా. ఎన్నిక చేయబడిన వారిని బయటకు లాగుట. అది నిజము. "ఈ సువార్త ప్రకటించబడును. " (ఆయన రాకడను గూర్చి సూచనలు 62-0407)

**ప్రవక్త మాట:** E-45 అయితే నేను భావిస్తున్నటువంటిది ఈ యొక్క గుంపులు కాదు. సువార్త ఈ యొక్క నగరములో ప్రకటించబడవలసియున్నది, మరియు ఆ యొక్క నగరములో కూడా, మరియు సాక్ష్యార్థముగా సర్వ ప్రపంచానికి కూడా, పిమ్మట ప్రభువు వచ్చును. వేదాంతము బోధించబడుట కాదు, అయితే పరిశుద్ధాత్మ శక్తి మరియు బల ప్రదర్శన అనేది సాక్ష్యార్థముగా సర్వ ప్రపంచ వ్యాప్తముగా ప్రదర్శింపబడాల్సియున్నది. అప్పుడు ఆ సమయము వచ్చును. (ప్రభువు కేవలము మోషేతో మాత్రమే మాట్లాడెనా 53-1130)

మరియు దావీదు చెప్పెను, "లేదండి, ప్రభువు ఆ ఎడారి వెనుక భాగమున నాకు దేనినైతే బోధించాడో దానితోనే వెళ్లెదను. ఓ సౌలు రాజా మీరు అచ్చటనే కూర్చొనండి మరియు నీ కొరకు నేను అతని సంగతి చూచెదను." దావీదు ఒక నిజ ప్రత్యక్షతను పొందుకొనియున్నాడు, అది క్రీస్తు యొక్క అభిషేకమునకు గురుతుగానున్నది. అది ఆ యొక్క సంవత్సరములన్నింటి గుండా రహస్యముగా దాచబడినది.

ఓహెూ, నీవు ఇప్పుడు దానిని చూచుచున్నావా? సంఘము భిన్నమైన బోధనల ద్వారా బంధించబడినది. మరియు వారు ఈనాడు అనేకమైన భిన్నాభిప్రాయముల ద్వారా బంధించబడియున్నారు. ఒక వ్యక్తి ఈ వారములో ఒకటి తయారుచేస్తాడు, మరియు మరుసటి వారములో అతడు మరియొక దానిని తయారు చేస్తాడు. సంఘము అనేది కొంతమట్టుకు క్రిందకి వంగినది, మరియు క్రిందికి కొట్టబడినది మరియు క్రిందకి నెట్టబడినది. "ఓహెూ, అచ్చట ఏ నిరీక్షణ లేదు, అది అంతా అయిపోయినది." అయితే చాలా ఎక్కువ నిరీక్షణ ఇంకా ఉన్నది! దేవుడు కోరుకొనుచున్నదంతా ఏమనగా మరియొక చిన్న దావీదు సత్యముతో వీటినన్నింటినీ చీల్చవలసియున్నాడు.

**ప్రవక్త మాట:** 51, ఓహెూ, ఈ యొక్క సైన్యములో మనము ఎక్కువ దావీదులను కలిగివున్నచో, వీడని పట్టుదలతో నిలువబడే అనేక మనుష్యులను మనము కలిగియున్నచో, పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగించబడిన విశ్వాస విషయములో పట్టుదల కలిగియుండేవారు కావాలి! (వీడని పట్టుదల 64-0305)

***యూదా 1: 3-4*** *"ప్రియులారా, మనకందరికి కలిగెడు రక్షణను గూర్చి మీకు వ్రాయవలెనని విశేషాసక్తిగలవాడనై ప్రయత్నించుచుండగా, పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయవలసివచ్చెను.*

*ఏలయనగా కొందరు రహస్యముగా జొరబడియున్నారు. వారు భక్తిహీనులై మన దేవుని కృపను కామాతురత్వమునకు*

*దుర్వినియోగపరుచుచు, మన అద్వితీయనాథుడును ప్రభువునైన యేసు క్రీస్తును విసర్జించుచున్నారు; ఈ తీర్పుపొందుటకు వారు పూర్వమందే సూచించబడిన వారు."*

నేడు తెలియకన్నా దుష్ట మనుషులు మెల్లగా లోపలికి ప్రాకుకుంటూ వచ్చారు, సహోదరులు విల్లియం బ్రాన్‌హాం గారి వర్తమానమును వెంబడిస్తూ, వంకరచేయబడిన "ప్రేమ సువార్త" ద్వారా లోనికి జొరబడ్డారు. వారు చెప్పుదురు, "మీరు మీ యొక్క స్వంత సిద్ధాంతమును కలిగియుండవచ్చు; అది పర్వాలేదు. అది సరియే, ఆ అబ్బాయి రానున్న వారములో ఏది బోధించాలనుకుంటే అది బోధించనివ్వండి, అయితే అందరిని ప్రేమిస్తే సరిపోతుంది." అలాంటప్పుడు ఏమి జరుగుతుంది, ఆ యొక్క క్రీస్తు అభిషేకము పైకి లేచి ఇలా చెప్తుంది, "లేదు! అది ఒక భిన్నమైన బోధ! అది దేవుని సంబంధమైనది కాదు మరియు అది దేవుని యొక్క వాక్యములో లేదు." సంఘము నేడు ఆ యొక్క భిన్నమైన బోధను మరియు అవిశ్వాసమును అణగద్రొక్కవలసియున్నది.

గొల్యాతు దయ్యమునకు ప్రతినిధిగానున్నాడు, అచ్చట ఇశ్రాయేలులో సంఘము క్రిందికి నెట్టబడినది. అతడు ఇలా చెప్పెను, "ఇశ్రాయేలు యొక్క సైన్యములను నేను తిరస్కరించుచున్నాను. మీరు ఉజ్జీవమును కలిగియుండలేరు! అదంతా గతించిపోయినది! అద్భుతములు చేయు దినములు గతించిపోయినవి! ఎత్తబాటు కొరకు మనము ఎదురుచూస్తున్నాము!" మరియు ఆ దినము యొక్క సవాలును తీసుకొనుటకు ఏ ఒక్కడును కూడా పైకి లేవలేదు. అయితే ఆ ఎడారి వెనకాల భాగములో దేవుడు ఒక పాత్రను దాని కొరకు సిద్ధము చేశాడు.

బహుశా దావీదు ఏదో ఒక విషయము జరుగుతుందని విన్నాడు, "అచ్చటనున్న సంఘముతో గల లోపమేమిటి? వారు ఆ యొక్క వ్యక్తిని గూర్చి జాగ్రత్త వహించుటలేదు? ఆ యొక్క పెద్ద సౌలు రాజు మరియు అతని యొక్క యుద్ధ సైనికులు, వారితో గల లోపమేమిటి." అచ్చట గల సంఘము ఏ రీతిగా సమస్యలో ఉన్నదో అతడు వినియున్నాడు మరియు దానితో అతడు విసుగు చెందాడు.

**దావీదు అతని యొక్క సహోదరులను సిగ్గుపరిచాడు**

**ప్రవక్త మాట:** (గొల్యాతు)... దేవుని యొక్క సైన్యములకు వ్యతిరేకముగా అతడు సవాలు విసిరాడు! మరియు అతడు దానిని దావీదు యొక్క సన్నిధిలో విసిరాడు."

దావీదు ఇలా చెప్పాడు, "జీవము గల దేవుని సైన్యములను తృణీకరించుటకు సున్నతిలేని ఈ ఫిలిష్తీయుడెవడు మరియు మీరు నిలబడలేరా?" అతడు తన యొక్క సహోదరులను సిగ్గుపరిచాడు."

...మరియు ఆ యొక్క శూరుడు ఎంత బిగ్గరగా కనిపించినప్పటికీ అనవసరం, మరియు అది చూచుటకు ఎంత అవాస్తవముగా ఉన్నా సరే దావీదు వీడని పట్టుదల కలిగియున్నాడు, అనగా సున్నతి లేని ఫిలిష్తీయుడు జీవము గల దేవుని సైన్యమును (దానికి దావీదు ప్రతినిధిగా ఉన్నాడు) ఎలా తృణీకరించగలడు. (వీడని పట్టుదల 45-49, 64-0305)

అతడు చెప్పెను, "అదే ఇది! వినండి, నా వద్దకు ఒక సింహము వచ్చినది, మరియు నా యొక్క గొఱ్ఱెలను తినివేయడానికి ఒక ఎలుగుబంటి వచ్చినది మరియు నేను వాటిని చంపాను, మరియు ఈ ఫిలిష్తీయుని యొక్క గతి కూడా అంతే-- ఇతడు మరియొక సింహములాంటివాడు లేక మరియొక ఎలుగుబంటిలాంటి వాడు మాత్రమే!" దావీదు ప్రభువు నుండి అభిషేకమును పొందియున్నాడు. అతడు అభిషేకింపబడియున్నాడు. ఆ యొక్క అరుపులు ఏవియూ దావీదును ఇసుమంత అయినా భయపరచలేదు.

నేడు మనము క్రీస్తు యొక్క అభిషేకమును మనతో కలిగియున్నాము, మరియు దయ్యము దేవుని యొక్క వాక్యమునకు చేసే సవాలు యొక్క అరుపులకు మనము భయపడనవసరం లేదు. ఎందుకని? ఎందుచేతననగా యుద్ధము యెహోవాదే. మరియు నిజ ప్రత్యక్షతలో శక్తి ఉన్నది. సత్యము మిమ్ములను స్వతంత్రులుగా చేయును; మరియు నేడు ఆ ప్రత్యక్షత, ఆ భిన్నమైన బోధలన్నింటిని చీల్చివేయును. కావున దావీదు గొల్యాతుకు ఎదురుగా వెళ్లాడు. గొల్యాతు దావీదును చూసి నవ్వుకొని ఎగతాళి చేశాడు. గొల్యాతు దావీదును తన యొక్క దేవతల పేరుతో

శపించాడు. మరియు దావీదు ఒక చిన్న సెలయేరు వద్దకు వెళ్లాడు; అతడు నున్నటి ఒక 5 రాళ్లను తీసుకున్నాడు, దేవుని యొక్క నిజ వాక్య ప్రత్యక్షతకి అవి గురుతుగానున్నవి. అతడు గొల్యాతుకు దగ్గరగా వెళ్లెను. అతడు తన యొక్క సంచిలోనికి చేయి పెట్టి ఒక రాయిని బయటకు తీసాడు, (ఓ, దేవునికి మహిమ!)-- దేవుని యొక్క వాక్యము. మరియు దానిని అతడు తన యొక్క చర్మముతో చేయబడిన ఒడిసెలో పెట్టాడు. (దేవుని వాక్యము నేడు చర్మములో దాగివున్నదని చెప్పుటకు నేను ఇష్టపడుతున్నాను) మరియు అతడు వాక్యమును ఒక బలమైన విశ్వాసపు బాహువు చేత చుట్టూ త్రిప్పుచున్నాడు. అబ్బాయీ, అది నిజముగా గొల్యాతును గందరగోళములోనికి నెట్టినది "ఈ యొక్క విషయమును చూడండి! గొల్యాతు ఇలా అనుకొనుచున్నాడు, మనము కత్తులతోను మరియు బళ్లెములతోను పోరాడుచున్నాము. ఈ చిన్న బాలుడేంటి ఒక చిన్న ఒడిసె మరియు రాయి తీసుకొని మీదకి వచ్చుచున్నాడు? ఒక చిన్న రాయితో నా యొక్క కవచమునకు వ్యతిరేకముగా అది నన్నేమి చేయగలదు." ఆ యొక్క సమస్త సైన్యము కూడా, ఆ యొక్క ఒడిసె చుట్టూ తిరుగుచూ ఊస్, ఊస్ అనే దాని వైపుగా చూస్తున్నారు, ఇది వరకెన్నడూ అట్టి రకమైన యుద్ధ తంత్రమును వారు చూడలేదు.

మరియు దావీదు ఏమి చేసాడో మీకు తెలియునా? దావీదు తన యొక్క ఒడిసెను చుట్టూ త్రిప్పాడు మరియు ఆ యొక్క చివరి చుట్టులో అతడు చిట్టచివరిగా ఆ ప్రత్యక్షతను విసిరాడు అదియే E.O.D.H పుస్తకమైయున్నది! దేవునికి మహిమ! మరియు అది నేరుగా ఆ ఫిలిష్తీయుని యొక్క తల మీద తగిలినది అప్పుడు ఆ గొల్యాతు క్రింద పడిపోయాడు. నేరుగా ఈ భిన్నమైన బోధనలన్నియూ కూడా ఆ తలలో నుండే వచ్చుచున్నవి. ఏమి జరుగుచున్నదో చూడండి, దయ్యము మనసుతో వ్యవహరిస్తుంటుంది గానీ దేవుడు హృదయముతో వ్యవహరిస్తాడు.

దావీదు గొల్యాతును కొట్టాడు అప్పుడు గొల్యాతు క్రింద పడిపోయాడు. వెంటనే దావీదు పరుగెత్తుకొని వెళ్లి అతని యొక్క ఖడ్గము తీసుకొని అతని యొక్క తలను నరికాడు. ఏమి జరిగినది? సంఘము అంతా దానిని చూచినది, అప్పుడు వారు పైకి లేచారు. అటువంటి ప్రత్యక్షత ముందుకు వెళ్లినప్పుడు వారు బలపరచబడ్డారు.

సహోదరీ సహోదరులారా, వారిప్పుడు పైకి లేస్తున్నారు. ఇచ్చట ఏమి జరుగుచున్నదోనని వారు బలపరచబడ్డారు. ఆ యొక్క అభిషేకము అచ్చటగల మన యొక్క చిన్న సహోదరుల పైకి వచ్చుచున్నది. వారు యుద్ధములోనేయున్నారు. ఈ యొక్క E.O.D.H పుస్తకాలు వారిలో అగ్నిమంటను రేపినవి-- చిట్టచివరిగా ఆ యొక్క భిన్నమైన బోధనలను నరికివేయుటకు మరియు ప్రభువు యొక్క సత్యము బయలుపరచబడుచున్నది! మరియు సంఘము ఒక బలమైన సైన్యము వలే పైకి లేచుచున్నది మరియు వారు ఫిలిష్తీయులను వధించుచున్నారు మరియు వారు ఒక ఉజ్జీవమును కలిగియున్నారు. దేవునికి మహిమ!

**వాగ్దానము కొరకు ఎదురు చూచుట**

**ప్రవక్త మాట:** మరియు ఇప్పుడు, సంఘములు వారి యొక్క సిద్ధాంతములు మరచిపోయినచో, మరియు వారి ఆచారములను ప్రక్కన పెట్టినచో, మరియు నేరుగా పరిశుద్ధ గ్రంథమును తీసుకొని, వాగ్దానము కోసము అర్థించినచో, అప్పుడు అది వారికి ప్రభావముగానుండును. అయితే చూడండి, యేసు చెప్పెను, "మీరు మీ పారంపర్యాచారములచేత దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు." మంచిది, నేడు ఆత్మ సంబంధమైన హవ్వతో అదే విషయమున్నది. చూచారా? నేటి ఆత్మ సంబంధమైన వధువు, సంఘముగా పిలువబడుచున్నది, ఆమె దేవుని వాక్యమును తీసుకొనుచున్నది; ఆమె దానిని అంగీకరించుటలేదు, మరియు దేవుని వాక్యమునకు బదులుగా ఆచారములను స్వీకరిస్తున్నది. కావున వాక్యము ఆమెకు క్రియచేయుట లేదు. (చూచారా?), ఎందుచేతననగా ఆమె తన యొక్క స్వంత సిద్ధాంతమును వాక్యముతో కలుపుటకు ప్రయత్నించుచున్నది మరియు అది పనిచేయజాలదు. (మూడవ ముద్ర 63-0320)

**మత్తయి 24:14** ***"మరియు ఈ రాజ్య సువార్త సకల జనములకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును; అటుతరువాత అంతము వచ్చును."***

మనము సమస్త జనములకు సాక్ష్యులగాను మరియు సాక్ష్యార్థముగాను వెళ్లవలసియున్నాము.

**అర్హత సాధించేందుకు గాను డైనమైట్ - విస్ఫోటనము - అభిషేక తైళమును కచ్చితముగా పొందుకొనాల్సివున్నది**

**ప్రవక్త మాట:** E-8, కావున ఆయన ఈ యొక్క విధిని తన యొక్క శిష్యులకిచ్చెను, లేక ఆ యొక్క 120 మంది వారు సాక్ష్యులుగా అర్హత సాధించేంత వరకు ఆ యెరూషలేము నగరములోనే వేచియుండాల్సియున్నది.

సాక్ష్యులుగా వారు అర్హత సాధించటానికి ముందుగా వారికి ఒక ప్రత్యేకమైన అర్హత ఉన్నది, మరియు ఈ యొక్క సాక్షిగా ఉండుటకు... ఈ యొక్క అర్హత అనేది సంఘమును పరిశుద్ధాత్మతోను మరియు అభిషేక తైళముతోను పరిశుద్ధాత్మ యొక్క వాగ్దానపు రాకడగా ఉన్నది. మరియు ఆ యొక్క మాట అభిషేక తైళము అనేది గ్రీకు పదమైన డైనమైట్ నుండి వచ్చినది, దాని అర్థమేమనగా విస్ఫోటనము. వారు సాక్ష్యులుగా ఉండటానికి ముందుగా వారు ఏదో ఒక విషయాన్ని పొందుకోవల్సియున్నారు.

ఒక మనిషి సాక్షిగా అర్హత సాధించేంత వరకు దేవుడు ఆ వ్యక్తిని ఎన్నడూ బయటకు పంపించడు. (సాక్ష్యులు 56-1004)

**ప్రవక్త మాట:** E-9, మరియు పెంతెకొస్తు దినమున దేవుడు అదే చేశాడు, ఆయన అప్పుడు... పరిశుద్ధాత్మ ఒక బలమైన గాలివంటి ధ్వనితో దిగివచ్చినప్పుడు మరియు వారిలో ఒక్కొక్కరి మీద అగ్నివంటి నాలుకలు వ్రాలియున్నవి. అప్పుడు వారు కంటి ద్వారా మరియు చెవి ద్వారా సాక్ష్యులుగా ఉన్నారు అనగా దేవుడు విశ్వాసికి ఆయన యొక్క పరిశుద్ధాత్మను పంపెదనని వాగ్దానము చేసిన రీతిగా నింపియున్నాడు. (సాక్ష్యులు 56-1004)

అవును, సంఘము పెంతెకొస్తునకు తిరిగి వెళ్లవలసిన అవసరమున్నది. మేము ఇచ్చట గ్రేస్ కవనెంట్ చర్చ్ నుండి ఆ యొక్క మరియొక మహా గొప్ప ఉజ్జీవము అనగా శక్తితోను మరియు బల ప్రదర్శనతోను భూమిని తుడిచిపెట్టే ఉజ్జీవము కొరకు ఎదురుచూస్తున్నాము.

**కుమ్మరింపు, రాబోవు ఉజ్జీవము**

**ప్రవక్త మాట:** నేను వాస్తవముగా నమ్ముచున్నదేమనగా, సంఘము అనేది ఈ యొక్క కాలములో ఎన్నడూ లేని విధముగా మహాగొప్ప కుమ్మరింపు యొక్క గట్టు అంచున సంఘము ఉన్నదని. నేను దీనిని నమ్ముచున్నాను. ప్రభువు నాకు చెప్పియున్నాడని నేను చెప్పలేను గానీ ఏదో ఒకటి నా లోపల దీనిని గూర్చి ఉన్నది, ఏదో ఒక దానిని గట్టిగా పట్టుకొనియుండుట అదేమనగా, ఇంత వరకు నేను నా జీవితములో దానిని చూడలేదు. మరియు తెలుసుకొనుటకు అది ఎంత మహిమకరమైనది, ప్రభువు యొక్క రాకడకు ముందుగా ఈ విషయములన్నియూ జరగబోవుచున్నవి. (కాలము పరీక్షించిన విశ్వాసము 58-0530.)

**ప్రవక్త మాట:** E-48 ఒక కావలివాడు గోడ మీద కూర్చొనియున్నట్లుగా, నేను ఈ చివరి దినములలో చాలా జాగ్రత్తగా ఉండవలెనని ప్రజలకు హెచ్చరిక పంపితిని. మరియు ఇది ప్రతీ ఒక్క వ్యక్తి యొక్క హృదయములోనికి బలీయముగా వెళ్లవలెనని నేను దేవునికి ప్రార్థించుచున్నాను, మరియు పరిశుద్ధాత్మ దానిని తడుపును గాక, మరియు అది మహాగొప్ప ఉజ్జీవములను తెచ్చును గాక, మరియు సేవకుల మధ్య సహోదర ప్రేమ ఐక్యత, మరియు మన హృదయములలో క్రీస్తు యొక్క ప్రేమ చిందింపబడిన రీతిగా ఉండును గాక. మరియు ఈ కాలము యొక్క గొప్ప అంతమునకు ముందుగా ఒక మహా గొప్ప కుమ్మరింపును మరియు ఉజ్జీవమును చూచుదుము గాక. ప్రభువా దీనిని అనుగ్రహించండి. (దేవుడు ఆయన యొక్క వాక్యమును కాపాడుకొనును #2 57-0307)

కావున మనము చూచుచున్నదేమనగా, సహో॥ బ్రాన్‌హాం గారు ఏదో ఒక గొప్ప విషయం జరగబోవుచున్నదని దాని కొరకు ఎదురుచూచుచున్నారు. సహో॥ బ్రాన్‌హాం గారు పరిశుద్ధాత్మ కుమ్మరింపును చూచుటకు తన హృదయములో ఎంతో ఆశ కలిగియున్నారు, మరియు ఏ పాపము కూడా వారి మధ్య పని చేయలేని సంఘము రంగము మీదకి రావలెనని ఆశించారు. ఇట్టి సంఘము కొరకు ప్రభువు నుండి అతడు ఒక దర్శనమును ఆశించాడు. అతడు చెప్పెను, "ప్రభువు నాకు ఆ యొక్క దర్శనమును ఒక ఉదయకాలములో 10 గంటలకు అనుగ్రహించాడు అని."

**మచ్చ లేక ముడత లేని సంఘమును గూర్చిన దర్శనము**

**ప్రవక్త మాట:** 20 నేను చేయుటకు ఆశించిన ఈ ఒక్క విషయము; నాకున్న అనేకమైన కోరికలలో ఒక కోరిక ఏమనగా మచ్చయైనను లేక ముడతయైనను లేకుండా సంఘము ఉండవలెనని అది పరిశుద్ధాత్మ... గ్రాహం సోదరుడా, ఇదియే నా యొక్క హృదయ ఆశ, దేవునితో నింపబడే అట్టి సంఘమును చూడవలెనని, దానిలో ఏ విధముగానైననూ పాపము నివసించకుండా ఉండే సంఘము, అది ఎచ్చటనున్నను దేవుని యొక్క ఆత్మ దానిని ఇప్పుడే పిలుచుచున్నది, దానిని నేను చూడవలెనని ఆశించుచున్నాను.

మరియు నేను ఆశించుచున్న మరియొక విషయమేమనగా, ప్రభువు నుండి మరియొక గొప్ప దర్శనమును, ప్రభువు నుండి ఎల్లప్పుడూ నేను ఆశించిన ఆ విషయము, ఆయన దానిని నాకు ఆ ఉదయకాలమున సుమారు 10 గంటల సమయములో అనుగ్రహించెను. మరియు అది నా కోరికను సంతృప్తి పరచినది. సంవత్సరములు తరబడి నేను సేవకునిగా ఉన్నప్పటి నుండి, దానిని చూడవలెనని నేను ఆశించాను మరియు అది (ఆ దర్శనమును చూచుట) చివరిగా నెరవేరినది. ఇప్పుడు నేను దేవునికి చాలా కృతజ్ఞున్ని. దానిని గూర్చి నేనేమియూ చెప్పలేదు అయితే దానిని పొందుకొని, దానిని వ్రాసుకొనియున్నాను. మరియు నేను అన్ని సమయములలో అడుగుచున్నటువంటి విషయము ఇదేనని నేనెరిగియున్నాను. (దేవుడు మాకు తోడైయున్న యెడల, అద్భుత కార్యములేమాయెను 61-1231సా॥)

సహో॥ బ్రాన్‌హాం గారు ఆ యొక్క సంఘమును చూచియున్నారని మనము చెప్పగలము. ఆ యొక్క కుమ్మరింపును స్వీకరించుటకు మనము సిద్ధముగానున్నామని నేను నమ్ముచున్నాను. పిమ్మట వాక్యము సర్వ ప్రపంచము చుట్టూ వెళ్తుంది.

**మత్తయి 24:14** ***"మరియు ఈ రాజ్య సువార్త సకల జనములకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును; అటుతరువాత అంతము వచ్చును."***

## విశ్వాసవీరుడైన సంసోను

**(సహో॥ గ్రెగ్ హీత్ నుండి)**

*హెబ్రీ 11:1-2 "విశ్వాసమనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవియున్నవనుటకు రుజువునైయున్నది. దానిని బట్టియే పెద్దలు సాక్ష్యము పొందిరి.*

*హెబ్రీ 11: 32 "ఇకను ఏమి చెప్పుదును? గిద్యోను, బారాకు, సమ్సోను, యెఫ్తా, దావీదు, సమూయేలను వారిని గూర్చియు వివరించుటకు సమయము చాలదు.*

*న్యాయాధిపతులు 16:27-28 "ఆ గుడి స్త్రీ పురుషులతో నిండియుండెను, ఫిలిష్తీయుల సర్దారులందరు అక్కడనుండిరి, వారు సమ్సోనును ఎగతాళిచేయగా గుడి కప్పుమీద స్త్రీ పురుషులు రమారమి మూడు వేలమంది చూచుచుండిరి. అప్పుడు సమ్సోను యెహోవా ప్రభువా, దయచేసి నన్ను జ్ఞాపకము చేసికొనుము, దేవా దయచేసి యీ సారి మాత్రమే నన్ను బలపరచుము, నా రెండు కన్నుల నిమిత్తము ఫిలిష్తీయులను ఒక్క మారే దండించి పగతీర్చుకొననిమ్మని యెహోవాకు మొఱ్ఱపెట్టి.*

"విశ్వాసవీరుడైన సమ్సోను".

సమ్సోను యొక్క దినములో, దేవుని యొక్క పిల్లలు విమోచన కొరకు ఎంతో నిరాశతో ఎదురు చూచే సమయము అది మనము నేడు జీవిస్తున్న ఘడియలో కూడా అలాగే ఉన్నది. మానవుడు గొప్ప స్వార్థపరుడు గాను, భౌతిక జీవన విషయాలలో ధనికుడుగాను, అయితే ఎంతో నిరాశగా తన ఆత్మ విమోచన కొరకు అవసరత కలిగియున్నాడు. దీనిని మనము సమ్సోను యొక్క దినములో చూచాము మరియు దేవుడు విమోచనా ఘడియను గూర్చి చూచాడు. దేవుడు ఒక చిన్న స్త్రీ వద్దకు ఒక దూతను పంపించడం జరిగినది.

మన యొక్క దినములో మరియు ఘడియలో కూడా ఆ సమస్తమైన విషయము ప్రారంభించుటకు అదియే మార్గమైయున్నది-- ఒక దూత కనిపించటము ద్వారా. ఆ యొక్క దూత కనిపించటము ద్వారా, అది దేవుని యొక్క

పిల్లలను విడిపించుటకు ఒక మనిషిని తీసుకువచ్చెను. అతని యొక్క పేరు విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారు. సమ్సోను యొక్క ప్రారంభ జీవితము అనేది, ప్రారంభపు సంఘముతోను మరియు సమ్సోను యొక్క చివరి జీవితము అనేది అంత్యకాలపు సంఘముతో నేను సరిపోల్చుచున్నాను.

దేవుని యొక్క దూత అచ్చటకు రావడం ద్వారా ఒక దైవజనుడు రంగము మీదకి రావడం మనము చూడగలము. ఆ యొక్క దేవదూత అచ్చట ఆ స్త్రీతో మాట్లాడెను. (ఆమె యొక్క పేరేమిటో అది చెప్పలేదు; ఆమె యొక్క భర్త పేరేమిటో అది చెప్పినది) ఆ దేవదూత ఆ స్త్రీకి ప్రత్యక్షమైనప్పుడు ఆమెకు ఒక కుమారుడు కలుగునని చెప్పడమైనది, అప్పుడు ఆమె చెప్పినది, ఆమె ఒక దైవజనున్ని చూచినదని. చాలా సార్లు ప్రజలు దైవజనుని చూడవచ్చు అయితే వారు ప్రభువు యొక్క దూతను సందర్శించారని తెలుసుకొనలేరు, ప్రకటన 10:7లోనున్నట్లుగా.

***ప్రకటన 10:7 "యేడవ దూత పలుకు దినములలో అతడు బూర ఊదబోవుచుండగా, దేవుడు తన దాసులగు ప్రవక్తలకు తెలిపిన సువార్త ప్రకారము దేవుని మర్మము సమాప్తమగునని చెప్పెను."***

ఈ యొక్క "ఏడవ దూత" విల్లియం మారియన్ బ్రాన్‌హాం గా, ప్రభువు పరిశుద్ధ గ్రంథము యొక్క మర్మములను విప్పుటకు అతనిని ఉపయోగించుకొనినట్లుగా మనము చూస్తున్నాము.

ఆయన ఆమెకు ఒక కుమారుడు కలుగునని ఒక వాగ్దానమును చేసెను. కావున ఆమె వెళ్లి దానిని గూర్చి తన యొక్క భర్తకు తెలియజేసెను. ఆమె చెప్పెను, "మంచిది, నేను ఒక దైవజనున్ని చూసాను-- అతడు ఒక దేవదూత వలే ఉన్నాడు." అతడు అడిగెను, "మంచిది అతడు నీతో ఏమి చెప్పెను?" మరియు ఆమె తన యొక్క భర్తకు చెప్పడం కొనసాగించినది, ఆ దేవదూత చెప్పిన సందేశములో మొదటి భాగము ఎలా పరిశుద్ధముగా (పరిశుద్ధ వర్తమానము) ఉండవలెనోనని.

నీవెన్నడైననూ సరే ఒక దైవజనుని సందర్శించినచో, దాని అర్థమేమనగా, ఆ సందేశము (వర్తమానము) ప్రభువు యొక్క దూత ద్వారా వచ్చినదని. అది ఎల్లప్పుడూ పరిశుద్ధ వర్తమానముగా ఉంటుంది మరియు మీరు ఎలా జీవించవలెనో చెప్తుంది; దేవుని యొక్క విషయములను గూర్చి మరియు చేయుటకు ఆయన నీ నుండి ఏమి కోరుచున్నాడో అవి కూడా. ఆ యొక్క చిన్న స్త్రీతో మాట్లాడిన ఆ దేవదూత ఆమెకు చెప్పినదేమనగా ఆ మనుష్యుడు రంగము మీదకి వచ్చినప్పుడు, అతడు ప్రజలకు విమోచనను తెస్తాడు.

మన యొక్క దినములో విల్లియం బ్రాన్‌హాం అనే దైవజనుడు రావడం జరిగినది మరియు మన యొక్క ఘడియ దేవుని యొక్క పిల్లలకు విమోచన తీసుకొనివచ్చుట ప్రారంభమైనది. సహో॥ బ్రాన్‌హాం గారు పరిశుద్ధ వర్తమానమును బోధించిరి మరియు పెంతెకొస్తు మరలా రావటమును గూర్చి బోధించిరి, అతడు దేవుని యొక్క శక్తిని కూడా కలిగియున్నాడు.

సమ్సోను పెరిగి పెద్దవాడయ్యాడు. అతడు పనిచేయనారంభించినప్పుడు ప్రభువు అతనిని నడిపించాడు మరియు ఆ దినములో అతడు దేశమంతయూ తిరిగాడు మరియు ఆ ఘడియలో అతడు అద్భుతము చేసాడు. అతనిని చాలామంది అపార్థము చేసుకున్నారు. సమ్సోను గూర్చి మనము అనేక విషయములు చదివియున్నాము, కావున ఆ యొక్క విషయములన్నింటిని గూర్చి ఇప్పుడు నేను చెప్పుటలేదు, అయితే నేను సంసోను చుట్టూ వెళ్లి ఎలా అద్భుతములు చేసాడో దానిని గూర్చి చెప్పుదును. ఆ యొక్క దినములో మరియు ఘడియలో అతడు భౌతిక రూపములో చేసిన గొప్ప విషయములను గూర్చి. అతడు ఫిలిష్తీయుల సైన్యమును నాశనము చేయుట అనగా ఆ శత్రువులు దేవుని బిడ్డల యొక్క పంటలను దొంగిలించి మరియు దేవుని ప్రజలను చంపుతూ మరియు దేవుని పిల్లలను హింసిస్తూ ఉండేవారు.

నేను ఎల్లప్పుడూ సమ్సోను విషయములో ఆశ్చర్యపడుచున్నదేమనగా అతడు ఆ దినములో ఆ పెద్ద నగర ద్వారములను చీల్చివేసి వాటిని కొండమీదకు మోసుకొనిపోయేవాడు! ఆ యొక్క తలుపులు అచ్చట ప్రజలు వారి యొక్క రక్షణ కొరకు ఉంచుకొనేవారు. వారు కత్తులను మరియు బళ్లెములను కలిగియుండేవారు కావున వారు ఈ

యొక్క పెద్ద ఎత్తు గోడలను కట్టుకొనేవారు. అవి ఒక చిన్న రాళ్లతో చేయబడిన గోడ లేక మరేదియూ కాదు. ప్రజలను సంరక్షించే గొప్ప పెద్ద గోడలవి. వాటి పైకి నీవు ఎక్కవలెనంటే నీకు నిచ్చెన కావాలి, కావున నీవు లోపల వారిని చూడగలవు. ఆ నగర ప్రజలు రాత్రికి రాత్రే సమ్సోనును బంధించవలెనని ప్రయత్నించారు, అలాగైనచో వారు అతనిని ఉదయకాలములో చంపవలెనని ప్రయత్నించారు, అయితే అతడు ఆ నగర ద్వారములను ముక్కలు ముక్కలుగా విరిచేసాడు.

అయితే ఆ యొక్క అద్భుతములన్నింటిలో మరియు సమ్సోను చేసిన ఆ విషయములన్నింటిలో మనము చూచినదేమనగా, సమ్సోను ఒక పెద్ద సమస్యను కలిగియున్నాడు, మరియు అదేమనగా, అతడు ఒక తప్పుడు స్త్రీతో సహవాసమును కలిగియున్నాడు. అచ్చట ఉన్న ఆ వేశ్యల దగ్గరకు అతడు వెళ్తూవుండేవాడు. సమ్సోను ఆ విషయమును చేయటం మనము చూచాము-- అతడు ఆ యొక్క వేశ్యల యొద్దకు వెళ్ళూచూవుండేవాడు మరియు అదే సమస్యలను తెచ్చిపెట్టినది. ఏది ఏమైనప్పటికీ, ప్రభువు అతనిని ఉపయోగించుకొని మరియు అతని ద్వారా అనేక అద్భుతములను చేసెను. అయితే చిట్టచివరిగా సమ్సోను తాను హత్తుకొనియున్న స్త్రీకి, తన యొక్క బలహీనతను ఆ యొక్క వేశ్య అయిన దెలీలాకు చెప్పవలసివచ్చెను. సమ్సోను చిట్టచివరిగా ఒక పెద్ద తప్పును చేసే చోటుకు వచ్చాడు, ప్రభువు యొక్క రహస్యములను అతడు ఆ వేశ్యకు చెప్పాడు. సమ్సోను ఆ యొక్క భయంకరమైన తప్పిదాన్ని చేయుట మనము చూచాము మరియు ఆ యొక్క ప్రభువు యొక్క రహస్యములను చెప్పేసాడు మరియు దానికి గాను అతడు ఎంతో ఎక్కువగా శిక్షను అనుభవించవలసి వచ్చినది. పర్యవసానముగా సమ్సోను తన యొక్క శక్తినే కోల్పోవలసివచ్చినది.

## ఆది సంఘమునకు మాదిరి, లవొదికయ

ఇప్పుడు సమ్సోను ఆది సంఘమునకు ఒక మాదిరిగా ఉన్నాడు, ఆ యొక్క సంఘము దాని యొక్క ప్రారంభపు నిబంధన శక్తి ద్వారా ప్రభావము కలిగియున్నది అనగా వారు పెంతెకొస్తు దినమున ఆ శక్తిని పొందుకొనియున్నారు. యెరూషలేముకు వెళ్లవలెనని యేసు శిష్యులకు చెప్పెను మరియు వారు పై నుండి శక్తి పొందుకొనేంత వరకు అచ్చటే వేచియుండవలెనని అతను చెప్పెను.

*లూకా 24: 49 "ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీ మీదికి పంపుచున్నాను; మీరు పై నుండి శక్తిపొందువరకు పట్టణములో నిలిచియుండుడని వారితో చెప్పెను."*

సమ్సోను వలే ఆది సంఘము కూడా పెంతెకొస్తు దినమున శక్తిని పొందుకొనియున్నది, మరియు వారి మీద దేవుని యొక్క శక్తిని కలిగి చాలా సంవత్సరాలు ముందుకు కొనసాగారు, బలమైన సూచనలు, అద్భుతములు మరియు ఆశ్చర్యకార్యములు చేసారు, రోమ్‌లో గల నైసియా వద్దకు వచ్చేంత వరకు అవి చేసారు. అప్పుడు ఆ యొక్క ఆది సంఘము తప్పుడు స్త్రీతో కలిసిపోయినది (ఆ మహా వేశ్యతో) అదియే మొట్టమొదటి క్యాథలిక్ సంఘ రూపము. పిమ్మట వారు దేవుని యొక్క మహా శక్తిని కోల్పోయారు మరియు బైబిలు యొక్క నిజ అనువాదమును కూడా కోల్పోయారు.

దేవుని యొక్క వాక్యమును నీవు సరిగ్గా చూడలేనిచో, అప్పుడు నీవు ఆత్మ సంబంధముగా గ్రుడ్డివాడివిగానున్నావు అందుచేతనే మనము చీకటి కాలము గుండా వెళ్లవలసివచ్చినది మరియు మనము లవొదికయ ఘడియ గుండా వచ్చాము మరియు నేడు సంఘము అంధకారములో ఉండుట మనము చూస్తున్నాము.

*ప్రకటన 3:14 "లవొదికయలో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము ఆమేన్ అనువాడును నమ్మకమైన సత్యసాక్షియు దేవుని దృష్టికి ఆదియునైనవాడు చెప్పు సంగతులేవనగా"*

*ప్రకటన 3:17 ''నీవు దౌర్భాగ్యుడవును దిక్కుమాలినవాడవును దరిద్రుడవును గ్రుడ్డివాడవును దిగంబరుడవునైయున్నావని యెరుగక నేను ధనవంతుడను, ధనవృద్ధి చేసియున్నాను, నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నావు."*

ఇందు నిమిత్తమే దేవుడు సంఘమును మరలా వెనుకకు తీసుకువచ్చి మరియు ఆది విశ్వాసమును పునరుద్ధరించి, దేవుని పిల్లలు ఆది ఆత్మ సంబంధమైన తండ్రులు దేనినైతే పొందుకొనియున్నారో ఆ యొక్క పెంతెకొస్తు, పరిశుద్ధాత్మ శక్తిని పొందుకొనుటకు దేవుడు నేడు ఒక ప్రవక్తను పంపించాడు.

"సహో॥ బ్రాన్‌హాం గారితోనే అంతా అయిపోయినది, సహో॥ బ్రాన్‌హాం గారి తరువాత ఇంకేమియూ మిగిలిలేదు; మనము ఇక కేవలము ఎత్తబాటు కొరకే ఎదురుచూచుచున్నాము," అని ప్రజలు చెప్పునప్పుడు అది చూపించుచున్నదేమనగా, వారు సమ్సోను వలే గ్రుడ్డిగా, దేవుని యొక్క శక్తిలేకుండా ఉన్నారని చూపించుచున్నది మరియు ఆ యొక్క నిబంధన వారి యొక్క జీవితములో మరలా అవసరమని చూపించుచున్నది. మీ యొక్క శరీరము మార్పు చెందుటకు నీకు దేవుని యొక్క శక్తి అవసరమైయున్నది, అప్పుడు మాత్రమే నీవు ఎత్తబాటుకు అర్హత సాధించెదవు. నిన్ను మార్చుటకు ఆ యొక్క శక్తి నీకు లేనిచో, నీవు ఎత్తబాటులోనికి వెళ్లలేవు. ఆ యొక్క ఆది సంఘము సమ్సోను వలే, దేవుని యొక్క గొప్ప శక్తిని కోల్పోయినది. ఓహో, నేటి సంఘము యొక్క దయనీయమైన స్థితిని మనము గ్రహించగలిగినట్లైతే!

సమ్సోను ఒక తప్పుడు స్త్రీతో కలిసియున్నాడు, కావున అతని యొక్క జుత్తును కత్తిరించారు, అతడు తన యొక్క గొప్ప బలమును కోల్పోయాడు, దేవుని యొక్క శక్తిని, అతని యొక్క కళ్లను పెరికివేసారు. పిమ్మట వారు సమ్సోనును బంధించగలిగారు, మరియు వారు అతనిని గొలుసులతోను మరియు తిరుగట రాయితోను మరియు విభిన్న వస్తువులతో బంధించిరి.

వెనుక ఆ దినములో, వారు విద్యుత్తును కలిగిలేరు లేక వారి యొక్క ధాన్యమును మరియు గోధుములను ఆడించుటకు వారికి యంత్ర పరికరాలు లేవు. వారు ఒక పెద్ద రెండు తిరుగటి రాయిలను కలిగియుండేవారు, ఒక దాని పైన ఇంకొకటి పెట్టేవారు, ఆ రెండింటి మధ్య కొంత ఖాళీ ఉంచేవారు. పిమ్మట వారు ఒక గాడిదను గానీ లేక ఒక గుర్రమును గానీ ఈడ్చుటకు, చుట్టూ ఈడుస్తూ, ఈడుస్తూ ఒక రాయి ఇంకొక రాయిని ఢీకొనేటట్లుగా చేసేవారు. వారు అప్పుడు ఆ ధాన్యమును దానిలో పోసినప్పుడు ఆ రాళ్లు వాటిని దంచేవి. కావున సమ్సోనుకు గల గొప్ప బలమును బట్టి వారు ఆ గాడిద లేక గుర్రము యొక్క స్థానములో ఇతనిని ఉంచి దానిని లాగేటట్లుగా చేసేవారు. అతడు దినదినము దాని చుట్టూ లాగుతూ, తిరుగుతూ, తన శత్రువుల కొరకు ఆ ధాన్యమును నలుపుతూ తిరిగేవాడు.

ఈ యొక్క స్థలములోనే, ఈ యొక్క చిత్రమునే నేడు సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క అనుచరులలోను జరుగుచున్నది. వారు వెలుగును చూడలేని-- వారి యొక్క నేత్రములు నేడు పెరికివేయబడుటను మనము చూస్తున్నాము. వారు అంధకారములోను మరియు గ్రుడ్డిగాను చుట్టూ తిరుగుచూ ఒక భిన్నమైన బోధ మరియు మరియొక భిన్నమైన బోధతో గానుగును ఆడించుచున్నారు--శత్రువు కొరకు చుట్టూ గానుగను ఆడించుచున్నారు. ఎంత చెడ్డ స్థితి! ఎటువంటి దయనీయమైన పరిస్థితి! నేడు ఈ యొక్క గ్రుడ్డి బోధకుల క్రింద ఈ యొక్క తప్పుడు బోధనలనే గానుగు త్రిప్పుతూ నేడు సర్వ ప్రపంచం చుట్టూ దేవుని యొక్క ప్రజలు కూర్చొనుట మనము చూస్తున్నాము. ఆ యొక్క దీన ప్రజలు గ్రుడ్డిగానున్నారు. **ఎటువైపు తిరుగవలెనో వారికి తెలియుట లేదు. దేవుడు ఒక ప్రవక్తను పంపించారని వారికి తెలియును. నేడు వారు కలిగియున్న దానికన్నా మరి ఎక్కువగా కావలయునని వారికి తెలియును, అయితే ఎచ్చటికి తిరుగవలెయునో వారికి తెలియుట లేదు. ఏమి చేయవలెనో వారికి తెలియుట లేదు.**

అయితే వెళ్తూవున్నటువంటి వారి యొక్క గానుగలో (ఆ యొక్క భిన్నమైన బోధనలను వారు మదిస్తుండగా అది ఒక నిరీక్షణ లేని స్థితిగానున్నది) అచ్చట ఏదో ఒక చిన్న విషయము జరుగుచున్నది అయితే శత్రువుకు అది తెలియదు-- ఒక చిన్న రహస్యము, సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పినట్లుగా, "...ఆ యొక్క ఎడారి వెనుక భాగమున". ఆ యొక్క గానుగను త్రిప్పుచూ ఉండగా, సమ్సోను యొక్క అభిషేకము మరియు సమ్సోను యొక్క శక్తి మరలా మెల్లగా అతనికి రావడం ప్రారంభించినది.

అతని యొక్క వెంట్రుకలు, అతని యొక్క తలపైన మరలా పెరగటం ప్రారంభించినవి దానిని మీరు

చిత్రీకరించగలరా? సమ్సోను ఆ యొక్క మిల్లు చుట్టూ తిరుగుతూ, తిరుగుతూ మరియు తిరుగుతూ ఉండగా ఆ గానుగను లాగుతూ చెమట్లు పట్టియున్నవి, మరియు అతడు ఎంతో దయనీయమైన స్థితిలోనున్నాడు. సమ్సోను ఎంత విచారకరమైన స్థితిలోనున్నాడు. అతడు చుట్టూ తిరుగుతూ, తిరుగుతూ దేవునికి ప్రార్థించుట నేను చూడగలను, విమోచన కొరకు రోధిస్తున్నాడు, అతడు చేసిన భయంకరమైన తప్పును గ్రహించాడు, మరియు అది దేవుని బిడ్డలకు ఎంత నష్టము కలుగజేసినదో గ్రహించాడు.

దేవుని బిడ్డలు విమోచింపబడుటకు వచ్చినప్పుడు, ఇతడేమో ఇచ్చట గానుగు చుట్టూ తిరుగుచున్నాడు. అతడు ప్రభువుకి ప్రార్థించుట నేను ఊహించగలను మరియు ఏడుస్తూ మరియు మారుమనస్సు పొందుతూ మరియు దేవుడు అతనికి ఏదైనా సహాయము చేసే మార్గమున్నదేమోనని ప్రభువును అడుగుచున్నాడు. బహుశా అతడు వెనుకకు చేరవచ్చు, అతడు తన యొక్క వెంట్రుకలు రావడం మరియు అభిషేకము మరలా అతని మీదకి రావటం అతడు స్పర్శించుచున్నాడు అనగా మనము గత రాత్రి ఆత్మాభిషేకమును అనుభవించిన రీతిగా. అతడు తన యొక్క హృదయములో ఆ యొక్క అభిషేకమును గ్రహించుచున్నాడు, ఆ యొక్క బలము మరలా అతనికి రావడం ప్రారంభించినది. అప్పుడతడు ఇలా అరుస్తున్నాడు, "ప్రభువా కేవలము మరొక్కసారి మాత్రమే!"

వధువు మరియు సంఘము యొక్క రోధన ఈనాడు ఆ విధముగా ఉండవలసియున్నది, "ప్రభువా ఉజ్జీవమును పంపించండి; వాగ్దానమును పంపించండి; మరియొక పెంతెకొస్తును పంపించండి; పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపును పంపించండి. ప్రభువా, ఆది సంఘము కలిగియున్న అదే శక్తిని మరలా పంపించండి!"

ఇక సమస్తము గతించిపోయినదని శత్రువు తలంచాడని మీకు తెలియునా, దేవుని యొక్క పనిని వారు ఓడించారని తలంచారు. ప్రభువు యొక్క రహస్యములు నాశనమైపోయినట్లుగా కన్పించినవి. దేవుని యొక్క పిల్లల శక్తి నాశనమైపోయినట్లుగా కన్పించినది. మరియు అతడు ఆ యొక్క అభిషేకమును అతని మీదకి రావటం గ్రహించినప్పుడు, తన శరీరమంతటి గుండా బలము మరియొక సారి ప్రవహించుట గుర్తించాడు, అతడు ఇలా అరుస్తున్నాడు, "ప్రభువా కేవలం మరొక్కసారి మాత్రమే! ప్రభువా మీ యొక్క పిల్లలను ఇంకొక్కసారి విడిపించండి!" ఆ దినము యొక్క ఉజ్జీవములు గతించిపోయినట్లుగా అతడు గుర్తించాడు, ప్రభువు చేసిన గొప్ప విషయములు గతించిపోయావని తలంచాడు, మరియు కావున ఇప్పుడతడు ఇలా అడుగుచున్నాడు, "ప్రభువా ఇంకొక్కసారి మాత్రమే!"

నేడు దేవుని యొక్క పిల్లల యొక్క స్థితి అదియే-- విడుదల కొరకు నిరాశతో చూచుట. దేశము చుట్టూ గానుగ త్రిప్పుట, అయితే దేవుడు కన్నీళ్లను చూస్తున్నాడు. ఏడుపులను దేవుడు విన్నాడు. దేవుడు **విడుదలనిచ్చుటకు** ఒక నిర్ణయకాలమున్నది.

ఆ యొక్క విడుదల సమీపించుటకు ముందుగా కొన్ని విషయములు జరగవలసియున్నవి. సమ్సోను యొక్క జుత్తు మరలా రావలసియున్నది. నేటి సంఘమునకు మరలా బోధ అవసరమైయున్నది. దేవుని యొక్క సంఘము వారి యొక్క విధానాలలో వారికి దేవుని యొక్క వాక్యము అవసరమైయున్నది, వారి యొక్క ఆత్మలలో కూడా అది అవసరం. ఆ యొక్క వృత్తము అనగా దేవుడు ఉపయోగించుకొనే అది ఒక స్థలమునకు వచ్చినప్పుడు దేవుని యొక్క పని జరుగగలదు. సరైన సమయము మరియు సరైన ఋతువులో అది సరియైన స్థలమునకు వస్తుంది.

ఆ యొక్క ఫిలిష్తీయులు ఒక పెద్ద పండగ చేసుకొనుచున్నారు మరియు వారు సమ్సోనును బయటకు తీసుకొనివచ్చి అతనిని ఎగతాళి చేయుటకు (అవమానపరచుటకు) బయటకు లాగుకొని వచ్చారు. ఆ యొక్క గొప్ప దృశ్యమును మనము చూచెదము. ఓహో, ఫిలిష్తీయులందరూ కూడా ఒక గొప్ప ఉత్సవాన్ని కలిగియున్నారు. వారు వారి యొక్క గొప్ప బహుమానమైన సమ్సోనును బయటకు తీసుకువచ్చారు. మీరు దానిని చూడగలరా: ఒక చిన్న అబ్బాయి వెళ్లి గొప్ప సమ్సోనును ఒక స్థలానికి తీసుకొని వచ్చుట, ఆ రీతిగా వారు అతనిని పరిహసించుటకు? ఇచ్చుట అతడున్నాడు-- ఒక గ్రుడ్డివాడు-- జారిపడే కాళ్లతో తడబడుకుంటూ నడుస్తూ వచ్చాడు.

వారు అనేకమైన ప్రదర్శనలు చేసారు; ఆ త్రాగుబోతులు తప్పత్రాగి దినమంతా తూలియున్నారు, మరియు

ఇశ్రాయేలు దేవుని పైన వారి దేవతయైన దాగోను విజయము సాధించినదని ఉత్సవము జరుపుకొనుచున్నారు. ఇప్పుడే ఒక పెద్ద సంభవము జరిగే సమయము వచ్చినది. ఇచ్చటకు ఒక గ్రుడ్డివాడైన సంసోను ఒక చిన్న అబ్బాయి ద్వారా నడిపించబడ్డాడు. అది ఎంత అవమానకర స్థితి! ఎందుచేతననగా దేవుని యొక్క విషయములు చేయుటకు సమ్సోను విఫలమయ్యాడు గనుక.

నేడు దేవుని యొక్క సంఘమునకు అదియే జరిగినది దేవుని యొక్క వాక్యమును దాని యొక్క స్వచ్ఛతలో అనుసరించుటకు వారు విఫలమయ్యారు; మరియు సంఘము దాని యొక్క శక్తిని కోల్పోయినది.

ఎంతటి గొప్ప అవమానము గ్రుడ్డివానిగా నడుస్తూ, శక్తిలేనిదిగా వెళ్లుట; మార్గమంతా ఒడుదొడుకులతో నడుచుట. సమ్సోను ఇంకా ఆ యొక్క ఎముక మరియు కండరాళ్లనే కలిగియున్నాడు గానీ తన యొక్క శక్తిని కోల్పోయాడు; దేవుని యొక్క దీవెనలు అతనిని విడిచిపెట్టినవి. సంఘము నేడు ఒక అందమైన పనిని కలిగియున్నది; వ్రాయబడిన వాక్యమును వారు కలిగియున్నారు గానీ పాపము మూలముగా సంఘము శక్తిలేనిదిగా అయిపోయినది. మనము జీవిస్తున్న ఈ దినములో, వర్తమాన అనుచరులు మహిమలోను మరియు దేవుని యొక్క శక్తిలోను ఉండవలసియున్నారు. అయితే దేవునితో వెళ్లుటకు బదులుగా, ప్రజలు లోక సంబంధమైన విషయములతో సంఘములోనికి మెల్లగా జారియున్నారు. వారు పరిశుద్ధతను జారవిడిచారు. వారి గృహాలలోనికి దూరదర్శిని (టి.వి) మరలా ప్రవేశించినది; మరియు ప్రజలు ఆటలాడుటకు మరియు దేవునిని వెదకుటకు బదులుగా ఆటపాటలతో సంతోషించుట ప్రారంభమయ్యాయి మరియు ఆయన యొక్క వాగ్దానము చేయబడిన శక్తి యొక్క కుమ్మరింపును విడిచిపెట్టారు.

ఇచ్చట సమ్సోను సంఘమునకు ఒక గురుతుగా ఉన్నాడు; నైతికముగా పతనమయ్యాడు కల్మషమైపోయాడు, అంధుడుగాను మరియు శక్తిలేనివానిగాను మారిపోయాడు. ఒక చిన్న పిల్లాడు వెళ్లి అతనిని బయటకు లాగుకొని రావలసి వచ్చినది ఎందుకనగా అతడు కళ్లులేనివాడు అయిపోయాడు గనుక.

సహో॥ బ్రాన్‌హాం గారు లేఖనముల ద్వారా మనకు చూపించినది మరియు దేవుడు ఆయన యొక్క ఆత్మను మన యొక్క యుగములో కుమ్మరించునని చూపించారు. అయితే గ్రుడ్డితనము మూలముగా, వర్తమాన అనుచరులు దాని యొక్క పై భాగమున నడిచారు. దేవుడు అంత్యకాలపు శక్తి యొక్క కుమ్మరింపును తన సంఘము కొరకు కలిగియున్నాడని వారు చూడలేకపోవుచున్నారు.

ఇచ్చట సమ్సోను ఫిలిష్తీయుల ముందు ఇప్పుడు నిల్చొన్నాడు. ఆ ప్రజలు ఇప్పుడు ఇలా చెప్పుచున్నారు, “మా యొక్క సైన్యములను వేలకొలదిగా చంపిన “గొప్ప సమ్సోను” ఇతడేనా?” సమ్సోను గాడిద దవడ ఎముకను పట్టుకొని మరియు పరిశుద్ధాత్మ శక్తి ద్వారా వారి యొక్క సైనికులు కవచములు ధరించినా సరే వారందరిని ఓడించుట వారు గుర్తుచేసుకొనుచున్నారు. సమ్సోను వారు నగరములో బంధించుట గుర్తుచేసుకొనుచున్నారు మరియు వారి యొక్క గొప్ప కంచు ద్వారములను అతడు పగులకొట్టి వాటిని కొండమీదకి తీసుకొనివెళ్లుట గుర్తుచేసుకొనుచున్నారు. ప్రతీ ఫిలిష్తీయుని యొక్క హృదయములో సమ్సోను ఏ రీతిగా భయాన్ని పుట్టించాడో వారు గుర్తుచేసుకొనుచున్నారు. ఆశ్చర్యములో వారు భావించారు, “ఈ యొక్క గ్రుడ్డి, నిస్సహాయ వ్యక్తి **ఇతడేనా ఆ గొప్పవాడు?**”

ఆ యొక్క ఆది సంఘము గొప్ప శక్తిని కలిగియుండుట మనము వెనుకకు చూడగలము. ఆ యొక్క దయ్యము సంఘము నుండి ఎలా పారిపోయినది. అపొస్తలులు వారి మీద పడినప్పుడు వారి నీడ ద్వారా ప్రజలు స్వస్థత పొందిరి. ఆ దినములో ఏ దయ్యము కూడా వారి ముందు నిలువలేకపోయినది. వారొక బలమైన సైన్యము వలే కదిలారు. 2 వేలు సంవత్సరాలుగా ఇప్పుడు సంఘము, ఆనాడు ఆది సంఘము కలిగియున్న శక్తిని కలిగిలేదు. ఇప్పుడు సంఘము శక్తి లేనిదిగా ఉన్నది.

## <u>పునరుద్ధరణ వాగ్దానము చేయబడినది</u>

యోవేలు 2వ అధ్యాయము 23 మరియు 25 వచనాలు గుండా దేవుడు ఒక వాగ్దానము చేసియున్నాడు,

ఇచ్చట ఈ యొక్క అంత్యకాలములో ఆయన పునరుద్ధరించెదనని చెప్పాడు. బ్రాన్‌హాం సహోదరుడు ప్రజలను వాక్యము వెనుకకు తీసుకువచ్చాడు, అయితే అది కేవలము దేవుడు వాగ్దానము చేసిన దానిలో కొంత భాగము. యోవేలు గ్రంథము 2వ అధ్యాయము 28 మరియు 29 వచనాలలో దేవుడు మరియొక సారి ఆయన యొక్క ఆత్మను కుమ్మరించెదనని వాగ్దానము చేసాడు, మరియు ప్రజలు ఒక బలమైన సైన్యము వలే ముందుకు కదిలెదరు. పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు అనేదే సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క వర్తమానమైనప్పటికీ, చాలామంది వర్తమాన అనుచరులు గ్రుడ్డిగా దాని నుండి నడిచి దాటివెళ్లిపోయారు. వారు దానిని చూడజాలలేకపోయారు. సమ్సోను వలే నేడు చాలా మంది గ్రుడ్డివారిగానున్నారు.

*యోవేలు 2:23-29 "సీయోను జనులారా, ఉత్సహించి మీ దేవుడైన యెహోవానందు సంతోషించుడి; తన నీతినిబట్టి ఆయన తొలకరి వర్షమును మీకనుగ్రహించును, వాన కురిపించి పూర్వమందువలె తొలకరి వర్షమును కడవరి వర్షమును మీకనుగ్రహించును. కొట్లు ధాన్యముతోనిండును, క్రొత్త ద్రాక్షారసమును క్రొత్త తైలమును గానుగలకు పైగా పొర్లిపారును. మీరు కడుపార తిని తృప్తిపొంది మీ కొరకు వింత కార్యములను జరిగించిన మీ దేవుడైన యెహోవా నామమును స్తుతించినట్లు నేను పంపిన మిడుతలును గొంగళి పురుగులును పసర పురుగులును చీడపురుగులును అను నా మహాసైన్యము తినవేసిన సంవత్సరముల పంటను మీకు మరలనిత్తును. నా జనులు ఇక నెన్నటికిని సిగ్గునొందరు. అప్పుడు ఇశ్రాయేలీయుల మధ్యనున్నవాడను నేనేయనియు, నేనే మీ దేవుడైన యెహోవాననియు, నేను తప్ప వేరొక దేవుడొకడును లేడనియు మీరు తెలిసికొందురు; నా జనులు ఇకనెన్నడును సిగ్గునొందకయుందురు. తరువాత నేను సర్వజనులమీద నా ఆత్మను కుమ్మరింతును; మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు; మీ ముసలివారు కలలుకందురు, మీ యౌవనులు దర్శనములు చూతురు. ఆ దినములలో నేను పనివారి మీదను పనికత్తెలమీదను నా ఆత్మను కుమ్మరింతును."*

ఇచ్చట సమ్సోను నిలువబడియున్నాడు ఒక స్త్రీని అనుమతించి ఆమె ద్వారా తన శక్తిని కోల్పోయియున్నాడు మరియు తన దృష్టిని కూడా కోల్పోయాడు. ఆది సంఘము కూడా ఒక సంస్థాగతమైన మహా వేశ్యను దానిలోనికి అనుమతించి, దాని యొక్క శక్తిని మరియు దాని యొక్క ఆత్మ సంబంధమైన దృష్టిని కూడా కోల్పోయినది. ఓహో, "నేను ఆత్మ సంబంధముగా గ్రుడ్డివాడను కాదు" అని నీవు చెప్పవచ్చు, అయితే నీవు గ్రుడ్డివాడివని నీ క్రియలే రుజువుచేయుచున్నవి, ఎందుచేతననగా దేవుని వాగ్దానాల విషయములో నీవు తడబడుచున్నావు. నీవు ఒక కుమ్మరింపును చూడజాలవు, ఆ వాగ్దానములు సహోదరులు బ్రాన్‌హాం గారి వర్తమానమంతటి గుండా ఉన్నప్పటికీ వారు చూడలేకపోవుచున్నారు. మీరు ఇలా చెప్పుచున్నారు, "సహో॥ బ్రాన్‌హాం గారితోనే అంతా అయిపోయినది; మేము ఇప్పుడు కేవలము ఎత్తబాటు కొరకే ఎదురుచూచుచున్నాము." అదియే ఈ యొక్క యుగపు యొక్క ఆత్మ-- గ్రుడ్డిది గానీ ఎరుగలేదు. దేవుడు మాటలాడుచున్నటువంటి లవొదికయ ఆత్మ అదియే-- ప్రకటన 3వ అధ్యాయము 17వ వచనములో ఆ లేఖనము అచ్చట చెప్పబడినది-- "దౌర్భాగ్యమైనది, మరియు దిక్కుమాలినది, మరియు దరిద్రమైనది, మరియు గ్రుడ్డిది మరియు దిగంబరిది."

*ప్రకటన 3:17 "నీవు దౌర్భాగ్యుడవును దిక్కుమాలినవాడవును దరిద్రుడవును గ్రుడ్డివాడవును దిగంబరుడవునైయున్నావని యెరుగక నేను ధనవంతుడను, ధనవృద్ధి చేసియున్నాను, నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నావు."*

ఇచ్చట ఈ యొక్క స్థలములో ఫిలిష్తీయుల చేత ఎగతాళి చేయబడుతూ సమ్సోను నిలువబడియున్నాడు. అతడు బద్ధలయ్యాడు మరియు ఓడించబడ్డాడు, గ్రుడ్డివాడు మరియు శక్తిలేనివాడుగా అయిపోయాడు; అయితే సమ్సోను యొక్క హృదయములో ఏమున్నదో ఫిలిష్తీయులు గ్రహించలేకపోయారు, అదేమనగా అతడు హృదయములో మార్పు చెందాడు, అయితే అతడు తన శక్తిని కోల్పోయాడు ఎందుచేతననగా అతడు దేవుని యొక్క మాటకు అవిధేయత చూపించాడు. సమ్సోను తన ఓటమిలో కూడా వినయముగానున్నాడు మరియు తన యొక్క శక్తిని మరలా పొందుకొనుటకు వెలను చెల్లించుటకు సిద్ధముగానున్నాడు, శత్రువును ఓడించుటకు శక్తిని తిరిగి కావలెనని ఆశిస్తున్నాడు.

అయితే తనకు శక్తి మరలా రావటానికి అతడు చెల్లించే వెల మరణము అని అతడు ఎరిగియున్నాడు. తన యొక్క కనురెప్పల నుండి కన్నీళ్లు కారుచున్నవి, అతడు మారుమనస్సు పొందుచున్నాడు, దేవునికి రోధించుచున్నాడు, దేవునితో తన యొక్క హృదయమును సరిచేసుకొనుచున్నాడు, సమ్సోను ఎంతకాలము మారుమనస్సు పొందాడు మరియు అతడు గానుగను త్రిప్పుచూ త్రిప్పుచూ ఉండగా దేవునితో అర్థించుచున్నాడు, శత్రువు కొరకు గానుగను ధాన్యము కొరకు త్రిప్పుచున్నాడు. ఇప్పుడు అతడు వెలను చెల్లించుటకు ఇష్టపడుచున్నాడు. చనిపోవుటకు అతడు ఇష్టపడుచున్నాడు, అదియే అతడు చెల్లించవలసిన పరిహారమని ఎరిగియున్నాడు. అతడిచ్చట ఆ యొక్క స్థలములోనున్నాడు, తన కన్ను గుడ్లు లేని కళ్లనుండి కన్నీళ్లు రాలుచున్నవి, తన యొక్క ముఖమును దించుకొని దేవునికి ప్రార్థించుచున్నాడు, "ప్రభువా కేవలము మరొక్కసారి మీ శక్తిని పంపించండి; ప్రభువా నేనడుగుచున్నదంతయూ అదియే నేను చనిపోవుటకు ఇష్టపడుచున్నాను."

సంఘము లోకమునకు చనిపోవుటకు ఇష్టపడే స్థలమునకు వచ్చినచో అప్పుడు వారు మరలా దేవుని యొద్దకు వెళ్లగలరు. వర్తమాన విశ్వాసులు వారి గృహములలో మరలా దూరదర్శిని పెట్టుకుంటూ, బంతి ఆటలు ఆడుతూ పోటీలకు వెళ్లుట మరియు ప్రజలు ఆ యొక్క పరిశుద్ధ వర్తమానము నుండి జారవిడిచారు. ఈ యొక్క అంత్యకాలములోనున్న సంఘము పరిశుద్ధాత్మ కుమ్మరింపును పొందుకొనగలిగినచో, ఆమెకది వాగ్దానము చేయబడినది, అప్పుడు అది ప్రజలు దాని యొక్క వెలను చెల్లించుటకు ఇష్టపడెదరు, మరియు ఆ వెల ఏమనగా లోకము యొక్క విషయాలకు చనిపోవడమే. సమస్త లోకము నుండి ఆమె యొక్క హృదయమును శుద్ధీకరించుకొనవలసియున్నది మరియు దేవుని యొక్క విషయముల వైపుగా వెదకవలసియున్నది మరియు పరిశుద్ధాత్మ శక్తి కుమ్మరింపు యొక్క ఆయన వాగ్దానమును వెదకవలసియున్నది.

ఇచ్చట సమ్సోను చాలా దయనీయమైన స్థితిలోనున్నాడు-- తన యొక్క శత్రువు ముందు ఓడిపోయి మరియు అవమానపరచబడ్డాడు, అయితే దేవుడు అతనిని బలముగా, చివరిసారిగా వాడుకొనే స్థితి వద్దకు అతడొచ్చాడు. తన చెంపల మీద నుండి కన్నీళ్లు కారుచుండగా, అతడు వెనుకకు వెళ్లి మరియు స్త్రీ ద్వారా అతడు కోల్పోయిన వెంట్రుకలు మరలా వెనుకకు రావటం అతడు గమనించాడు. అతని యొక్క వెంట్రుకలు అతనికిని మరియు దేవునికి మధ్య నిబంధనగా ఉన్నవి. అతడు తన యొక్క చేతిని తన యొక్క తల మీద పెట్టియుండగా, పరిశుద్ధాత్మ యొక్క కదలికను అతడు భావించాడు-- అభిషేకము మరియు సన్నిధి-- మరియు దేవుడు అతని పైన కనికరము చూపించియున్నాడని ఎరిగియున్నాడు. అతడు ఒక చిన్న అబ్బాయితోనున్నాడు, ఆ చిన్న అబ్బాయి అతనిని ఆ స్థలములో గల స్తంభములకు కట్టించాడు. అతడు ఎలా ఉండాలో ఆ స్థితిలో ఇప్పుడు సమ్సోను అలా ఉన్నాడు. సమ్సోను యొక్క జీవితము సంపూర్ణముగా దేవునికి లోబడియున్నది, మరియు తన యొక్క శక్తిని మరలా పొందుకొనుటకు దేవుని కొరకు తన జీవితమును ఇచ్చివేయు క్రమములో అతడున్నాడు.

సమ్సోను అక్కడ నిలువబడియుంటుండగా, గొప్ప జన సమూహములు అచ్చట వారి దేవత అయిన దాగోను, సమ్సోను పైన మరియు ఇశ్రాయేలు యొక్క దేవుని పైన వారికిచ్చిన విజయమునకుగాను గట్టిగా అరిచి స్తుతిస్తున్నారు. సమ్సోను అచ్చట తన యొక్క చేతులను ఆ రెండు స్తంభములకు కట్టబడి, నిలువబడి దేవునికి ఏడుస్తూ, అర్థిస్తున్నాడు, "ప్రభువా కేవలము మరొక్కసారి, ఓ ప్రభువా, మీ యొక్క శక్తిని కేవలము మరియొక్క సారి మాత్రమే పంపించండి." నేటి సంఘము యొక్క మొఱ్ఱ అదే అయివుండవలసియున్నది, "ప్రభువా, మరొక్కసారి. మీ యొక్క సంఘము పైకి మీ యొక్క శక్తిని పంపించండి. ప్రభువా, మేము మొఱ్ఱ పెట్టుచున్నాము, ఇంకొక్కసారి మాత్రమే."

**పై నుండి మరొక్కసారి శబ్దము రాబోవుచున్నది**

**ప్రవక్త మాట:** ఆ కొండ ప్రక్కగా ఒక ప్రయాణపు సభ జరుగును గాక, ఆ యొక్క మేడగదిలో, కొండమీద జరిగిన రీతిగా. ఆకాశము నుండి ఒక బలమైన గాలి ధ్వనివలే వచ్చునుగాక, ప్రతీ గృహమును నింపునుగాక. పునరుత్థానుడైన క్రీస్తుకు దృశ్య సాక్ష్యముగా.

"ప్రభువా కేవలము మరొక్కసారి, మరొక్కసారి మాత్రమే ప్రభువా" అతడు మొఱ్ఱ పెట్టాడు. నిజాయితీగా అక్కడ నిలువబడి మరియు తన యొక్క గ్రుడ్డి కళ్లతో అతడు ఏడ్చుచుండగా, ప్రభువా ఆ వెలను నేనెరుగుదును అయితే ఇంకొక్కసారి మాత్రమే.

దేవుడు ప్రార్థనకు సమాధానమిచ్చాడు. తన కండరాలు బిగుతుగా మారుచుండుట అతడు గమనించాడు. అతని యొక్క కండలు గట్టిగా పట్టుకొనియున్నవి. అతని యొక్క శక్తి మరలా అతనికి రావడం ప్రారంభించినది అప్పుడతడు ఆ చిన్న అబ్బాయితో చెప్పాడు, "ఇప్పుడు నన్ను ఆ యొక్క ప్రధమ స్థలానికి తీసుకొని వెళ్ళు."

"ప్రభువా నన్ను నడిపించండి, నన్ను నడిపించండి ఆ యొక్క కల్వరి అనే స్థలమునకు నన్ను నడిపించండి. నేనెక్కడైతే సిలువ వేయబడగలనో అక్కడకి నడిపించండి, నా యొక్క ప్రాపంచిక జీవితము ఇక్కడ మరణించేంత వరకు, మరియు నేను ఏమైయున్నానో అంతా మరణించేంత వరకు. ఆ యొక్క స్థలమునకు నన్ను నడిపించండి ప్రభువా."

అతడు అలా భావించుచుండగా అతని యొక్క కండరాలు దేవుని యొక్క శక్తితో బిగుతుగా మారిపోయినవి, ఏమి జరుగుచున్నదో అతడు చూడవలెనని కోరుకొనలేదు, అయితే ఏమి జరుగుచున్నదోనని అతడు స్పర్శించాలని కోరుకొన్నాడు.

స్నేహితులారా ఈ యొక్క సంఘము ఈ యొక్క స్థితిలో ఉండుట ఒక సాధ్యముగానున్నది... అచ్చట ఒక సాధ్యమున్నది. ఈ యొక్క ప్రయాణపు సభలో నేరుగా ఇచ్చటే ఒక సాధ్యముగాగలది ఉన్నది. ఈ యొక్క ఘడియలో ఇచ్చటే ఒక సాధ్యమున్నది. మనము వెలను చెల్లించుటకు ఇష్టపడినచో అచ్చటొక సాధ్యమున్నది, అప్పుడు మనము మరియొక అపొస్తలు కార్యములు 2వ అధ్యాయము జరుగుటను చూడగలము. (ఓ ప్రభువా, కేవలము మరొక్కసారి, సంపుటి-20, 63-0628ఉ॥)

**ప్రవక్త మాట:** 232 మనము మన యొక్క సహోదరత్వమును బ్రద్ధలు చేసుకొనియున్నాము. మన యొక్క సహవాసమును వేరుపరుచుకొన్నాము. మనము ఇచ్చట ఒక చిన్న గుంపును తీసుకొనియున్నాము. మనము ఒకరితో ఇంకొకరు పోరాడుచున్నాము మరియు దయ్యము వెనుకాల కూర్చొనియున్నది, మనము ఒకరికొకరము కొరడాతో కొట్టుకోవడము గమనిస్తున్నది. ప్రభువా, ఆ యొక్క 120 మంది ఒకే స్థలములో ఒకే అంగీకారముతో ఉన్నట్లుగా మేముండుట సాధ్యమేనా. ఆకాశము నుండి బలమైన గాలి వంటి ధ్వని మరలా ఇంకొకసారి రావడం సాధ్యమేనా? మరొక్కసారి ప్రభువా, మరొక్కసారి!"

ఇప్పుడు మనమందరము లేచి నిలబడి, "కేవలము మరొక్కసారి ప్రభువా! కేవలము మరొక్కసారి ప్రభువా!" అని చెప్పెదము.

ఓ ప్రభువైన దేవా, ప్రభువా మమ్మును వినండి. కేవలము మర్కొసారి ప్రభువా! శక్తితోను మరియు మహిమతోను మరియొక సారి మీ యొక్క ఆత్మను ఈ యొక్క ప్రయాణపు సభలోనికి పంపించండి, (ఓ ప్రభువా, మరియొక్కసారి 63-0628)

దేవుడు మీ అందరిని దీవించును గాక, ఆమేన్.

# మానవ జాతి కొరకు కరుణ

**(సహోదరులు గ్యారీ హీత్ నుండి)**

కీర్తనలు 145:8 *"యెహోవా దయా దాక్షిణ్యములు గలవాడు ఆయన దీర్ఘశాంతుడు కృపాతిశయము గలవాడు."*

మత్తయి 14:14 *"ఆయన వచ్చి ఆ గొప్ప సమూహమును చూచి, వారిమీద కనికరపడి, వారిలో రోగులైన వారిని స్వస్థపరిచెను."*

మార్కు 6: 34 *"గనుక యేసు వచ్చి గొప్ప జనసమూహమును చూచి, వారు కాపరిలేని గొఱ్ఱెలవలె ఉన్నందున వారిమీద కనికరపడి, వారికి అనేక సంగతులను బోధింప సాగెను."*

*1 యోహాను 3: 7-18 "చిన్నపిల్లలారా, యెవడును మిమ్మును మోసపరచనీయకుడి. ఆయన నీతిమంతుడైయున్నట్లు నీతిని జరిగించువాడును నీతిమంతుడు. అపవాది మొదటి నుండి పాపము చేయుచున్నాడు గనుక పాపము చేయువాడు అపవాది సంబంధి; అపవాది యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను. దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును గనుగ వాడు పాపముచేయడు; వాడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపము చేయజాలడు. దీనినిబట్టి దేవుని పిల్లలెవరో అపవాది పిల్లలెవరో తేటపడును. నీతిని జరిగించని ప్రతివాడును, తన సహోదరుని ప్రేమింపని ప్రతివాడును దేవుని సంబంధులు కారు. మనమొకని నొకడు ప్రేమింపవలెననునది మొదటినుండి మీరు వినిన వర్తమానమే గదా మనము కయీను వంటివారమైయుండరాదు. వాడు దుష్టుని సంబంధియై తన సహోదరుని చంపెను; వాడతనిని ఎందుకు చంపెను? తన క్రియలు చెడ్డవియు తన సహోదరుని క్రియలు నీతి గలవియునైయుండెను గనుకనే గదా? సహోదరులారా, లోకము మిమ్మును ద్వేషించిన యెడల ఆశ్చర్యపడకుడి. మనము సహోదరులను ప్రేమించుచున్నాము గనుక మరణములోనుండి జీవములోనికి దాటియున్నామని యెరుగుదుము. ప్రేమలేని వాడు మరణమందు నిలిచియున్నాడు. తన సహోదరుని ద్వేషించువాడు నరహంతకుడు; ఏ నరహంతకునియందును నిత్యజీవముండదని మీరెరుగుదురు. ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను గనుక దీని వలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము. మనము కూడా సహోదరుల నిమిత్తము మన ప్రాణములను పెట్ట బద్ధులమైయున్నాము. ఈ లోకపు జీవనోపాధిగలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతనియెడల ఎంతమాత్రమును కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును? చిన్నపిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతము. ఇందు వలన మనము సత్యసంబంధులమని యెరుగుదుము. దేవుడు మన హృదయముకంటె అధికుడై, సమస్తమును ఎరిగియున్నాడు గనుక మన హృదయము ఏ యే విషయములలో మనయందు దోషారోపణచేయునో ఆయా విషయములలో ఆయన యెదుట మన హృదయములను సమ్మతి పరచుకొందము."*

చదువబడిన ఆయన యొక్క వాక్యమునకు దేవుడు తన ఆశీర్వాదమును జతచేయును గాక. నేను ఈ యొక్క వర్తమానమును, ''మానవ జాతి కొరకు కనికరము'' అని పెట్టబోవుచున్నాను. సహో॥ బ్రూస్ గారు చెప్పిన వాక్యమును వింటూ ఆ రోజున నేను ఏదో ఒక అంశమును బోధించుచున్నాను మరియు ఇప్పుడు నేను ఈ మార్గము గుండా వెళ్లవలెనని భావించాను.

లేఖనముల నుండి గ్రహించినదేమనగా ప్రభువు సంపూర్ణ కరుణగలవాడని. ఆ కనికరము మూలముగానే, ఆయన జన్మించవలెననే ప్రణాళికను శాసనము చేసాడు-- దేవుడే తనకు తానుగానే యేసు అనే పేరు ద్వారా ఒక మనిషిలో జన్మించాడు మరియు భూమి మీదకి వచ్చాడు. ఆ యొక్క మనిషి ద్వారా (ఆయన మానవ శరీరములో అవతారమెత్తాడు, యేసు లోపల అచ్చట నేరుగా దాగొనియున్నాడు) దేవుడు తాను కలిగియున్న కరుణను బయటకు చూపించాడు. మనము ఇచ్చట చదువుచుండగా యేసు ఆయన యొక్క హృదయములో దేవుని యొక్క ప్రేమను కలిగియున్నాడు, మరియు ఆయన దేవుడైయున్నాడు.

మైక్ సోదరులు విశ్వాసమును గూర్చి మాట్లాడియున్నారు; మరియు ప్రేమ మరియు విశ్వాసము కలిసివెళు ుంది. ఒక వ్యక్తి తన యొక్క హృదయములో నిజముగా దేవుని యొక్క ప్రేమను కలిగియున్నప్పుడు, ఆ యొక్క ప్రేమ

కనికరము ద్వారా బయటకు వెల్లడి అవుతుంది. ఇది ఏదో ఒక విషయము-- దేవుని యొక్క ప్రజలకు సహాయము చేయుటకు చేరువవుతూవుంది మరియు వారిని వేదనతో పిలుస్తున్నది. “దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారుని... మనకు అనుగ్రహించెను.” ఎందుకని? ఆ యొక్క దేవుడు ఈ యొక్క ప్రేమ బహుమానము ద్వారా ఆయన యొక్క ప్రజలకు ఈ యొక్క కరుణను చూపించాడు. దేవుడు సంపూర్ణ ప్రేమగా ఉండుటకు గల కారణమేమి మరియు కరుణ మరియు వాటిని కలిగి, దానిని ప్రదర్శించలేడా? కావున ఆయన యొక్క కుమారుని పంపెను, యేసును భూమి మీదకి పంపి, తద్వారా తండ్రి యొక్క ప్రేమను చూపించి మరియు ఆ ప్రేమను బయటకు ఇచ్చెను (ఆ ప్రేమను అతడు వెనుక ఉంచుకోలేదు) అయితే అతడు ఆ యొక్క ప్రేమను ఆయన యొక్క శిష్యులకు మరలా అనుగ్రహించెను తద్వారా వారు దేవుని యొక్క ప్రేమను మరియు కరుణను వ్యాప్తి చేసారు.

ఇది ఒక గొప్ప కథ. పరిశుద్ధులు మరియు సహోదరులు మరియు సహోదరీలు ఇచ్చట, మీ యొక్క హృదయములో దేవుని యొక్క ప్రేమను కలిగియున్నచో (అది ఎంత కొలతైనప్పటికీ) ఎవరైతే క్రీస్తును కలిగిలేరో మరియు క్రీస్తును ఎరుగలేదో వారి కొరకు కరుణను ఉత్పత్తి చేయవలసియున్నది. అది అలా చేయవలసియున్నది. అయితే మనము ఇచ్చట లేఖనములలో చదివిన రీతిగా, యోహాను గారు ఆ యొక్క కరుణను వెనుక దాచియుంచేమని లేక మనతో అణచివేసుకోమని చెప్పటం లేదు. ఆయన దానిని ఎందుకు చెప్పుచున్నాడు? ఎందుచేతననగా జీవితములో కొన్ని విషయములనేవి ఒక వ్యక్తిని నిలుపుచేయుటకు లేదా మొద్దుగా ఉండుటకు కారణమవుతాయి. నేను ఈ వరుస గుండా వెళ్లాలనుకొనుచున్నాను. ఏది గొప్పది.

నేను చదువుచుండగా అచ్చట కూర్చొనియున్నాను మరియు మనము కలిగియున్న ఆ భయంకరమైన సునామీ గూర్చి నేను ఆలోచించుచున్నాను, ఈ యొక్క వరదలు మరియు నేను ఎలా చెప్పుచున్నాను, “ప్రభువా ఆ యొక్క ప్రజలందరి గతి?” ప్రజల యొక్క భావాలను తెలుసుకొనడానికి నేను ప్రయత్నించుచున్నాను మరియు నేను ప్రార్థించుటకు ప్రయత్నించుచున్నాను. నేను ఆలోచించియున్నాను గానీ నేను ఆ యొక్క దంత వైద్యశాలలో ఉన్నప్పుడు మరియు ఆ యొక్క పత్రికను నేను తెరిచాను మరియు వారందరి యొక్క చిత్రములను ఆ వార్తాపత్రికలో నేను చూచాను! ఆ యొక్క బాధను మీరు మీ స్వంత నేత్రములతో చూచినచో అది ఎంతో విభిన్నముగా ఉంటుంది మరియు ఆ ప్రజలు అనుభవిస్తున్నటువంటి దు:ఖము. పిమ్మట కరుణ అనేది మీ హృదయములోనున్నది, అచ్చట మీరు దేవునిని కలిగియున్నచో, ఏదో ఒకటి బయటకు రావలసియున్నది.

చాలా సార్లు నేను నా గూర్చి మరియు మీ గూర్చి మరియు మీ అందరిని గూర్చి ఆలోచిస్తున్నప్పుడు, దేవుడు ఏ స్థలములోనుండి అయితే మనలను తీసుకువచ్చియున్నాడో, అది నాకు, నేను ఆలోచించినప్పుడు ఎంతో భయంకరముగా అనిపిస్తున్నది, “నేను ఎన్నడూ ఒక వేళ సత్యమును విననిచో అప్పుడు నా సంగతి ఏమై ఉంటుంది? నేను సత్యము వద్దకు రానిచో ఏమై ఉండేవాడను, ఒక దినాన నేను కూడా చనిపోయి పిమ్మట నా యొక్క నేత్రములను నరకములో తెరచియుందును గదా?” ఏదో ఒకటి నాలోపల కదులుచూ ఉండగా నేను ఆలోచిస్తున్నాను, “ప్రభువా, ఈ పట్టణములో ప్రజలు ఈ సునామీకి బలైపోయారో మరియు అటువంటి స్థితిలోనున్నారో-- వారు దేవునిని ఎరుగలేదు. బహుశా వారు ఏదో ఒక సంస్థాగత మతమునకు చెందినవారైయుండొచ్చు, భిన్నమైన బోధనలతో నిండివుండవచ్చు, అనేక అబద్ధాలలో ఉండవచ్చు.”

సర్వ ప్రపంచ వ్యాప్తముగానున్నటువంటి నేటి సంస్థాగత శాఖా మతములు ఒక గొప్ప కరుణను కలిగియున్నామని ధరించుకొనుటకు ప్రయత్నించుచున్నారు. వారు ఆకలిగా ఉన్నవారికి ఏదో పంచిపెడుతున్నారు. వారు మందులిస్తున్నారు. వారు వస్త్రములు ఇచ్చుటకు ప్రయత్నించుచున్నారు అయితే వారు తమ్మును తాము అలా పిలుచుకొనుచున్నారు (నేను వారిని అలా పిలుచుచున్నాను) వంకర చేయబడిన కరుణను వారు కలిగియున్నారు మరియు వారు భిన్నమైన బోధనలు కూడా వాటితో కలిపివేస్తున్నారు. మందులు ఇచ్చుట మంచిదే; వస్త్రములు మంచివే; అవసరతలో ఉన్న

కొంతమందికి ఆహారమిచ్చుట, భౌతికమైన కనికరమును చూపించుట మంచిదే; అయితే దేవుని ప్రజల నుండి కరుణను గూర్చి ఏమిటి, అనగా వారు దేవుని వాక్యముపై నిలువబడి మరియు ప్రజలకు సత్యమును బోధించి విడిపించుట, అనగా అప్పుడు అవతలి వారు కూడా ఇదే దేవునిని వారి యొక్క హృదయములో అనుభవించగలరు. ఇది ఒక విచారకరమైన దృశ్యము.

నేను ఇలా ఆలోచించుచున్నాను, "నేడు ఈ యొక్క మిడిల్‌టౌన్ అనే నగరములో ఎంతమంది ప్రజలు సాతాను యొక్క వల ద్వారా బంధించబడియున్నారు, డ్రగ్స్ ద్వారా, ఆల్కాహాల్ ద్వారా, శృంగార మత్తు ద్వారా మరియు వారు బయటకు రావటానికి మరి ఏ మార్గమును లేదని ఆలోచించుచున్నారు. మీరు ఒక త్రాగుబోతును లేక మందుకు బానిసైనవానిగాను లేక ఒక వేశ్యగాను లేక ఒక దుష్టునిగాను, ఒక అధముడిగా మరియు నిన్ను నీవుగా అసహ్యించుకొనే స్థితిలో ఉన్నట్లుగా ఆలోచిస్తున్నావా అయితే మనము ఎచ్చటి నుండి వచ్చియున్నాము మరియు మనము ఒకప్పుడు ఎట్టి రకమైన ప్రజలము అని మనము జ్ఞానపకము చేసుకోవలసియున్నది? బహుశా వారు ఒక మతమును స్వీకరించి ఇలా చెప్పుదురు, "ఇదంతా అబద్ధము, వీరంతా డబ్బును అడుక్కొనే గుంపు వారు." ప్రజలు అలా భావిస్తారని మీకు తెలియునా. ఎందుకని? ఎందుచేతననగా దేవుని యొక్క నిజ బిడ్డలను దయ్యము భయపించి అలా తీసుకొనిపోవలెనని ప్రయత్నించుచున్నది అయితే సహోదరీ సహోదరులారా, దేవుడు ఏదో ఒకటి చేయటానికి సిద్ధముగానున్నాడు. ఆయన ప్రజలు వారి యొక్క హృదయాలలో దేవుని యొక్క ప్రేమను పొందుకొనవలెనని చేస్తున్నాడు అనగా వారు ఈ యొక్క సువార్తను బయటకు తీసుకొని వెళ్లి మరియు ప్రజలను విడిపించాల్సివున్నారు. నీవు నేను అటువంటి ప్రేమను కలిగియుండవలెనని దేవుడు కోరుకొనుచున్నాడు, అదియే మానవజాతి కొరకు దేవుని కరుణ, దానినే ఆయన కలిగియున్నాడు.

***రోమా 9: 14-16 "కాబట్టి యేమందుము? దేవునియందు అన్యాయము కలదా? అట్లనరాదు. అందుకు మోషేతో ఈలాగు చెప్పుచున్నాడు ఎవనిని కరుణింతునో వానిని కరుణింతును; ఎవనియెడల జాలి చూపుదునో వాని యెడల జాలి చూపుదును. కాగా పొందగోరువానివలనైనను, ప్రయాసపడువాని వలననైనను కాదు గాని, కరుణించు దేవుని వలననే అగును."***

అట్టి రకమైన ప్రేమతోనున్న కథలను సహోదరుడు బ్రాన్‌హాం కలిగియుండుట మనకందరికి తెలియును, అతడు తనకు తానుగా నరాలు పగిలిపోయేటంతగా పరుగెత్తియున్నాడు, అనగా దేవుని యొక్క ప్రజలకు సహాయపడుటకు అతడు ప్రేమతో అలా చేసేవాడు తన యొక్క ప్రారంభ దినాలలో ప్రార్థనా మరియు ఉపవాసము ద్వారా కూడా చేసేవాడు. నా యొక్క మనసు సహోదరులు బాబ్ వద్దకు వెళ్లినది, ఆ వ్యక్తి మానవజాతి కొరకు కలిగియున్న ప్రేమను నేను తలచుకొనుచున్నాను; అతడు కొన్నిసార్లు గంటల తరబడి ఏడ్చేవాడు, తన యొక్క ప్రక్కలు నొప్పి పెట్టేంత వరకు ఏడ్చేవాడు. ఒక ప్రేమ అనగా దేవుడు ఆ యొక్క వెలుగును పంపించుట, ధన్యకరమైన సువార్త వెలుగు. పిమ్మట నేను దానిని లేఖనములలో చూచి, చదివియున్నాను.

**1 యోహాను 3: 17-18** ***"ఈ లోకపు జీవనోపాధి కలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతని యెడల ఎంత మాత్రమును కనికరము చూపనివానియందు... (***దాని యొక్క అర్థమేమనగా తనలోనే దాచుకొనువాడు లేక తనలో నిర్భందించుకొనువాడు) ***దేవుని ప్రేమ ఏలాగు నిలుచును?***

***చిన్నపిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను ...***(ఇప్పుడు సంఘశాఖల వారందరు కూడా నామమాత్రపు కరుణ చూపిస్తూ పైకి భక్తి గలవారి వలే ఉండి దాని శక్తిని తృణీకరించుచున్నారు, అనగా వారి ప్రేమ, మాటల ప్రేమ మాత్రమే)... ***చిన్నపిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతుము;...*** (మనము ఎంత కలిగియున్నామో అనేది ప్రతీ ఒక్కరికి చెప్పనవసరం లేదు... అనగా ఓహో, మేము మిమ్మును ప్రేమించుచున్నాము, మేము నిన్ను ప్రేమించుచున్నాము, మేము నిన్ను ప్రేమించుచున్నాము అని చెప్పుట కాదు గానీ) ***క్రియతోను మరియు సత్యముతోను ప్రేమింతుము.***

**కాపరి లేని గొఱ్ఱెలు**

సహోదరీ సహోదరులారా, యేసు ఆ యొక్క కరుణతో వచ్చినప్పుడు, అతడు చూచి మరియు వారు కాపరి లేని గొఱ్ఱెల వలే ఉన్నారని చూచారు; నేను దానిని గూర్చి ఆలోచిస్తున్నాను. ఇచ్చట ప్రభువున్నారు, తానే భూమి మీద నుండి ప్రజలను సిద్ధము చేయుచూ బయటకు వెళ్లుటకు దేవుడే ప్రజలను సిద్ధముచేయుచున్నాడు. దేవుడు కొంతమంది కాపరులను కలిగియున్నాడు కొంతమంది నిజకాపరులను కలిగియున్నాడు. ఈ ప్రజలను విడిపించుటకు మరియు బయటకు పంపించుటకు దేవుడు ఐదు రకములైన పరిచర్యను కలిగివుండబోవుచున్నాడు. అయితే క్రీస్తులోనున్న ఆ కరుణ అది కేవలము రోగులను మాత్రమే స్వస్థపరచలేదు గానీ మృతులను లేపుట మరియు గ్రుడ్డివారి కళ్లు తెరచుట మాత్రమే చేయలేదు గానీ ఆయన పరిసయ్యులను మరియు సద్దూకయ్యులను దర్శించినప్పుడు వారికి సత్యమును కూడా చెప్పేటట్లుగా ఆ ప్రేమ చేసినది. అది వారిని గాయపరచినప్పటికీ ఆయన వారికి సత్యమును చెప్పియున్నాడు ఎందుచేతననగా వారంతా ఆ యొక్క మోసమును వెంబడించుచున్నారు.

***యోహాను 8: 42-47*** ***"యేసు వారితో ఇట్లనెను దేవుడు మీ తండ్రియైనయెడల మీరు నన్ను ప్రేమింతురు; నేను దేవుని యొద్దనుండి బయలుదేరి వచ్చియున్నాను, నా అంతట నేనే వచ్చియుండలేదు, ఆయన నన్ను పంపెను. మీరేల నా మాటలు గ్రహింపకున్నారు? మీరు నా బోధ విననేరకుండుటవలననేగదా? మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు; మీ తండ్రి దురాశలు నెరవేర్చగోరుచున్నారు. ఆది నుండి వాడు నరహంతకుడైయుండి సత్యమందు నిలిచినవాడు కాడు; వానియందు సత్యమేలేదు; వాడు అబద్ధమాడునప్పుడు తన స్వభావము అనుసరించియే మాటలాడును; వాడు అబద్ధికుడును అబద్ధమునకు జనకుడునైయున్నాడు. నేను సత్యమునే చెప్పుచున్నాను గనుక మీరు నన్ను నమ్మరు. నాయందు పాపమున్నదని మీలో ఎవడు స్థాపించును? నేను సత్యము చెప్పుచున్న యెడల మీరెందుకు నన్ను నమ్మరు? దేవుని సంబంధియైనవాడు దేవుని మాటలు వినును. మీరు దేవుని సంబంధులు కారు గనుకనే మీరు వినరని చెప్పెను."***

***యోహాను 3: 19-21 "ఆ తీర్పు ఇదే; వెలుగు లోకములోనికి వచ్చెను గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి. దుష్కార్యముచేయు ప్రతివాడు వెలుగును ద్వేషించును, తన క్రియలు దుష్క్రియలుగా కనబడకుండునట్లు వెలుగునొద్దకు రాడు. సత్యవర్తనుడైతే తన క్రియలు దేవుని మూలముగా చేయబడియున్నవని ప్రత్యక్షపరచబడునట్లు వెలుగునొద్దకు వచ్చును."***

సహోదరీ సహోదరులారా, ఇప్పుడే మన యొక్క గృహములో నేడు దేవుని యొక్క ప్రేమను గూర్చి ఆలోచిస్తున్నాను. దేవుడు ఈ యొక్క భిన్నమైన బోధనల వివరణను గూర్చిన పుస్తకముల ద్వారా దేవుని యొక్క ప్రేమను మరియు దేవుని యొక్క కరుణను ప్రజలకు చూపించుట నేను చూస్తున్నాను, ఎందుచేతననగా నేడు దేవుడు అదే విషయమును చూస్తున్నాడు. బాగా పండిపోయిన పొలములను ఆయన చూస్తున్నాడు; అయితే ఆ కాపరులంతా ఎచ్చటనున్నారు? ఈ కాల వర్తమానములో నేడు ఆ నిజ కాపరులంతా ఎచ్చటనున్నారు? వారిలో చాలా మంది భిన్నమైన బోధనలు బోధిస్తున్నారు. ఇప్పుడు వారు దేవుని యొక్క ప్రేమను మరియు క్రీస్తు యొక్క కరుణను కలిగియున్నచో అప్పుడు సహో॥ బ్రాన్‌హాం గారు చూపించిన ఆ ముఖ్య వాగ్దానము వైపుగా వీరు కూడా చూపిస్తారు. వారు ఇలా చెప్పి ఉండవలసియున్నది, "యేసుక్రీస్తు నిన్న, నేడు మరియు నిరంతరము ఒక్కటే రీతిగావున్నాడు. ఎందుచేతననగా 2వేల సంవత్సరాల క్రితం ఆ సిలువ మూలముగా నేడు కూడా నీవు స్వస్థత పొందుకొనగలవు." మరియు అది, "మరియొక పెంతెకొస్తు మరలా రావటం."

ఇప్పుడు ప్రజలను దేవుని యొక్క వాక్యము వెనుకకు త్రిప్పుటకు అదియే దేవుని యొక్క కరుణయైయున్నది మరియు అది దేవుని యొక్క వాగ్దానమైనప్పటికీ, మైక్ సోదరుడు చెప్పినట్లుగా దయ్యము వారిని అవిశ్వాసముతో అభిషేకించినది. నశించిపోతున్న వారి కొరకు మరియు చనిపోతున్న వారి కొరకు నీవెలా కరుణను కలిగియుండగలవు. ఎంతమంది ప్రజలు వారి యొక్క మనసులలో హింసను పొందుచున్నారు? నీవు బలమైన మనసును కలిగియున్నట్లైతే యాతనను నీవు ఎన్నడూ ఎరుగలేవు, ఆ దు:ఖము, "సహాయము ఎక్కడున్నది?"

నేను సేన అనే దయ్యము పట్టినవానిని గూర్చి చదువుచున్నాను. ఏ నిరీక్షణ లేదు, ఏ సహాయము లేదు; అయితే అప్పుడు యేసు వచ్చెను. సహోదరీ సహోదరులారా, సర్వ ప్రపంచ వ్యాప్తముగా ఎంతమంది నిరీక్షణలేని స్థితిలోనున్నారో? అయితే దేవుడు ఆ ఎడారి వెనుక భాగమున ఇప్పుడే కొద్దిమంది ప్రజలకు తర్ఫీదునిచ్చుచున్నాడు. మనము కేవలము కొద్దిపాటి ప్రేమను కలిగియున్నాము. ఆ ప్రేమ బయటకు చేరుచుండుట నీవు గ్రహిస్తున్నావా, లేక నీవు నీ యొక్క చిన్న స్వంత వృత్తములోనున్న వారిని గూర్చి ఆలోచిస్తున్నావా, లేక నీ స్వంత జీవితమును గూర్చి మాత్రమే ఆలోచిస్తున్నావా. ఈ లోకపు యొక్క ఆత్మను మీరు చూచారా, "నాకు మాత్రమే, నాకు, నేనే" అయితే క్రీస్తు యొక్క ఆత్మ మాత్రము "ఇతరుల కొరకు." మనము మన యొక్క స్వంత సమస్యల కొరకే కరుణను కలిగియున్నాము గానీ నేను నమ్ముచున్నదేమనగా ఈ లోకము కారణముగా, మరి ముఖ్యముగా ఈ యొక్క అమెరికాలో మనము చాలా ఎక్కువగా కలిగియున్నాము, ఇది దృశ్యములను నెమ్మదిగా చేయును; నీవు దానిని కలిగిలేనప్పుడు అది ఎలా ఉన్నా దానిని మర్చిపో. కొన్నిసార్లు మనము దేనినైతే కలిగియున్నామో దానిని చూచినప్పుడు, మనకు ఏది అవసరమో అని చూచినప్పుడు, ఇతరుల గూర్చి మర్చిపోతాము. నేను దానిని గూర్చి ఆలోచిస్తున్నాను.

**కరుణతో నిండిన ప్రేగులు**

"అది నిజముగా సంభవించునా." అని నీవు అడగవచ్చును. పరిశుద్ధ గ్రంథములోనున్న దావీదును చూడండి. దావీదు యవ్వన ప్రాయములోనున్నప్పుడు, అతడు సంపూర్ణ కనికరము కలిగియున్నాడు, అయితే తరువాత తన జీవితములో అతడు రాజైనప్పుడు అతడు దీనిని మరియు దానిని కలిగియున్నాడు, ఊరియా కొరకు అతడు ఏ విధమైన కరుణ కలిగియున్నాడు? అతని యొక్క స్వంత కోరికలు, అతని యొక్క స్వంత స్వార్థము, అతని యొక్క స్వంత వృత్తములోనేయున్నవి. మరియు మనము కూడా అదే మార్గములోనున్నామేమో. ఈ విషయము నా కొరకు కూడా నేను మాట్లాడుకొనుచున్నాను: నేను మీ కొరకు కూడా మాట్లాడుచున్నాను. వ్యక్తిగతముగా మిమ్మును గూర్చి మీకు తెలియును, అయితే మనకు అవసరత వచ్చినప్పుడు వెంటనే ప్రార్థన చేస్తాము, అయితే మన సహోదరీ, సహోదరుడు లేక వీధులో పడియున్న ఎవరో ఒక వ్యక్తి దిక్కుమాలిన స్థితిలో ఉన్న వ్యక్తిని గూర్చి ఏమిటి? అది నీ హృదయమును కలవరపరుచుట లేదా? ఆ యొక్క వ్యక్తి సహాయమును పొందవలెనని నీవు చూచుట లేదా?

ఆ యొక్క కరుణారసమగు ప్రేగులను గూర్చి లేఖనము ఏమి చెప్పుచున్నది? "చూడండి, నీవు వాటిని అణుచుకోరాదు." నీవు నిన్ను గూర్చి మాత్రమే ఎక్కువగా ఆలోచించుకున్నచో, నీవింకా ఎక్కువ స్వార్థపరునిగా ఉన్నచో, "మంచిది, ఇది నాది మరియు అది నీది" ఎందుకని అచ్చట ఆ యొక్క ఆది సంఘములో, వారంతా అందరికి సమానముగా అన్నీ ఉండేవి. అనగా సమస్తమును ఇతరులకి ఇచ్చివేయవలెనని నా భావము కాదు గానీ నేను చెప్పుచున్నదేమనగా, ఈ ప్రపంచము గూర్చి మీకు తెలియును; ఈ ప్రపంచము ఆ రీతిగానే ఉంటుంది. కొన్ని సార్లు మనము ఈ లోకములో జీవిస్తున్నప్పుడు, వారి యొక్క విషయములు మరియు రూపములు మనము తీసుకొనుట ప్రారంభిస్తాము, అయితే మనము అలా చేయరాదు గానీ నేను నమ్ముచున్నదేమనగా, మనలో దేవుని యొక్క ప్రేమను మరి ఎక్కువగా కలిగియున్నచో మరియు ఇతరులకు గల అవసరాలను ఎక్కువగా చూడగలిగినచో, పిమ్మట మన యొక్క కరుణ అనేది బయటకు వెళ్లుచున్నది మరియు అప్పుడు మనము ఇలా చెప్పెదము, "ప్రభువా వారిని గూర్చి ఏమిటి..." బహుశా భౌతికముగా నీవేమియూ చేయజాలకపోవచ్చు గానీ నీవు ఇలా చెప్పగలవు, "ప్రభువా నా పరిస్థితి కూడా అదే అయితే ఏమిటి..." అప్పుడు నీవు దయలోనికి ప్రవేశిస్తున్నావు. "అదే నా యొక్క కుటుంబమైతే ఏమిటి? అదియే నా యొక్క ఆరోగ్య పరిస్థితి అయితే ఏమిటి? అదియే నా యొక్క ఆర్థిక స్థితి అయితే ఏమిటి." మరియు దేవునిని అడుగుట ప్రారంభిస్తావు. చాలా సార్లు ఈ విషయములు మనము చేస్తాము. కొన్ని సార్లు మనకు కలిగిన దానిని ఇతరులకు ఇవ్వవలసియున్నాము. ప్రభువు ఏమి చేసాడు? సహో॥ బ్రాన్‌హాం గారు ఏమి చేసారు? సహో॥ బాబ్ గారు ఏమి చేసారు?

నేను వాస్తవముగా గద్దించుట లేదు గానీ నేను ఇంకా అలాగేవున్నాను. నాకు నేను గానే ఖండించుకొనుచున్నాను.

సహోదరీ సహోదరులారా ఇచ్చట మనము అవసరత కలిగియున్నాము. మనము మరి ఎక్కువ ప్రేమను చూపించవలెనని నేను నమ్ముచున్నాను. దాని కొరకే మనము ప్రార్థన చేయవలసియున్నాము. నీవు మరియు నేను దేవునిని అడగగలము, "దేవా మాకు మరి ఎక్కువ ప్రేమను దయచేయండి. నశించిపోతున్న వారి కొరకు మరియు చనిపోతున్న వారి కొరకు మాకు మరి ఎక్కువ జాలిని అనుగ్రహించండి. మా పాదముల నుండి బయటకు మేము చూచే లాగున సహాయము చేయండి. ఇతరుల యొక్క అవసరాలలోనికి మేము తొంగిచూచేటట్లుగా సహాయము చేయండి." చాలామంది అవసరతలోనున్న ప్రజలువున్నారు.

ఈ యొక్క పుస్తకాలను గూర్చి సహోదరుడు బ్రూస్ గారి యొక్క హృదయములో ప్రభువు పెట్టి ఇవి బయటకు వెళ్లటానికి పని జరుగుచున్నందుకు నేను చాలా వందనములు చెల్లించుచున్నాను. ఈ పని ద్వారా దేవుడు తన ప్రజల కొరకు కరుణను చూపించుచున్నాడు-- కాపరి లేని గొఱ్ఱెల వలే. దేవుడు ఈ యొక్క భూమి మీద ఇచ్చట ఒక పరిచర్యను కలిగియున్నాడు మరియు అదియే బయటకు చేరుటకు క్రీస్తు యొక్క కరుణ మరియు ప్రజలను స్వేచ్ఛా జీవులుగా చేయుటకు ఎందుచేతననగా ఆయన అనేకమంది సభ్యుల గల శరీరమును తయారుచేయుచున్నాడు. మనము ఏ రీతిగానైతే దేవుని ప్రజలమైయున్నామో, వారు కూడా దేవుని యొక్క ప్రజలైయున్నారు. ఆయన బయట వారందరిని చేరుకోవాలని కోరుకొనుచున్నాడు గానీ దాని కొరకు ఆయన ఒక ప్రణాళికను మరియు కార్యక్రమాన్ని కలిగియున్నాడు.

ఈ యొక్క గొప్ప విషయమును చేయుటకు దేవుడు నీ పైన మరియు నా పైన సిద్ధముగా ఉండుటకు ఎదురు చూచుచున్నాడు. **నిశ్చయముగా పంట బాగా పండియున్నది అయితే పనివారు మాత్రము కొద్దిగానున్నారు.** సహోదరీ సహోదరులారా దేవుడు మన పైన కనికరము కలిగియున్నాడు. ఈ యొక్క చిన్న సందేశము దేవునిని మీరు సహాయము అడుగుటకు అనగా ఇతరుల యొక్క అవసరాల కొరకు మీరు బయటకు వెళ్లుటకు ఈ యొక్క చిన్న సందేశము మిమ్ములను ఉజ్జీవ పరుచును గాక. మన యొక్క ప్రభువు కూడా కరుణతో కదిలినట్లుగా, కావున మన యొక్క హృదయములు కూడా అదే జాలితో కదలవలసియున్నవి, నేటి ప్రపంచము యొక్క ప్రజల స్థితిని మనము చూచినప్పుడు మనము అలా కదలవలసియున్నాము. వారు కాపరి లేని గొఱ్ఱెల వలే అటు ఇటు చెదిరిపోయున్నారు.

ప్రభువు యొక్క కరుణ అనేది పెంతెకొస్తు దినమున పంపించబడినది మరియు అచ్చట 3వేల మంది ఆత్మలు ఒక్క దినములోనే పంట పండినది; అటు పిమ్మట మరియొక 5వేల మంది ఆత్మల పంట పండినది మరియు వారు మరియొక దినమున సంఘములోనికి చేర్చబడిరి. రక్షింపబడిన వారిని ఆయన అనుదినము వారితో చేర్చుచుండెను. దేవుని యొక్క కరుణ అనేది ప్రభువు యొక్క శిష్యులకి వెళ్లినది మరియు వారు పొందుకొనిన దైవ సంబంధమైన జాలి అనేది తండ్రి యొక్క చిత్తమును చేయుటయే. కోతకోయుటకు పని వారిని పంపుటకు కోత యజమానుని వేడుకొనవలెనని, ప్రార్థించవలెనని ప్రభువు మనకు చెప్పియున్నాడు ఎందుకనగా పైరులు బాగా పండియున్నవి. అయితే యేసు యొక్క దినమున అది ప్రపంచము యొక్క ముగింపు కానే కాదు, నేడు మనము జీవిస్తున్నటువంటి ఈ యొక్క ప్రపంచము అంత్యకాలమునకు వచ్చియున్నది మరియు ఇచ్చటే ప్రభువు మనకు కోతకాలమును గూర్చి వాగ్దానము చేసియున్నాడు.

***మత్తయి 13:38-39 "పొలము లోకము; మంచి విత్తనములు రాజ్య సంబంధులు; గురుగులు దుష్టుని సంబంధులు; వాటిని విత్తిన శత్రువు అపవాది; కోత యుగ సమాప్తి; కోతకోయువారు దేవదూతలు."***

***మత్తయి 9: 35-38 "యేసు వారి సమాజమందిరములలో బోధించుచు రాజ్యసువార్త ప్రకటించుచు, ప్రతివిధమైన రోగమును ప్రతి విధమైన వ్యాధిని స్వస్థపరచుచు, సమస్త పట్టణములయందును గ్రామముయందును సంచారము చేసెను. ఆయన సమూహములను చూచి, వారు కాపరిలేని గొఱ్ఱెలవలె విసికి చెదరియున్నందున వారిమీద కనికరపడి కోత విస్తారమే గాని పనివారు కొద్దిగా ఉన్నారు గనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడని తన శిష్యులతో చెప్పెను."***

మన యొక్క ప్రార్థన అనేది, "ప్రభువా మేము ప్రభువు యొక్క చిత్తమును చేయు లాగున కోతకు పనివారిని పొలములోనికి పంపండి" దేవుని యొక్క జాలిని కలిగియుండుట అనేది తండ్రి యొక్క చిత్తమైయున్నది.

**దేవుని యొక్క చిత్తము అనేది జాలి కలిగియుండుట**

ప్రవక్త మాట: E-36, "పిమ్మట ఆయన ఆ దేవాలయములో ఉన్నప్పుడు ఆనందించుచున్నాడు, ఆ యూదులు అతనిని ప్రశ్నించాడు. ఇప్పుడు, అది యోహాను సువార్త 5వ అధ్యాయము 19వ వచనములోనున్నది. చాలా జాగ్రత్తగా వినండి. ఇప్పుడు ఆ యూదులు ఆయనను ప్రశ్నించారు. మంచిది, ఎందుకని ఆయన ఆ యొక్క ప్రజలందరిని స్వస్థపరచలేదు? అతడు గొప్ప స్వస్థపరచువాడైనచో? ఎందుకని ఆయన ఆ యొక్క కుంటివారినందరిని మరియు ఆ యొక్క ప్రజలందరిని బాగుచేయలేకపోయాడు... ఆయన వారిని దాటి వెళ్లిపోయాడు. ఆయన సంపూర్ణముగా ప్రేమను కలిగియున్నచో, వారి పైన ఆయన ఎందుకు జాలి చూపించలేదు?"

"కరుణ అనగా ఏమిటో ప్రజలకు తెలియదు. జాలి మరియు ప్రేమ అనేది దేవుని యొక్క చిత్తమైయున్నది. మరియు నీవు దానిని దేవుడు నీకు ఇచ్చినట్లుగా వ్యాయాయము చేయవచ్చు, మానవుడు కాదు, ఉద్రేకపరమైన కోరిక, ఉద్రేక ప్రేమ కాదు, అయితే దైవిక ప్రేమ, అది కేవలము దేవుని ద్వారా మాత్రమే ఇవ్వబడుతుంది." (యేసు కొరకు ఎదురుచూచుట 54-0228సా॥)

**ప్రవక్త మాట:** ఇ-33, "మరియు యేసు ఆ యొక్క గ్రుడ్డివారు చుట్టూ నడిచాడు, చెవిటి వారు చుట్టూ, అంగవిహీనులు చుట్టూ, ఊచగలవారు, కుంటివారి చుట్టూ; ఏమియూ చెప్పలేదు, అతడు ఒక చిన్న మంచము మీద పండుకొనియున్న వ్యక్తి వద్దకు వచ్చేంత వరకు ఏమియూ చెప్పలేదు.

"మంచము అనగా ఏమిటని కాలిఫోర్నియా వాసులైన మీలో ఎంతమందికి తెలియును? మంచిది, మీరు కెంటికీలో గల ఏ భాగము నుండి వచ్చారు? నేను ఒక వ్యక్తిని లేపియుండుట. అచ్చట పడియున్న అనగా ఆ యొక్క నేల మీద పండుకొనియున్న వానిని.

"మంచము మీద పడియుండుట... అతడు బహుశా ప్రోస్టేట్ గ్రంథి సమస్యతో ఉండియున్నాడు. అతడు బహుశా టి.బి. (క్షయ) వ్యాధితో ఉండొచ్చు; అది ఏమైనప్పటికీ, అతడు దానిని 38 సంవత్సరములుగా కలిగియున్నాడు. అది బాగా మందగించిపోయినది. అది అతనిని చంపటము లేదు. అతడు నడువగలడు. మరియు యేసు ఎరిగియున్నాడు... గమనించండి, అతడు ఆ యొక్క స్థితిలోనే చాలా కాలము ఉండియుండుటను గూర్చి యేసు ఎరిగియున్నాడు... ఆయన చెప్పెను, "నీవు స్వస్థపడగోరుచున్నావా." ఆ గ్రుడ్డివాడిని ఎందుకు ముందుగా స్వస్థపరచలేదు? ఆ కుంటివాడిని ఎందుకు ముందుగా స్వస్థపరచలేదు? కానీ చూడండి ఆయన నేరుగా ఇచ్చటకే నడిపించబడ్డాడు.

"ఇప్పుడు అతని యొక్క సమాధానమును గమనించండి. మరియు అతడు చెప్పెను, "నన్ను నీళ్లలో దించుటకు నాకు ఎవరునూ లేరు. నేను లోనికి దిగుచూ వుండగా, ఎవరో ఒకరు నా కన్నా ముందుగా వచ్చి నన్ను ప్రక్కకు త్రోసివేసి ఆ నీటిలోనికి దిగిపోవుచున్నారు (చూచారా?)" అతడు నడువగలడు. అతడు ముందుకు వెళ్లగలడు గానీ అచ్చట కొంతమంది ఉన్నారు వారు నడువలేరు. చూచారా. మరియు ఆయన జాలి కలిగియున్నాడని మనము చెప్పెదమా? మనుషుల దయ అనేది జాలి కాదు. **దేవుని యొక్క చిత్తమును ఎరుగటయే నిజమైన జాలి.** అది నిజము.

"కావున ఆయన అడిగెను, "నీవు స్వస్థపడగోరుచున్నావా?"

"అతడు చెప్పెను, "నన్ను నీటిలోపలికి దించుటకు నాకెవరును లేరు; నేను ముందుకు వచ్చుచున్నప్పుడు, నాకన్నా ముందుగా ఎవరో ఒకరు దిగిపోవుచున్నారు."

"ఆయన చెప్పెను, "నీ పరుపెత్తుకొని నీ యొక్క గృహములోనికి పో."

"అతడు ఇంకా ఏ విధమైన ప్రశ్న వేయలేదు. ఎందుచేతననగా అతడు ఏ విధమైన ప్రశ్న వేయడని యేసు ఎరిగియున్నాడు. దానిని పట్టుకొని మరియు తన యొక్క వెనకాల వేసుకొని ముందుకు పారిపోయాడు. దానిని గూర్చి యేసు ప్రశ్నించాడు. ఆయన అదే విషయమును నేడు కూడా చేయనివ్వండి, మరియు దానిని గూర్చి అతడు ప్రశ్నింపబడతాడు." (భయపడకుము 61-0224)

**ప్రవక్త మాట:** ఇ-67 "మరియు ఆ యొక్క పరిశయ్యులు సన్‌హెడ్రిన్ సభవారు (ఆనాటి సంఘము) అతనిని ప్రశ్నించారు. "మిగతా రోగులు సంగతి ఏమిటి?"

"ఆయన చెప్పెను, "నిశ్చయముగా నేను మీకు చెప్పుచున్నాను: "నేను చేయగలను గానీ... కుమారుడు తనకు తానుగా ఏమీయూ చేయడు గానీ తండ్రి ఏమి చేయుట చూపించునో కుమారుడు దానినే చేయును." అదియే కరుణ. కరుణ అనేది దేవుని యొక్క చిత్తమును వెంబడించును, మానవ దయ కాదు గానీ కరుణ. ఓహో, ఇవి కలసికట్లుగా రెండు వేరు వేరు పదాలు: దయ మరియు జాలి. చూచారా? యేసు అలా వారిని స్వస్థపరిచినప్పుడు అతడెంతో తప్పు చేసాడు కదా అని వారన్నారు. చూచారా?" (భయపడకుడి ఇది నేనే, 61-0414)

**ప్రవక్త మాట:** "ఇప్పుడు యోహాను సువార్త 5:18లో, యేసు చెప్పెను, "అది యోహాను 5:19 అని నేను భావిస్తున్నాను, యేసు చెప్పెను, ఆయన బేతెస్థ మంటపము గుండా వెళ్లినప్పుడు, మరియు ఆయన చూచాడు, ఒక మనిషి 38 సంవత్సరాలుగా ఒక వ్యాధిని కలిగియుండుట ఆయన ఎరిగాడు. చూడండి, అచ్చట 2వేల మంది ప్రజలు నిల్చొనియున్నారు వాటర్ హెడ్ శిశువులు, కుంటివారు, గ్రుడ్డివారు, అవిటివారు, ఊచచేయిగలవారు, వంకరలు కలిగిన వారు ఉన్నారు. యేసు మంటపము గుండా నడిచివెళ్లాడు, చుట్టూ చూచాడు, సంపూర్ణ ప్రేమతోనున్నాడు, పూర్తి జాలితోనున్నాడు. చూడండి, ప్రేమ అనగా ఏమిటో మనకు తెలియదు. మనము మానవ సంబంధముగా తీసుకుంటాము. సంపూర్ణ జాలి కలిగియుండుట, నిశ్చయముగా మీరు మానవ జాలిని గూర్చి మాట్లాడుచున్నారు. నిజమైన కరుణ ఏమనగా దేవుని యొక్క చిత్తమును చేయుటయే. చూచారా? అది అచ్చటనున్నది." (వీడని పట్టుదల, 10వ సంపుటి. 62-0218)

నేడు దేవుని యొక్క చిత్తమేమనగా పెంతెకొస్తు దినము వలే ఆయన యొక్క ఆత్మను కుమ్మరించుట. మరియు ఆయన యొక్క పనివారిని కోతకోయుటకు అనగా దేవుని యొక్క తీర్పులు దేశముల మీద పడటానికి మరియు మిగతా ప్రపంచము మీదకి రావటానికి చివరిసారిగా. దానిని మరి ఎక్కువగా ఎలా వ్యక్తీకరించాలో నాకు తెలీదు గానీ మనము లెక్కించాము, మనము ఈ యొక్క జీవిత విషయాల ద్వారా విసుగుచెందాము (తినుటకు ప్రతీది; ధరించుటకు ప్రతీది; ఈ యొక్క కార్లు అన్నీ, ఇదంతా, అదంతా; అచ్చటికి, ఇచ్చటికి పరుగెత్తుట మరియు పరుగెత్తడమే ఈ జీవితము) మరియు రాత్రనక పగలనక అచ్చట ఏడుస్తున్నటువంటి వారిని గూర్చి మనము మర్చిపోయాము.

మిగతా దేశాలలోనున్న ఎంతమంది తినుటకు ఆహారమును కూడా కలిగిలేరో తెలుసా? వారు క్రీస్తు యొక్క సువార్తను కోరుకొనుచున్నారు, వారు విమోచనను చూచుటకు కోరుకొనుచున్నారు; మరియు మనము ఒక చిన్న తిమ్మిరి పట్టినవారిమిగా ఉన్నాము. దేవుడు మనకు సహాయము చేయును. మనకు మనముగా దానిని తయారు చేసుకొనలేము, అయితే మనము దేవునిని అడగవలసియున్నాము మరియు ఆయన ఎంతో ఇష్టపడుచున్నాడు.

దేవుని యొక్క ప్రేమ ఎత్తులకు మరియు పల్లాలకు చేరుచున్నది మరియు దానికి హద్దే లేదు, అనే పాటను గూర్చి వారు ఏమి చెప్పుదురు. భూమి మీద క్రీస్తు యొక్క ప్రేమను గూర్చి దేవుడు మరియొక ప్రదర్శనను ఇవ్వబోవుచున్నాడు మరియు దానిని గూర్చి ఆలోచించుటకు, దానిలో నీవును మరియు నేనును పరుగెత్తుటకు భాగమైయున్నాము. అది ఒక గొప్ప విషయము కాదా! దేవుడు మనకు ఎంతో మంచిగానున్నాడు.

నా కొరకు కూడా దీనిని మాట్లాడుచున్నాను; చాలా సమయాలలో నేను సిగ్గుపడుచున్నాను. ఇతరులలో క్రీస్తును చూచుటకు మనము ఎంతో ఆకలిగొనియుండవలెనని నేను భావిస్తున్నాను. వారు నిశ్చయముగా ఈ యొక్క మతసబంధమైన ప్రపంచము నుండి దానిని పొందుకొనుటలేదు. మరియు ఈ యొక్క వర్తమాన అనుచరులు కూడా భిన్నమైన బోధనలలోనికి జారిపోయారు అయితే మనము సత్యమును కలిగియున్నందుకు దేవునికి వందనములు మరియు మరియొక బలమైన గాలివంటి ధ్వని రాబోవుచున్నదని మనకు తెలియును. దేవుడు సమస్త గృహమును నింపబోవుచున్నాడు.

సహో॥ బ్రాన్‌హాం గారు కూడా అతడు కలిగియున్న ఆ గొప్ప నింపుదలతో ఒక సారి చిక్కులలో పడి ఒక చిన్నగా తన కొరకు తానే ఆలోచించుకున్నాడు.

"బ్రాన్‌హాం సోదరుడు కూడానా." అని మీరు చెప్పవచ్చు అవును, అతడు దానిని గూర్చి ఆలోచించియున్నాడు, "మంచిది, ప్రజలు నేను చెప్పే దానిని విననట్లైతే..." మంచిది అప్పుడతడు అరణ్యములోనికి వెళ్లిపోవుటే అని భావించాడు మరియు కొంతకాలము జంతువులను వేటాడుకొనుచు చేపలను పట్టుకొన్నాడు. "అతడు ప్రజల కొరకు పని చేసే భావనను కోల్పోయాను" అని చెప్పాడు. అయితే ప్రభువు అతనిని మరలా పట్టుకొని అతనిని సరి చేసాడు.

**ప్రవక్త యొక్క ఒప్పుకోలు**

**ప్రవక్త మాట:** 53 "ఇప్పుడు మనకు నేను దేనిని చెప్పుచున్నానో దానిని చాలా దగ్గరగా వినండి. మనము నిలవబడగలమా... (ఇప్పుడు, దీనిని నాకు నేనుగానే బోధించుకొనుచున్నాను) మనము నిలువబడి మరియు గుడ్డిగానున్న ఒక మనిషిని చూడగలమా, భౌతికముగా గ్రుడ్డిగానున్న వ్యక్తి, మరియు అతడు ఒక శిఖరమును ఎక్కుచున్నాడని ఎరిగి... మనము మన యొక్క మానసిక స్థితిలో చేయగలమా, అనగా మనము ఈ యొక్క ప్రాత:కాల వేళలో, మనము నిలువబడి ఒక అంధుడు శిఖరమునెక్కుట చూడగలమా, మరియు అతనిని హెచ్చరించుటకు ప్రయత్నించుట కాదు? అది అలా ఉండును... అచ్చట ఎంతో ఎక్కువగా క్రూరముగానున్నది. మనము మన యొక్క హృదయములో చాలా వ్యత్యాసముగానున్నాము. ఒక వ్యక్తి ఎంతో వ్యత్యాసముగా ఉంటూ, నవ్వుతూ మీరు ఊహించగలరా మరియు ఒక గ్రుడ్డివానిని చూడండి (అతడు చూడలేడు మరియు తనకు తానుగా సహాయము చేసుకొనలేడు) ఉద్దేశ పూర్వకముగానే ఆ కొండను ఎక్కుచున్నాడు? అది ఒక చాలా చెడ్డ విషయము... దానిని గూర్చి అది ఏమియూ చేయదు...

"మంచిది, నా యొక్క సహోదరులకు సర్వ ప్రపంచముగానున్న మీ అందరితో నేను ఈ యొక్క ఒప్పుకోలు చేయుచున్నాను. నేను దీనిని చాలా దీనముగా చెప్పుచున్నాను, చేయుటకు దానిని నేను నిశ్చయించుకొన్నాను. నేను సంవత్సరముల తరబడి బోధించుచున్నాను, మరియు నేను--నేను ఒక వృద్ధునిగా మారియున్నాను మరియు నేను బహు దినాలు బోధించిన వృద్ధ బోధకునిగా ఉన్నాను. నేను అనేకమైన గట్టి పోరాటములను ఎదుర్కొన్నాను మరియు... యుద్ధముల నుండి లోపల అవన్నియూ కత్తిరించబడినవని నేను భయపడియున్నాను. ఎందుచేతననగా నా యొక్క భాగము అనగా ప్రభువు నాకిచ్చినది పిల్లలను వెళ్లి ముద్దుపెట్టుకొనుటకు కాదు, మరియు--మరియు యవ్వనస్థులకు పెళ్లి చేయుట మరియు వృద్ధులను పాతిపెట్టుటకు కాదు. అయితే రెండంచుల గల ఖడ్గమును పట్టుకొని అన్యజనుల యొక్క తంత్రములను మరియు దయ్యము యొక్క కుతంత్రములను మరియు--మరియు అంధకార శక్తుల యొక్క తంత్రములకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటయే మరియు వాటిని దేవుని వాక్యముతో, శత్రువు ఓడించబడే వరకు దేవుని వాక్యముతో పోరాడుటయే. నేను చాలాసార్లు బలముగా కత్తిరించబడియున్నాను." (ఖాళీ స్థలములో నిలబడుట సంపుటి 6, 63-0623ఉ॥)

సహో॥ బ్రాన్‌హాం గారు పోరాడిన అనేక పోరాటాల మూలముగా అతడు భావించినదేమనగా అతడు పొందుకోదలచిన విధముగా వర్తమానాన్ని పొందుకోలేదని అతని భావన. పిమ్మట అతడు ప్రజల కొరకు మంచి భావనను కోల్పోవుట ప్రారంభించాడు. అప్పుడు అతడు బ్రిటిష్ కొలంబియాకు వెళ్లి అచ్చట వేటాడు వారికి, చేపలు పట్టువారికి మరియు వల వేయు వారికి ఒక మార్గదర్శిగా ఉండవలెనని నిర్ణయము తీసుకున్నాడు, అయితే ప్రభువు అతనిని మరలా వెనుకకు త్రిప్పి దేవుని యొక్క చిత్తమును చేసేటట్లుగా ప్రభువు చేసాడు మరియు అతని స్వంత చిత్తముగాక దేవుని చిత్తమునకు దేవుడు మార్చాడు.

**ప్రవక్త మాట:** "ఇప్పుడు క్రైస్తవుడైన ఒక వ్యక్తిని కలుసుకొనియున్నాను, మరియు అతడు గొప్ప దేశమైన ఆలస్కా క్రిందనున్నాడు. మరియు నేను నా యొక్క మనసును తయారుచేసుకొనియున్నాను అదేమనగా నేను ఈ స్థలమును వదిలివేసి పశ్చిమమునకు వెళ్లిపోవలెనని, అనగా నేను నా యొక్క భార్యను కూడా తీసుకొనిపోయి అచ్చటకు

దేనికో వెళ్లిపోవాలనుకున్నాము, ఆమెను కూడా అచ్చటకు తీసుకొని వెళ్లి మరియు నేను అచ్చట ఒక గైడ్‌గా పనిచేయదలచుకొన్నాను. మరియు పిమ్మట ప్రభువు నా ద్వారా ఏమైనా చేయదలచుకొన్నచో... నా యొక్క జుత్తు పెరుగుటకు-- మరియు నేను నా యొక్క గడ్డములు మీసములు పెరుగుట ప్రారంభించినవి. మరియు--మరియు నేను అచ్చటకు వెళ్లి ఒక గైడ్‌గా పని చేసాను. అచ్చట కేవలము ఇద్దరు లేక ముగ్గురు ఇండియన్స్ ఆ వెనుక ఉన్నారు, మరియు నేను--నేను అచ్చట కేవలము ఒక గైడ్‌గా ఉన్నాను పిమ్మట నేను సహాయము చేసే అంకురముగానున్నాను. మరియు ప్రభువు ఏదైననూ నా నుండి చేయదలచినచో, అప్పుడు నేను, "అది సరియే ప్రభువా" అని చెప్తాను. ఆయన నాకు ఒక దర్శనమును ఇచ్చియున్నాడు, నేను దానిలోనికి జారుకొనియున్నాను.

"నేను ప్రజలకు చెప్పాను... నేను నా గూర్చి ఎన్నడూ తలంచుకోలేదు... ఏ ఒక్కరికైనా ఇది తెలుసు... అయితే ప్రజలు ఇలా చెప్పారు, "బ్రాన్‌హాం సోదరుడా, ప్రభువు నిన్ను ఆయన యొక్క ప్రవక్తగా పిలిచాడు." మంచిది, నేను--నేను అలా ఎన్నడూ చెప్పుకోలేదు అయితే నేను దానిని చేయుటకు సమయము వచ్చునప్పుడు సిద్ధపడుటకు ప్రారంభించితిని: ఆలోచించుటకు, "మంచిది బహుశా నేను అలా అయియున్నానేమో! ఒక వేళ నేను అలా అయినచో, నేను అరణ్యములోనే ఆ వెనుకకు వెళ్లెదను. మరియు నేను ఆ వెనుక అరణ్యములో జీవించినచో, అప్పుడు నేను--నేను ఆయన యొక్క ప్రవక్తగా ఉందును." చూచారా? మరియు పిమ్మట ఆయన నన్ను ఎచ్చటికో పంపించుట కోరుకొనినచో... మరియు ఆయన నన్ను ఉపయోగించుకొననిచో, పిమ్మట నేను నిశ్చయముగా ఒక మంచి చేపలను వేటాడుకొందును, మరియు--మరియు మిగతా ఏవో విషయములను చేయుదును." బహుశా అట్టిది ఒక స్వార్థపూరితమైన వైఖరి అయివుంటుంది. (చూచారా?)నేను దానిని చేయవలెనని కోరుకొనుచున్నాను. ఇప్పుడు, ఇది చేయుటకు నిశ్చయముగా ఆ యొక్క విషయము కాదు. మరియు ఇప్పుడు, దానిని చేయుటకు నేను నా మనసులో నిశ్చయించుకొనియున్నాను." (ఖాళీ స్థలములో నిలబడుట 63-0623ఉ॥).

**ప్రవక్త మాట:** 158 "అయితే మీరు చూడండి, గొప్ప పరిశుద్ధ పౌలు గారు కూడా ఒకసారి ఒడుదొడుకులను కలిగియున్నాడు. మరియు చాలాసార్లు ఈ యొక్క విషయములను నిరూపించే క్రమములో దేవుడు తన సేవలకులను కొన్ని తప్పులు చేసేటట్లుగా అనుమతిస్తాడు. ఇప్పుడు, మనుషులు తప్పులు చేస్తూ ఉంటారని మనకు తెలుసు, అయితే దేవుడు ఏ తప్పుయూ చేయడు. అయితే ఇప్పుడు నేను బోధనా పొలములోనికి వెళ్లినచో మరియు నేను చేయు మార్గమునకు వెళ్లినచో, ఇప్పుడు నేను ముందు ముందు సభలను పెట్టాలి మరియు-- విషయములను క్రమములో పెట్టాలి. మరియు బహుశా మనము ఎదురుచూచుచున్నటువంటి ఆ యొక్క గొప్ప సమయము ఇప్పుడు వచ్చుచున్నది. జరుగుటకు మరియు నిశ్చయముగా దీనికిదే ఒక గొప్ప విషయమైనచో మరియు జరుగుటకు తయారైనచో, దైవిక ప్రేమలో ఒక గొప్ప విజయముగానుండును (మరియు అది క్రియకు ముందు క్రియా విశేషణముగానున్నది) పిమ్మట అది దైవిక ప్రేమగా ఉంటుంది, అదియే దేవుడు. చూచారా? మరియు ఆ యొక్క మొదటి వరుసలో దానిని కొట్టుటకు దేవుని యొక్క ప్రేమ చేస్తుంది మరియు ప్రజల కొరకు ఖాళీ స్థలములో నిలబడుతుంది.

"...అయితే దేవుని యొక్క పిలుపు తప్పక రావలసియున్నది, వాగ్దాన దేశము వైపుగా ఎవరైతే నడువవలెనని కోరుకొనుచున్నారో, అతనిని నడువనీయండి." మనము వాగ్దాన దేశము వైపుగా మన యొక్క రహదారిపైనున్నాము. ఆమేన్...?... వారిని రానివ్వండి, నడువనీయండి. మనము అంత్యకాలములో క్రీస్తును కలుసుకొనుటకు మనము మన యొక్క రహదారి మీదనున్నాము. మరియు మీరు దీనిని చూచేలాగున నేను దీనిని మీకు చూపించెవలెనని కోరుకొనుచున్నాను, మరియు **ఒక మనిషి తప్పులు చేసి కూడా అతడింకనూ యదార్థపరుడిగా ఉండగలడని మీకు చూపించెదను.**

"మోషే ప్రజల కొరకు భారాన్ని కోల్పోయాడు, ఎందుచేతననగా వారు ఆయన మాట వినుటలేదని. మరియు రోయ్ సోదరుడా, నీవు నీ యొక్క కలను చూచావా? మరియు ఇప్పుడు, నేను అట్టి రకమైన పరిచర్యతో ముందుకు

వెళ్లలేను, దానిని గూర్చి నా యొక్క హృదయములో ఒక విభిన్నముగా భావన పొందేంత వరకు వెళ్లలేను, దేవుడు నాతో చెప్పినప్పటికీ అనవసరం. అయితే దానిని అదియే మార్చినది, రోయ్ సోదరుడా, అది వచ్చుచున్నది. ఏదో ఒకటి నన్ను మార్చియున్నది, ఎందుచేతననగా, నేను నా యొక్క హృదయములో ఇప్పుడు నేను కలిగియున్న ఆ మార్గముగుండా భావనతో వెళ్లినచో... వారు వర్తమానమును తప్పక వినవలసియున్నారని నేను ఇంకా భావిస్తాను, వారు దానిని చేయవలసియున్నారని... **మరియు నేను కలిగియుండవలసిన రీతిగా ప్రజల కొరకు భావనను కలిగిలేను.** మరియు నేను అట్టి భావనను పొందుకొనేంత వరకు నేను వెళ్లవలసిన అవసరము లేదు ఎందుచేతననగా అలా వెళ్లినచో, అప్పుడు నేను ఒక వేషధారినగుదును." (ఖాళీ స్థలములో నిలబడుట 63-0623ఉ॥)

సహోదరుడు బ్రాన్‌హాం గారే ప్రజల కొరకు భారము కలిగియుండుట అనే భావనను కోల్పోయినప్పుడు, మరి నీ గూర్చి నా గూర్చి ఏమిటి? అయితే ఇంకనూ అభివృద్ధి చెందుటకు స్థలమున్నదని నేను ఊహించుచున్నాను, నీవు అలా చెప్పవా?

ప్రభువు మిమ్మును దీవించును గాక.

## విశ్వాసము మీద ఒక సందేశము

**(జాన్ మైఖేల్ మఖీ గారి నుండి...)**

నిశ్చయముగా మనము పరిశుద్ధ స్థలములో నిలువబడియున్నాము, ఎందుచేతననగా మనము మన మధ్య పరిశుద్ధాత్మను కలిగియున్నాము. ఇది మిగతా ఏ ఒక్క స్థలములాగానే మనము క్రీస్తు యేసుతో పరలోక స్థలములో కూర్చుండియున్నాము.

నేను హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 11వ అధ్యాయము నుండి ఒక లేఖనము చదువవలెనని ఆశిస్తున్నాను, అది విశ్వాసపు అధ్యాయము. నేను విశ్వాసము మీద కొద్దిసేపు మాట్లాడవలెనని భావిస్తున్నాను-- దానిని గూర్చి సంక్షిప్తముగా, ఒక చిన్న బుద్ధి చేప్పే బోధనను చెప్పాలనుకొంటున్నాను. గతించిన ఆ సభలను ఉద్దేశించి మరియు చేసిన ప్రార్థనలను బట్టి... విశ్వసమనేది ఒక గొప్ప ప్రసంగ అంశము.

***హెబ్రీ 11: 1-3 "విశ్వాసమనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవియున్నవనుటకు రుజువునైయున్నది. దానిని బట్టియే పెద్దలు సాక్ష్యము పొందిరి. ప్రపంచములు దేవుని వాక్యము వలన నిర్మాణమైనవనియు, అందునుబట్టి దృశ్యమైనది కనబడెడు పదార్థములచే నిర్మింపబడలేదనియు విశ్వాసముచేత గ్రహించుకొనుచున్నాము."***

నేను బ్రూస్ సోదరుని యొక్క శ్రమను వాస్తవముగా అభినందించుచున్నాను: అతడు ఈ యొక్క వర్తమానమును తీసుకువచ్చుటకు ప్రభువు మీద ఎంతో ఎక్కువగా ఆనుకొనియుండుట, మరియు తన సందేశముల ద్వారా గొప్ప స్థాయిలో ప్రజల యొక్క విశ్వాసము పెంచుట.

**ఇప్పుడు విశ్వాసమనగా ఏమిటి?** విశ్వాసమనగా ఏమిటో అనే విషయాన్ని పౌలు గారు వివరించారు-- మనము ఇప్పుడే దానిని గూర్చి చదివియున్నాము. సహో॥ బ్రాన్‌హాం గారు విశ్వాసమును గూర్చి వివరించారు. అతడు దానిని ఒక **అతీతమైన జ్ఞానేంద్రియమని** పిలిచాడు-- మనము మన యొక్క భౌతిక శరీరములో ఏ రీతిగానైతే ఐదు జ్ఞానేంద్రియములను కలిగియున్నామో ఆ రీతిగా. అది చాలా మంచి వివరణ, ఎందుచేతననగా మీరు మీ యొక్క భౌతిక జ్ఞానేంద్రియములైన చూచుట, రుచి చూచుట, వాసన చూచుట, స్పర్శించుట మరియు వినుట మొ॥ మరియు మీ యొక్క తర్కములు మరియు మనస్సాక్షి మొ॥. అయితే ఇప్పుడు విశ్వాసమనేది 6వ జ్ఞానేంద్రియము. అది వాటన్నింటికన్ననూ అతీతముగా ఉంటుంది. ఆ యొక్క జ్ఞానేంద్రియములన్నియూ కలసికట్టుగా పెట్టినా సరే ఇది వాటన్నింటికన్నా గొప్పది. మీరందరూ ఆలోచించగలిగేది మరియు మీరు మీ చుట్టూ చూచేదానిని తర్కించేది: మీరు దేనినైతే చూచుచున్నారో, వినుచున్నారో, వాసనచూచున్నారో, మరియు స్పర్శించుచున్నారో. వాటి మీదే విజ్ఞాన శాస్త్రము ఆధారపడియున్నది. సైన్స్ అనేది భౌతిక వాస్తవాల మీద ఆధారపడి పనిచేస్తుంటుంది. అయితే ఒక నిజ క్రైస్తవ విశ్వాసికి మాత్రము విశ్వాసమనేది ఒక **వాస్తవమైనది.**

విశ్వాసమనగా ప్రతీ ఒక్కరూ కలిగియుండేది కాదు. విశ్వాసమనగా నీవు తిరిగి జన్మించిన క్రైస్తవునిగా మారిన తరువాత నీవు పొందుకొనే ఒక విషయమే విశ్వాసము. లోకములోనున్న ఎవరో ఒకరు ఇలా చెప్పవచ్చు, "నీవు స్వస్థతను పొందుకొనలేవు; నీవు దేవుని నుండి ఆశీర్వాదమును పొందుకొనలేవు; నీవు కుమ్మరింపును పొందుకొనలేవు. అసలు దేనిని గూర్చి అలా మాట్లాడుచున్నావు?" అయితే మనము దేనిని గూర్చి మాట్లాడుచున్నామో మనకు బాగుగా తెలియును, ఎందుచేతననగా మనము విశ్వాసమును కలిగియున్నాము గనుక. విశ్వాసమనేది మిగతా జ్ఞానేంద్రియములన్నింటిని అణగద్రొక్కుతుంది.

విశ్వాసము ద్వారా ప్రపంచములు నిర్మాణమయినవి. ఇప్పుడు ఆ యొక్క విశ్వాసమనేది ఎంత శక్తివంతమైనదో మీరు ఊహించుటకు ప్రయత్నించండి. అవి నిర్మాణమవ్వటము మాత్రమే కాదు గానీ నీవు చూడలేని వాటి ద్వారా నిర్మాణమైనవి. అవి దేవుని వాక్యము ద్వారా పలుకబడి ఉనికిలోనికి వచ్చినవి. అది ఏదో ఒక విషయము, చాలా శక్తివంతమైనది. మనము అర్థము చేసుకొనే దానికన్నా అది చాలా శక్తివంతమైనది. అసలు ఏమియూ అచ్చట లేదు అని నీవు ఎలా అర్థము చేసుకొనగలవు మరియు అప్పుడచ్చట దేవుడు ఉన్నాడని, ఒక గొప్ప జీవియైన ఎలోహిమ్

ఎల్లప్పుడూ జీవించువాడు, జీవించుచున్నాడని (వాటిలో దేనినైనా సరే మన సాధారణ ఆలోచన విశదీకరించలేదు) భూమిని సృష్టించగలడని? లేఖనము చెప్పుచున్నదేమనగా, ''ప్రపంచములన్నియూ దేవుని ద్వారా, విశ్వాసము ద్వారా నిర్మాణమైనవని'' కొరింథీయులను వ్రాసిన 2వ పత్రికలో లేఖనము ఇలా చెప్పుచున్నది:

***2 కొరింథీ 10:5 "మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి."***

కావున మన యొక్క ప్రాథమిక ఆలోచనలన్నియూ బంధీగా ఉండవలసియున్నవి. క్రీస్తు యొక్క విధేయతకు గాను మన యొక్క ఆలోచనలనేవి బంధీలుగా ఉండవలసియున్నవి. మీ యొక్క సాధారణ తర్కము అనేది ఒక సాధారణ అద్భుతములోనుండి జ్ఞానమునిచ్చేదిగా ఉండుటకు ప్రయత్నిస్తారు, అయితే ఇది విశ్వాసము యొక్క నియంత్రణలోనికి రావలసియున్నది. విశ్వాసమనేది మనము కలిగియున్న మిగతా జ్ఞానేంద్రియములను జయించవలసియున్నది. లేనట్లైతే నీ యొక్క అవిశ్వాసమే నిన్ను జయిస్తుంది, నీ యొక్క స్వంత ఆలోచన నిన్ను జయిస్తుంది-- నీ పరిస్థితులలో గల నీ యొక్క అవిశ్వాసమనేది, నీ చుట్టూనున్న నీ యొక్క ప్రపంచము, గందరగోళము మరియు మతసబంధమైన ప్రపంచము విశ్వాసము లేకుండా దేవుడు ఒక ప్రవక్తను ఎలా పంపగలడని నీవు నమ్మజాలవు. విశ్వాసము లేనిచో ప్రవక్తల యొక్క దినాలు గతించిపోయినవని నీవు భావిస్తావు, అపొస్తలలు యొక్క దినములు గతించిపోయినవి గదా అని నీవు తలస్తావు.

మంచిది, మనము మన యొక్క తరములో ఒక ప్రవక్తని కలిగియున్నాము. కొన్ని వందల, వందల సంవత్సరాల క్రితమే అతడు వచ్చునని ముందుగా ప్రవచింపబడినది. పరిశుద్ధ గ్రంథములో సహో॥ బ్రాన్‌హాం గారి యొక్క రాకను గూర్చి అనేకమైన లేఖనములు చూపిస్తున్నవి, అతడు వాక్యము యొక్క ప్రత్యక్షత ద్వారా వధువును పరిపూర్ణము చేయుటకు ప్రత్యక్ష పరచబడిన దేవుని నిజ వాక్యమును మరలా పునరుద్ధరించుటకు అతడు పంపబడెను.

***మలాకీ 4: 5 "యెహోవా నియమించిన భయంకరమైన ఆ మహాదినము రాకమునుపు నేను ప్రవక్తయగు ఏలీయాను మీయొద్దకు పంపుదును.***

***ప్రటకన 10: 7 "యేడవ దూత పలుకు దినములలో అతడు బూర ఊదబోవుచుండగా, దేవుడు తన దాసులగు ప్రవక్తలకు తెలిపిన సువార్త ప్రకారము దేవుని మర్మము సమాప్తమగునని చెప్పెను."***

***ప్రకటన 3: 14 "లవొదికయలో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము ఆమేన్ అనువాడును నమ్మకమైన సత్యసాక్షియు దేవుని సృష్టికి ఆదియునైనవాడు చెప్పు సంగతులేవనగా."***

అవిశ్వాసపు తలంపులు నీవు సరిగ్గా మరియు ఇరుకు మార్గమున ఒక క్రైస్తవునిగా నడువలేవు అని నీకు చెప్తాయి. ఈ ఘడియ యొక్క వాగ్దానమనేది నీ కొరకు కాదు అని అవిశ్వాసపు తలంపులు నీకు చెప్తాయి. ఒక నిజ క్రైస్తవ సంఘము మీదకు మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు లేనే లేదు అని అవిశ్వాసపు తలంపులు నీకు చెప్తాయి. మరియు వధువు కొరకు ఇంకేమియూ లేదు, అంతా అయిపోయినది, సహో॥ బ్రాన్‌హాం గారిలోనే అంతా ఉన్నది మరియు ఇప్పుడు కేవలము ఎత్తబాటు మాత్రమే మనకు మిగిలియున్నది అని అవిశ్వాసపు తలంపులు నీకు చెప్తాయి. అవిశ్వాసమే అట్టి దానిని వ్యక్తీకరిస్తుంది, అది విశ్వాసము కాదు. నీతిమంతుని ప్రార్థనలు నిష్ప్రయోజనమని అవిశ్వాసపు తలంపులు నీకు చెప్తాయి. అయితే లేఖనము చెప్పుచున్నదేమనగా, నీతిమంతుని విజ్ఞాపన బహుబలము గలదైయుండును. విశ్వాసము ద్వారా మనము దానిని నమ్ముచున్నాము.

***యాకోబు 5: 16 "మీ పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థతపొందునట్లు ఒకనికొకరు ఒకడు ప్రార్థనచేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మన:పూర్వకమైనదై బహుబలముగలదైయుండును."***

ప్రతీ ఆలోచన కూడా క్రీస్తు యొక్క విధేయతకు లోబడవలసియున్నదని పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నది. కాబట్టి విశ్వాసము ద్వారా సమస్తమును సాధ్యమే; దేవునికి అసాధ్యమైనది ఏమియూ లేదు. దేవునిలో విశ్వాసముంచుట ద్వారా ఏదైననూ మనకు సాధ్యమవుతుంది. విశ్వాసము ద్వారా మనము మన యొక్క స్వస్థతను పొందుకొనగలము.

విశ్వాసము ద్వారా పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపును మనము స్వీకరించగలము.

సహో॥ బ్రూస్ గారి ద్వారా చెప్పబడిన, ఇది వరకే మనము వినిన ఒక కథను మీకు మరలా చెప్పబోవుచున్నాను. అతడు తన సంఘము ఎదుట నిలువబడి ఒక కలను కలిగియున్నాడు, మరియు అతడు తన సంఘమును ఇలా అడిగాడు, "కుమ్మరింపు వచ్చునప్పుడు మీలో ఎంతమంది దానిని పొందుకొనుటకు సిద్ధముగానున్నారు." అప్పుడు అతనికి సంఘం నుండి ఒక చిన్న ప్రతిస్పందన మాత్రమే వచ్చియున్నది. పిమ్మట ప్రభువు యొక్క దూత వచ్చి మరియు అతని యొక్క మనసులో ఒక ఆలోచననిచ్చినది. పిమ్మట అతడు మరలా ఇలా అడిగాడు, "దానిని పొందుకొనుటకు మీలో ఎంతమంది **విశ్వాసము ద్వారా** సిద్ధముగానున్నారు?" అప్పుడు సంఘములో అనేకమంది సిద్ధముగావున్నామని ప్రత్యుత్తరమిచ్చారు! అది విశ్వాసము ద్వారా ఆ రీతిగా ఉండవలసియున్నది! మనము మన యొక్క స్వంత మార్గములో సిద్ధముగా ఉండలేము. మనకు మనముగా అనేక లోపాలను కలిగియున్నాము, అనేక దోషములను కలిగియున్నాము, మరియు మనము అలాయున్నాము. మనము ఏమియూ కాదు. మనము కేవలము మానవ మాత్రులము-- కృప ద్వారా రక్షించబడిన పాపులము-- అయితే దేవుడు ఆ రాళ్లను తీసుకొని, వాటిని సజీవమైన రాళ్లగా చేయగలడు, మరియు మనలోనుండి ఏదో ఒకటి తయారుచేయగలడు-- ఈ ప్రపంచము అసాధ్యము అనుకొనే ఏదో ఒక దానిని చేస్తాడు. నోవహు ఆ యొక్క గోఫేరు (చితిసారకపు) కఱ్ఱ ముక్కలతో తయారుచేసినట్లుగా. అది జలము మీద తేలుతుందని ఎవరు భావించారు, అది ఒక ప్రత్యేకమైనదిగా ఉంటుందని ఎవరు తలంచారు? అయితే అతడు దానికి తారుపూసినప్పుడు దాని యొక్క రంధ్రములన్నియూ నింపబడినవి, మరియు అప్పుడది ప్రత్యేకమైనదిగా మారియున్నది. క్రీస్తు మనలో లేకుండగా మనమేమియూ కాదు.

మనలను ముంచివేసే స్థితిలోనికి మనము రావచ్చు. అది ఏమైనప్పటికీ-- నీ యొక్క ఆర్థిక సమస్య కావచ్చు, నీ యొక్క ఆరోగ్య సమస్య కావచ్చు-- నీవు ఎటువంటి పరిస్థితులో ఉన్నప్పటికీ అది నిన్ను ముంచివేయు స్థితిలోనికి తీసుకువెళ్లొచ్చు. మనము అధిక భయము మరియు వణుకువుగా మారవచ్చు గానీ విశ్వాసము మిగతా విషయాలను గూర్చి జాగ్రత్త వహిస్తుంది అని మనము నేర్చుకోవాలి. దేవుడు మనలను అట్టి స్థితిలోనికి పెట్టవచ్చు, కావున అప్పుడు నీవు అట్టి రకమైన విశ్వాసమును కలిగియుంటావు.

క్రియలు లేని విశ్వాసము వ్యర్థము. నీవు అట్టి విశ్వాసమును అభ్యాసము చేయాలి. ఆ యొక్క విశ్వాసము దేని కన్ననూ అప్పుడు బలమైనదిగా మారుతుంది. మిగతాదంతా వ్యర్థమే, సమస్తమును వ్యర్థమే. ఏ ఒక్కరు ఏమి చెప్పినప్పటికీ, అది వ్యర్థమైన విషయమే ఎందుచేతననగా దేవుని వాక్యము మాత్రమే సత్యమైయున్నది.

మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు అనే ఈ ఘడియ కొరకు వాగ్దాన విషయములో నీవు విశ్వాసమును కలిగియున్నచో, అప్పుడు నీ యొక్క జీవితమును నీవు క్రమములో పెట్టుకుంటావు. నీవు ఈ ఘడియ కొరకు దేవుని యొక్క వాగ్దానమును స్వీకరించుటకు నీ జీవితాన్ని శుద్ధిచేసుకుంటావు.

ఇప్పుడు నేను శిష్యుల యొక్క ఒక చిన్న కథను మీకు చూపించాలని ఆశిస్తున్నాను. ఒకసారి వారు ప్రభువుతో దోనెలో ఉన్నారు.

***మత్తయి 8: 23-25 "ఆయన దోనెయెక్కినప్పుడు ఆయన శిష్యులు ఆయన వెంట వెళ్లిరి. అంతట సముద్రము మీద తుపాను లేచినందున ఆ దోనె అలలచేత కప్పబడెను. అప్పుడాయన నిద్రించుచుండగా వారు ఆయన యొద్దకు వచ్చి ప్రభువా, నశించిపోవుచున్నాము, మమ్మును రక్షించుమని చెప్పి ఆయనను లేపిరి."***

ఇప్పుడు నిన్ను నీవుగా ఆ యొక్క చిత్రములోనికి పెట్టుకో. వారు అటువంటి స్థితిలోనున్నారు. వారు శిష్యులైయున్నారు; వారు అతి పెద్ద కఠినమైన మనుషులు. ఈ ప్రజలు నీటిలోను మరియు దోనెలోను ఎలా పెరిగారో నేను చూడగలను. మీరు ఒక మంచి నావికులను చూచినప్పుడు, వారు కఠినమైన గట్టి మనుషులుగా ఉంటారు. ఎందుకనగా వారు అలలు చుట్టూ కొట్టబడుతూ ఉంటారు. దోనెలో ఉంటుండగా నిరంతరము అలలు తాకుతుండగా అది ఎంతో సాధకముగా వారికుంటుంది. వీరంతా భయములేని మనుషులు.

పేతురును గూర్చి మనము ఆలోచించునప్పుడు, అతడొక కరుకైన గట్టి మనిషి, అతడు ప్రభువు దగ్గరకు వచ్చిన వ్యక్తి యొక్క చెవిని తెగ నరికాడు. అతడు సంపూర్ణ భయము లేని వ్యక్తి. అచ్చట మహా సైన్యము తన ముందు నిలువబడియుంటుండగా తన యొక్క స్వంత శక్తితో అతడు నిలువబడి అలా చేసాడు.

ఈ యొక్క యధార్థమైన మనుషులు, ఇప్పుడు వణుకు మరియు భయము కలిగి ఇలా చెప్తున్నారు, "ప్రభువా మేము నశించిపోవుచున్నాము." వారు ఇంతకమునుపు వారి జీవితమంతా నీటిలోనే జీవించారు కదా. ఎట్టిరకమైన అలలు వారి దోనెను ముంచివేయుచున్నవి? వారిప్పుడు నశించుపోవుచున్నామని భయపడుచున్నారు, ఇలా చెప్పుచున్నారు, "ఒకవేళ దోనె బోల్తా పడినచో మనమందరము మునిగిపోతాము. మనము ఇప్పుడు మునిగిపోయే స్థితిలోయున్నాము; మనమిప్పుడు ఏమియూ చేయలేము." ప్రభువు ఇప్పుడు ఏమి చెప్తాడు?

***మత్తయి 8: 26 "...మరియు ఆయన వారితో, మీరెందుకు భయపడుచున్నారు అని చెప్పెను..."***

ఎవరో ఒకరు నీకే ఆ విషయము చెప్పినచో ఎలా ఉంటుంది? "మీరెందుకు భయపడుచున్నారు?" "మంచిది నా యొక్క స్థితి వైపు మీరు చూడండి; దీని వైపు చూడండి-- ఇది ముంచివేసే పరిస్థితి! సమస్తమును నా యొక్క తలమీద బద్ధలవుచున్నది; ఏమి చేయవలెనో నాకు తెలియదు!" ఆయన దానినంతటికీ వెనుకకు చూస్తున్నాడు. అతడు దానిని చూచుట లేదు. అచ్చట ఏదో ఒకటున్నదని ఆయనకు తెలుసు.

***మత్తయి 8:26 "అందుకాయన అల్ప విశ్వాసులారా, యెందుకు భయపడుచున్నారని వారితో చెప్పి, లేచి గాలిని సముద్రమును గద్దింపగా మిక్కిలి నిమ్మళమాయెను."***

మీరు మీ యొక్క సమస్త నమ్మకమును ప్రభువులో ఉంచుకొనినచో, అప్పుడు అలా జరుగుతుంది. వారు వెళ్లినప్పుడు ప్రభువు వైపుగా తిరిగారు, వారు ఆయనతో మాట్లాడినప్పుడు, ఆయన లేచి సముద్రమును నిమ్మళపరిచాడు. ఆయన శిష్యులకు చేసినట్లుగా, నీ యొక్క జీవిత తుఫానులో కూడా అలా మాట్లాడగలడు. నీ యొక్క జీవితములోనున్న అవిశ్వాసపు సముద్రమును ఆయన నెమ్మది చేయగలడు. ఓ అవునండి, మరియొక పరిశుద్ధాత్మ కుమ్మరింపు ఉన్నది.

***మత్తయి 8: 27 "ఆ మనుష్యులు ఆశ్చర్యపడి ఈయన ఎట్టివాడో; ఈయనకు గాలియు సముద్రమును లోబడుచున్నవని చెప్పుకొనిరి."***

ఇతడు ఎట్టి రకమైన మనిషి? చాలా ఉదాహరణలున్నవి. వారు భయపడియున్నారు అనేది ఒక ఉదాహరణ, వారు ప్రభువు వైపునకు తిరిగారు.

ఇప్పుడు ఆ యొక్క శతాధిపతి విశ్వాసమును సాధకము చేయుచున్నాడు. అతడు ప్రభువుతో మాట్లాడగలనని ఎరిగియున్నాడు, మరియు అతడు కోరుకున్నదంతయూ కేవలము ఒక మాట మాత్రమే. ప్రభువు అతని యొక్క గృహములోనికి రావటానికి అతడు కనీసము యోగ్యుడు కూడా కాదని తలంచాడు, అయితే కేవలము ప్రభువు నుండి ఒక మాటను మాత్రము ఆశించాడు మరియు అప్పుడు తన దాసుడు బాగుపడును కదా అని చెప్పాడు. ఇప్పుడు అదియే విశ్వాసమును అభ్యాసము చేయుట.

ఆయన ఈ శతాధిపతి కొరకు ఒక మాట పలికాడు. వధువు కూడా అదే విషయమును చేయవలసియున్నది, ఎందుచేతననగా యేసు ఇలా చెప్పాడు,

***యోహాను 14: 12 "నేను తండ్రియొద్దకు వెళ్లుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును, వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను."***

**ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారులు మాట మాత్రము పలుకుదురు**

**ప్రవక్త మాట:** మరియు యేసు వచ్చినప్పుడు, పాపము లేని ఒకే ఒక్క దేవునిగా ఆయన వచ్చి నిరూపించాడు. ఆ యొక్క గాలులు వీచినప్పుడు, "నిమ్మళముగా ఉండుము" అని ఆయన ఆజ్ఞాపించాడు. ఆమేన్. మరియు ఆ యొక్క చెట్టు వైపు చూచి, "నీ నుండి ఇక ఏ మనుష్యుడు పండ్లను తినలేడు" అని ఆజ్ఞాపించాడు.

"నిశ్చయముగా నేను మీతో చెప్పుచున్నదేమనగా మీరు ఒక చిన్న దైవములు, మీరు ఈ పర్వతముతో "కదిలిపో"

అని సెలవిచ్చినచో మరియు మీ యొక్క హృదయమందు సందేహించనిచో అయితే నీవు చెప్పినది జరుగునని విశ్వసించినచో నీవు చెప్పునది నీవు కలిగియుండెదవు."

ఆదికాండమునకు తిరిగి నేరుగా వెళ్లండి, ఆదిలోనికి వెళ్లండి; అది ఏమిటి? ఇప్పుడు సర్వ ప్రపంచము మరియు ప్రకృతి రోధించుచున్నది, మూల్గుచున్నది; ప్రతీది కదులుచున్నది, దేని కొరకు? దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు, నిజ కుమారులు, జన్మించిన కుమారులు, నింపబడిన కుమారులు మాట్లాడుదురు మరియు వారి యొక్క మాట ఆమోదించబడును. మనము సరిగ్గా ఇప్పుడే దాని యొక్క సరిహద్దులో ఉన్నామని నమ్ముచున్నాను. ఈ పర్వతముతో మాట్లాడండి, అది అలా కదిలి వెళ్లిపోతుంది.

"సహోదరుడా, నేను పలానా--పలానా దానిని కోరుకొనుచున్నాను, ఏదో ఒక విషయము జరిగియున్నది. నేను యేసు క్రీస్తులో ఒక విశ్వాసి అయివున్నాను.

"ప్రభువైన యేసుక్రీస్తు నామములో నేను మీకు దీనిని ఇస్తున్నాను." ఆమేన్. ఒక బయలుపాటు ఉన్నది.

"ఓహో, సహోదరుడా, అచ్చట నా యొక్క పంట ఎండిపోవుచున్నది. నేను చాలా కాలముగా వర్షమును కలిగిలేను."

"నేను ప్రభువైన దేవుని యొక్క నామములో నీ పొలమునకు పంటను పంపించుచున్నాను...?... నీ యొక్క పంట దీవించబడును గాక." ఓహో, ఎదురుచూస్తూ ఉండుట, మూల్గుతూ ఉండుట, సమస్త ప్రకృతి, దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుట. దేవుడు దీనిని ఆదిలోనే అభిషేకించాడు. ఆయన అప్పుడే మనిషి ఆధిక్యతలను అనుగ్రహించాడు.

"ఆయన యేసుక్రీస్తుకు ఇచ్చియున్నాడు, మరియు యేసు ఆయన యొక్క నామములో నిశ్చయతతో దానిని ఇచ్చాడు, "నా నామమున మీరు తండ్రిని దేనినైనా అడుగుడి, మరియు నేను దానిని మీకు చేసెదను." (పుత్రస్వీకారము 60-0522సా॥)

**ప్రవక్త మాట:** ఒక కుమారుని తన యొక్క స్థానములో పెట్టుట... అతనిని ఒక ప్రత్యేకమైన స్థలములోనుండి తీసుకొని, దేవదూతల ముందు ఒక కార్యక్రమమును చేయుట, మరియు క్రీస్తు యొక్క శరీరములోనికి అతనిని ఉంచాల్సిన స్థానములో ఉంచుట. పిమ్మట ఆ యొక్క వ్యక్తి అధికారమును పొందుకుంటాడు. ఈ రాత్రి నుండి మీరు నన్ను ఒక మూఢునిగా భావించినా సరే ఈ విషయమును మీకు చెప్పనివ్వండి. నేను మాట్లాడిన అదే విషయము అది జరగబోవుచున్నది. సంఘములోనికి ఒక శక్తి రాబోవుచున్నది, మరియు అది ఇప్పుడే వచ్చుచున్నది, అనగా ఆ యొక్క పరిశుద్ధాత్మ ప్రజలను ఎక్కువగా అభిషేకించును, వారు మాట పలికినచో అప్పుడు అచ్చట నేరుగా ఒక సృష్టి జరుగును. ఇప్పుడు సంఘములోనికి అట్టి శక్తులు రావటం మనము చూచుటలేదు. అది ఒక వాస్తవమని నేనెరుగుదును.

ఈ పర్వతముతో మాట్లాడుము, అది అచ్చట నుండి కదిలిపోవును. మీ యొక్క హృదయములో సందేహించనిచో, మరియు నీవు దేనినైతే చెప్పుచున్నావో అది జరుగునని నమ్మినచో దానిని నీవు కలిగియుందువు", సంఘమును దాని యొక్క స్థానములో ఉంచుట, పరిశుద్ధాత్మ యొక్క సంపూర్ణ శక్తి సంఘములోనికి రావటం జరుగుతుంది. అప్పుడు విమర్శకుల నోళ్ళు మూయబడతాయి. అయితే అది కొంచెము కాలముగా ఉంటుంది. యేసు ఆ యొక్క పర్వతము నుండి దిగివచ్చి, నేరుగా కల్వరికి వెళ్లెను. గమనించండి, అది ఎంతో ఎక్కువ కాలము కొనసాగదు గానీ అది ఇచ్చటే ఉండబోవుచున్నది. (మీరు ఆయనను వినండి 60-0313)

సురోఫెనికయ స్త్రీ వైపుగా మనము చూచెదము. ఇప్పుడు ఇచ్చట వాస్తవమైన విశ్వాసపు సాధకమున్నది.

***మత్తయి 15:22-23 "ఇదిగో ఆ ప్రాంతములనుండి కనాను స్త్రీ యొకతె వచ్చి ప్రభువా, దావీదు కుమారుడా, నన్ను కరుణింపుము; నా కుమార్తె దయ్యముపట్టి, బహు బాధపడుచున్నదని కేకలువేసెను. అందుకాయన ఆమెతో ఒక్క మాటయైనను చెప్పలేదు. అప్పుడాయన శిష్యులు వచ్చి ఈమె మన వెంబడి వచ్చి కేకలువేయుచున్నది గనుక ఈమెను పంపివేయుమని ఆయనను వేడుకొనగా."***

ఆయన ఆమెకు సమాధానమివ్వనప్పుడు, ఆమె ఇతర సేవకులతో మాటలాడుటకు ప్రయత్నించినది, ఇలా చెప్పుచున్నది, "రండి, నేను ఇచ్చట ఒక సమస్యను కలిగియున్నాను, ఇది చాలా భయంకరమైనది."

***మత్తయి 15: 24-26 "ఆయన ఇశ్రాయేలు ఇంటివారై నశించిన గొఱ్ఱెలయొద్దకే గాని మరి ఎవరియొద్దకును నేను పంపబడలేదనెను అయినను ఆమె వచ్చి ఆయనకు మ్రొక్కి ప్రభువా, నాకు సహాయము చేయుమని అడిగెను. అందుకాయన పిల్లల రొట్టె తీసికొని కుక్కపిల్లలకు వేయుట యుక్తము కాదని చెప్పగా."***

ఇప్పుడు ఇది ముందుకు కూడా కొనసాగుతున్నది. అది ఒక గొప్ప అవమానము కావచ్చు. ఊహించండి, ఎవరో ఒకరు ఒక ప్రార్థనా వరుసగుండా వచ్చుచున్నారు, ఊహించండి, సహో॥ బ్రాన్‌హాం గారు అచ్చట ఆ యొక్క వ్యక్తిని గూర్చి అంతగా పట్టించుకోలేదు. పిమ్మట వారు మరలా వెనుక గుండా వచ్చి మరియు అతడు చెప్పెను, "మంచిది, ఇది నీ కొరకు కాదు; ఇది ఈ యొక్క ప్రజల కొరకు, ఇది నీ కొరకు కాదు. అట్టి స్థితిలో, ఒక గౌరవము కలిగిన మనిషి యొక్క ప్రతిస్పందన ఏమైయుండవలసియున్నది? అబ్బాయి, నీవు అచ్చట మెత్తని పదార్థమును కలిగియుండి చెప్పెను, "మంచిది, అతడు ఏమైయున్నాడని అతడనుకొనుచున్నాడు?" ఇప్పటికి ఇది రెండవసారి. ఇప్పుడు ఆమె యొక్క వైఖరిని చూద్దాము:

***మత్తయి 15:27-28 "ఆమె నిజమే ప్రభువా, కుక్కపిల్లలు కూడ తమ యజమానుల బల్లమీదనుండి పడు ముక్కలు తినును గదా అని చెప్పెను. అందుకు యేసు అమ్మా, నీ విశ్వాసము గొప్పది; నీవు కోరినట్టే నీకు అవునుగాక అని ఆమెతో చెప్పెను. ఆ గడియలోనే ఆమె కుమార్తె స్వస్థతనొందెను."***

దేవుని యొక్క ఈ వాగ్దానము కొరకు మనము ఎదురుచూస్తుండగా, మన యొక్క వైఖరి సరిగ్గా ఉండవలెనని దేవుడు కోరుచున్నాడు. ఇప్పుడు చూడండి ఆ యొక్క స్త్రీ కలిగియున్న ఏ వైఖరి ఆమెకు అలా చేసినది. ఆమె వచ్చెను మరియు ఇక ఈసారి మూడవ సారి కూడా ఆమె యొక్క ప్రార్థనకు ఆయన జవాబివ్వలేదు. మనము ప్రభువు వద్దకు వచ్చునప్పుడు, మనము ఆయన యొద్దకు వస్తూనే యుండవలసియున్నాము. మనము తట్టుచూ ఉండవలెనని బోధించబడ్డాము; నీ యొక్క సమస్యను ప్రభువు ముందుకు అలా ప్రతి సారీ తీసుకు వస్తూనేయుండవలసియున్నది. విడిచిపెట్టవద్దు, ఒక శిశువు ఎలా ఏడుస్తుందో మనము చెయ్యాలి.

ఒక శిశువు మాటలాడలేదని మీరు తలంచవచ్చు. (ఇచ్చట మనము ఒక చిన్న అమ్మాయిని కలిగియున్నాము మరియు మన చుట్టూ ఇచ్చట చాలామంది చిన్న పిల్లలున్నారు) నేను దేనిని గూర్చి మాట్లాడుచున్నానో మీరెరుగుదురు-- ఒక శిశువును మీరు మోసుకొనిపోయి మరియు నిద్రపుచ్చుటకు ప్రయత్నించెదరు-- మీరు అప్పుడు ఒక శిశువుతో వ్యవహరించునట్లుగా భావించకపోవచ్చు-- అది మధ్య రాత్రి కావచ్చు. మీరు ఇలా భావించవచ్చు, "ఆమెను ఏడ్వనివ్వండి, ఆమెను నిద్రపోనివ్వండి," అయితే ఆమె అలా ఏడుస్తూనేయున్నది, ఆమె అలా ఏడుస్తూ, ఏడుస్తూనేయున్నది. అప్పుడు అది నీ యొక్క చర్మము క్రిందకు వెళ్లును. నీవు ఆ యొక్క శిశువును గూర్చి జాగ్రత్త తీసుకొనేంత వరకు నీ యొక్క నరాలను ఆమె అలా చేయును. మరియు ఆ యొక్క పాప అలా ఏడుస్తూ ఉండుటకు గల కారణమేమనగా ఆమెకు ఏదో ఒకటి కావలసియున్నది.

మనము ఆ రీతిగా ప్రవర్తించవలెనని బోధించబడ్డాము. ఆయన వాగ్దానము చేసిన ఏదో ఒక దానిని మనము పొందుకొనుటకు మనము ఏడ్వవలసియున్నాము, మనకు ఆయన ఏదో ఒకటి ఇవ్వవలెనని కోరుకొనుచున్నాడు. ఆయన ఈ యొక్క వాగ్దానము చేయబడిన కుమ్మరింపును మనకు ఇవ్వవలెనని కోరుచున్నాడు. ఆయన దానిని మనకు ఇవ్వాలని కోరుకొనినచో ఆయనకు మనము మరి ఎంతగా ఏడ్వవలసియున్నాము? ప్రభువు ప్రార్థించుట ఎట్లో మనకు నేర్పించియున్నాడు:

***మత్తయి 6: 10 "నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరునుగాక."***

## ఆ యొక్క 120 మంది

దేవుని రాజ్యము అనగా మరేమి కాదు గానీ పరిశుద్ధాత్మ కుమ్మరింపుయే, దానిని పెంతెకొస్తు దినమున 120 మంది పొందుకొనియున్నారు. మనము దేని కొరకైతే అడుగుచున్నామో ప్రభువు మనకు దానిని ఇచ్చేంత వరకు మనము తలుపు తడుతూనేయుండాలి. మీరు మీ యొక్క పిల్లలకు మామూలుగా ఇవ్వాలని భావించరు గానీ వారు ఏడుస్తూ మిమ్ములను కోపపరిచేంత వరకు మీరు ఇవ్వరు, పిమ్మట వారికి ఏది అవసరమో ఇస్తారు. మన యొక్క పరలోకపు తండ్రి మరి ఆయన ఇది వరకే వాగ్దానము చేసిన దానిని గూర్చి ఇంకెంతగా అనుగ్రహిస్తాడు-- అదియే పరిశుద్ధాత్మ యొక్క మరియొక కుమ్మరింపు, పెంతెకొస్తుకు మరలా రావటం, వధువు యొక్క ఉజ్జీవములోనికి రావటం. మనము మన యొక్క అవసరాలకు గాను ప్రభువుకు ప్రార్థించి మరియు ఏడ్వవలసియున్నాము: మన యొక్క భౌతిక అవసరాల కొరకు, మన యొక్క ఆత్మీయ అవసరాల కొరకు, మరియు సంఘములోనున్న అవసరాల కొరకు కూడా.

***లూకా 11: 20 "అయితే నేను దేవుని వ్రేలితో దయ్యములను వెళ్లగొట్టుచున్న యెడల నిశ్చయముగా దేవుని రాజ్యము మీ యొద్దకు వచ్చియున్నది."***

***లూకా 17:21 "ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనేయున్నది గనుక, ఇదిగో యిక్కడనని, అదిగో అక్కడనని చెప్ప వీలుపడదని వారికి ఉత్తరమిచ్చెను."***

ఆ యొక్క పెంతుకొస్తు దినమున ఆ 120 మంది దేవుని యొక్క రాజ్యమును పొందుకొనియున్నారు. అది వారి యొక్క సేవ కొరకు వచ్చే శక్తిగానున్నది.

ఈ యొక్క చిన్న యవ్వన ప్రజలు ఎదుగుచుండుట మీరు చూడండి. ఎంతమంది ఇచ్చట మరలా జన్మించవలెనని కోరుకొనుచున్నారు? "నేను అంతా సిద్ధము చేసుకొనియున్నాను, నేను రక్షించబడియున్నాను." అని నీవు చెప్పవచ్చు. మంచిది, మిగతా ప్రజలు గూర్చి ఏమిటి; ఆయన యొక్క సేవకులను ఆయన బయటకు పంపించుట విషయములో ఏమిటి, పొలములోనికి కొడవలిని పంపించడం విషయములో ఏమిటి? కోయుటకు పంట పొలములు పచ్చగా పండియున్నవి. మనము దేవుని కొరకు అగ్నిగా ఉండవలసియున్నాము. నేను దేవుని కొరకు అగ్నిగా ఉండవలసియున్నాను.

ఈ యొక్క భౌతిక జీవితములో చుట్టబడియుండుట చాలా సులువు. అయితే ఇంకా చాలా జాగ్రత్త తీసుకోవలసిన విషయములున్నవి, చేయుటకు అనేక విషయములున్నవి. దేవుని యొక్క విషయములను ఎదగనీయకుండా నీవు చేయవచ్చు. అది జరుగుటకు నీవు కోరుకొనుట లేదు. నీవు దానిని వ్యతిరేకముగా కోరుకొనుచున్నావు మరియు ఈ భౌతిక జీవన విషయములు వాడిపోవును. మనము ఇచ్చట యుద్ధ రంగములో ఉన్నామని గుర్తెరగవలసియున్నాము.

దీని కొరకు సంఘములు రోధిస్తూ మరియు ఆకలిగొని యుండుట మనము చూడగలము. ఈ ప్రజలలో కొంతమంది కొన్ని రకాలైన సిద్ధాంతములు మరియు భిన్నమైన బోధల క్రింద ఉన్నారు-- మీరు వినుచున్న ఈ యొక్క విషయములు వాంతి వచ్చేటట్లుగా కనిపిస్తున్నవి మరియు ఇచ్చట వెళ్తున్నటువంటి ఈ విషయములను ఎవరో ఒకరు ఈ కొన్ని అబద్ధములను ప్రచారము చేస్తారని మీరు ఊహించి ఉండరు.

మనలో చాలామంది, సంఘములో సగానికి సగం ఈ యొక్క సంఘ వాతారణములోనే ఎదిగియున్నాము. మనము సత్యము క్రింద ఎదిగియున్నాము, ఒక నిజ దేవుని వాక్యము క్రింద ఎదిగియున్నాము. మనము దీనికి అలవాటు పడియున్నాము. అయితే ఇలాగే ప్రతీ చోట్ల ఉండదనే విషయమును మనము మర్చిపోయాము. మనము ఒక స్పష్టమైన వాతారణము క్రింద ఎదిగాము, పరిశుద్ధాత్మ యొక్క అభిషేకపు వాతావరణములో పెరిగాము; వాక్యమునకు అనుగుణముగా జీవించులాగున ఒక రీతిగా మనము తర్ఫీదు పొందాము, మరియు వాక్యముగా ఉండుటకు, వాక్యమును ఊపిరి పీల్చుకొనేలాగున కావున మనము సాక్ష్యులుగా ఉండగలము మరియు ఆ యొక్క కొడవలిలో

భాగముగాను, వధువులో భాగముగాను ఉండి బయటకు వెళ్లి పిమ్మట కోతను కోయుదుము. సర్వ ప్రపంచ వ్యాప్తముగా అనేక మిలియన్లమంది ప్రజలు రక్షించబడుచున్నట్లుగా నేను చూడాలని కోరుకొనుచున్నాను. అలా జరుగుతుందని నేను నమ్ముచున్నాను. దాని కొరకు సిద్ధపడవలెనని మనము కోరుకొనుచున్నాము.

## కోత కాలము

**ప్రవక్త మాట:** 44-1, ఇది కోతకాలమని నేను నమ్ముచున్నాను. మీరు దీనిని నమ్ముట లేదా. మీరందరు దానితో ఏకీభవిస్తున్నారు. మనము కోతకాలమునకు సమీపముగానున్నాము. ఇప్పుడు విత్తనములు నాటబడినవి. అదియే మనతో గల అంశము. విత్తనములు నాటబడియున్నవి. ఓ, దేవా, అప్పుడు నా ముందు నుండి ఏమి వెళ్లిపోయినదో మీరు చూడగలరని నేను ఆశిస్తున్నాను. విత్తనములు నాటబడినవి. గుర్తుంచుకొనండి, నాట్లు వేసే సమయమున్నది, పిమ్మట కోతకోసే సమయముండును. వారు అలా చెప్పారని వారికి తెలియును. (పలుకబడిన మాటయే మూల విత్తనము 62-0318)

**ప్రవక్త మాట:** యేసు చెప్పెను, ఆకాశమందు భయంకరమైన సూచనలు, దృశ్యములు కన్పించునని, మనుషుల హృదయములు భయముతో బ్రద్దలైపోవును, భయంకర కాలములు వచ్చును, దేశముల మధ్య తగాదాలు వచ్చును. ఆ యొక్క విత్తనములు విత్తే కాలము ఇచ్చట ఇక్కడ ఉన్నదని మీరు చూచుట లేదా, కోత కాలము, పరిశుద్ధ గ్రంథము చెప్పిన విషయములు జరుగుచున్నప్పుడు? ఆ యొక్క విత్తనము నాటబడినప్పుడు, అది జీవమును తీసివేసినదని మీరు చూచుట లేదా? అదియే విషయము. (పలుకబడిన మాటయే మూల విత్తనము 62-0318ఉ॥)

### కోతకాలము కొరకు పనిముట్లు

**ప్రవక్త మాట:** 187, వినండి. మనము అంత్యకాలములోనున్నాము. మరియు నేను దీనిని గౌరవముతోను మరియు మర్యాదతోను చెప్పుచున్నాను, ఆ యొక్క చివరి రెండు నిమిషాలు మాత్రమే తేలుచున్నట్లుగా ఉన్నది. చూడండి. నా భావము ప్రకారముగా దేవుడు ఏమి చేయునో అది చేయును మరియు ఈ యొక్క చివరి దినములలో అది చేయును. కోత కాలము కొరకు పనిముట్లను తయారుచేయుచున్నాడు. కళ్లమును నూర్చుటకు ఆయన ఒక పరికరమును కనుగొనవలసియున్నాడు. ఏ రైతు అయినా సరే అతడు తన యొక్క పంట వద్దకు వెళ్లినప్పుడు దానిని కోయుటకు అతడు ఒక పరికరముతో వెళ్లును కదా; నిశ్చయముగా అతడు ఒక వాడియైన కొడవలి మరియు అటువంటిది లేక ఆ ధాన్యమును నూర్చుటకు ఒక సాధనమును పట్టుకెళ్లను. మరియు పంట పండియున్నది.

188, దేవా మమ్ములను నీ యొక్క హస్తములోనికి తీసుకొనండి. మీ యొక్క ప్రేమకు ఖైదీగా ఉన్న దాసులవలే మమ్ములను తయారుచేయండి. మమ్ములను ఆ పరికరము కొరకు ఉపయోగించండి, ఈ యొక్క పాపభరితమైన, శాపగ్రస్తమైన మేము నేడు జీవిస్తున్నటువంటి ఈ భూమి గ్రహించేలాగున, అనగా యేసుక్రీస్తు నిన్న, నేడు, యుగయుగములు ఒక్కటే రీతిగా ఉన్నాడని వారు గ్రహించేలాగున మమ్మును పంపించండి. (ఒక ఖైదీ 63-0717)

ఆ యొక్క హెబ్రీ బాలురు ఆ యొక్క వాడిగల కొలిమిలో కూడా విశ్వాసమును సాధకము చేయుటను చూడండి. ఆ రాజు సిద్ధపరచిన ఆ యొక్క విగ్రహమునకు వారు సాగిలపడలేదు. వారు దేనిలో నమ్మకముంచుకొనియున్నారో వారెరుగుదురు. వారు చెప్పారు, "మేము మా యొక్క దేవుని ప్రార్థించెదము; మీరు మీ యొక్క దేవునికి ప్రార్థించండి అంతే తప్ప మేము మీ యొక్క దేవునికి ప్రార్థించనే ప్రార్థించము." అప్పుడు రాజు ఇలా చెప్పెను, "అది సరియే, అయితే ఇప్పుడు మేము మిమ్ములను ఆ వాడిగల అగ్ని కొలిమిలోనికి విసిరి వేయుదుము. మీ దేవుడు మిమ్ములను విడిపించగలడా. మీ దేవుడు అంత గొప్పవాడా?" ఆ రీతిగా రాజు దూషణ మాటలు పలుకుచున్నాడు, "మీ యొక్క దేవుడు గొప్పవాడైనచో, ఆయన మీ కొరకు ఏమి చేయగలడు? ఆయన ఈ వేడిమిగల అగ్ని గుండము నుండి మిమ్ములను విడిపించగలడా?" వారు చెప్పిరి, "నిశ్చయముగా ఆయన విడిపించును. అయితే మేము ఆయనను శోధించము, అయితే ఆయన మమ్ములను విడిపించాలని కోరుకొనినచో ఆయన విడిపిస్తాడు. మీరేమి చేయవలెనని కోరుకొనుచున్నారో అది చేయండి." అప్పుడు రాజు ఇలా చెప్పెను, "మంచిది, అది సరియే. ఆ యొక్క అగ్ని గుండమును ఏడు రెట్లు ఎక్కువ చేయండి!"

వారు అచ్చట ఉంచిన అర్ధమును మీరు ఊహించగలరా? ఇది ఒక గొప్ప విషయముగా ఉండబోవుచున్నది! ఇప్పుడు రాజు ఒక ఉదాహరణ చేయవలసియున్నాడు. అతడు ఈ హెబ్రీ బాలురను పట్టుకొనుటకు వెళ్లుచున్నాడు-- వీరు రాజ ద్రోహులు (అతడు అలా భావిస్తున్నాడు--) కావున అప్పుడు అతని యొక్క రాజ్యములో ఇంకెవ్వరూ కూడా రాజును అవమానపరచబోరని అతడు భావించెను. కావున వారు ఆ యొక్క అగ్నిగుండమును ఏడు రెట్లు వేడిమిగా చేసారు మరియు ఆ మనుష్యులను లోనికి విసిరేసారు. ఆ యొక్క కొలిమి యొక్క ద్వారమునకు అటువైపు మరియు ఇటువైపు నిలువబడియున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే చచ్చారు. పిమ్మట వారు లోనికి చూచినప్పుడు వారు నలుగురు మనుషులను చూస్తున్నారు. మరియు అతడు ఏమి చెప్పియున్నాడు? "వారిలో ఒకడు దేవుని కుమారుని పోలియున్నట్లుగా ఉన్నాడేంటి" ఇప్పుడు అతడెరుగును-- అతని యొక్క మనస్సాక్షికి తెలియును-- అయితే అచ్చట ఏదో ఒకటి జరుగుచున్నది. కావున అతడు వారిని వెనుకకు పిలిచాడు మరియు అయితే ఆ కథ అంతయూ మీకు తెలుసు. విసిరివేయబడిన వారు లోపలి నుండి అగ్ని యొక్క వాసన కూడా వారి పై అంటకుండా బయటకు వచ్చారు కారణమేమనగా వారితోనున్న ఆ యొక్క నాలుగవ వ్యక్తి మూలముగా; మరియు నేడు సంఘమునకు అదియే అవసరము-- ఆ యొక్క నాలుగవ వ్యక్తి మనతోనే ఉన్నాడు, అపొస్తలుల కార్యములో సంఘము మధ్య ఆయన ఉన్నట్లుగా.

సింహాల గుహలో దానియేలును చూడండి. అది కూడా ఇదే రకమైన విషయము. "నీ యొక్క దేవుడే నిన్ను విడిపించియున్నాడు" అని రాజు కూడా సాక్ష్యమిచ్చాడు. పరిస్థితులు అనే గొలుసు మూలముగా మరియు ఆ రోజుల్లో చట్టము మూలముగా, రాజు అతనిని సింహాల బోనులోనికి నెట్టవలసివచ్చినది; అతడు చట్టమును మార్చజాలడు. అది ఎంత భయంకరముగా కన్పిస్తున్నదో మీరు ఊహించగలరా? లోపల ఏమి జరుగుచున్నదో మీరు ఊహించగలరా? ఆ యొక్క పెద్ద సింహములు గుహలో అతనిని చూచినప్పుడు మీ యొక్క హృదయము దహించబడుతుంది కదా? అవన్నియూ కూడా బాగా ఆకలిగొనియున్నవి మరియు ఆ యొక్క ఆకలిగొనియుండుట మూలముగా, వారు నిన్ను లోనికి విసిరివేసినప్పుడు, అచ్చట నీవు లోపల నేలను కూడా తాకుటకు ముందుగానే అవి నిన్ను తినివేయును-- అవి నిన్ను ముక్కలు ముక్కలుగా చీల్చివేయును! దానియేలుకును మరియు ఆ యొక్క సింహములకును మధ్య ఏదీ లేదని నీవు ఊహించగలవా. అయితే అచ్చట **విశ్వాసమున్నది**. అది అదృశ్యముగానున్నది గానీ అది అచ్చటనున్నది. నీవు దానిని చూడలేకపోవచ్చు, అయితే అది దేని కన్ననూ గొప్పదైయున్నది. వారు ఒక గుంపు ప్రజలను అచ్చటకు పంపినచో, అచ్చట వారికి సహాయపడుటకు లేక వారి యొక్క కుటుంబమును పంపినచో, అది వాటికి ఏమీ సహాయపడదు; వారు కూడా ముక్కలుగా చీల్చివేయబడతారు. అయితే విశ్వాసము ఏమి చేసినదో చూడండి. ఒక దేవదూత లోనికి వెళ్లి మరియు ఆ యొక్క సింహముల నోళ్లను మూయించినది. దానియేలు ఆ రాత్రంతయూ వాటి మధ్యనే పండుకొనియున్నాడు. బహుశా అతడు ఒక చిన్న బిడ్డ పండుకొనియున్న రీతిగా అచ్చట పండుకొనియున్నాడు. అచ్చట అతని చుట్టూ ప్రభువు యొక్క సన్నిధిని అతడు అనుభవించాడు. నీకును మరియు దేవునికిని మధ్య ఏదియూ నిలబడజాలదు.

***హెబ్రీ 11:32-40 "ఇకను ఏమి చెప్పుదును? గిద్యోను, బారాకు, సమ్సోను, యెఫ్తా, దావీదు, సమూయేలను వారిని గూర్చియు, ప్రవక్తలగూర్చియు వివరించుటకు సమయముచాలదు. వారు విశ్వాసము ద్వారా రాజ్యములను జయించిరి; నీతికార్యములను జరిగించిరి; వాగ్దానములను పొందిరి; సింహముల నోళ్లను మూసిరి; అగ్ని బలములను చల్లార్చిరి; ఖడ్గధారను తప్పించుకొనిరి; బలహీనులుగా ఉండి బలపరచబడిరి; యుద్ధములో పరాక్రమశాలులైరి; అన్యుల సేనలను పారదోలిరి. స్త్రీలు మృతులైన తమ వారిని పునరుత్థానము వలన మరల పొందిరి. కొందరైతే మరి శ్రేష్ఠమైన పునరుత్థానము పొందగోరి విడుదల పొందనొల్లక యాతన పెట్టబడిరి. మరికొందరు తిరస్కారములను కొరడా దెబ్బలను, మరి బంధకములను ఖైదును అనుభవించిరి. రాళ్లతో కొట్టబడిరి, రంపములతో కోయబడిరి, శోధింపబడిరి, ఖడ్గముతో చంపబడిరి, గొఱ్ఱెచర్మములను మేక చర్మములను వేసుకొని, దరిద్రులైయుండి శ్రమపడి హింసపొందుచు, అడవులలోను కొండలమీదను గుహలలోను***

*సొరంగములలోను తిరుగులాడుచు సంచరించిరి. అట్టి వారికి ఈ లోకము యోగ్యమైనది కాదు. వీరందరు తమ విశ్వాసము ద్వారా సాక్ష్యము పొందినవారైనను, మనము లేకుండ సంపూర్ణులుకాకుండు నిమిత్తము, దేవుడు మన కొరకు మరి శ్రేష్ఠమైన దానిని ముందుగా సిద్ధపరచెను గనుక వీరు వాగ్దాన ఫలము అనుభవింపలేదు."*

వారందరూ ఈ మార్గము గుండా చూస్తున్నారు. ఈ యొక్క గొప్ప వాగ్దానమును, ఈ యొక్క పరిశుద్ధాత్మ కుమ్మరింపును శక్తితో పొందుకొనవలెయునని వారు ఎదురుచూస్తున్నారు. ఇచ్చట ఈ యొక్క అంత్యకాలములో పెండ్లికుమార్తె ఒక గొప్ప విశ్వాసమును సాధకము చేయవలసియున్నది. ఏడు సంఘకాలముల నుండి పరిశుద్ధులందరిని బయటకు తెచ్చుట కొరకు మనము కచ్చితముగా ఈ యొక్క కుమ్మరింపును పొందుకొనవలసియున్నాము.

**పరిశుద్ధాత్మ వర్షమును తెస్తుంది, పునరుత్థానము, పరిపూర్ణత, సంపూర్ణత, దత్తత, ఎత్తబడే కృప**

**ప్రవక్త మాట:** మనము ఏదో ఒక దానిని సమీపిస్తున్నాము. మీరు వర్షము యొక్క సంపూర్ణ శబ్దమును వినవలసియున్నారు. ఈ దినాలలో ఏదో ఒక దినాన, ఆకాశపు వాకిళ్లు ఆ యొక్క తెరలను తొలగించును, మరియు దేవుడు రక్తపు సముద్రాల గుండా ఈదుకుంటూ వచ్చిన మరియు బహుమానమును పొందుకొనుటకు పోరాడిన ప్రజల యొక్క గుంపు మీదకు **ఆయన యొక్క ఆత్మను కొలత లేకుండా పంపించును.** మరియు మనము ఎట్టి రకమైన సభను కలిగియుండబోవుచున్నాము. అవునండి. (గదరేనీయ యొక్క పిచ్చివాడు 54-0720మ॥)

**ప్రవక్త మాట:** లూథరన్‌లను రక్షించిన అదే పరిశుద్ధాత్మ, మెథడిస్టులను శుద్ధీకరించిన అదే పరిశుద్ధాత్మ, ఇప్పుడు ప్రభువైన యేసు యొక్క రాకడ క్రమము కొరకు ఉంచబడుచున్నది. అది ఎక్కువ శక్తిగలదిగా మారినప్పుడు, ఆ శరీరము ఈ యొక్క సంఘ గుంపులోనికి చేరును, అప్పుడు సమాధులలో నుండి ఉన్న మిగతా వారు కూడా లేచి చేరుదురు. అచ్చట ఒక పునరుత్థానమున్నది. అందు కొరకే పరిశుద్ధాత్మ ఇవ్వబడినది. (పరిశుద్ధాత్మ ఎందుకొరకు ఇవ్వబడినది 59-1217)

**ప్రవక్త మాట:** పరిశుద్ధాత్మ అనగా ఏమిటి? మనము లేకుండా వారు సంపూర్ణులు కారు. "వారు ఒక దినాన దాని క్రింద జీవించారు! మనమైతే వేరే దినములో జీవిస్తున్నాము. "శత్రువు వరద వలే వచ్చునప్పుడు, దానికి వ్యతిరేకముగా దేవుని యొక్క ఆత్మ ఒక ధ్వజము వలే లేచును." చూచారా? (పరిశుద్ధాత్మ ఎందు కొరకు ఇవ్వబడినది 59-1217)

**ప్రవక్త మాట:** ...అయితే ఇప్పుడు, మనకు అవసరమైనప్పుడు దేవుని యొక్క ఆత్మ ఒక ధ్వజము వలే నిలుస్తుంది. అది ఏమిటి? ఆయన తన యొక్క ఆత్మను కుమ్మరించబోవుచున్నాడు. అప్పుడు ఎంతమందైతే ఆ యొక్క సమాధులలో నిద్రిస్తున్నారో లేక బలిపీఠము క్రింద ఉన్నారో లేఖనము చెప్పుచున్నట్లుగా వారు కేకలు వేస్తున్నారు, "ఎంతకాలము ప్రభువా? ఎంత కాలము? ఇంకెంత కాలము." దేవుడు నీ కొరకు మరియు నా కొరకు ఎదురు చూస్తున్నాడు. సంఘము నీ కొరకు మరియు నా కొరకు ఎదురుచూస్తున్నది: దేవుడు ఆయన యొక్క సంపూర్ణతను, ఆయన యొక్క శక్తిని, ఆయన యొక్క పునరుత్థానమును మనలోనికి కుమ్మరించే దత్తత సమయము వచ్చునప్పుడు, సంఘము మరియు క్రీస్తు ఎంతో ఐక్యముగా ఉంటారు క్రీస్తు మన మధ్య దృశ్య రూపముగా కనిపించేంత వరకు, మరియు నిద్రించిన వారిని లేపుట, పిమ్మట మనము ఎత్తబాటులోనికి వెళ్లెదము. (పరిశుద్ధాత్మ ఎందుకొరకు ఇవ్వబడినది 59-1217)

**ప్రవక్త మాట:** పరిశుద్ధాత్మ అనగా ఏమిటి? దేవుడే నీలో ఉండుట. అది దేని కొరకు ఇవ్వబడినది? ఆయన యొక్క పనిని ఆయన యొక్క ప్రజల మధ్య కొనసాగించుటకు; ఆయన యొక్క సంఘమును కలసికట్టుగా తీసుకువచ్చుటకు; ఈ దినములో సంఘమును దాని స్థానములో తీసుకువచ్చుటకు, లూథరన్‌లకు, మెథడిస్టులకు మరియు పెంతెకొస్తులకు దూరముగా సంఘమును పుత్రస్వీకారములోనికి మరియు ఎత్తబడే కృపలోనికి తీసుకువచ్చుటకు అనగా సంఘములో ఈ యొక్క భాగము ఇచ్చటగల సంఘములోనికి ఆత్మ కదిలినప్పుడు, అది లేచి నిలబడుతుంది. మరియు అప్పుడు అది ఆ యొక్క ఆత్మను ముట్టుకొనిన ప్రతీ ఒక్కరిని బయటకు విమోచిస్తుంది. (పరిశుద్ధాత్మ ఎందు కొరకు ఇవ్వబడినది 59-1217)

**ప్రవక్త మాట:** మరియు ఆ యొక్క సంఘము శరీరములోనున్న అదే ఆత్మను కలిగివుండబోవుచున్నది, లేక అది పునరుత్థానములో సరిగ్గా కూర్చబడదు. ఆ యొక్క రెండు ముక్కలు పరిపూర్ణముగా కలసికట్టుగా అమర్చబడాల్సివున్నవి; మరియు ఈ యొక్క సంఘము పరిపూర్ణము కానిచో, కచ్చితముగా క్రీస్తులోనున్న అదే ఆత్మ పొందుకొనలేనిచో... నీవు ఎత్తబాటులోనికి వెళ్లలేవు. (హెబ్రీయులకు 7వ అధ్యాయము 2వ భాగము, సంఘక్రమము 57-0922)

సహో॥ బ్రాన్‌హాం గారి గూర్చి చెప్పటానిని సమయము చాలదు మరియు సహో॥ లాంబర్ట్ గారి గూర్చి చెప్పటానికి సమయము చాలదు. పెంతెకొస్తు మరలా రావటం గూర్చి సహో॥ బ్రాన్‌హాం గారు బోధించారు. అతడొక వర్తమానమును బోధించాడు, అదేమనగా పిల్లల యొక్క హృదయములు, ఆది పెంతెకొస్తు దినమున ఆ ఆది సంఘము దేనినైతే పొందుకొనియున్నదో దానిని పొందుకొనవలసియున్నారని. మా యొక్క సంఘకాపరి సహో॥ లాంబర్ట్ గారు కూడా సహో॥ బ్రాన్‌హాం గారు బోధించిన అదే పద్ధతిలోనే బోధించారు, లాంబర్ట్ గారు కూడా అదే విశ్వాసముతో బోధించారు, మరియు ఇతడు దాని నుండి ఒక ఇసుమంతైనా వేరుగా బోధించలేదు. సహో॥ బ్రాన్‌హాం గారు ఎచ్చటైతే పరిశుద్ధాత్మ కుమ్మరింపు గూర్చి బోధించారో, సహో॥ లాంబర్ట్ గారు కూడా అదే రీతిగా బోధించారు. మరియు మా యొక్క ప్రశస్తమైన సంఘకాపరి ప్రభువుతో తన యొక్క ఫలము పొందుటకు వెళ్లినప్పటికీ, అతడు మాకు తీసుకువచ్చిన దర్శనము అనేది సర్వ ప్రపంచ వ్యాప్తముగానున్న దేవుని పిల్లలు మరియు దేవుని యొక్క సేవకుల హృదయాలలో నేడు ఉంచబడినది. **ఆ దర్శనము ఆలస్యమగుచున్నప్పటికీ, అది కచ్చితముగా నెరవేరుతుంది.**

***హెబ్రీ 12:1-2 "ఇంతగొప్ప సాక్షి సమూహము మేఘము వలే మనలను ఆవరించియున్నందున మనము కూడా ప్రతీ భారమును, సుళువుగా చిక్కులు పెట్టు పాపమును విడిచిపెట్టి...***

(పాపము అనగా అవిశ్వాసము; విశ్వాసము అనగా నమ్మకము. మనము అవిశ్వాసమును మర్చిపోవలసియున్నాము మరియు విశ్వాసమునందు నమ్మికయుంచుకోవలసియున్నది.)

***...విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసు వైపు చూచుచు, మన ఎదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదుము. ఆయన తన ఎదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు."***

ఆమేన్.

***    ***    ***

**Please direct all comments and questions to:**


*******************************************************

**Bro. Dalton Bruce (Pastor of Bethel)**

Bethel (The House of God)
Calcutta Road No.2, P.O. Box: 238,
Freeport, Trinidad, West Indies,
Fax: -186 863 604 54/ Tel: +1868 679 32 81.
E-mail: mountainspring_@hotmail.com (or) shalom10_@hotmail.com
you can visit our websites for more information:
www.bethelthehouseofgod.net
www.geocities.com/bethel_thehouseofgod

*******************************************************



**పాస్టర్ : డి. జాషువా ఎబినేజర్**

**ప్రభువైన యేసు క్రీస్తు సంఘం**

**ప్రసాద్ నగర్ కాలనీ, పాతబొబ్బిలి (పోస్టు)**

**విజయనగరం (జిల్లా), AP, పిన్ :535 573**

**Mob: 9848229505/9494238357**

**ఇ-మెయిల్ : joshuaebenezer777@gmail.com**